THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Fifteenth Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 30th August, 1983.

The House met at Half Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

మిష్టర్ స్పీకర్ :—సభ్యుని కోరికపైన ప్రశ్న నం. 181 చాయిస్ వేస్తున్నాను.

Assistant of Land To The Harijans of Rangapur Village, Warangal District

132—

*250 Q.—Sri N. Yethiraja Rao Chennur:—Will the Minister for Revenue be pleased to state :

(a) Whether the Harijans of Rangapur Village, Kodakandla taluk, Warangal District were assigned patta of the land in Survey Nos. 7 & 15 of the Village;

(b) Whether possession of the land was given to the harijans;

(c) If not, the reasons therefor;

(d) Whether it is a fact that the patta sanctioned to the harijans have subsequently been cancelled by the Joint Collector and assigned to the landlords having more than 10 acres of land:

(e) if so, the circumstances under which the patta have been sanctioned to the landlords; and

(f) Whether Government will take steps to cancel the Pattas granted to the landlords and re-allot the same to the landless harijans?

రెవెన్యూ శాఖామంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్):—అధ్యక్షా, ఎ. అవునండీ. బి. అండ్ సి లేదండి. డి. జాయింటు కలెక్టరుగారు పట్టాలను రద్దు చేసారు. కాని వేరేవారికి పట్టాలు ఇవ్వలేదు. ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. ఎఫ్. మొదటి భాగం ఉత్పన్నం కాదు. రెండవ భాగము, పరిశీలిస్తాము.

*An asterik indicate confirmation by the Member.

(శ్రీ ఎన్. యతిరాజారావు:—ఆ భూమి పట్టాలు ఇచ్చి 10 సంవత్సరాలు అయింది. కాని ఇంతవరకు హరిజనులకు స్వాధీనం చేయకపోవడానికి గల కారణాలేమిటి?

(శ్రీ పి. మహేందర్ నాథ్: — జాయింటు కలెక్టరుగారు తమ తీర్పులో రెండు కారణాలు చెప్పారు. 1. ఈ భూమి చుట్టూ ఆ భూస్వాముల స్వాములు ఉన్నాయి. 2. ఆ పక్కన ఉన్న భూస్వామి తన వ్యవసాయపు బావి తవ్వాడని. జాయింటు కలెక్టరుగారు తమ తీర్పులో తెలియజేసిన కారణాలు ఎంతవరకు ఔచిత్యము అనేదానితో, నేను సంతృప్తి పడలేదు, కనుక హైదరాబాద్ లాండు రెవిన్యూ యాక్టులోని సెక్షను 166 ఎ, క్రింద రికార్డు తెప్పించి పరిశీలించాలని అనుకొంటున్నాను.

(శ్రీ ఎన్. యతిరాజారావు:—రికార్డును తెప్పించి పరిశీలిస్తామని అంతే చాలు అభ్యంతరం లేదు. వ్యవసాయపు బావి ఉన్న మాట వాస్తవమే. వ్యవసాయానికి లాయకమైన భూమి కూడ కొంత మిగిలి ఉంది. అది ఇవ్వకుండా బావితో భూమి ఇచ్చే పద్ధతిని అరికట్టాలని కోరుతున్నాను.

(శ్రీ పి. మహేందర్ నాథ్: —గవర్నమెంటుకు ఉన్నటువంటి అధికారాలను పురస్కరించుకొని హైదరాబాద్ లాండు రెవిన్యూ యాక్టులోని సెక్షను 166 ఎ, క్రింద జాయింటు కలెక్టరుగారి ఫైలు తెప్పించి పరిశీలన చేస్తాను.

(శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు ఉదయగిరి: — రంగాపూరు హరిజనులకు ఎప్పుడు పట్టాలు ఇచ్చారు? ఒక్కొక్కరికి ఎంత ఎసైన్ చేసారు? ఆ చుట్టుప్రక్కల ఉన్న భూస్వాములకు భూములు ఉన్నాయి కనుక అక్కడ హరిజనులకు పట్టాలు ఇవ్వకూడదని జాయింటు కలెక్టరు కాన్సిల్ చేసారని మంత్రిగారు చెబుతున్నారు. ఇంతకుముందు అటువంటి ఆదేశాలు ప్రభుత్వం ఏమైనా ఇచ్చివుందా? చుట్టుప్రక్కల భూస్వాములు ఉండి ప్రభుత్వ భూములు ఉంటే హరిజనులకు పట్టాలు ఇవ్వకూడదని ఆదేశించిందా? ఒక్కొక్కరికి ఎంత ఎక్సెన్ ఇచ్చారు, ఎప్పుడు ఇచ్చారు?

(శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఇది 1975 లో ఇచ్చారు. ఇవ్వవద్దని ఆదేశాలు ఏమీ లేవు. ఒకసారి తహశీల్దారు వెళ్ళి చూసారు. లాండులెవ్ పూరుకు ఇవ్వాలని అన్నారు. 7 గుంటలు ఒకరికి, 22 గుంటలు ఇంకొకరికి ఇచ్చారు.

(శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—1975 లో పట్టా ఇస్తే ఇప్పుడు మనం 1983 లో ఉన్నాము. ఇంకా మంత్రిగారు లాండు రెవిన్యూ సెక్షను 166ఎ క్రింద రికార్డు తెప్పించుకొని పరిశీలన చేస్తామని అంటున్నారు. ఆ విషయం ప్రభుత్వం దృష్టికి ఎప్పుడు వచ్చింది? జాయింటు కలెక్టరు రద్దు చేసిన తరువాత హరిజనులు విజ్ఞప్తి చేస్తారా? చేస్తే ఏమి చర్య తీసుకున్నది.

(శ్రీ పి. మహేంద్ర నాథ్ :—ప్రభుత్వ దృష్టికి హరిజనులు కాని ఇంకొకరు కాని తీసుకొని రాలేదు. గౌరవ సభ్యులు ఈ క్వశ్చన్ వేసిన తరువాత వచ్చింది.

(శ్రీ యన్. యతిరాజారావు :—ఇది దాదాపు 2 సంవత్సరాలనుంచి ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడం జరుగుతున్నది. ప్రభుత్వంవారు ఏదో సమాధానం ఇవ్వడం జరుగుతున్నది. పోయిన ప్రభుత్వంలో దీనికి స్టే ఇవ్వడం జరిగింది.

ప్రభుత్వం దృష్టికి వచ్చి రెండు సంవత్సరాలు అయింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 8 మాసాలనుంచి ఇది పెండింగులో ఉందని మనవిచేస్తున్నాను.

(శ్రీ పి. మహేంద్రనాథ్ :—ఈ ప్రభుత్వం వచ్చి ఇంకా 8 మాసాలు కూడా కాలేదు.

(శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—ఈ ప్రభుత్వం వచ్చి 8 మాసాలు అయింది. ప్రభుత్వం అనేది కంటిన్యువస్ ప్రోసెస్. ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తారా? అధికారులు వారి దృష్టికి తీసుకొని రావలసిన అవసరం ఉంది, మంత్రిగారు డిపార్టుమెంటును అడగాలి. ఇది జాయింటు కలెక్టరు గారి దగ్గర పెండింగులో ఉందా అని అడగాలి. మంత్రిగారు ఇప్పుడు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని చెప్పారు. The Government is a continuous one. This matter is pending before the Govt. since two years. Whether the Dept. is misleading the Minister or the Minister is misleading the House. Whenever he comes he must come prepared with the back ground, before the House.

(శ్రీ కె. విద్యాధర రావు (చింతలపూడి) :— ఈ విషయం ఇప్పుడే మంత్రిగారి దృష్టికి వచ్చిందని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి తాలూకాలో 1975లో హరిజనులకు పట్టాలు ఇస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకోస్తే వస్తే యాక్షను ఏమీ తీసుకోలేదు.

(జవాబు లేదు)

మిస్టరు స్పీకరు :—క్వశ్చన్ నెం. 183, 184, 185, విద్యా శాఖ మంత్రిగారికి సంబంధించినవి. విద్యాశాఖ మంత్రిగారికి ఒంటిలో బాగుండలేదు రాలేదు. అందుకు వాటిని వాయిదా వేస్తున్నాను. అదేవిధంగా క్వశ్చన్ నెం. 186 వ్యవసాయ శాఖ మంత్రిగారికి సంబంధించినది. వారు ఊరిలో లేరు, నా పర్మిషను తీసుకున్నారు. అందుచే క్వశ్చన్ నెం.186 కూడా వాయిదా వేస్తున్నాను.

Collection of Money By Certain Doctors From Patients in Gov Hospitals

137—

*1526—Q—Sri M. Venkaiah Naidu :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it has come to the notice of Government that some doctors are resorting to collection of money in Government hospitals from patients through nurses, ayas and ward boys; and

(b) if so, the precaution taken to prevent such malpractice ?

వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి (శ్రీ ఎన్. రామముని రెడ్డి):—

(ఎ) లేదండీ.

(ii) అవినీతి విధానాలను అరికట్టేందుకు ముందుజాగ్రత్త చర్యగా ఆసుపత్రిలో వేవలు ఉచితమని, ప్రజలు డాక్టర్లకు, నర్సులకు ఆయాలకు వార్డుబాయ్‌లకు ఆసుపత్రిలో పనిచేసే ఇతర సిబ్బందికి ఏమీ చెల్లించనక్కరలేదని తెలియజెప్పే ఉద్దేశంతో ప్రభుత్వ ఆసుపత్రులలో స్పష్టంగా కనిపించే ముఖ్య మైనచోట్ల వాలుపోస్టర్లు అంటించడం జరిగింది.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :— క్లియర్‌గా రాలేదని మంత్రిగారు చెబుతున్నారు. ఏమైనా అస్పష్టంగా మంత్రిగారి దృష్టికి వచ్చిందా? It is a open fact that doctors, nurses, and ward-boys are harrassing people and collecting money at the time of admissions in the Hospitals అనే విషయం మా దృష్టికి రాలేదంటే స్పష్టంగా ప్రతి హాస్పిటల్‌లో ఈ విధంగా జరుగు తున్నదని వారియమంటారా? వాల్ పోస్టర్సు అతికించడంవల్ల పోతుందా? ఈ వ్యవహారంపైన నిషా దళం వేసి జనరల్ హాస్పిటల్సులో పర్‌ప్రియిజు చెక్సు చేసే ఏర్పాటు చేయిస్తారా?

శ్రీ ఎన్. రామమునిరెడ్డి :— సర్‌ప్రియిజు చెక్సు చేస్తున్నాము. స్పెసిఫిక్‌గా తెలిపితే మా సిబ్బందిని అక్కడికి పంపించి చూస్తున్నాము. వార్డు బాయిస్‌ను, నర్సులను సస్పెండు చేయడం జరిగింది. వారు డబ్బు తీసుకొంటున్నారని. అటువంటివారి మీద చర్య తీసుకొనడం జరిగింది. వారిద్వారా డాక్టర్సుకు డబ్బు ఇస్తున్నట్లు ఒక్క కేసు కూడా మా దృష్టికి రాలేదు. నిషా విభాగం ఏర్పాటు చేయాలని అనుకొంటున్నాము. సభ్యులు ఏమైనా సూచనలు సూచిస్తే వాటిని కూడా పరిశీలిస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు (నందిగామ):—గత వారంలో ఇదే ప్రశ్నవచ్చి నప్పుడు క్రింది లెవెల్ నుండి పైలెవెల్ వరకూ గవర్నమెంటు హాస్పిటల్స్‌లో వున్న అవినీతిని తొలగించడానికి ఆలోచిస్తున్నామని మంత్రిగారు చెప్పారు. ఉస్మానియా హాస్పిటల్‌లో గేటు వద్ద ఒక రూపాయి ఇస్తే తప్ప లోపలకు వెళ్లనీయదు. మనిషి చావు బ్రతుకుల మధ్యవున్న ఘడియలో నర్సుల ద్వారా, ఆయాల ద్వారా డాక్టర్ల బేరాలు పెడతారు. 100 రూపాయిలు ఇస్తే కాని ఆపరేషన్ చెయ్యరు. దానిని అరికట్టడానికి నిషా విభాగం పెట్టి డబ్బు తీసుకుంటున్న వారిని వెంటనే సస్పెండ చేయాలి. మనం ఇతర రాష్ట్రాల నుండి, ఇతర దేశాల నుండి తెపించుకుంటున్న ఖరీదైన మందులు హాస్పిటల్స్‌లో దొరకకుండా అవి ఎదురుగా వుండే మెడికల్ షాప్స్‌లో దొరుకుతున్నాయి. ఇటువంటివాటిని అరికట్టడానికి ప్రభుత్వం ఎటువంటి వ్యవస్థను ఏర్పాటు చేయటానికి ఆలోచిస్తున్నది.

శ్రీ ఎన్. రామమునిరెడ్డి:— నిషా విభాగం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది త్వరగానే ఏర్పాటు చేస్తాము. గేటు వద్ద రూపాయి తీసుకుంటున్నారంటే విజిటింగ్ టైమ్ కాని టైమ్‌లో వెళ్ళాలన్నప్పుడు జలవం తంగా అతని చేతిలో పెట్టి వెడుతున్నారు. విజిటింగ్ టైమ్‌లో ఊరికే వెళ్లవచ్చు.

శ్రీ వసంత నాగేశ్వరరావు:— ఉస్మానియా హాస్పిటల్‌లో ఉదయం పది గంటలకు నేను స్వయంగా చూసి కేకలు వేశాను. చావు బ్రతుకుల మధ్య వున్న రోగులను డాక్టర్లు, స్టాఫ్ జలగల మాదిరి రక్తం పిండి డబ్బులు తీసుకుంటున్నారు. కనుక కట్టుదిట్టమైన నిఘా విభాగాన్ని ఎప్పటి నుంచి ఏర్పాటు చేస్తారు?

శ్రీ ఎన్. రామమునిరెడ్డి—.త్వరలోనే నిఘా విభాగం ఏర్పాటు చేస్తాము.

శ్రీ ఎన్. సత్యనారాయణ (మైలవరం):— నర్సులు ఎప్పాయింట్ అయిన తరువాత రిటైర్ అయ్యేవరకూ ఒకే హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. అందువల్ల కూడా అవినీతి ఎక్కువ అవుతున్నది కనుక వారిని ట్రాన్స్‌ఫర్ చేయటానికి పూనుకుంటారా?

శ్రీ ఎన్. రామమునిరెడ్డి:— పోయిన సారి ఎసెంబ్లీలో దీని గురించి చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్. ఇందిరాసేనా రెడ్డి (మలక్‌పేట):— బలవంతంగా డబ్బు చేతిలో పెట్టి ప్రైమ్ గాని ప్రైమ్‌లో లోనికి పెడుతున్నారని మంత్రిగారు చెప్పారు. నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో అలా ఎవరినైనా ఎలా చేస్తున్నారా అని అడుగుతున్నాను. అక్కడ ఎట్టి పరిస్థితులలో కూడా ఎలా చేయరు. అలా ఒక్క హాస్పిటల్‌లో నడుస్తున్నప్పుడు మిగిలిన హాస్పిటల్స్‌లో కూడా ఎందుకు అమలు చేయలేరు?

శ్రీ ఎన్. రామమునిరెడ్డి:—నిఘా విభాగాలు ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇందిరాసేనారెడ్డి:— ఎంతమంది నర్సులపై చర్య తీసుకున్నారు? ఎంతమందిని సస్పెండ్ చేశారు?

శ్రీ ఎన్. రామమునిరెడ్డి:— ఆ ఫిగర్స్ నా వద్ద లేవు.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు-2) ప్రైమ్ గాని ప్రైమ్‌లో పెడితే డబ్బు ఇస్తున్నారని మంత్రిగారు చెప్పారు. అందులో అనుమానం లేదు, దానిని ప్రివెంట్ చేయలేనప్పుడు ఒక్క రూపాయి టికెట్ పెడితే డబ్బు వస్తుంది. ఈ మధ్య ఒకతను గుల్లెటూరి నుండి వైద్యానికి హాస్పిటల్‌లో చేరి చనిపోతే 200 రూపాయలు ఖర్చు పెడితే తప్ప శవాన్ని బయటకు తీసుకురావడానికి వీలు పడలేదు. నిఘా విభాగం ఏర్పాటు చేస్తామన్నారు. దాని స్వరూపం ఎలా వుంటుంది? మారు వేషాలలా వుంటారా?

శ్రీ ఎన్. రామమునిరెడ్డి:— స్వరూపం ఎలా వుండాలనేది పరిశీలిస్తున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (సిరికిల్) :—హాస్పిటల్స్ వ్యాపార సంస్థలుగా మారాయి. ఆపరేషన్ థియేటర్ వరకూ వెళ్ళి డబ్బు ఇవ్వకపోతే తిరిగి

తీసుకువచ్చిన కేసులు కూడా వున్నాయి. ఎంతకాలంలో చర్యలు తీసుకుంటారో స్పష్టంగా చెప్పండి.

(శ్రీ ఎన్. రామమునిరెడ్డి:—డాక్టర్లు డబ్బు తీసుకుంటున్నారన్న విషయం నా దృష్టికి ఎవరూ తీసుకరాలేదు. అటువంటి కేసులు నా దృష్టికి తీసుకువస్తే వెంటనే చర్య తీసుకుంటాను.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—క్యాన్సర్ హాస్పిటల్‌లో జరిగిన దాని గురించి నేను ఒక అప్లికేషన్ పంపాను. దాని గురించి ఏమి చర్యలు తీసుకున్నారు?

(శ్రీ ఎన్. రామమునిరెడ్డి:—డబ్బు ఇచ్చిన తరువాత కూడా మళ్ళీ పరుస్తే ఎలా?

(శ్రీ ఎ.జి. కృష్ణ (ఇబ్రహీంపట్టణం):—మొన్న మా తమ్ముడికి స్కూటరు యాక్సిడెంట్ అయినప్పుడు ఉస్మానియా హాస్పిటల్‌లో అయిదు రూపాయలు ఇస్తే కాని డ్రెస్ చేయలేదు. నేను మంత్రిగారికి ఉత్తరం వ్రాశాను. దానికి ఇంత వరకూ జవాబు రాలేదు. క్లాస్‌ఫోర్ ఉద్యోగలను ట్రాన్స్‌ఫర్ చేస్తే అది తగ్గుతుందేమో, దానిపై తొందరగా చర్య తీసుకుంటారా?

(శ్రీ ఎన్. రామమునిరెడ్డి:—పోయినసారి మదన్ మోహన్‌గారు సూచన చేశారు. దానిని ఆలోచించి త్వరలో నిర్ణయం తీసుకుంటాము.

(శ్రీ ఎ.జి. కృష్ణ —త్వరలో అంటే ఎంత త్వరగా తీసుకుంటారో ఒక టైము చెబితే బాగుంటుంది.

(శ్రీ ఎన్. రామమున రెడ్డి:—వీలైనంత త్వరలో చేస్తాము.

(శ్రీ కె. ఎర్రం నాయుడు(హరిశ్చంద్రాపురం):—ప్రస్తుతం గవర్నమెంటు హాస్పిటల్స్ నరకలోకంలా వుంటున్నాయి. విశాఖపట్టణంలోని కెజి. హాస్పిటల్ అంత దుర్మార్గమైన హాస్పిటల్ ఎక్కడా వుండదేమో. నేను రెండు సార్లు ఆపరేషన్ చేయించుకున్నాను. బెడ్‌కు డాక్టర్ 50 రూపాయలు తీసుకుంటాడు. ఆపరేషన్ థియేటర్ దగ్గరకు తీసుకువెళ్ళి, తరువాత తీసుకువచ్చే తోటీలకు ఒక్కొక్కరికి 15 రూపాయల చొప్పున ఇవ్వాలి. ఇప్పుడే మీరు సి.ఐ.డి. లను పంపితే వెంటనే దొరుకుతారు.

(శ్రీ మహమ్మద్ రజాబ్ అలి (సుజాతానగర్):—పేషెంట్ సీరియస్ నెస్ బట్టి అతని దగ్గర వుండే మనిషికి ఒక ఔట్ పాస్ ఇచ్చే పద్ధతి ఆలోచిస్తారా?

(శ్రీ ఎన్. రామమునిరెడ్డి:—కొన్ని చోట్ల ఇస్తున్నారు. ఉస్మానియా హాస్పిటల్‌లో అలా ఔట్‌పాస్ ఇచ్చే పద్ధతి లేకపోతే ప్రవేశపెట్టటానికి ప్రయత్నిస్తాము.

(శ్రీ ఎమ్. గోపాలకృష్ణ (కాకినాడ):—కాకినాడ జనరల్ హాస్పిటల్‌లో ఎముకల విభాగం ప్రొఫెసర్ టి. సుందరయ్యగారు వివరీతంగా లంచాలు తీసుకుంటున్నారని మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. వారిపై ఏమి చర్య తీసుకున్నారు?

(శ్రీ ఎన్. రామమని రెడ్డి:—వారిపై విచారణ జరుగుతున్నది.

(శ్రీ ఎమ్. రాళిరెడ్డి (కనిగిరి):—10 సంవత్సరాల నుండి వున్న అనిసీతిని ఎలా నివారిస్తారు?

మిస్టర్ స్పీకర్:—అది జనరల్ క్వశ్చన్:—

మిస్టర్ స్పీకర్:—ప్రశ్న నం. 128 ఎడ్యుకేషన్ మినిస్టర్ గారికి మార్క్ చేయబడింది. వారు లేరు కనుక ఈ ప్రశ్న పోస్ట్‌పోన్ చేయబడింది.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—లిస్ట్‌లో ఆర్థికమంత్రి అని వుంది.

ఎడ్యుకేషన్ మినిస్టరుగారికి ఎవరు మార్క్‌చేశారు? ఎందుకు మార్క్ చేశారు?

(శ్రీ ఎన్. భాస్కర రావు:— ఆఫీసర్స్ మార్పు చేసి వుంటారు.

Sri M. Venkaiah Naidu:— That must be done even in the agenda also. In the agenda it is mentioned that the Finance Minister will reply to that. He has to reply. Your Office has got the discretion. If they feel that it should be addressed to the Finance Minister, it could be addressed. But the House must be informed.

Mr. Speaker :— In further we will see that such things will not arise.

Introduction of "Random Double Machinery" System in Construction of 220 K.V. Power Line of Sileru

139—

*1182 Q.–Sri A.G. Krishna:—Will the Minister for Finance be pleased to state:

(a) whether the Government are aware of the fact that a system called "Random Double Machinery" which was not approved by the technical experts was introduced in the contruction of 220 K.V. power line of Sileru Srisailam;

(b) whether it is also a fact that on account of the implementation of the above method, the Board paid nearly 250 lakhs of rupees to the contractors for the said works, which costs only 30 to 40 lakhs: and

(c) the steps taken by the Government to conduct a thorough enquiry and to punish those responsible?

ఆర్థిక, విద్యుచ్ఛక్తిశాఖా మంత్రి:— (శ్రీ ఎన్. భాస్కరరావు):— ఎ. ఇ. హెచ్ వి ట్రాన్స్‌మిషన్ లైన్ల నిర్మాణంలో 'రాండం డబుల్ మిషనరీ' విధాన మేది లేదు. అయితే 'రాండం రూబుల్ మేసన్రీని,' ట్రాన్స్‌మిషన్ టవర్ వున్నాదులకు రక్షణ కల్పించేందుకు కొన్ని చోట్ల ట్రాన్స్‌మిషన్ లైను టవర్స్ వున్నాదులలోను, సివిలు పనులలోనూ విస్తారంగా వాడటం జరిగింది. రాండం రూబుల్ మేసన్రిని ఉపయోగించడం ఇది కొత్త ఏమీ కాదు. దానిని

సీలేరు, శ్రీశైలం ప్రాజెక్టులలోను, ఇతర 220 కె.వి. 132 కె.వి. విద్యుత్ లైన్లలోను కూడా వాడటం జరిగింది.

బి. 220 కె. వి. విద్యుత్ లైన్లకు రాండం రూబుల్ మేసన్రి పనుల నిమిత్తం సీలేరులో రు.215.47 లక్షలు, శ్రీశైలంలో రు 62.25 లక్షలు ఖర్చు చేయడం జరిగింది.

సి. దిగువ సీలేరు— బొమ్మూరు 220 కె.వి. విద్యుత్ లైన్ల నిర్మాణపు పనులలో అయిన అధిక వ్యయం, జరిగిన అవకతవకల గురించి విచారణ జరపటానికి గాను ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ మేనేజింగు డైరెక్టరు శ్రీ పి. ఎన్. రంగాచారి ఐ.ఎ.ఎస్. పూర్వపు ఆర్థికశాఖ కార్యదర్శి, గారిని విచారణాధికారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తిమండలి నియమించింది.

శ్రీ ఎ.జి. కృష్ణ:—వీరిని నియమించి ఎన్ని రోజులైంది? ఎప్పటికి రిపోర్టు ఇస్తారు?

శ్రీ ఎన్. భాస్కర రావు:—1983 మే లో వారిని వేశారు. సెప్టెంబర్ లోగా రిపోర్టు ఇవ్వవలసిందని కోరడం జరిగింది.

శ్రీ ఎన్. వెంకటరత్నం:—ప్రశ్నలో రాండం డబుల్ మెసినరి అని వుంది: మంత్రిగారు సమాధానంలో రాండం రూబుల్ మెసన్రి అని చదివారు. ఈ రూబుల్ ఏమిటి? నేచర్ ఆఫ్ వర్క్ ఏమిటి? ఏది విచారణ జరపటానికి అధికారిని వేశారు.

శ్రీ ఎన్. భాస్కరరావు:— ప్రశ్నలో అడిగినది తప్పు రాండం రూబుల్ మెసన్రి అన్నదే కరెక్ట్ అని అలా సమాధానం చెప్పాను, కాలవల సైడ్స్ రాళ్లు సిమెంట్ వేసి రివిట్ చేస్తూవుంటారు. దానిని రూబుల్ అంటారు. ఒక చోట దానికి 215 లక్షలు, ఇంకొక చోట 63 లక్షలు ఖర్చు పెట్టారు. తేడా వ్యత్యాసం ఎందుకువచ్చింది. ఎక్కడ గోల్‌మాల్ జరిగింది అనేది తెలుసుకోవాలి. ఆ సందర్భంలో కొంతమంది ఆఫీసర్సును విచారించవలసిందని వారిని వేయడం జరిగింది.

శ్రీ బి. సమ్మయ్య (పరకాల):—కొంత మందిని సస్పెండ్ చేశారు విచారణ న్యాయంగా జరగటానికి దానికి సంబంధించిన అందరు ఆఫీసర్స్‌ను అక్కడ నుండి ట్రాన్స్‌ఫర్ చేస్తారా? ఎంతలోపల విచారణ చేస్తారు?

9-00 a. m.

శ్రీ ఎన్. భాస్కర రావు:—అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. ఇందులో ఇన్‌వాల్వు అయినవారు చీఫ్ ఇంజనీరు, ఎస్.ఇ., ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు అకౌంటంట్సు ఆఫీసరు, అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. వారికి కనెక్టెడ్‌గా ఉన్న వారిని సస్పెన్షనులో పెట్టడం జరిగింది. ఎంక్వయిరి జరిగే సమయంలో వారు ఇన్‌వ్లూయన్సు చేసే అవకాశం లేదు.

(శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:—ఇది ఎప్పుడు జరిగింది? ఎంక్వయిరికి ఎప్పుడు ఆదేశించారు? ఎంత కాలంనుంచి ఎంక్వయిరి జరుగుతున్నది. వారిమీద ఏమి యాక్షను తీసుకుంటారు?

(శ్రీ ఎన్. భాస్కరరావు—ఇది మాకు రావడంతోనే 1983, మేలో అప్పాయింటు చేయడం జరిగింది. సెప్టెంబరు 1983 లోపల రిపోర్టు ఇవ్వాలని చెప్పడం జరిగింది. మాదృష్టికి మార్చి,ఏప్రిల్, ఆ ప్రాంతంలో వచ్చింది. వెంటనే ఎంక్వయిరి వేసాము.

Electricity to all Villages in the State

140—

*1210 Q.--Sri V. Ram Bhupal Chowdary:—Will the Minister for Finance be pleased to state:

(a) whether the Government are aware that there are many villages in the State without Electricity:

(b) if so, the number of such villages in the State in general and in Kurnool District in particular: and

(c) by what time the Government can provide Electricity to all the villages in the State?

(శ్రీ ఎన్. భాస్కరరావు)—(ఎ) అవునండీ?

(బి) రాష్ట్రంలో 31—8—1983 నాటికి విద్యుచ్ఛక్తి లేని గ్రామాలు 6,560. కర్నూలు జిల్లాలో 55.

(సి) నిధుల సభ్యతను బట్టి రాష్ట్రంలోని గ్రామాలన్నింటిని 1990 నాటికి విద్యుదీకరించాలని తలచడమైనది.

(శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వాలని అంటే ఎంత పవర్ జనరేషన్ కావాలి?

(శ్రీ ఎన్. భాస్కరరావు: —అది తెలుసుకొని చెబుతాను. మన రాష్ట్రంలో రెవిన్యూ విలేజెస్ 27,221 ఉంటే 20,661 గ్రామాలకు విద్యుద్దీకరణ చేయడం జరిగింది. మన రాష్ట్రంలో హ్యామ్‌లెట్సు 82,750 ఉన్నాయి. రెవిన్యూ గ్రామాలు పర్సంటేజి తీసుకుంటే 76% చేసాము. హామ్‌లెట్సులో 25% చేసాము. అంటే 8,882 హ్యామ్‌లెట్సుకు ఎలక్ట్రిఫికేషను జరిగింది. మిగిలినవన్నీ అలాగే ఉన్నాయి. రెవిన్యూ గ్రామాలను, హ్యామ్‌లెట్సును కలుపుకుంటే 48% మాత్రమే మన రాష్ట్రంలో ఎలక్ట్రిఫికేషను అయింది.

(శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:—మొత్తం అన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇవ్వాలని అంటే ఫైనాన్షియల్ ఇంప్లికేషను ఎంత ఉంటుంది?

(శ్రీ యన్. భాస్కరరావు :— ఎంత ఫైనాన్షియల్ ఇన్‌వాల్వుమెంటు ఉంటుందంటే ఎస్టిమేటు తయారు చేయాలి. 1990 సంవత్సరంనాటికి మిగిలిన అన్ని గ్రామాలకు చేయాలని అనుకొంటున్నాము. ఈ సంవత్సరం వెయ్యి గ్రామాలకు కనెక్షన్ ఇస్తున్నాము.

(శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్): — 1990 సంవత్సరానికి అన్ని గ్రామాలకు విద్యుద్దీకరణ చేస్తామని మంత్రిగారు చెప్పారు. గ్రామాలు చేస్తే హ్యామ్‌లెట్సు ఉండిపోతున్నాయి. అందుచేత గ్రామాలు, హ్యామ్‌లెట్సు అన్ని కలిపి మొత్తం 1990 నాటికి పూర్తి చేయడానికి అస్కారం ఉందా, లేదా?

(శ్రీ యన్. భాస్కర రావు:— 1990 నాటికి వారికి రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు చేయాలని ప్రభుత్వ లక్ష్యం.

(శ్రీ వి. నాగేశ్వర రావు :—మన రాష్ట్రంలో ఈవేళ విద్యుత్తూత్పాదన ఎంత? మన గ్రామాలన్నింటికి ఇవ్వడానికి విద్యుచ్ఛక్తి ఉండగా ఎందుకు ఇవ్వలేక పోతున్నాము? 20,661 గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇచ్చామని అంటున్నారు. ఈనాడు ఆ గ్రామాలు రెండు, మూడు రెట్లు పెరిగితే దానికి ఎక్స్‌టెన్షను కావాలని అంటే కండక్టర్సు లేవు, పోల్సు లేవు అంటున్నారు. అందుచేత ఇదివరకు ఇచ్చిన

గ్రామాలకు ఎక్స్‌టెన్షను కావాలని అంటే ఇవ్వడానికి ఏమి చర్యలు తీసుకొంటారు? మొత్తం గ్రామాలకు ఎప్పటికి పూర్తి చేస్తారు?

(శ్రీ ఎన్. భాస్కర రావు :—ఇప్పుడే సమగ్రంగా చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం వెయ్యి గ్రామాలకు ఇవ్వడం జరుగుతుంది. కరెంటు 2500 మెగావాట్సు నుంచి 3000 మెగావాట్సు వరకు ఉత్పాదన అవుతున్నది. కరెంటు లోపం ఉందని అనుకోవడానికి లేదు. మన రాష్ట్రంలో కరెంటు ఉంది. ఇవ్వడానికి లైన్సు వేయాలి, అక్కడ తీసుకొనడానికి కంజ్యూమర్సు సిద్ధంగా ఉండాలి. కొన్ని స్ట్రీట్స్‌కు ఇచ్చి కొన్ని స్ట్రీట్స్‌కు ఇవ్వలేదని అంటే అది కూడా విచారణ చేద్దాము.

(శ్రీ వి. నాగేశ్వర రావు :—ఒక్కొక్క స్థంభానికి 250 రు.ల నుంచి 300 రు.ల వరకు ఎస్టిమేటు వేసి కట్టమని అంటే పంచాయతీలు కట్టలేక పోతున్నాయి. ఇదివరకు ఆ గ్రామం కవర్ అయి తరువాత పెరిగిన గ్రామాలకు ఎక్స్‌టెన్షను చేయనివి ఈ 20 వేల గ్రామాలలో 10 వేలు గ్రామాలు అయినా ఉంటాయి. వారు ఈనాడు విశాఖాలు కట్టే పరిస్థితులలో లేరు. వారి సంగతి ఏమి చేస్తారు?

(శ్రీ ఎన్. భాస్కర రావు:—ఈమధ్య హరిజన వాడలలోని విధులలో కరెంటు ఫ్రీగా వేద్దామని నిర్ణయించాము. పంచాయతీవారు డబ్బు కట్టలేక పోతే నేను ఏమి చేయగలను, ఎక్కడి నుంచి తేగలను. కనుక ఆ డబ్బు ఎట్లాగ సర్దుకుందామని ఆలోచించి చేయాలి. కొంతమంది సభ్యులతో—అపోజిషను లీడర్సుతో, మా పార్టీనుంచి కొంతమంది సభ్యులతో ఆఫీసర్సుతో ముఖ్యమంత్రి గారి సమక్షంలో మీటింగు పిలిచి చర్చించాలని నిర్ణయించడం జరిగింది.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఇప్పుడు మంత్రిగారు చెప్పిన దాని ప్రకారం హ్యామ్‌లెట్సును కూడా కలుపుకుంటే ఆంధ్ర ప్రదేశ్‌లో ఎలక్ట్రిఫికేషను చేసిన గ్రామాల పర్సంటేజి 48%. అటువంటప్పుడు ఈ సంవత్సరం టార్గెట్

వెయ్యి గ్రామాలు అని పెడితే 1990 కి ఏ విధంగా పూర్తి చేయగలరు? ఇక మిగిలింది 6 సంత్సరాలు మాత్రమే. 6 సంవత్సరాలలో ఈ ప్రకారం ముందుకు వెళితే 6 వేల గ్రామాలు మాత్రమే అవుతాయి. సంవత్సరం కోటా టార్గెట్ ను 3/4 ఇంక్రీజు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? వచ్చే బడ్జెటులో అయినా ఎక్కువ నిధులు కేటాయించడానికి ప్రభుత్వం పరిశీలన చేస్తుందా?

శ్రీ ఎన్. భాస్కరరావు :—రాష్ట్రంలోని గ్రామాలు, హ్యామ్‌లెట్సు ఏవైతే ఉన్నాయో వాటికన్నింటికి ఈ రోజునే విద్యుచ్ఛక్తి ఇవ్వాలని అంటే 107, 110 కోట్లు వరకు కావాలని ఎస్టిమేటు చేశారు. ఈ సంవత్సరం వెయ్యి గ్రామాలకు పెట్టారు. వచ్చే 6 సంవత్సరాలలో ఎట్లాగ పూర్తి చేస్తారని అన్నారు. ఈ సంవత్సరం ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు తక్కువ ఇచ్చాము. వచ్చే సంవత్సరంలో పెంచకూడదని ఎక్కడ ఉంది? దానికి ఇప్పుడే హామి ఇవ్వవలసిన అవసరం లేదు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు, హ్యామ్‌లెట్సుకు సర్దాలనే భావంతో ప్రభుత్వం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి) :—ఇప్పుడు రెవిన్యూ గ్రామాలు 20 వేలు ఎలక్ట్రిఫికేషను చేసామని మంత్రిగారు అన్నారు. మన రాష్ట్రంలో హర్యానా పాటరన్ స్కీము క్రింద కేవలం బల్బులు ఎలిగిస్తే రెవిన్యూ గ్రామం ఎలక్ట్రిఫికేషను అయినట్లుగా లెక్క వేస్తారా? అలాగ వేస్తే వచ్చిన అంకెలా ఇవి. మన రాష్ట్రం సర్ ప్లస్ పవర్ స్టేట్ అని ఫొల్సు, మిస్‌లీడు ఇంప్రెషను ఉంది. తమిళనాడు డెఫిసిట్ స్టేట్ అని ఒక మిస్‌లీడు ఇంప్రెషను ఉంది. మన రాష్ట్రం కన్నా తమిళనాడులో ఎక్కువ ఎలక్ట్రికల్ పంపుసెట్సు ఎనర్జయిజు అయిన మాట నిజమా? ఈ సంవత్సరం డిస్ట్రిబ్యూషను చాలా వీక్ అవుతున్నది. ట్రాన్స్ ఫారము మొదలైన మెటీరియల్సు కోసం డబ్బులేక ఆర్డరు వేయడంలో ఆలస్యం జరిగి మెటీరియల్సు మొత్తం స్తంభించిపోయిన మాట నిజమా?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు:—అధ్యక్షా, మెటీరియల్ స్తంభింప చేయడానికి అస్కారం లేదు. ఎందుకంటే కిందటి సంవత్సరం మీద ఈ సంవత్సరం తగ్గించింది 25 కోట్ల రూపాయలుతో ఈ బడ్జెట్‌లో ఈ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువారికి. లాస్టియర్ చేసినట్లుగా ఈ సంవత్సరం ఎందుకు చేయడం లేదో అర్థము కావడం లేదు. తెలుసుకుంటాము. అయితే ట్రాన్స్‌ఫార్మర్సు మాడి పోతున్నాయి, చెడిపోతున్నాయి అని చెప్పారు. మొన్నే ఒక క్వశ్చన్ వేసినారు ట్రాన్స్‌ఫార్మర్ మీద కొత్త రకం ట్రాన్స్‌ఫార్మర్సు ఆల్ వెదర్ ప్రూఫ్స్ అవి ఇట్లా అయిన ఎక్కడోఉంటాయి కనుక అలాంటి కొత్తరకం వచ్చాయి. దీన్ని కూడా తీసుకుని ఇక్కడ రీప్లేసు చేద్దాము అని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటూ ఉంది. కనుక ఆలాంటి సందర్భాలలో అన్ని గ్రామాలకు వారియావాలో ఒక బల్బు వెలిగి స్తేనే రెవెన్యూ విలేజి అంటున్నారు. ఈ రెవిన్యూ విలేజస్ గురించి తెలుసుకున్నాను. కేంద్రంనుంచి ఇంకా ఏమైనా నిధులు వస్తాయే మో ఆర్. యి. ని. వారి నుంచి ఇంకా ఏమైనా నిధులు వస్తాయేమో చెప్పమని అడిగితే ఆఫీసర్సు ఏమి చెబుతున్నారు అంటే రెవిన్యూ

విలేజెస్ అని ఇప్పుడు మనకు 27,000 గ్రామాలు డిక్లేరు అయి ఉన్నాయి రాష్ట్రంలో. ఇప్పుడు సడన్‌గా ఈ హేమ్లెట్లుని కూడ రివెన్యూ విలేజెస్ అని డిక్లేరు చేస్తే మనకు ఏదైనా నిధులు వస్తాయేమో కేంద్రం నుంచి ఆలోచన చేయమని కూడా చెప్పడం జరిగింది. వారు ఏమి చెప్పారు అంటే అది ప్రత్యేకంగా ఒక్క ఎలక్ట్రిఫికేషను కొరకు మాత్రమే చేయవలసి ఉంటుంది లేకపోతే రివెన్యూ విలేజెస్ అన్నీ డిక్లేరు చేస్తే దానికి మళ్లీ వేరే విధంగామా అంతా చేయవలసి ఉంటుంది కనుక రాష్ట్రంలో ఈ విధంగా చేయండి, చేయడానికి అవకాశం ఉంటుందేమో తెలుసుకోమని చెప్పి, ఆలోచన చేయమని చెప్పి ప్రభుత్వం వారు ఆఫీసర్లను అడగడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఇప్పుడు మంత్రిగారు ఈ 27,000 గ్రామాలు ఎలక్ట్రిఫై అయినాయి అంటున్నారు. అసలు ఎలక్ట్రిఫై అయ్యాయి అంటే ఇప్పుడు జైపాల్ రెడ్డిగారు చెప్పిన పద్ధతిలో ఊరి జయట ఒక ట్రాన్స్‌ఫార్మరు వేసి ఒక బుగ్గ వెలిగించి ఎలక్ట్రిఫై అయిందని చెబుతున్నారు. దానితోకడుపునిండదు. గుర్రపు బండికి ఒక మీటరు కర్ర కట్టి దానిముందు గడ్డి పెట్టాడట. అది ఎంత ఉరికినా అది అందదు. అట్లా ఉన్నది మన మంత్రిగారు ఇచ్చే కరెంటు. ఎందుకని అంటే అప్పుడు ఆ బల్బు వేస్తే ఇక వస్తుందని రైతులు ఆయిల్ పంపులు అమ్ముకుని మోటారు పంపులు కొనుకున్నారు. రెండు వేలు, మూడు వేలు పెట్టారు ఒక్కొక్క బావిమీద కొన్ని వందరూపాయలు మెటీరియల్ కొరకు అవి ఆపుచేశారు. కనీసం ఇట్లాంటి వాటికి అయినా ఏ గ్రామాలలో అయితే బల్బు వెలిగించారో అటువంటి గ్రామాలలో అయినా వ్యవసాయదారుల అవసరాలు తీర్చడానికి వెంటనే ఇస్తారా?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు:— ఇక బల్బు కాదు. ఎన్ని బల్బులు అయినా వెలిగించడానికి అవకాశం కల్పించబడి ఉందని విన్నాను. జైపాల్ రెడ్డిగారు మదార్సిలో పంపుసెట్లు ఎక్కువ ఉన్నాయి అన్నాను. వాస్తవమే. పంపుసెట్లు ఎక్కువ పెట్టుకున్నా రే తప్ప అది ఎలక్ట్రిసిటీ ఎక్కువ ఉండడం అని కాదు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—వారు ఎలక్ట్రిసిటీ ఎక్కువ కన్‌స్యూమ్ చేస్తున్నారు కనుక అది డెఫిసెట్ స్టేటు అయింది. మన రాష్ట్రంలో కన్‌స్యూమ్ చేసే కెపాసిటి లేదు కనుక సర్‌ప్లస్ అయింది. కన్నెప్పు అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి దయచేసి.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు: — ఈ మధ్యనే మదార్సు ఇంధనం మంత్రిగారువచ్చారు. నా దగ్గరకి, ఎన్. రామచందర్ గారు అక్కడ పంపుసెట్లు ఎక్కువఉంటే ఉండవచ్చు. కాని అక్కడ 50 పర్సంటు పవర్ కట్ ఉన్నది. మన రాష్ట్రంలో కూడా చాల తృప్తిగా ఉన్నదని మనవి చేస్తూ ఉన్నాను.

Sri S. Jaipal Reddy:— Sir, Tamil Nadu is right now generating more quantum of power than our State. It has resorted to effect more utilisation because of its greater requirements.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :—అది ఇన్‌స్టాల్డు కెపాసిటీయేగాని ఈ మధ్య వాళ్లకి కల్నాకం వచ్చిన కారణంగా వాళ్లకి అట్లా వస్తుందేమో.

(శ్రీ ఎస్. విజయరామరాజు (నాగూరు) :—మనది సర్ప్లస్ స్టేటు అంటున్నారు మంత్రిగారు. ఆ 28 వేల గ్రామాలలో దాదాపు సగము పైచిలుకు మా రెండు జిల్లాలలోను ఉన్నాయి. నా కాన్స్టిట్యూయన్సీలో ఇప్పటిదాకా 85 పర్సంటు గ్రామాలు ఎలక్ట్రిఫై కాలేదు, కాబట్టి ఏదైనా స్పెషల్ ప్లాను క్రింద ఆర్. ఇ. సి స్కీమో లేకపోతే క్లస్టర్ స్కీమో ఏదో చేసి మొత్తం రెండు మూడు సంవత్సరాలలో ఎలక్ట్రిఫై చేస్తారా? లేదా?

(శ్రీ నాదెండ్ల భాస్కరరావు :—అధ్యక్షా, తమరు కూడా ఆ జిల్లా వాస్తవ్యులే. నాకు తెలుసు. ఆ ప్రాంతంలో ఆర్. ఇ. పి. స్కీము పెట్టడం జరిగింది. ఆ మూడు నాలుగు జిల్లాలకు ఆర్, ఇ. సి, స్కీమును ఎక్స్టెండు చేసి కరెంటు వారు తీసుకున్నారు. దానిలో కొంత ఫారెస్టు ఏరియా ఉండడం వల్ల పర్మిషన్ తీసుకోవడంలో కొంత ఆలస్యం జరిగిందే తప్ప ఆ మూడు నాలుగు జిల్లాలకు ఆర్. ఇ. సి. స్కీములో చక్కగా కరెంటు అందించడానికి ఎలాంటి అభ్యంతరము లేకుండా పత్రకాలు అన్నీ వేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

(శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి (గద్వాల) :—అక్కడ ఎలక్ట్రిసిటీ ఎట్లా ఉన్న మంత్రిగారి జవాబులో మాత్రం ఓల్టేజి కనబడడంలేదు. ఓల్టేజి డౌన్ అవుతున్నది. డబ్బులు లేవు అనే మిషతో. వెయ్యి గ్రామాలు ఎలక్ట్రిఫై చేస్తామని మంత్రిగారు అంటున్నారు. వాటిని స్టేటు గవర్నమెంటు డబ్బుతో చేస్తారా లేక కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే డబ్బుతో చేస్తారా ?

(శ్రీ నాదెండ్ల భాస్కరరావు :—ఇంతకుముందే గౌరవ సభ్యులు నాకు లెటరు వ్రాశారు. జవాబు కూడా వ్రాసివట్లు నాకు జ్ఞాపకము. అది వస్తుంది. కొన్ని వాళ్లు చేస్తారు. కొన్ని మనం చేస్తాము.

(శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్):—మన రాష్ట్రంలో ప్రొడ్యూసు చేస్తున్న ఎలక్ట్రిసిటీ ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటున్నది ఎంత?

(శ్రీ నాదెండ్ల భాస్కరరావు :—ఆ వివరాలు అన్నీ చెప్పాను. ఇతర రాష్ట్రాలకంటే జనరేషన్ ఇన్స్టాలు కెపాసిటీ మనదే బాగా ఉంది. ఏ రాష్ట్రానికి తీసిపోలేదు.

(శ్రీ కె. వెంకటేశ్వరరావు :— ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటున్నది ఎంత ?

(శ్రీ నాదెండ్ల భాస్కరరావు:— ఇతర రాష్ట్రాలకు అమ్ముకోవడం అనే దాని కంటే దక్షిణ రాష్ట్రాలు అంతా కలిసి ఒకరికి ఒకరు ఆదుకోవాలనే ఉద్దేశంతో మా సూలుగా జరుగుతూ ఉండే విషయాలు. మన దగ్గర ఎక్కువగా ఉంటే ఇతర రాష్ట్రాలకు ఆ గ్రిడ్ నుంచి ఇవ్వడం జరుగుతూ ఉంటుంది. గ్రిడ్ తు వచ్చినప్పుడు కూడా ప్రక్క రాష్ట్రాలకు మనం అందించగలిగినాము. మద్రాసుకి ఇచ్చినాము, మధ్యప్రదేశ్ కి కూడా పంపించడం జరిగిందని మనవి చేస్తున్నాను.

(శ్రీ కె. వెంకటేశ్వరరావు:— ఈ ప్రోబ్లెమ్ క్రియేటు కావడానికి ప్రధాన కారణం డిస్ట్రిబ్యూషన్ సైడు మనము పూర్తిగా వెనకబడి ఉన్నాము అన్న సంగతి మంత్రిగారి దృష్టికి వచ్చిందా ?

(శ్రీ) నాదెండ్ల భాస్కరరావు :— నేను పూర్తిగా వానితో ఏకీభవిస్తున్నాను. నాకు ఎలాంటి అభ్యంతరం గాని సందేహం గాని లేదు. డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ మన రాష్ట్రంలో బాగాలేదు. జనరేషన్ బాగా చేస్తున్నారు గాని డిస్ట్రిబ్యూషన్ సరిగా లేదని నేను ఆఫీసర్సుని అడగడం జరిగింది. చైర్మన్‌ని పిలిపించి కూడా జరిగింది.

(శ్రీ) కె. లక్ష్మారెడ్డి (చేవెళ్ళ) :— ఇప్పుడు గ్రామాలలో కరెంటు ఇవ్వడానికి వాలంటరీలోను కంట్రిబ్యూషను అనే పద్ధతిలో కంపల్సరీ లోను కంట్రిబ్యూషన్ చేస్తున్న విషయం వాస్తవమేనా ? సూపర్ ధర్మల్ బ్రెజునుతో మన శాతారావుగారు కొత్త కొత్త స్కీములో ఈ స్కీము ఒకటి ప్రారంభించిన మాట వాస్తవమేనా ? రెండవది, కండక్టరు మరియు ట్రాన్సుఫార్మర్సు శాంక్షన్ స్కీమ్సుకి పార్టేజి ఉన్న మాట వాస్తవమేనా ?

(శ్రీ) నాదెండ్ల భాస్కరరావు:— మొట్టమొదటిది వాస్తవమే, రెండవది తెలుసుకుంటాను అధ్యక్షా.

9.20a.m Sri M. Venkaiah Naidu.— Just now the Hon'ble Minister usec a word.

చైర్మన్‌ను పిలిచి What is wrong? అన్నారు. ఈ సభా సాంప్రదాయానికి అనుగుణంగా ఆ పదము ఉందని మీరు భావిస్తున్నారా ?

మిస్టర్ స్పీకర్ :— What is wrong ?

(శ్రీ) ఎం. వెంకయ్య నాయుడు:— Whaat is wrong? అంటే యేమిటి ?

మిస్టర్ స్పీకర్ :—యేమైనా బొరబాట్లు చేస్తే చెప్పడం What is wrong? వేయడం.

(శ్రీ) ఎన్. భాస్కరరావు:— ఎనెర్ట్ చేస్తున్నాము, అజమాయిషీ చేశాము అని అర్థం.

మిస్టర్ స్పీకర్ :— what is wrong? తప్పు యేమి ఉంది ?

(శ్రీ) ఎం. వెంకయ్య నాయుడు :—What is wrong? పార్లమెంటరీ సాంప్రదాయం అంటారా ?

మిస్టర్ స్పీకర్ :— చూస్తాను. I will examine it. మీరు అన్నారు కనుక ఎగ్జామిన్ చేస్తాను.

(శ్రీ) ఎం. వెంకయ్య నాయుడు— తమరు చూసి చెప్పండి. లేకపోతే రేపటి నుంచి అందరూ వేస్తారు. What is wrong? అది నా భయం.

(శ్రీ) కె. రాజారెడ్డి (హుజూరాబాద్) :—గౌరవ సభ్యులు జరిగే దానికి జరగబోయే దానికి పెలవిచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న విషయం వారి దృష్టికి తెస్తున్నాను. అధిక వర్షాలతో తెలంగాణా ప్రాంతం వరంగల్లు, కరీంనగర్, ఆదిలాబాదులో కాక ఆంధ్రా ప్రాంతాలలో కూడా చాలా నష్టాలు జరిగినాయి.

Expunged as ordered by the chair.

సభ్యులకు తెలుసు కరీంనగర్. జిల్లాలో 250 గ్రామాలలో చాలా వరకు స్తంభాలు కూలిపోయి 25 ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి లెక్కకు మించి వైర్లు పాడైపోయినాయి. అది జరిగి 13 రోజులయినా ట్రాన్స్‌ఫార్మర్స్ ఫిట్ కాలేదు. కరెంటు స్తంభాలు లేవు. రైతులు నానా యిబ్బందులు పడి వేసిన వైర్లకు నష్టం జరుగుతోంది. అది అక్కడ అధికారులు దృష్టికి తీసుకువచ్చినా కేంద్రం నుంచి సప్లయి కాలేదనే విషయం వస్తున్నది. ఇది యీ ప్రశ్నకు సంబంధం లేకపోయినా తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ జిల్లాలకు తొందరగా అందచేస్తే ఆ రైతులు బాగుపడతారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :—ఆ ఫ్లడ్ ఎఫెక్టెడ్ ఏరియాలో కొన్ని కరెంటు పోల్స్ పడిపోయి చాలా దెబ్బ కూడా జరిగింది. అవి మా దృష్టికి వచ్చినాయి. అక్కడ యుద్ధ ప్రాతిపదిక మీద వాటిని వెంటనే రెస్టోర్ చేయాలని చెప్పడం జరిగింది. వారు ఆ పని మీదనే ఉన్నారని, ఎలక్ట్రిసిటీ బద్దుల మీద డిస్కషన్ వచ్చినప్పుడు ఆ విషయాలకు వివరాలు చెబుతానని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ మదనమోహన్ (సిద్దిపేట) :—ఈ అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి యింతకు ముందు డబ్బులు వచ్చేవి మార్చి తర్వాత ఆపివేసినట్లు తెలిసింది. అది డిపార్టుమెంటు యిన్ ఎఫిషియన్సీ వల్లనా లేక యితర కారణాలు యేమిటి ?

శ్రీ ఎన్. భాస్కరరావు :— దీనికి ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు బద్దుల మీద డిస్కషన్ వచ్చినప్పుడు చెబుతాను. ఆ వివరాలు యిక్కడ లేవు. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు కనుక ఆ వివరాలు లేవు.

శ్రీ ఎ. మదనమోహన్ :—యిప్పుడు వివరాలు లేవు అనడం బాగా లేదు. ఈ ప్రశ్నకు ఉత్పనం కాదని వివరాలు లేవని అనడంసబబుగా లేదు. అది కాకపోతే యే విధంగా దీనిని పునరుద్ధరించడలచుకున్నారు ?

శ్రీ ఎన్. భాస్కరరావు :—ఆ వివరాలన్నీ అప్పుడు డిస్‌కస్ చేసుకోవచ్చును.

శ్రీ బి. సమ్మయ్య :— ఈ రెవెన్యూ విలేజ్ వేరుగాను, హేమ్‌లెట్స్ వేరుగాను చేయడం వల్ల రెవెన్యూ గ్రామాలు ఎలక్ట్రిఫికేషను అయిపోయి హేమ్‌లెట్స్ అట్లాగే మిగిలిపోతున్నాయి. ఒక గ్రామ పంచాయతీ క్రింద ఉన్నటువంటి హేమ్‌లెట్స్ దగ్గర దగ్గరగా ఒక వార్డు నుంచి మరొక వార్డుకు ఆ విధంగా ఉన్నవి. ఉన్నాయి. కాని అవి హేమ్‌లెట్స్ అనే ఉద్దేశ్యంతో ఎలక్ట్రిఫికేషన్ కాకుండా పోతోంది. కనుక ఒకే గ్రామ పంచాయితీని యూనిట్‌గా తీసుకొని ఎలక్ట్రిఫికేషన్ చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ? మరియు 1976 నుంచి ఎం. ఎల్. ఏ. లుకోటా క్రింద యిచ్చినటువంటి గ్రామాలు యింతవరకు కేవలం ఒక బల్బ్ వెలిగించి పూర్తిగా ఎలక్ట్రిఫికేషన్ కానివి ఉన్నాయి. ఎం. ఎల్. ఏ. కోటాకు ఉపయోగం లేకుండా ఉంది. అటువంటి వాటికి వెంటనే ఆర్డర్స్ యిస్యూ చేసి పెండింగులో ఉన్న పనులు పూర్తి చేయడానికి పూనుకోవాలి.

(శ్రీ ఎన్. భాస్కరరావు :—మొదట సూచన ఆలోచన చేస్తాము. రెండవ సూచన యిది వరకు ఎం. ఎల్. ఏ. లకు యిచ్చింది యేదో ఒక బల్క్ వెల్లించి కారన్నారు తెలుసుకొని ఆర్డర్స్ పంపించడం జరుగుతుంది.

Purchasing of Tractor by Managing Director of Setwin from setwin funds

69—

*401–Q.–Sri Indrasena Reddy :—Will the Minister for Labour be pleased state:

(a) whether the Chairman and Managing Director of Setwin (Transport wing) purchased a Tractor out of the funds of Setwin; and

(b) if so, the action taken against the misappropriation?

కార్మిక ఉపాధి కల్పన శాఖా మంత్రి (శ్రీ ఎం. రామచంద్రారావు) :—

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

ఎన్. ఇంద్రసేనారెడ్డి:— మొదటి ప్రశ్నకు ఎమ్. డి. ట్రాక్టర్ కొన్నారా అంటే లేదు అన్నారు, ట్రాక్టర్ కొన్నారో లేదో కాని ట్రక్కర్ కొన్నారా చెప్పండి.

(శ్రీ ఎం. రామచంద్రరావు:— సెట్విన్ సంస్థకు ట్రక్కరు, యితర వాహనాలు కొన్నారు. వీటి వివరాలు ఉన్నాయి. కాని ట్రాక్టర్ మాత్రం కొనలేదు.

(శ్రీ ఎన్. ఇందసేనారెడ్డి:— ట్రక్కర్ యెందుకు కొన్నారు ? సెట్విన్ కొరకు ట్రక్కరు కొనవలసిన అవసరం యేమి ఉంది ? సెట్విన్ సంస్థ కొన్ని బస్సులు పెట్టి కొన్ని రూట్స్‌లో నడిపించాలనుకున్నారు. అటువంటి పరిస్థితులలో టక్కర్ యెందుకు కొనవలసి వచ్చింది ? దీని ఉపయోగం యేమిటి ? యెంత నడిపినారు ? దీనివల్ల రిట్రన్స్ వచ్చినాయా ? లేకపోతే ఎమ్. డి. పర్సనల్‌గా వాడుకున్నారా ? చెప్పండి.

(శ్రీ ఎం.రామచంద్రరావు:— ట్రక్కరు సెట్విన్ సంస్థ నడపడానికి వారి ఆఫీసు పర్పస్ కొరకు కొన్నారు, వాటి వివరాలు ఉన్నాయి. అది యెప్పుడో క్లోజ్ అయిపోయింది. ఇప్పుడు సెట్విన్ సంస్థకు బస్సులకు యేమీ సంబంధం లేదు.

(శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— ట్రక్కరు ఆఫీసుకు యెందుకు కొన్నారు ? దీని యొక్క పర్పస్ యేమిటి ? అసలు యీ సెట్విన్ సంస్థను స్టార్ట్ చేసినప్పుడు 100 బస్సులు కొనాలి అనుకున్నారు. ఆ కొనాలనుకున్నప్పుడు యీ ట్రక్కరు అప్పుడే కొనాలని నిర్ణయం జరిగిందా ? లేకపోతే ఎం. డి. వారి యిష్ట ప్రకారం కొన్నారా ? కొన్న తరువాత యెన్ని ఉపయోగించినారు ? యెన్ని కిలోమీటర్లు నడిచింది చెప్పండి.

(శ్రీ) ఎం. రామచంద్రరావు:— అధ్యక్షా, ట్రక్కరు కొన్నది అప్పుడే. అది ఆఫీసు వర్పస్ కొసమే కొన్నారు. యెన్ని కిలోమీటర్లు నడిచింది వివరాలు లేవు.

(శ్రీ) ఎన్. జయపాల్ రెడ్డి:—సెట్వీన్ సంస్థను స్థాపించినప్పుడు యీ బస్సు రూట్స్, మినీ బస్సు రూట్స్ ప్రధాన కార్యక్రమంగా ఉండేది. ఇప్పుడు దీనికి నష్టం వచ్చిందుకు ప్రస్తుతం వైండప్ చేయడం, తర్వాత సెట్వీన్ చేస్తున్న కార్యక్రమాలు యేమిటి? ఈ ట్రాన్స్‌పోర్టు బిజినెస్ పెట్టడం వల్ల యెంత నష్టం వచ్చింది? యీ ట్రాన్స్ పోర్టులో పనిచేసేవారిని మీ ఆర్. టి.సి. కి పంపించ గలరా?

(శ్రీ) ఎం. రామచంద్రరావు:— ఈ బస్సులు వల్ల నష్టం వచ్చినప్పుడు ఆర్. టి. సి. కి ఆ బస్సులు హండోవర్ చేయడం జరిగింది. అప్పుడు బస్సుకు ఒకరిద్దరు చొప్పున ఆర్. టి. సి. వారు ఉద్యోగాలు కూడా యివ్వడం జరిగింది దీనికి యెంత నష్టం వచ్చింది యిప్పుడు ఆ వివరాలు నా దగ్గరలేవు.

(శ్రీ) ఎన్. జయపాల్ రెడ్డి:— ట్రయినింగ్ ఫెసిలిటీస్‌కు పరిమితం అయ్యే సంస్థకు యీ ట్రక్కరు యెందుకు అవసరం అయింది? ట్రాన్స్‌పోర్టు ఉన్నప్పుడు చెకింగ్ కొరకు ట్రక్కరు లాంటివి ఉండి అవసరం ఉంటే అర్థంచేసుకోవచ్చును. ఇక్కడ సెట్వీన్ యొక్క ప్రధాన కార్యక్రమం అయినటువంటి యీ మినీ ట్రాన్స్‌పోర్టును వైండప్ చేసి దీనిని ఆర్. టి. సి. కి హాండోవర్ చేసిన తర్వాత యిప్పుకు ఉండే కార్యక్రమాలకు ఆ వెహికిలు అవసరం అని భావిస్తున్నారా? లేకపోతే యిప్పుడు ఆలోచిస్తారా?

(శ్రీ) ఎం. రామచంద్రరావు:—సభ్యుల ఆవేదన నాకర్థమయింది. సెట్వీన్‌కు 12 వెహికల్స్ వున్నాయి. ఇవి ట్రెయినింగునకు ఎంతవరకు అవసరమో దాన్ని సమగ్రంగా ఆలోచన చేసిన తరువాత, అవసరములేని వెహికల్స్‌ని ప్రభుత్వానికి ఇస్తాము. 9.30 a.m

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు:—మంత్రిగారికి తెలిసినట్లులేదు. ట్రక్కర్ ఎందుకు కొన్నారు? ట్రెయినింగ్ అయ్యేవారికి ట్రాక్టర్ తీసుకొని పోయే దానికి కొన్నారా?

(శ్రీ) ఎన్. ఆంధ్రసేనారెడ్డి:— వారు మొత్తము సెట్వీన్ బస్సులను తీసివేశామని అన్నారు. సెట్వీన్ సంస్థకు ఇంకనూ బస్సులున్నాయి. ప్రయివేటు వాళ్లు నడుపుతున్నారు. రోజుకు రూ. 150 ల చొప్పున రోజూ కొంతమంది డబ్బు కడుతున్నారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ట్రెయినింగునకు 8 బస్సులే ఉన్నాయని అంటున్నారు. ఈ 8 బస్సుల ట్రెయినింగులో ఎంతమంది విద్యార్థులు వుంటున్నారు? వారికి ఏ విధంగా ట్రెయినింగు యిస్తున్నారు?

(శ్రీ) ఎం. రామచంద్రరావు:—పెద్ద బస్సులు ఇంతకు ముందే తీసుకొన్నారు. చిన్న బస్సులను టెనర్ షిప్ క్రింద వారికి యివ్వబడినవి. వాళ్లు రూ. 100 లు ఆపైన బ్యాంకునకు కడుతున్నారు. వాటినన్నిటిని ఆర్.టి.సి వాళ్లు చూస్తున్నాము, మొత్తము బస్సులన్నీ ఆర్.టి.సి. ఆధ్వర్యములో నడుస్తున్నవి.

L. A. Q. *418–(O)–Postponed from 23-8-1983 for further supplementaries.

77—

Granting of land to Vinobha Ashram in Neredmet Village in Secunderabad

శ్రీ పి. మహేంద్రనాథ్:—(ఎ) లేదు.

(బి) (సి) మరియు (డి) ఉత్పన్నము కాదు.

శ్రీ ఎమ్. ఎమ్. జె. థామస్ చౌదరి (డిచ్‌పల్లి):—ఉత్పన్నము కాదని అన్నారు. ప్రభుత్వపు భూమియని మా దగ్గర ప్రూఫ్ వుంది. ఆచార్య వినోబాభావే ఆశ్రమం పేరుమీద సర్వే నెం. 278/1 తో పట్టా వుంది. ఎవరు దానిని కొన్నారు? అక్కడ వినోబాభావే ఆశ్రమం స్థాపించడానికి ప్రభుత్వానికి ఏమైనా రెప్రజెంటేషన్ పెట్టుకున్నారా లేదా?

శ్రీ పి. మహేంద్రనాథ్:—ఇది ప్రభుత్వముయొక్క పొరంబోకు ల్యాండ్ ఒకప్పుడు నిజాం గారిది. భూదాన యజ్ఞ బోర్డు వారికి భూదాన యజ్ఞం క్రింద భూమిలేని పేదవారికివ్వమని యిచ్చారు. అపుడు వారికి ఆ అధికారము లేదు. ఇది సరఫకాస్ గ్రామం. నిజాం డొమినియన్‌లో రెండు రకాల గ్రామాలున్నాయి. ఒకటిది దివాని గ్రామం అంటే ప్రభుత్వ గ్రామం. రెండవది సరఫకాస్ గ్రామం. ఆయన స్వంత ఖర్చు కొరకు వుంచుకొన్నది. అందులో ఈ మల్కాజిగిరి అనేది సరఫకాస్ గ్రామం. ఆ సరఫకాస్ గ్రామంలో వున్నది ఈ సర్వే నెం. 278/1. అయితే ఈ నెంబరుతోబాటు మిగతా కొన్ని నెంబర్లు కూడా ఆయన యిచ్చారు. అయితే ప్రభుత్వము విచారణచేసి, ఇది న్యాయ సమ్మతము కాదు, భూదానము క్రింద అప్పటి నిజాం దీనిని ఇచ్చే అధికారము లేదని చెప్పడం జరిగింది. చివరకు వారు తిరిగి హైకోర్టులో రిట్ వేశారు. హైకోర్టు విచారించి ఏమన్నారంటే, తహశీల్‌దారును విచారించి, ఏది న్యాయమో చెప్పమని అన్నారు. తహశీల్‌దారు విచారించి, భూదాన యజ్ఞ బోర్డు వారు యింకో 25 ఎలాటీస్ పెట్టుకొన్న అర్జీలను కొట్టివేశారు. అందులో కొంతమంది ఆర్.డి.ఒ. లకు అపీల్ చేసుకొన్నారు. అది విచారణలో వుంది.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—ఈ ప్రశ్న ఇంతకు ముందే ఎందుకు వాయిదా పడిందంటే, మంత్రిగారు దయతో కొన్ని వివరాలు చెప్పారు. సర్వే నెం. 278/1 యొక్క విస్తీర్ణము 10 ఎకరాలున్నది. ఇది నిజాం అత్తది అల్లుడు దానం చేసినటుగా వుంది. ఆయన భూదానము వారికిచ్చారు ఇది ప్రభుత్వపు భూమియని మంత్రిగారు అన్నారు. 278 సర్వే నెంబరు యొక్క విస్తీర్ణము 200 ఎకరాలు. ఈ ప్రభుత్వపు భూమి ఎవరి ఆధీనములో వుంది? అది అక్రమమైన ఆధీనం కాదా? వారిని తొలగించడానికి మీరు తీసుకొన్న చర్య ఏమి? సర్వే నెం. 28/1 పైన ఎవరు పొసెషన్‌లో వున్నారు? మొత్తము సర్వే నెం. 278 పైన ఎవరు పొసెషన్‌లో వున్నారు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— మొన్న ఇదే ప్రశ్న వారు అడిగారు. ఇది 236.84 ఎకరాలున్నది. 58 హరిజనులకు, ఇతర బీదలకు నివేశన స్థలాల క్రింద 3 ఎకరాలు యిచ్చారు. వాటర్ వర్క్స్ డిపార్టుమెంటుకు 11 ఎకరాలు, రామకృష్ణ మిషన్ వారి ఆసుపత్రి కొరకు 2 ఎకరాలు, గుడిసె వాసులకు 5 ఎకరాలు, కేశవనగర్ కాలనీ వాసులకు 5 ఎకరాలు, సర్వోదయనగర కాలనీకి 3 ఎకరాలు రిజైర్డు ఎయిర్ వింగ్ కమాండరు అధీనంలో 10 ఎకరాలు వుంది. వ్యవసాయదారులు సాగు చేయుచున్నది; 71.9 ఎకరాలున్నది. రాళ్ళు కొట్టే వాళ్ల అధీనంలో 3 ఎకరాలున్నది. గట్టు, గుంటలు 50 ఎకరాలున్నది. అక్కడక్కడ చిన్న చిన్న భూఖండాలుగా వున్నది 67.84 ఎకరాలు. మొత్తము 236.84 ఎకరాలున్నది.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— వాను చెప్పినట్లుగా కొంత భూభాగము ప్రభుత్వ అధీనములోనే వున్నట్లు స్పష్టమవుతున్నది. మరికొంత భూమి ప్రభుత్వ అనుమతి లేకుండానే కొందరు ఆక్రమించినట్లు స్పష్టమవుతున్నది. ఒక రిజైర్డు ఎయిర్ వింగ్ కమాండర్ క్రింద 10 ఎకరాలు అధీనంలో వుందంటే – ఇది అర్బన్ ల్యాండ్, ఎకరా రూ. 5 లక్షలు విలువ చేస్తున్నది. ఒక వ్యక్తి క్రింద 10 ఎకరాలు అధీనంలో వుందంటే ఇది ఎలా జరిగింది? మిగతా హరిజనుల వారికి ఇండ్ల స్థలాల క్రింద కొంత భూమి యిచ్చారని అన్నారు. అది ప్రభుత్వము యిచ్చిందా? హరిజనులు కొంత భూమిని దున్నుకుంటున్నారని అన్నారు. హరిజనులు దున్నుకుంటే మంచిదే. కాని హరిజనులను ముందుపెట్టి, వారి వెనక ఆక్రమణదారులు భూమిని ఆపరేట్ చేస్తూ వుంటారు. ఆ వివరాలు చెబుతారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇపుడే మనవి చేసినట్లు, ఇందులో దాదాపు 89 మంది వెళ్ళి సిటీ సివిల్ కోర్టులో దావాలు వేసి, స్టే తెచ్చారు. ఇపుడు మనవిచేసినట్లు తహశీల్దారు చేసిన తీర్పుకు భిన్నంగా ఆర్. డి. ఒ. దగ్గర అపీల్ వేశారు. పెండింగులో వుంది. కొద్ది మంది వారన్నట్లుగా, ఇటు సివిల్ కోర్టులోను, అటు రెవిన్యూ కోర్టులోను కొందరు వున్నారు. వారిని గురించి శాసన రీత్యా అవసరమైన చర్యలు తీసుకొంటాము.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— మంత్రిగారి నిస్సహాయ స్థితిని అర్థము చేసుకొన్నాను. ఫోర్జ్డు డాక్యుమెంట్సును కోర్టులో పెట్టి వీరో ఒక స్టే ఆర్డరును తేవడం మన వ్యవస్థలో అసంభవం కాదు. అందువల్లనే మేము ల్యాండ్ గ్రాబింగ్ విషయంలో స్పెషల్ కోర్టు కొరకు ఒక బిల్లు పాస్ చేశాము. ఆ బిల్లులో ప్రధానమైన అంశము ఏమంటే స్పెషల్ కోర్టు ఒక ల్యాండ్ డివిజన్‌లో ఒక నోటు తీసుకుంటే ఇక ఏ కోర్టు కూడా ఎంటర్ టెయిన్ చేయటానికి వీలులేదు. This was to put an end to the endless process of litigation. అందువల్ల ప్రభుత్వము స్పెషల్ కోర్టు నియామకమునకు త్వరలో చర్యలు తీసుకొంటుందా? ఎంతలోపల తీసుకొంటుంది? ఆ చర్యలు ఏవి? నియామకానికి వున్నటువంటి ప్రతిబంధకాలు ఏమి?

(శ్రీ పి. మహేంద్రనాథ్:— నేను మనవి చేశాను. ఇది ఎంక్రోచింగ్ కాదు. భూదాన యజ్ఞ బోర్డు వారు "నిజాం మాకు దానం చేశారు" అనే పేరుతో ఇతరులకు దానం చేసి, సర్టిఫికెట్ కూడా యిచ్చారు. అది భూదాన యజ్ఞ బోర్డు క్రింద చేశారు. అందువల్ల భూదాన యజ్ఞ బోర్డు క్రింద యిచ్చినది శాసన సమ్మతము అవునా కాదా అనేది తేలేంతవరకు వాళ్ళు ఎంక్రోచర్స్‌ని యింకో విధంగా నిర్ణయం తీసుకోడానికి వీలులేదు.

(శ్రీ ఎమ్.ఎమ్.జె థామస్ చౌదరి:—దీనిపై కోర్టులో స్టేస్ వున్నాయి. కోర్టు మండి ఆర్డరు తీసుకొని వచ్చారు. తిరిగి హైకోర్టులో వేశారని మంత్రిగారు అంటున్నారు. హైకోర్టులో ఏ సంవత్సరములో రిట్ వేశారు? స్టే ఎపుడు తీసుకొన్నారు? దాన్ని డిస్‌పోజ్ చేయటానికి ప్రభుత్వము తీసుకొన్న చర్యలేవి? హైకోర్టులో, తహశీల్ దారులు అక్కడున్న పట్వారీలు, కరణాలు విళ్ళందరితో కుమ్మక్కయి స్టేలు ఆపుతున్నారు. స్టే వెకేట్ చేయటానికి మీరు తీసుకొన్న చర్యలేవి?

(శ్రీ పి. మహేంద్రనాథ్:— 1978లో అపుడు హైకోర్టులో వేశారు. అప్పటి ప్రభుత్వము తగు చర్యలు తీసుకొన్నది.

(శ్రీ ఎమ్.ఎమ్.జె. థామస్ చౌదరి:—ఏ సంవత్సరములో చర్యలు తీసుకొన్నారు? 1975లోనా,? 72లోనా ? లేక 78లోనా ?

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఒక వైపు ప్రభుత్వపు భూమి అంటున్నారు రెండో వైపువారు, నిజాం దానం యిచ్చారని అంటున్నారు. అసలు ప్రభుత్వపు భూమిని దానం ఎట్లా యిచ్చారు? ప్రభుత్వపు భూమిని ఇతరులు దానం చేసే నేరం కాదా? ఇటువంటివి స్పెషల్ కోర్టుకు వేసి, బయట పెట్టడానికి తగ చర్యలు తీసుకొంటారా?

(శ్రీ పి. మహేంద్రనాథ్:— సభ్యుల భావమే ప్రభుత్వానికి వుంది. అయితే అది తేల్చవలసి వుంది.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— మాకున్నదే ప్రభుత్వానికి వున్నదంటే, వారు అక్కడ, మేము ఇక్కడ ఎందుకు కూర్చుంటాము ? (నవ్వులు)

9—40 a.m. (శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి:— మేము రిపీటెడ్‌గా యీ హౌస్‌లో ఈ అంశం గురించి చెబుతూ వచ్చాము. ఈ లాండు గ్రాబింగ్ విషయంలో స్పెషల్ కోర్టులు పెట్టడానికి యాక్టు అయిందనుకొంటాను. ఆ స్పెషల్ కోర్టులు పెట్టడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకంజవేస్తున్నది? కనీసం యీ సమావేశము పూర్తి అయ్యే లోపల దానికి సంబంధించిన ఎమెండుమెంటు యీ సభలో తీసుకురావడానికి మంత్రిగారు ఎస్యూరెన్సు యిస్తారా? ఎందుకంటే హైదరాబాదులో చాలా లాండు ఉంది. ఈ స్పెషల్ కోర్టులు పెట్టకపోతే లాండు గ్రాబింగ్ కేసులు పరిష్కారం కావు కాబట్టి యీ సమావేశము ముగిసేలోపల ఆ స్పెషల్ కోర్టులు అప్పాయింటుమెంటు జరుగుతుందని మంత్రిగారు హామీ యిస్తారా?

శ్రీ పి. మహేందర్‌నాథ్:— గౌరవసభ్యులకు ఉన్న ఆవేదనను దృష్టిలో పెట్టుకొనే యీ ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును సిద్ధంచేసి దానిని ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఆమోదంకొరకు పంపడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఎసంబ్లీ సమావేశములో ఉన్నపుడు ఆర్డినెన్సు దేనికి? ప్రభుత్వము బిల్లు ప్రవేశపెట్టవచ్చును కదా?

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—ఇది ఆర్డినెన్సు కాదు. భవనం వెంకట్రాంగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడే యీ ఎసంబ్లీ లో ఒక బిల్లు పాస్ చేసాము. అది రాష్ట్రపతి ఆమోదం పొందలేదు. అందువల్ల అది యాక్టు కాలేదు. ఏ కారణం చేత అది యాక్టు కాకుండా ఆగిపోయిందో యాక్టు కావడానికి వ్యతిబంధకాలు ఏమిటో మంత్రిగారు తెలియజేస్తారా? ఈ స్పెషల్ కోర్టులు అప్పాయింటుమెంటు కాకుండా దానికి సంబంధించిన యాక్టు వర్తిసిడెంటు అసెంటు రాకుండా ఉండడానికి ఎటువంటి ప్రతిబంధకాలు ఏర్పడుతున్నాయి? ఈ సమావేశము ముగిసేలోపల అర్జంటుగా ప్రెసిడెంటు అసెంటు పొంది యీ స్పెషల్ కోర్టుల అప్పాయింటుమెంటు జరుగుతుందా?

శ్రీ పి. మహేందర్‌నాథ్:— ఆర్డినెన్సుకు వర్తిసిడెంటు ఆమోదం రావడం ఆలస్యం అయింది. నేరుగా సవరణలు సభా సమక్షంలో ఉంచడానికి పరిశీలిస్తాను.

మిష్టర్ స్పీకర్:— ఎడ్యుకేషన్ మినిష్టరుగారు సభలో లేరు కాబట్టి ఆయనకు సంబంధించిన రెండు ఎన్. ఎన్. క్యూలు పోస్టుపోను చేస్తున్నాను. తరువాత యీ "కేకలు వేసారు" అనేది though it is not unparliamentary, un dignified కాబట్టి ఆ మాటలను నేను ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

శ్రీమతి ఉమా వెంకట్రామరెడ్డి:— నా ప్రివిలేజ్ మోషన్ ఒకటి యిచ్చాను.

Mr. Speaker:—It is being examined.

MATTERS UNDER RULE 329

re : Cholera in Thungaturthi Taluk in Nalgonda District.

శ్రీమతి మల్లు స్వరాజ్యం (తుంగతుర్తి) :— అధ్యక్షా, నల్లగొండ జిల్లాలోని తుంగతుర్తి తాలూకాలో ఉన్న సింగారం, మద్దిరాల మొదలైన గ్రామాలలో కలరా వ్యాధి మొదలు అయినది. ఇదివరకు అయితే కలరా వ్యాధి రాకుండా ముందుగానే కలరా ఇంజక్షన్లు యిచ్చేవారు. దాదాపు రెండు సంవత్సరాలనుంచి ఎందుకో ఆ పద్ధతి ఆపివేసారు. ఈ కలరా వ్యాధి నిరోధక ఇంజక్షన్లు యివ్వకపోతే ఆ వ్యాధి తాలూకా అంతా వ్యాపించి యితర రోగాలు వచ్చే అవకాశం కూడా ఉంది. ఇపుడు ఏదో కొద్దిపాటి వర్షము పడి వాతావరణం కలుషితం అయినది. అది వేగవతరం కావచ్చు. సింగారం గ్రామంలో ఒక

లంబాడీ స్త్రీ ఒక వెనుకబడిన తరగతికి సంబంధించిన ఆయన చనిపోయినారు. అక్కడ పంచాయతీ సమితివారు వచ్చి వైద్యము మొదలు పెట్టారు కాని వారి దగ్గర గ్లూకోజ్ బాటిల్స్ లేవు. అందువల్ల బాటిల్స్‌ను రోగులనే కొనుక్కొని రమ్మంటున్నారు. నేను సమితి వారిని అడిగితే ఆదేరకమైన సమాధానం వచ్చింది. నేను మినిష్టరు గారిని కోరేది ఏమిటంటే యీ కలరా వ్యాధి ఎక్కడ వచ్చినా వైద్యము జరగాలి. ఈ వర్షాకాలం సీజన్‌లో ఎక్కువగా కలరా వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి వైద్యము ముందుగానే జరగాలని, కోరుతున్నాను. మా తాలూకాలో అయితే ఆ వ్యాధి కలరాకాదు వేరే రోగమని చెప్పి, మేము వైద్యము చేయలేమని డాక్టర్లు చెబుతున్నారు. ఆది ఏ రకం జబ్బు అయినా ఆ జబ్బుకు వైద్యము చేసే ఏర్పాట్లు చేయాలని మా తుంగతుర్తి తాలూకాలో కలరా నివారణకు సత్వర చర్యలు మంత్రిగారు తీసుకోవాలని కోరుతూ కలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రామముని రెడ్డి:—నల్గొండ జిల్లా, తుంగతుర్తి తాలూకాలోని ఈ క్రింది గ్రామాల్లో 31—7—1983, 8—8—1983 మధ్యకాలంలో కలరా సోకినట్లు తెలియజేశారు.

గ్రామం పేరు	కేసులు	మరణాలు
సింగారం	26	1 (4—8—83న జరిగింది.)
మద్దిరాల	10	ఏమీ లేవు.
చిట్టి ముద్రం, తొండ	5	ఏమి లేవు.

2. తుంగతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి తమ బృందంతో పై గ్రామాలను సందర్శించారు. వారు క్లోరిను, క్రిమి సంహారాలు చల్లడం వ్యాధి వచ్చిన వారికి చికిత్స చేయడం, ఈ వ్యాధి వ్యాపించకుండా అరికట్టడానికి నిరోధక చర్యలను తీసుకోవడం మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. సింగారం గ్రామంలో 4—8—1983వ తేదీన ఒక్క మరణం మాత్రమే సంభవించింది. పై గ్రామాల్లో 11—8—1983 తరువాత వ్యాధి సోకిన కేసులుగాని, మరణాలుగాని ఏమి లేవు.

3. వ్యాధి సోకకుండా నివారణకు చర్యలు తీసుకోవడానికి తుంగతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోను, నల్గొండ జిల్లా ప్రధాన కార్యస్థానంలోను చాలినంతగా మందులు, క్రిమి సంహారకాలు లభ్యంగా ఉన్నాయి. ఇకపోతే సింగారం గ్రామంలో యాంటీ కలరా ఇనాక్యులేషన్ 209 మందికి చేయడం జరిగింది. బావులు క్లోరినేట్ చేయడం జరిగింది. మద్దిరాల గ్రామంలో పాపులేషన్ 3,500 మంది ఉంటే 1240 మందికి ఇంజక్షన్లు యివ్వడం జరిగింది. అక్కడ బావులలో కూడా క్లోరినేషన్ చేయడం జరిగింది. తొండ గ్రామంలో 3400 మంది ఉన్నారు. అక్కడ కూడా బావులలో క్లోరిన్ వేయడం జరిగింది.

అనంతారం గ్రామంలో 5 కేసులు నమోదు అయినాయి, మరణాలు ఏమీ లేవు. చిట్టినముద్రం, తొండ గ్రామాల్లో 8 కేసులు నమోదు అవగా మరణాలుఏమిలేవు. కంచర్లపాడ లో 4 కేసులు, పణిగిరిలో 2 కేసులు రజాకొండ తొండలో 2 కేసులు, పెంపటిలో 1 కేసు, ఆన్నారంలో 4 కేసులు నమోదు అయినాయి. ఈ గ్రామాలన్నిటిలో కూడా కలరా నివారణ కోసము సత్వర చర్యలు తీసుకోవలసిందని అధికారులను కోరడం జరిగింది. తుంగతుర్తి తాలూకాలోనూ యితరచోట్ల కూడా మందులు అన్నీ కూడా లభ్యం అయ్యేట్లు చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీమతి మల్లు స్వరాజ్యం:—గ్లూకోజు సీసాలు కొనుక్కోవాలంటున్నారు. మందులు లభ్యమవుతున్నదనేది నిజం కాదు. మందులు సరిగా అందుబాటులో వుండాలని కోరుతున్నాను. కలరాసోకిన గ్రామాలలో ఇంజెక్షన్స్ యిస్తున్నారు. తాలూకా అంతా కూడ ఈ వాతావరణం వుంది. కనుక ఇప్పటికే 8 గ్రామాలలో మొదలైనదని మంత్రిగారే చెప్పారు. కనుక ఆ తాలూకా అంతటా కలరా నిరోధక చర్యలను తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామమునిరెడ్డి:— తప్పకుండా అటువంటి ఏర్పాటు చేస్తామని మనవిచేస్తున్నాను. గ్లూకోజు అక్కడ లేకపోతే అది అక్కడ అవైలబుల్ అయ్యే విధంగా చేస్తాము.

re:— Starting of 2 Additional District Courts at Kakinada and Kurnool

శ్రీ ఎన్. వెంకటరత్నం:— అధ్యక్షా, మనకు రాష్ట్రములో వున్న పెర్మనెంటు జిల్లా జడ్జీలు 85 మంది. ఇప్పుడు వర్క్ చేస్తున్నది 79 మంది. 28 మంది అదనపు జిల్లా జడ్జెస్‌గా వున్నారు. ఇప్పటి వర్క్ లోడ్‌ని బట్టి చూస్తే 28 కోర్టులకు సరియైన పని లేదు అని ధర్మ మహాపాత్ర రికమెండ్ చేశాడు. మా లెక్క ప్రకారం కనీసం 28 కాకపోయినా 20 కోర్టులైనా తీసివేయవచ్చునని తెలుస్తున్నది. 20 కోర్టులు తీసివేస్తే రాష్ట్రానికి ఒక కోటి రూపాయలు మిగులుతుంది. ఏ కోర్టు తీసివేయవచ్చు, దేనికి పని లేదని వివరాలతో ఒక మెమోరాండమును గవర్నమెంటుకు యిచ్చారు. ఆ మెమోను 12—8—83వ తేదీన యిచ్చాను. పరిశీలనలో వుంది. అది పరిశీలనలో వుండగానే మరొక 2 కోర్టులు కాకినాడలో ఒకటి, కర్నూలులో మరొకటి ఎస్టాబ్లిష్ చేయాలని జడ్జీలను నియమించడం. 1వ తేదీనుంచి ప్రారంభించడానికి ప్రయత్నం జరుగుతున్నది. ఒక వైపునుంచి పొదుపుచేయాలనుకొంటూ ఇంకా కోర్టులను పెంచుతున్నారు. పూర్వ ప్రభుత్వం ఆమోదించిన కోర్టులను ప్రస్తుత ప్రభుత్వం మనకు యివ్వడంలేదని హైకోర్టు చీఫ్ జస్టీస్ తిరుపతిలో బార్ ఆసోసియేషన్ వారిని అడ్రస్ చేస్తూ విమర్శ చేశారు. పూర్వ ప్రభుత్వం ఎందుకు చేశారో తెలియదు. ధర్మ మహాపాత్ర చెప్పిన ప్రకారమైతే 28 కోర్టులు తీసివేయాలి లేకపోతే కనీసం 20 కోర్టులైనా తీసివేయాలి. కాని 2 కోర్టులను అదనముగా పెడుతున్నారు.ఏ కోర్టులో ఎంత పని వుంది, వారికి ఎంత పని వుంది

అనేది హైకోర్టును అడిగి తెలుసుకోవాలి. హైకోర్టు రికమెండ్ చేసినతరువాత దానిని అతిక్రమించడానికి అవకాశము లేదన్నట్లుగా కన్పడుతోంది. హైకోర్టు రికమెండ్ చేస్తుంది. నిర్ణయంచేయవలసిన అధికారం గవర్నమెంటుకువుంది. రెండు తీర్పులుచెబుతున్నాను. ఎఐఆర్ 1982 పేజీ 149, 7 గురు జడ్జీలు కలిసి ఇచ్చినది. 2. ఎఐఆర్ 1978-సుప్రీమ్ కోర్టు-పేజి 122. అవి హైకోర్టుకు సంబంధించినవి. హైకోర్టు రికమెండ్ చేసినా తుది నిర్ణయం చేసే అధికారం గవర్నమెంటుకువుంటుంది. ఇప్పటికైనా ఆ రెండు కోర్టుల ప్రారంభాన్ని ప్రస్తుతం వాయిదా వేస్తూ దానిమీద స్టాటిస్టిక్స్ తెప్పించుకోవాలి. జిల్లా కోర్టులలో వున్న పని ఎంత ఏమిటనే స్టాటిస్టిక్స్ తెప్పించుకొని దానినిబట్టి నిర్ణయం తీసుకోవాలి. ఈ లోపల కర్నూలు, కాకినాడలలో ఏర్పాటుచేసే కోర్టుల ప్రారంభాన్ని ఎబయెన్స్‌లో పెట్టాలని మనవిచేస్తున్నాను.

Sri V. Ramakrishnudu (Minister for Law and Municipality) :— A Principal District Court is provided to each District. An Additional District and Sessions Court is also established in each District. In certain Districts there are more than oneAdditional District and Sessions Court depending upon the work-load. Additional District and Sessions Courts have also been established at certain District headquarters and in the twin cities to deal specifically with dacoity cases, A.C.B. and S.P.E. cases. The number of these courts is as follows:

1)	No. of Principal District and Sessions Courts including those in twin cities.	25
2)	No. of Additional District Sessions Courts including those in twin cities.	35
3)	Special Courts for dacoities A.C.B., S.P.E., etc.	11
		71

Orders establishing Additional District Courts are being issued from time to time based on the recommendations of the High Court. The High Court recommends the establishment of additional District Courts after due consideration and after taking into account the pendency of cases in each District as also the statutory requirements under the Criminal Procedure Code. Though the Cr. P.C. contemplates a separate Chief Judicial Magistrate for each District yet in view of the heay financial burden involved, one of the Additional District Judges in each District has been designated as Chief Judicial Magistrate. The High court follows eertain norms in recommending establishment of additional

District Courts. According to the norms prescribed by High Court which are found by far the most rigid throughout the country, each District and Sessions Judge is required to turn out 9 units of work per month which comes to (9 X 12) 108 per annum. As all the cases disposed of by each District Judge may not be contested cases and units are assigned only for contested cases, each District Judge can be expected to dispose of 200 main cases per annum. Thus if the work-load exceeds 200 main cases in any district, there is a case for an additional officer. None of the additional District Courts are liable for abolition for the following reasons:

1) The High Court has made an assessment of the work-load involved and computed the figures of pending cases in each District. It is seen that in each District/Additional District Court there are more than 200 cases pending.

2) Applying the norms fixed by the High Court the work of each Judicial Officer is carefully reviewed by and suitable instructions are issued for clearance of pendency.

3) Whenever there is paucity of work these Additional Courts were abolished. For example the Special Court for Fertilisers Transport cases and the 3rd member for the Tribunal for Disciplinary Proceedings were abolished.

చూపించి బోర్ వెల్ వేయడానికి నిర్ణయం చేస్తే వేల రూపాయలు ఖర్చుపెట్టి అధికారులు వేరొకచోట బోర్ వెల్స్ వేయడంవల్ల అవి ఎండిపోయి వేలాది రూపాయలు నష్టం వస్తున్నది. బోరువెల్స్‌లో నీరు అసలు పడడంలేదు. అందువల్ల యీ బోర్ వెల్స్ అన్నీ కూడా సరైన ఆఫీసరు పర్యవేక్షణలోనే త్రవ్వించాలి. ఈ ప్రొటెక్టెడ్ వాటర్ స్కీములు గ్రామాలలో ఏర్పాటు చేసినవి ఎన్ని సక్సస్‌గా పనిచేస్తున్నవి? ఆ స్కీములకోసము త్రవ్విన బావులు ఎండిపోతున్నాయి. కాబట్టి యీ ప్రొటక్టెడ్ వాటర్ సప్లయి స్కీముల అమలు విషయంలో ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలని కోరుతున్నాను. ఈ స్కీముల అమలుకు ప్రాబ్లమ్ విలేజెస్ అనేవి 1972-80 సంవత్సరాలలో సర్వేచేసారు. ఏ ఊరిలో మంచినీరు దొరకదో అక్కడ ప్రోబ్లమ్ విలేజ్ అన్నారు. కాని ఆ సర్వే సరిగా జరగలేదు. 12,289 విలేజెస్ ప్రోబ్లమ్ విలేజెస్ అన్నారు కాని వాటి సంఖ్య యింకా ఎక్కువ ఉంటుంది. కొన్ని విలేజెస్‌లో వెల్స్‌లో నీరు పడినా అవి మంచినీటికి ఉపయోగపడకుండా ఉప్పుగా ఉన్నాయి. తరువాత చాలా దూరంగా గ్రామాలలో దిగుడుబావులు త్రవ్వినపుడు ఆడువారుపోయి నీరు తెచ్చుకోవలసి వస్తున్నది. కాబట్టి యీ ప్రోబ్లమ్ విలేజెస్ ఎన్ని ఉన్నాయి, ఎక్కడెక్కడ ఉన్నాయో సరిగా సర్వేచేయించి మంచినీరు గ్రామ ప్రజలకు అందించాలని కోరుతున్నాను. ఇక రోడ్ల పరిస్థితి చూస్తే గ్రామాలలో ఉండే హామ్లట్స్‌కు రోడ్లు లేవు. ఆ హామ్‌లెట్స్‌లో ఉండేవారికి 2 రూపాయలు బియ్యం ఫైర్ ప్రయిస్ షాపులద్వారా అమ్మడానికి సరుకు అక్కడకు రవాణా ఏ విధంగా జరుగుతుంది? అందువల్ల గ్రామాలలో రోడ్లకు ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టాలని కోరుతున్నాను. ప్రతీ హామ్లట్‌కు కూడా రోడ్లు వేయాలి. ఇక సామూహిక అడవుల పెంపకం విషయంలో ప్రతి పల్లెటూరిలోనూ ఎస్.సి., బి.సి., ఎస్.టి. వారికి కట్టిన ఇళ్ళ అవరణలో చెట్లను వేయాలి. ఆ విధంగా గ్రామాలలో ఉండే అధికారులకు ఆదేశాలు యివ్వాలి. తరువాత గ్రామాలలో చిన్న చిన్న కుంటలు ఉంటాయి. వర్షం పడినపుడు ఆ కుంటలు లోతులేక నీరు పైకిపోతుంది. వర్షంపడనపుడు అవి ఎండిపోతాయి. గ్రామాలలో చెట్లు ఎక్కువగా నాటినట్లయితే పడిన వర్షము అక్కడే యింకిపోయి గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి చెరువుగట్లపైన, ఖాళీ ప్రదేశాలలోనూ చెట్లను నాటే కార్యక్రమం తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారిని కోరుతున్నాను. ఇక చిన్న తరహా నీటివనరుల విషయంలో తెలంగాణాలో, ప్రత్యేకంగా మహబూబ్‌నగర్ జిల్లాలో వ్యవసాయం చేసుకునేవారికి నీరు అందించడానికి వీలుగా నీటివనరులు ఏర్పాటు చేయాలి. కుంటలు లోతుగా ఉండవు కాబట్టి పెద్ద వర్షము పడినా నీరు నిలవ ఉండడంలేదు అవి ఉన్నా లేవట్లే ఉన్నవి.

11-20 a.m. తెలంగాణా జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ డబ్బు కేటాయించాలని కోరుతున్నాను. గుంటలను డెవలప్ చేయించి, కట్టలను పెద్దగా చేయించి, నీటి వనరులను పెంచే ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. మునిసిపల్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. కానీ

ఒక సూచన. పల్లెటూళ్ళ నుండి పట్టణాలకు ఎంతో మంది రావడం చూస్తున్నాము. ఉద్యోగాల కోసంకానీ, జీవనోపాధి కోసంకానీ ఈ రకంగా వలస రావడం వలన పట్టణాలలో రద్దీ పెరిగి పోతోంది. జిల్లాలలో పెరగడంలేదు. ఇందుకుగాను జిల్లా, తాలూకా కేంద్రాలను అభివృద్ధి చేయాలి. హైదరాబాదులో ఫ్యాక్టరీలు వస్తున్నాయి. కనుక సీలింగ్ పెట్టాలి. జిల్లాలలో, తాలూకాలలో కొన్ని ఫ్యాక్టరీలు వచ్చేటట్లుగా చూడాలి. అప్పుడు ఆ స్థితి జిల్లా, తాలూకా అభివృద్ధి చెందుతాయి. పెద్ద పట్టణాలలో రద్దీ తగ్గుతుంది. ఇప్పుడు హైదరాబాదులో 14, 20 అంతస్థుల భవనాలు నిర్మిస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉంటుంది. పట్టణాలను అభివృద్ధి చేయాలంటే వీటికి పర్మిషన్ ఇవ్వకుండా కాలనీలకు పర్మిషన్ ఇవ్వాలి. అప్పుడు రోడ్ల మీద కూడా రష్ తగ్గుతుంది. మునిసిపాలిటీ, హౌసింగ్ బోర్డు, వాడ్కోల నిర్మాణాలు సరిగ్గా ఉండడం లేదు. కట్టిన ఇండ్లు ప్రవేశించక ముందే కూలిపోవడం కూడా జరుగుతోంది. కూకట్‌పల్లిలోని ఇంటిపై కప్పు మీద నిలబడివ ఒక వ్యక్తి, అది కూలిపోయి మరణించాడు. ఇటువంటి అవకతవకలను మంత్రిగారు సరిదిద్దాలని మనవి చేస్తున్నాను. కాలనీలను కట్టిస్తున్నామన్నారు. బాగుంది. ఆ తరుముండే ఒకరు చెప్పడం జరిగింది. వనస్థలీపురంలోని పోలీసు స్టేషనులో ఫోన్ లేదని అన్నారు. కాలనీల నిర్మాణానికి పర్మిషన్ ఇచ్చేటప్పుడు తప్పకుండా అక్కడ పోలీసు స్టేషన్, పాఠశాల, వైద్యశాల, ఆటస్థలం మొదలైన కనీససదుపాయాలను కల్పించాలని కోరుతున్నాను. ఆయా సర్పంచులు డబ్బు తీసుకుని పర్మిషన్స్ ఇస్తున్నట్లుగా వింటున్నాము. వాటికి లేఅవుట్ ఉండదు. రోడ్లు ఉండవు. కనుక ఈ విషయయాలలో తగు శ్రద్ధ తీసుకోవలసిందిగా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

ఇక సోషల్ వెల్‌ఫేర్ — దీనికి గాను కేటాయించిన డబ్బు సరిపోదు. 224 హాస్టల్స్‌ను నిర్మించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. కానీ మా మహబూబ్‌నగర్‌కు ఒక్క హాస్టల్‌ను కూడా మంజూరు చేయలేదు. జిల్లాను ప్రత్యేకంగా నిర్లక్ష్యం చేయడం భావ్యంకాదు వెనుకబడిన ప్రాంతాలలో హాస్టల్స్‌ను నిర్మించడంలో అన్ని జిల్లాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. 1931 తరువాత ఏ కులానికి ఎంతమంది చెంది ఉన్నారనే వివరాలు తెలియలేదని అంటున్నారు. మనం కులాల వారీగా రిజర్వేషన్లు ఇచ్చాము. అసలు లెక్కలే లేకపోతే, వానిని అమలు చేయడం ఎట్లా సాధ్యం అవుతుంది? కనుక తక్షణమే కులాలవారీగా ఉన్న జనాభా లెక్కలను చేయించే అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తూ, నాకీ అవకాశం ఇచ్చిన స్పీకరుగారికి కృతజ్ఞతలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. జయప్రకాష్ (విజయవాడ - తూర్పు):— మునిసిపల్ శాఖ మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండ్లను బలపరుస్తూ, మనం ఎన్నికలలో చేసిన వాగ్దానాల మేరకు అధికార వికేంద్రీకరణ చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మా విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌కు, హైదరాబాదు

కార్పొరేషన్‌కున్న అధికారాలన్నీ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈస్టర్న్ రీజన్‌లో డ్రయి నేజి పథకం పూర్తి అయిందనీ, ఇక వెస్టర్న్ రీజన్‌కు చేస్తామనీ అన్నారు. కానీ పూర్తి అయిన డ్రయినేజి సరిగ్గా పనిచేయడం లేదు. రోడ్ల మీద నీరు పారి పోతోంది. 18 వ తేదీన డ్రయినేజీ బాగుచేస్తుండగా ఇద్దరు మునిసిపల్ కార్మికులు మరణించారు. కనుక దీనిని బాగుచేసే నిమిత్తం మోడర్నయిజేషన్ పద్ధతిని అనుసరించాల్సిందిగా కోరుతున్నాను. కాలనీస్‌కు కేటాయించిన నిధులు, సిటీ గోర్త్ రేట్‌కు సరిపోయేటట్లుగా లేవని మనవి చేస్తున్నాను. ఈ గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్ధతికాకుండా, స్థానిక సంస్థలలో ఎవరికి వారే ప్లానింగ్ స్కీములమ రూపొందించుకొనేట్లుగా, స్వయంప్రతిపత్తిని కల్పించాలని కోరుతున్నాను. లైటింగ్ విషయానికి వస్తే, బ్లోరసెంట్ లైట్స్ మెయిన్ రోడ్ల మీద తప్ప, స్లమ్ ఏరియాలలో ఉండడం లేదు. కనుక అటువంటి ప్రాంతాలలో లైటింగ్ సదుపాయాలను చేయాలని మనవి చేస్తున్నాను. విజయవాడలో స్థలాల రేట్లు ఎక్కువగా ఉన్నాయి. కనుక పేద వారిని ఏవో దూరప్రాంతాలకు తరలించడం జరుగుతోంది. ఆట్లా కాకుండా, మెడ్రాస్ సిటీలోవలే దగ్గరగా మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్‌ను నిర్మించి వారికి వసతి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. విజయవాడ ఆర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పని తీరు సరిగ్గా లేదు. ఇది ప్రజలకు ఉపయోగకరంగా లేదని నేను భావిస్తున్నాను. వారు తలపెట్టిన హవుసింగ్ స్కీములు రెండూ, ఒకటి గిరిపురం, రెండు సిద్ధార్థనగర్ అమలు కాలేదు. ఒక దానిని బ్యాంకులతో డిస్‌ప్యూట్, మరొక దానికి కోర్టు కేసు, పెండింగులో ఉంది. కనుక వెంటనే ఆ స్కీములు అమలు జరిగేటట్లుగా చూడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :—అధ్యక్షా, ఈనాడు పంచాయతీరాజ్ మంత్రిగారు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన డిమాండ్లపై చర్చ జరుగుతోంది. ప్రథమంగా ఈ పంచాయతీరాజ్ వ్యవస్థను గురించి నేను కొన్ని అభిప్రాయాలను తెలియజేయాలనుకుంటున్నాను. ఇది మన రాష్ట్రంలో మూడంతస్తుల వ్యవస్థగా అఖిల భారత స్థాయిలో పేరుగడించిన సంగతి నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. పటిష్టమైన పునాదులు దీనికి ఏర్పడినాయి. థ్రీ టయిర్ సిస్టం ఇంకా బలవత్తరంగా పెంపొంది, దీనిలో జనం రావాలని కోరుకునేవారిలో నేను ఒకడిని.

11-30 a.m. కాన్‌స్టెట్ ఆఫ్ డెమక్రటిక్ ప్రధానమైన ప్రజాస్వామ్య సూత్రము. ప్రజాస్వామ్య సూత్రాలప్రకారం గ్రామీణ స్థాయిలో మూడు చురుకుగా ఈ సంస్థల ద్వారా పరిపాలన సాగిస్తున్నాం. పరిపాలనా యంత్రాంగములో మనము తల పెట్టిన ప్రగతిశీల పథకాలు సాధ్యము చేయడానికి ఈ సంస్థలు చాల ఇఫెక్టివ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌గా ఉపయోగపడుతున్న సంగతి వేరే చెప్పనక్కర్లేదు. ప్రజలకు పరిపాలన సమీపముగా వుండే విధంగా చేయగలిగిన వ్యవస్థాగతమైన మార్పులను గురించి పునరాలోచిస్తున్నట్లు, ప్రవేశ పెట్టబోతున్నట్లు రాష్ట్రము మొత్తములో

సంచలనం సృష్టించబడింది. గ్రామ పంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు మూడు టయర్ సిస్టమ్ యిన్‌వాల్వ్ చేసే తలంపుతో ప్రభుత్వం వున్నట్లు తెలుస్తున్నది; ఈ టు టయర్ సిస్టమ్‌లో బహుళా సమితులు రద్దు అయిపోతాయి. గ్రామ పంచాయతీ ప్రస్తుతం వున్న దశలో మార్పు చెందే అవకాశం కూడా కన్పిస్తున్నది. మండలాలు ఏర్పాటు చేస్తామంటున్నారు. ఫిర్కా స్థాయిలో ఈ రకంగా ఈ ప్రభుత్వం ఈ 5 సంవత్సరాల కాలములో కొత్త ఎక్స్‌పెరిమెంట్ చేసి మీరు అధికారాన్ని వదిలిపోయిన తరువాత మరొక ప్రభుత్వం అధికారములోకి వస్తే వారు మీరు తీసుకొన్న నిర్ణయం బాగా లేదని ఇంకొక కొత్త ప్రయోగము చేసే పరిస్థితికి ఏర్పడితే ఈ దేశములో ప్రజాస్వామ్య వ్యవస్థకు మనం అశించిన లక్ష్యాలు సాధించడానికి అవకాశం ఎక్కడ వుంటుందని ప్రశ్నిస్తున్నాను. మనకు లభించిన ఈ అవకాశమును దుర్వినియోగము చేయకూడదు. ఇవి యింకా పటిష్టమైన సంస్థలుగా రూపుదిద్దుకొనడానికి కొత్త అధికారాలను సంక్రమింపచేయండి. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వుండగా గ్రామ పంచాయతీలు యింకా పటిష్టమైన సంస్థలుగా రూపొందించి సమితులకు ఎక్కువ అధికారాలను దఖలు పరచాలనే అభిప్రాయం వారికి వుండేది. రెవెన్యూ పరిపాలన తాలూకా స్థాయిలో రద్దు చేసే ఉద్దేశ్యము వుంటే వుండవచ్చును. దానికి కాలదోషము పట్టింది, కాదనటంలేదు. అది రద్దు కావలసిందే కాని దానికిబదులు నూతన వ్యవస్థ ఏ రూపములో వుంటుందో నిర్ణయం తీసుకొనడానికి ముందు ఈ సభలోని అన్ని రాజకీయ పక్షాల నాయకులతో సంప్రతించాలని సూచించేస్తున్నాను. ఈ రోజున వీరు ప్రవేశ పెట్టిన బడ్జెటును చూస్తే మాటలలో చాల గొప్పగా చెబుతున్నారు, ప్రజల ధ్వని వినగలిగే పరిస్థితిని కల్పించబోతున్నామని వాడ వాడలా చెబుతున్నారు; విధిపీధి ప్రచారం చేస్తున్నారు. కాని బడ్జెటును చూస్తే గ్రామీణ ప్రాంతాల మీద, బడుగు వర్గాల ప్రజల మీద సీతకన్ను మాత్రమే వుందనేది అర్థమవుతుంది. 913 కోట్లతో వీరు ఏమి చేస్తారు ? మనం చాల అధ్వాన్న పరిస్థితిలో వున్నాం. రెస్టోరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఆఫ్ మైనర్ యిర్రిగేషన్ టాంక్స్ దీనిలో ప్రస్తావించారు. ఈ ప్రభుత్వం కేటాయించిన డబ్బు చాల స్వల్పాతిస్వల్పముగా వుంది. ఎకరానికి రు. 9/- ల వరకు మాత్రమే పరిమితం చేశారు. ఈ పరిమితులలో డబ్బును కేటాయించడం సబబు కాదు. మెయింటెనెన్స్ బదులు స్పెషల్ రిపేర్స్ పేరుతో స్పెషల్ ఎస్టిమేట్స్ తయారు చేసే పరిస్థితి ఏర్పడింది, డబ్బు లేదు. ఈ రోజున మీరు అబాండన్డ్ సోర్సెస్‌ని గురించి చెప్పారు. 25 ఎకరాల లోపువున్న అబాన్‌డన్ సోర్సెస్‌ని రెస్టోర్ చేయడానికి పంచాయతీ సమితులకు అప్పగించారు. కాని కేటాయించిన డబ్బు గతసారి కంటె ఎక్కువగానే వుంది. ఈ డబ్బును ఎట్లా ఖర్చు చేస్తారు ? ఖర్చు చేయడానికి వీరిదగ్గర వున్న సిబ్బంది గురించి ఎప్పుడైనా ఆలోచించారా ? ఈ రోజున పంచాయతీ సమితులలో వున్న ఇద్దరు సూపర్ వైజర్లకు బహుముఖమైన బాధ్యతలు అప్పగించారు. వీకర్ సెక్షన్స్ హౌసింగ్ ప్రోగ్రామ్ నుంచి సైక్లోన్ రిలీఫ్ వర్క్స్, ఎన్. ఆర్. ఇ.పి ప్రోగ్రాములు అన్నీ వారికి అప్పగించారు. ఈ సూపర్ వైజర్లకు సాంకేతిక నిపుణత ఎంతవరకు వుంది అంటే జీర్ణించిన కుంటలను

సర్వే చేయడానికి, లెవెల్స్ తీసుకొనడానికి, ఎస్టిమేట్స్ తయారుచేయడానికి కూడవారికి ఆ యోగ్యత లేదు. మెజరింగ్ ఇన్స్ట్రుమెంట్స్ ఎట్లా ఉపయోగించాలో వారికి తెలియదు. వెనుక ఒకసారి అక్రెసోర్ట్ సోర్సెస్‌ను సర్వేచేయటానికి పంచాయితి రాజ్ శాఖలో ఒక సర్వేవింగ్ వుండెది. దానిని ఇప్పుడు రద్దు చేశారు. ఈ సర్వేవిభాగాన్ని పంచాయితి స్థాయిలో కాకపోయినా కనీసం డివిజన్ స్థాయిలో అయినా ఏర్పాటు చేసి ఎటాండెడ్ ట్యాంక్స్, అన్‌రెస్టోర్ ట్యాంక్స్, కొత్త ట్యాంక్స్‌ను సర్వే చేయించి, టెక్నికల్ శాంక్షన్ ఇచ్చే అధికారం డివిజనల్ లెవుల్‌లో వుండే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

ఈనాడు మినిమం నీడ్స్ ప్రోగ్రామును ఇంప్లిమెంట్ చేస్తున్నారు. దానితో ఆల్ వెదర్ రోడ్స్ నిర్మాణం చేసుకోటానికి వాటిని ప్లాన్‌స్కీముగా లేకప్ చేస్తున్నారు. ప్లాన్‌స్కీముగా లేకప్ చేసినప్పుడు దానికి చాలినత డబ్బు కేటాయించాలి. రూరల్ ఏరియాస్‌లో మినిమం నీడ్స్ ప్రోగ్రామ్ అనేది వైటల్ ప్రోగ్రాం. అక్కడ అల్ వెదర్ రోడ్స్, కాజ్‌వేస్, బ్రిడ్జెస్ నిర్మాణం పనులు తీసుకోవాలి. మనరోడ్స్ ఇన్ పెర్సెంట్ కండిషన్స్‌లో వున్నాయి. ఫుడ్ ఫర్ వర్క్ పేరుతో తమ ఇష్టం వచ్చినట్లు మట్టి వేశారు. ఇప్పుడు ఆ మట్టి కూడా కన్పించడంలేదు. ఎంతో డబ్బువృధా చేశామనే అప్రతిష్ట వచ్చింది. వాటిని పర్మనెంట్ పద్ధతిలో చేయటానికి మినిమం నీడ్స్ ప్రోగ్రాంకు కేటాయించిన డబ్బు ఏ మాత్రం చాలదు. మనకు 175 కోట్ల రూపాయలు అవసరమైతే ఇప్పుడు కేటాయించిన మొత్తం ఏమాత్రం చాలదు. దీనికి ఎక్కువ మొత్తం కేటాయించాలి. మిడ్డేమీల్ ప్రోగ్రాంకు వృధాగా ఖర్చు చేస్తున్నారనే విమర్శ వుంది. దానికి 100 కోట ఖర్చు పెట్టేది ఇప్పుడు 50 కోట్ల వరకూ తగ్గించాము అది కూడా అవసరం లేదు. మిడ్డేమీల్స్ ప్రోగ్రాంను అజమాయిషిచేసే శక్తి ప్రభుత్వానికి లేక దానిని పంచాయితిరాజ్ వ్యవస్థకు అప్పగించి అందులో ఎన్నుకోబడిన ప్రతినిధులకు ఆ భాద్యతను అప్పగించి వారిని బలిపశువులుగా చేస్తున్నారు. ఇది సర్పంచులకు ఇష్టంలేదు. వారు ఆనరరీ జాబ్ చేస్తున్నారు. వారు ఈ మిడ్డే కార్యక్రమాన్ని చూడలేకుండా వున్నారు. దీనివై ఆశక్తికి బదులు అనాసక్తి పుట్టింది కనుక దీనికి స్వస్తి చెప్పడం మంచిది, పంచాయితీరాజ్ వ్యవస్థలో ఇంజనీరింగ్ శాఖ చాలా ముఖ్యమయిన పాత్ర వహిస్తున్నది. రూరల్ వాటర్ సప్లయికి ప్రత్యేకంగా ఒక చీఫ్ ఇంజనీర్ వుండేవారు. ఇతర విభాగానికి మరొక చీఫ్ ఇంజనీర్ వుండేవారు. ఇప్పుడు మెర్జ్‌చేసి ఒక చీఫ్ ఇంజనీరును వేశారు. ఆ పదవిలో వుండే చీఫ్ ఇంజనీరు తన భాద్యతను నిర్వహించకుండా అవరోధాలు కల్పిస్తున్నారు. నాకు తెలిసినంతవరకూ ఇదివరకు వున్న చీఫ్ ఇంజనీరు మంచివాడు. అటువంటి వ్యక్తిపై ఏవో ఆరోపణలు వచ్చాయని సస్పెండ్ చేశారు. విచారణలో ఆరోపణలు రుజువైతే శిక్షించవచ్చు. ఆయనకు బదులు అర్హతలున్న ఒక ముస్లిం అధికారి, సూపరెంటెండింగ్ ఇంజనీరును చీఫ్ ఇంజనీరుగా నియమించటానికి బదులు పంచాయితిరాజ్‌తో సంబంధంలేని ఒక

మెకానికల్ ఇంజనీరును తీసుకువచ్చి చీఫ్ ఇంజనీరుగా వేశారు. అది సమంజసంగా లేదు. అది మీ డిపార్టుమెంటుకు మంచి పేరు తీసుకురాదు అని మనవిచేస్తున్నాను.

ఇక, జంట నగరాలకు సంబంధించి మునిసిపల్ శాఖా మంత్రిగారికి ఒక సూచన చేయదలచుకున్నాను. నేను శాసనసభ్యుడు కాకముందు నుండి కూడా హైదరాబాదులో కాపురం వుండి ఇక్కడే చదువుకున్నాను. ఇప్పుడు ఇక్కడ పరిస్థితి దుర్భరంగా వుంది. ఇక్కడి పరిస్థితి గురించి ఒకాసిగారు తెలిపారు. వాటి గురించి తిరిగి చెప్పదలచుకోలేదు. ముఖ్యంగా దోమల బెడద భరించలేనిదిగా వుంది. దోమలు సర్వాంతర్యామిగా తయారై ప్రజలను, శాసనసభ్యులను మంత్రులను కూడా కాటు వేస్తున్నాయి. ఈ నాడు ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్‌లో మలేరియా ఎటాక్ అయినటువంటి ఎం.ఎల్.ఎ.లు కూడ వున్నారు. నా ప్రక్క క్వార్టర్సులో వుండే సోదర సభ్యుడు గురునాథరెడ్డిగారికి మలేరియా జ్వరం వచ్చింది. ఆ జ్వరం అంత సులభంగా వదిలి పెట్టి పోలేదు. ప్రతి కాలనీలో మలేరియా వ్యాపించే క్రిములు వ్యాపించి వున్నాయి. 1978లో రాష్ట్ర ప్రభుత్వం హౌస్‌లో ఒక ఎస్యూరెన్సు ఇచ్చింది. ఏమంటే, దోమల బెడదను ఎదుర్కొడానికి వెట్ కల్టివేషను మీద అంశలు పెడుతామని చెప్పారు. ఆ అంశలు విధించాలంటే మునిసిపల్ యాక్టులో అమెండుమెంటు తీసుకురావలసి వుంటుంది, అది తీసుకువస్తున్నామని చెప్పారు. ఎస్యూరెన్సు కమిటీవారు డిపార్టుమెంటును అడిగినప్పుడు, అమెండుమెంటును బిల్లులో ఇస్తున్నాము, బిల్లు రెడీగా వుందని చెప్పారు. అయినా యింతవరకు తీసుకురాలేదు. వెట్ కల్టివేషను మీద అంశ విధించకపోతే యీ దోమల ప్రమాదాన్ని మారం చేయలేరు. సిటీలో రింగు రోడ్ విషయం, యింతకుముందు మాస్టరు ప్లానులో యింక్లూడ్ చేసి దాని గురించి యిప్పటివరకు పట్టించుకోవడం లేదు. తగిన శ్రద్ధవహించి యిప్పుడున్న ప్రభుత్వం అయినా యీ కార్యక్రమాన్ని తీసుకోవాలి. ప్రత్యేకంగా దోమల విషయములో గట్టిగా పట్టుదలతో ప్రయత్నం చేసి జంటనగరాలలో వాటిని నిర్మూలన చేయాలని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలుపుతూ వెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొత్త రాజరెడ్డి :— అధ్యక్షా, పంచాయతీరాజ్ అమాత్యులవారు ప్రవేశపెట్టిన దానిని బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. బల్వంతరాయ్ మెహతాగారి రిపోర్టు ప్రకారం పంచాయతీరాజ్ సంస్థలు పర్వడి అధికార వికేంద్రీకరణ ఎవరికి చేయబడిందో, యీ 30 సంవత్సరాల పరిపాలనలో ఆ అధికార వికేంద్రీకరణ అనేది కాగితాల మీద వుందేమో గాని ఆచరణలో కనిపించడంలేదు. ఇక్కడ కూర్చున్న గౌరవ సభ్యులందరు పంచాయతీ సంస్థలతో సంబంధం వున్నవారే. పంచాయతీ సమితుల్లో బి.డి.ఓ.లు, ఎ.ఇ.ఓ.లు, సూపర్వయిజర్లు, ఎ.ఇ.లు యిట్లా అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు వున్నారు. పంచాయతీ సమితుల్లో వుండే యీ అధికారులద్వారా ఏ గ్రామాలు అభివృద్ధి అవుతున్నాయి? ఏ ఎ.ఇ.ఓ. ఏ గ్రామానికి పోయి సర్వ రక్షణ చేస్తున్నాడు? ఏ రైతులకు సూచనలు యిస్తున్నాడు, ఏ రైతులు లాభపడుతున్నారు?

ఇంజనీరింగు సెక్షనులో యింతకుముందు పి. డబ్ల్యూ. డి. లేక ఆర్. అండ్ బి. ఒక తాలూకా వుంటే అందులో వుండేవి. ఇప్పుడు రెండు తాలూకాలు అయినవి. రెండు తాలూకాలకు పంచాయతీరాజ్‌లో ఎ.ఇ.ఓ.లు, సూపర్వయిజర్లు వున్నారు. చిన్న కుంటలు పంచాయతీ సమితులకు అప్పజెప్పారు, పెద్దవి జిల్లా పరిషత్తుకు అప్పజెప్పారు. సూపర్వయిజర్లు, ఎ.ఇ.ఓ.లు ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు? బ్లాకు స్థాయిలో వున్న ఇ ఓ లకు గాని అధికారులకుగాని గ్రామాలతో ఎక్కడా సంబంధం లేదు. వారు అక్కడ కూర్చుని కాగితాలు చూడడానికి సరిపోతున్నది. ఇప్పుడు ప్రెసిడెంట్లకు వున్న అధికారాలను తొలగించి బి.డి.ఓ. లకు అర్పించడం వల్ల సమితి అధ్యక్షులకు బి.డి.ఓ. లకు యుద్ధము. కొన్ని కొన్ని సమితుల్లో జీప్ లవద్ద యుద్ధం జీప్ నీవు తీసుకుపోవాలా నేను తీసుకుపోవాలా అని. జీప్‌లకు పెట్రోల్ ఎలాట్ చేసినప్పుడు లీటరు రూ. 1-25 లు వుండేది, ఇప్పుడు రూ. 3-60 లు పెట్రోలు ధర వున్నప్పుడు జీప్‌లు కుంటుపడి పోతున్నవి. పెట్రోలు లేదు, జీపులు అధ్వాన్న పరిస్థితిలో వున్నవి. ఈ అధికార వికేంద్రీకరణ అనేది కాగితాల వికేంద్రీకరణ, వికేంద్రీకరణ అయింది. ఇప్పుడు మనం కాంట్రాక్టర్లకు వర్కు యిస్తున్నాము, ఎస్. ఆర్. పి. గ్రాంటు వచ్చింది. రు. 1-60 లు రేటు వుంది, అవతల పి.డబ్ల్యూ. డి. ఆర్. అండ్ బి. రోడ్స్‌కు రు. 2-40 రేటు వుంది. పుచ్చిపోయిన బియ్యం నూకలు పంపితే దానానికి సరిపోయింది ఎస్. ఆర్. పి. గ్రాంటు. పంచాయతీ సమితుల్లో నాయకులు తమ భక్తులను పోషించుకోడానికి యింజనీరింగు సెక్షను వాడబడుతున్నది. నూటికి 67శాతం దుర్వినియోగం జరుగుతున్నది. జాతీయ గ్రామీణ ఉపాధి కల్పన, ఎంత మంచి పేరు, దానిలో ఎంత భావం వుంది—పెద్దలు నిర్ణయించారు—ఎస్. ఆర్. పి. గ్రాంటు ఎవరికి తెలియకుండా ఎక్కడి కక్కడ గుమ్మి క్రింది పంది కొక్కులు క్రమింగి వేశాయి. ఎస్. ఆర్. పి. గ్రాంటు వల్ల ఏ గ్రామాలు అభివృద్ధి కాలేదు, ఎవరికి లాభం జరుగలేదు. ఇకపోతే పాఠశాలలకు భవనాలు లేవు, భవనాలు వుంటే ఉపాధ్యాయులు లేరు. ఉపాధ్యాయులుంటే ఫర్నిచరు లేదు. ఏడవ తరగతి పాఠశాలల్లో ముగ్గురు పంతుళ్లు వున్నారు. చెట్టు క్రింద మండను పెట్టి గొర్రెలను కాసినట్లు కట్టె పట్టుకొని పంతులు కాస్తూ వుంటాడు వారిని. అది అభివృద్ధి కార్యక్రమమా? విద్యాభివృద్ధి కార్యక్రమములో గొర్రెలను కాసినట్లు కాస్తే వారు చెప్పింది వీరికి వచ్చేది ఏమీ లేదు, చదువు లేదు, సంధ్య లేదు, 11 గంటలు ఎప్పుడు అవుతుందా ఎప్పుడు విడిచిపెట్టాలా అని వారు చూస్తూ వుంటారు. ఇక అగ్రికల్చరల్ ఇ.ఓ.లు వున్నారు, ఎక్కడైనా గ్రామాల్లో తిరిగి రైతుల పైరులకు నష్టం వస్తే లేకపోతే రోగం వస్తే వారు చూడరు. ఇంతవరకు ఏబ్లాకులో ఏ.ఇ.ఓ. ఏ గ్రామానికి పోయిన పాపాన పోలేదు. వారికి వచ్చే ఎరువుల బస్తాలను, క్రిమి సంహారక మందులను, వారికి అనుకూలమైన నాయకులకు ఎవరికి సప్లయి చేయాలి, కాగితాలు వ్రాయాలా అనే గందరగోళం తప్ప యీ ఇ. ఓ. ల వల్ల వచ్చిందేమీ లేదు. అగ్రికల్చర్ ఆఫీసర్లు అట్లా, యిక సెంబర్లు వున్నారు. పిల్లలకు చదువు చెబుతున్నారా అనేది చూడడం లేదు. ఏ హెడ్ మాస్టరు

మంచి చావతు యిస్తాడు, ఎవరు మంచి భోజనం పెడుతారు అని చూచి అక్కడికి పోయి భోజనం చేసి వస్తున్నారు. ఎడ్యుకేషను డిపార్టుమెంటు అట్లా పోయింది. యింజనీరింగు సెక్షను యిట్లా పోయింది. అన్ని సెక్షన్సు పెట్టారు. అక్కడ వెటర్నరీ హాస్పిటల్ వుంది, పెద్ద పెద్ద గొర్రెపోతు ను సంతానం కోరకు అవతల దేశాలనుండి తెప్పిస్తారు. ఆ గొర్రెపోతులు ఆరు నెలలు వుండడం లేదు. అవి కోతకే సరిపోవడం లేదు. ఎవరికో భూస్వాములకు యిస్తున్నారు, వాటి సంతతి వుండడం లేదు. దానికి పెద్ద బడ్జెటు. ఇట్లా గ్రామాభివృద్ధి జరుగుతున్నది.

ఇకపోతే మధ్యాహ్న భోజన విషయం, ముఖ్యమైన విషయం. బి.డి.ఓ. లు బియ్యం బస్తాలు తీసుకుపోయి గ్రామాల్లో పడవేస్తున్నారు. ఎక్కడ బడితే అక్కడ. దానికి ఒక స్థలం అంటూ లేదు. దానిమీద అజ్మాయిషి, సమితి వారికి లేదు. రెవిన్యూ వారికి లేదు. ఎవరికి పుట్టినావు బిడ్డా అంటే నాకో నీకో అన్నట్లు వుంది. ఈ బస్తాలను ఎవరు అజ్మాయిషీ చేస్తున్నారని నేను కొన్ని గ్రామాల్లో అడిగాను. మాకు ఎరుక లేదంటే మాకు ఎరుకలేదన్నారు. దీనికి సక్రమమైనటువంటి పద్ధతి లేదా? కాగితాల మీద చూచుకోవడమేనా? ఇట్లా చేస్తే ప్రజోపయోగ మైనటువంటి పనులు జరుగుతున్నాయా? గ్రామాల అభివృద్ధి జరుగుతుందా? సమితులు పెట్టి సవతులు పోరు పెట్టారు. ఏ గ్రామం అభివృద్ధి అయినది? ఎవరు లాభపడుకున్నారు? ఎవరైనా తమ అనుచరులు బాగుపడడానికి కాంట్రాక్టు చేసి బాగుపడుతున్నారు. ఇక ఉద్యోగులు చూడండి మా ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సు పదకొండున్నర గంటలకు పోయి కుర్చీల మీద కూర్చుని వుంటారు. పన్నెండున్నర గంటలకు సగము మంది కనబడరు. ఒంటిగంట దాటితే సాయంత్రానికి ఎవరు వుండరు. ఎవరి అజ్మాయిషి లేదు. అట్లా పంచాయతీ సమితులు సక్రమంగా జరగడం లేదు. ఇప్పుడు హాస్టళ్లు పెట్టారు—ఎస్. టి, ఎస్. సి. బి. సి. హాస్టళ్లు—మా కరీంనగరం జిల్లాలో వాటిలో నుండి మాటికి యిద్దరు పాసు అయినారు. వాటి మీద ఎవరి అజ్మాయిషి లేదు. వార్డను మిగతావారు అందరు తింటారు. ఆ హాస్టళ్ళో పిల్లలు లేరు, వారు స్కూల్స్‌కు పోరు, మధ్యాహ్న భోజనం అని అన్నం పెడుతారు, యిది హాస్టళ్ల పరిస్థితి. ఇన్ని వేల రూపాయల ఖర్చు పెట్టినా వాటివల్ల మార్పు రావాలా వద్దా? వాటి అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినట్లు కాగితాల మీద చూపిస్తే ఎవరికి లాభం? అందువల్ల యీ పంచాయతీ సమితుల్లో అధికార దుర్వినియోగం జరుగుతున్నది గాని అధికార వికేంద్రీకరణ జరగడం లేదు. అధికారుల మీద అజ్మాయిషీ లేదు. సమితి అధ్యక్షులకు బి. డి. ఓ. లకు సంఘర్షణ, జీప్‌లవద్ద సంఘర్షణ, పెట్రోలు వద్ద సంఘర్షణ. ఇ. ఓ. లు జీపులు యివ్వరు, అవి కుంటుపడి చిలుం పట్టి అక్కరకు రాకుండా అయిపోతున్నవి. అవినీతి జరుగుతున్నది. పోతే మా మిత్రులు ఎప్పుడు నీ ఉపన్యాసమేనా సాహిత్యరీత్యా నాలుగు ముచ్చట్లు చెప్పమని కోరినందున రెండు విషయాలు చెబుతున్నాను.

అధ్యక్షా, తెలుసుకొమ్ము. అన్యాయం జరుగుతుంది,
మానవ రాక్షసులున్నారు, దానవులను మించుచున్నాడు,
పంచాయతీలు దెచ్చె, పంచాయతీ రాజ్యమొచ్చే
ప్రజలను మోసం చేసే భుజంగాలు పైకి వచ్చే..... ..అధ్యక్షా, తెలుసుకొమ్ము

మన్ను భోసినట్లు రాసి, మొరం భోసినట్లు చెప్పి
ఎన్.ఆర్.పి. డబ్బుంతా ఎలుకలన్ని మింగివేసే
సమితి అధ్యక్షులకు సమితుల పోరే వచ్చే
బి. డి. ఓ, అధ్యక్షులు బండిపోట్ల మరిపించిరి .....అధ్యక్షా, తెలుసుకొమ్ము.

మధ్యాహ్నపు భోజనాల గద్దలకే అర్పించిరి
పంచాయతీ రెవిన్యూలు పాపానికి ఒడిగట్టిరి .....అధ్యక్షా, తెలుసుకొమ్ము.

యమ్మెల్యేలంత మనము గమ్యానికి చేరుకొని
దోపిడీల తొలగించ ధైర్యముగా నిలుస్తాము.....అధ్యక్షా, తెలుసుకొమ్ము.

12-00 noon

(శ్రీ డి. సత్యనారాయణ (నిజామాబాద్) :— అధ్యక్షా, పంచాయతీ రాజ్ శాఖామాత్యులు, మునిసిపల్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండ్లను బలపర్చుతూ మీద్వారా కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. గ్రామ పంచాయతీ పరిధిలో వున్న ప్రభుత్వ స్థలాలను, ఖారీజ్ కాలా భూములను గాని సరాయి భూములను గాని వంచి యిచ్చే అధికారాన్ని సర్పంచుల హస్తగతం చేస్తామని యింతకుముందున్న ప్రభుత్వం ఆర్డర్సు పాసు చేసింది. ఆ నిర్ణయం తీసుకున్నా యింత వరకు ఆ భూములను గ్రామ సర్పంచుల ఆధీనములోకి తీసుకురాలేదు. దయచేసి మంత్రిగారు దీనిని మీద శ్రద్ధ వహించాలని మనవి చేస్తున్నాను. అంతే గాకుండా గ్రామల్లో నూటికి నూరు పాళ్ళు పన్నులు వసూలు చేసే బిల్లు కలకర్లకు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సుకు బోనస్ అని యిస్తారు. కాని మొత్తంలో 25 పర్సంటు కూడ వసూలు చేయకపోతే సర్పంచులకు సర్‌చార్జ్ విధిస్తూ నోటీసులు యిస్తున్నారు. ఆదెక్కడిన్యాయం? మంచి జరిగితే సిబ్బందికి బోనస్ యిస్తారు, ఏ సంవత్సరం అయినా తక్కువ వసూలు అయితే సర్పంచులకుసర్‌చార్జ్ నోటీసులు ఇవ్వడం ఏమిటీ ? అలాంటప్పుడు 100 పర్సంటు వసూలు అయినప్పుడు బోనస్ సర్పంచుకే యివ్వాలి, లేకపోతే అని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు యిస్తున్నప్పుడు, వసూలు కానప్పుడు సర్‌చార్జ్ నోటీసు కూడ అతనికే యిచ్చి వారి మీద యాక్షను తీసుకోవాలి. ఈ పద్ధతి అనుసరించాలని కోరుతున్నారు. పోతే 180 రోజుల్లో గ్రామ సభ ఏర్పాటు చేయనిచో గ్రామ సర్పంచును తొలగించే పద్ధతిని పెట్టారు. దాని గురించి మనవి చేసేదేమంటే, ముఖ్యంగా రిజర్వ్‌డ్ స్థానాల్లో వున్న హరిజన గిరిజన సర్పంచులకు యిది తెలియడం లేదు, 180 రోజులు అనేది అర్థం కావడం లేదు. వారు గ్రామ పంచాయతీలను నడవడం కష్టంగా వుంది. గ్రామ పెద్దల సహకార సహాకారం వారికి లభించడం లేదు, 180 రోజుల్లో గ్రామసభ ఏర్పాటు చేయకపోతే వారిని తొలగించే ఏర్పాటు చేయకుండా డి పి ఓ ద్వారా గాని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ద్వారా గాని గ్రామసభ

వేర్పాటు చేయించాలనే బాధ్యతను వారి మీద పెట్టాలని కోరుతున్నాను. 1964 యాక్టు ప్రకారము గ్రామ సర్పంచుకు పది వేల రూపాయలవరకు పనులు చేయించ డానికి అధికారం వుందని చెప్పారు. వేయి నుండి మూడు వేల వరకు పనులు చేయాలనుకున్నప్పుడు డి పి ఓ పర్మిషను లేకుండా చేయడానికి లేదు. ప్రతి దానికి పర్మిషను అంటే కాలయాపన జరుగుతున్నది. అవినీతికి అస్కారం ఏర్పడుతున్నది. ముఖ్యంగా అధికారులను తృప్తిపరిస్తే గాని పర్మిషను యివ్వను, డబ్బు యివ్వము అనే ఒత్తిడి జరుగుతున్నది. ఏ అధికారాలైతే యింతకుముందు యిచ్చామని చెప్పారో ఆ అధికారాల ప్రకారం కనీసం గ్రామ సర్పంచుకు డ్రేనేజ్ లైట్ను విషయములో క్రొద్ద తీసుకోవడానికి సర్పంచులకు అధికారం యివ్వాలని మనవి చేస్తున్నాను. సమితుల్లో అధ్యక్షుడు వహించే అచారం వుంది, కాని జిల్లాపరిషత్తు స్టాండింగ్ కమిటీస్కు కలక్టరు అధ్యక్షత వహిస్తూవుంటాడు, అందుకని అక్కడ కూడ జిల్లాపరిషత్తు, చైర్మన్తో లేకపోతే మెంబరో అధ్యక్షత వహించే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

ఇక మునిసిపల్ అడ్మినిస్ట్రేషను విషయం. హౌసింగు బోర్డు వుంది. పట్టణాలలో హౌసింగు బోర్డువారు యిండ్లు నిర్మిస్తున్నారు. రెండు మూడు సంవత్సరాలలో అవి కూలిపోయే ప్రమాదం ఏర్పడుతున్నది. మా నిజామాబాదుపట్టణములో చాలా చోట్ల ఆటువంటివి జరిగినవి. రెండు సంవత్సరాలలో కూలిపోయే పరిస్థితులు వున్నని. ఇవాళ అని శిథిలావస్థలో వున్నవి. హౌసింగు బోర్డు చైర్మన్ను మునిసిపాలిటి క్రింద తీసుకువస్తే బాగుంటుంది. ఆయన అజ్మాయిషీ క్రింద హౌసింగు బోర్డు పని చేయాలని కోరుతున్నాను. నిజామాబాదు పరియాలో అగ్రిగల్చరల్ ల్యాండును మునిసిపల్ ల్యాండుగా కన్వర్షన్ చేసేప్పుడు గాని లేకపోతే లేఅవుట్ పర్మిషను కావాలన్నా డి.పి.ఓ.కు వ్రాయాలి, దానివల్ల కాలయాపన జరుగుతున్నది. ఏ మునిసిపాలిటి క్రింద అయితే స్థలం వుందో ఆ మునిసిపాలిటికే అధికారం యిస్తే ఎక్కడ యిండస్ట్రియల్ ఏరియా, ఎక్కడ కమ్మర్షియల్ ఏరియా అనేది వారికి తెలుస్తుంది గాని నాలుగు గోడల మధ్యన కూర్చున్న డి.పి.ఓ. కు ఏమి తెలుస్తుంది ? వారు ఎప్రూవ్ చేసిన ప్లాను ప్రకారముగా నడుచుకోవాలంటే ఎట్లా ? వారు యిచ్చిన దానిని ప్రైవేటు వ్యక్తులు మార్చే పరిస్థితివున్నది. కాబట్టి యీ పరిస్థితులు కొనసాగించ కుండా పట్టణ స్థలాలు మునిసిపాలిటి పరిధిలోకి వస్తవి గాబట్టి వాటికి పర్మిషను యిచ్చే హక్కు మునిసిపాలిటికే యివ్వాలని మనవి చేస్తున్నాను.మంచినీటి సరఫరా పథకం సాంక్షను చేశారు గాని ఆ పని సక్రమంగా జరగడం లేదు. రెండు సంవత్సరాల నాడు సాంక్షను అయినా కూడ ప్రభుత్వం ద్వారా ఎటువంటి లోన్ను రావడం లేదు. నిపామూదాదు పట్టడానికి రెండు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన పథకం వుంది. ఇంతవరకు ప్రభుత్వం నుండి ఒక్క న.పై. రాలేదు. నిల్ లక్షలు ఖర్చు పెట్టి మునిసిపాలిటి వారు చేస్తున్నారు గాని ప్రభుత్వం నుండి ఫుమి సహకారం లభించడం లేదు. కాలయాపన జరుగుతున్నది. వర్కు

పెరిగిపోతున్నది. అలాంటి స్లాన్ను సాంక్షను చేసినప్పుడు వెంటనే డబ్బు యివ్వాలని కోరుతున్నాము.

ఇక మునిసిపాలిటీలలో రిజర్వేషను ఆఫ్ సీట్ను విషయం. ఎస్.సి, ఎస్.టి, లేడీస్ కు గాని రిజర్వేషను వుంది. అది డబుల్ కాన్‌స్టిట్యూయన్సీగా వస్తున్నవి. గ్రామ పంచాయతీలలో రిజర్వేషను అన్నప్పుడు సింగిల్ సర్పంచుకు అర్హత వుంది. కాని మునిసిపాలిటీలలో అలా కాదు. రిజర్వ్‌డ్ కాన్‌స్టిట్యూయన్సీ అన్నప్పుడు ఒక రిజర్వ్‌డ్ వ్యక్తి ఒక జనరల్ వ్యక్తి కంటెస్ట్ చేస్తున్నారు. దానివల్ల రిజర్వేషనులో వచ్చిన వ్యక్తి సరైన ప్రాతినిధ్యం వహించలేకపోతున్నాడు ఏ పని చేసినా జనరల్ వ్యక్తి అడ్డం వస్తున్నాడు కాబట్టి యీ పద్ధతి బాగా లేదు. ఏ రాష్ట్రములో కూడ యిటువంటి పద్ధతి లేదు. దయచేసి యీ పద్ధతిని మార్చితే బాగుంటుంది. దానివల్ల రిజర్వ్ చేయబడినవారికి న్యాయం లభిస్తుందని మంత్రిగారు ఆ విధంగా చేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీమతి మల్లు స్వరాజ్యం (తుంగతుర్తి):—అధ్యక్షా, ఈ పంచాయతీరాజ్ సందర్భం వచ్చినపుడు మిగతావాటి అన్నిటికి పట్టిన జబ్బే దీనికి కూడా పట్టింది. దాదాపు ఈ రోజున అవి ఏ కార్యక్రమాలు కూడా చేయలేక, చేయడానికి వీలు లేక దికజారి వాటి ఉనికిని కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఇరి అయితే అందురు సభ్యులు కూడా అధికార వికేంద్రీకరణ అనే తేడా లేకుండా చెప్పిన విషయం, ఒప్పుకున్న విషయం, వాస్తవమైనటువంటి విషయం. అయితే దీనిని మార్చాలి అన్నప్పుడు, ఏదైనా సరే అవి పని చేసే సంస్థలుగా వాటిని చేయాలి అన్నపుడు రెండు ప్రధానమైనటువంటి అవకాశాలను ఇవ్వాలి. అవి ఏమిటంటే డబ్బు. ఏ సమస్య అయినా ఆర్థికము మీదనే అధారపడి ఉంటుంది కాబట్టి ఆర్థికము అధికారము ఈ రెండు ఇస్తేగాని అవి ఏదైనా కదలడానికి వీలు అవుతుంది. లేకపోతే జీవచ్ఛవాల లాగ పడి ఉండే పరిస్థితి వస్తుంది. అయితే మరి డబ్బులు ఏమీ ఇవ్వలేదా? ఏదో కొంత ఇస్తున్నారు. కాని వీటి రూపము, వీటిని అమలు చేయడానికి గాని వీటిని గ్రాంటు చేయడానికి గాని మీరు సాధనాలుగా ఏ మార్గాలు పెట్టారు అన్నప్పుడు స్కీమ్ను మాత్రము చాల ఇస్తున్నారు అధ్యక్షా. ఇప్పుడు ఈ బడ్జెట్ అంతా ఈ డిమాండుపైన తిరగవేస్తే అసలు నేను కాలుకలని పోతున్నారు. కాలుకలిసి అంటే అర్థం అవుతుందా? దారి తెలవకుండా పడి పోయే పరిస్థితి అన్నమాట. పంచాయతీ రాజ్‌కి గ్రామ పంచాయతీలకు సమితులకు జిల్లా పరిషత్తులకు మీరు పంపిస్తున్నాను. అంటే అర్థము, మీరు స్కీమ్ను మాత్రము ఏది బుర్రలోకి వస్తే అది స్కీము పెడతారు. అస్కీమ్‌లు అన్నిటికి ప్రభుత్వము పంపే డబ్బు మాత్రము చాల కొద్ది. స్కీమ్ను మాత్రము చాల ఎక్కువ. ఐనప్పుడు దేనిని దేనికి పెట్టాలి అనే సమస్య వచ్చి ఏ కార్యక్రమం కూడా జరగకుండా దాదాపు గత సంవత్సరాల యొక్క అనుభవం ఏమి ఉంది ఇప్పుడు అంటే అవి ఇచ్చినటువంటి నిధులు కూడా ఉపయోగించుకోకుండా మూల పెట్టడం వాడుకోలేకపోవడం జరిగిన సందర్భాలుకూడా ఉన్నాయి అధ్యక్షా, అందుకని నేను ఇప్పుడు మార్పును కోరేది ఏమిటి—నష్టంగా పంచాయతీరాజ్ వ్యవస్థను మూడు

భాగాలు ఎంచుకుని ఈ మూడు భాగాలకు కూడా ఇచ్చే గ్రాంట్సును మూడు భాగాలుగా విభజించి ఇవ్వండి, గ్రామపంచాయతీలకు 50 వేలనుంచి చిన్న గ్రామం అయితే 50 వేలు లేదా పెద్ద గ్రామం అయితే లక్ష రూపాయలు ఇచ్చి ప్రభుత్వం ఈ ఐదు ఏళ్లలో, ఒక్కొక్క ప్రభుత్వం ఉండేది ఐదు ఏళ్లు కనుక గ్యారంటిగా, ఆ తరువాత సంగతి తరువాత కనుక ఈ ఐదేళ్లలో ఈ ఐదు కార్యక్రమాలను ఒకటొకటిగా చేయండి అని చెప్పండి. ప్రతి సంవత్సరం బడ్జెట్టులో చిన్న గ్రామానికి రు. 50 వేలు పెద్ద గ్రామానికి ఒక లక్ష విడుదలచేసి మరీ అత్యవసరంగా ఉన్న కార్యక్రమం ఏదో అది చేపట్టండి అని చెప్పేసి మీరు ఆదేశం ఇవ్వండి. ఆ అత్యవసరమైన అభివృద్ధి కార్యక్రమం ఏదో గ్రామంలో వాళ్లే నిర్ణయించుకోవాలి అధ్యక్షా, ముఖ్యంగా ఇంటర్నల్ రోడ్సు సమస్య. గ్రామాలకు వెళ్లితే ఎట్లా ఉంది అంటే అన్ని బొందలు పడిపోయి ఆబొందల్లో అసలు ఎవరూ బండెడు మట్టి కూడా పోయని పరిస్థితి అక్కడ వచ్చి, ఏమయ్యా అంటే సర్పంచి కేసి చూపిస్తూ సర్పంచి నా దగ్గర డబ్బులేదు అని అది బాగుచేయక ఆ బొందలు దాదాపు ఆ ఊరివే అనారోగ్యం పాలు చేసే పరిస్థితికి వచ్చి కూర్చున్నాయి అధ్యక్షా. అందుకని ఆ గ్రామంలో గ్రామ పంచాయతీ బోర్డు కూర్చుని ఈ సంవత్సరం ఇంటర్నల్ రోడ్లు మరొక సంవత్సరం బడి మరొక సంవత్సరం ఒక కుంట బాగుచేసుకోవడం మరొక సంవత్సరం విద్యుదీపాలు వెలిగించుకోవడం ఇట్లా వారు ప్రోగ్రాము వేసుకొని ఈ ఐదేళ్లలో ఐదు రకాలైనటువంటి అభివృద్ధి సాధించడానికి అవకాశం ఇచ్చే విధంగా ప్రభుత్వం గ్రాంట్సు ఇచ్చి దాన్ని నిర్ణయించుకోడానికి కూడా వారికి అవకాశం ఇచ్చి అమలు చేసుకోడానికి అసలు యంత్రాంగం ద్వారా, మళ్లీ కాంట్రాక్టుల పద్ధతి కాకుండా యంత్రాంగం ద్వారా పనిని పూర్తి చేయడం చెక్ లు మాత్రం పంచాయతీలకు ఉండాలని నేను ప్రత్యేకంగా ఈ సందర్భంగా కోరుతున్నాను. అలాగే, మన ప్రభుత్వం డబ్బులు ఇచ్చేప్పుడు పిసినారిగా ఏమో ఇన్నే ఇద్దాము, గ్రామం కాడికి వచ్చేప్పటికల్లా గ్రాంట్సు మీరు కంట్రిబ్యూషన్ ఇస్తే ఏ పని అయినా చేస్తాము, అని చెబుతున్నారు. దీనివల్ల ఎంత అన్యాయం జరుగుతుంది. ఎంతఘోరము జరుగుతుంది అంటే ఈ కంట్రిబ్యూషన్ పద్ధతిని కూడ కొన్ని ప్రాంతాలను విభజించి ఆర్థిక పరిస్థితిని చూసి పెట్టాలని నేను అడుగుతున్నాను. మన రాష్ట్రంలో మూడు భాగాలుగా ఈ రోజున మన ప్రాంతాల యొక్క డెవలప్ మెంటు ఆధారపడి ఉంది. అది ఏమిటంటే ఒకటి గిరిజన ప్రాంతం, మరొకటి మెట్టప్రాంతాల కరువు, ఎప్పుడూ వరుసగా రాయలసీమ, తెలంగాణా ఈ ప్రాంతాలు కరువుకి గురి అవుతూ ఉంటాయి. మరొక ప్రాంతం. డెల్టా ప్రాంతాలు, నీటి వసతి ఉండి ఇంతో అంతో ఆదాయం ఉన్నటువంటి ప్రాంతాలు గ్రామాలు అభివృద్ధి అయినటువంటి ప్రాంతాలు. ఈ మూడింటిని కూడా కలసి స్టేటులో మనము, ఈ అసెంబ్లీ సభ ద్వారా గాని ప్రభుత్వ ఇచ్చిన బడ్జెట్ను మూడింటికి పంచే విధానం అనుసరిస్తున్నారు. దీంట్లో ఏమి పెడుతున్నారు? కంట్రిబ్యూషను అని పెడుతున్నారు. గ్రామాలలో కంట్రిబ్యూషన్ పెడితే, వాటర్ స్కీమ్సు మీరు

అన్నారు అధ్యక్షా, పోయిన సారి; రెండువందలో ఎన్నో మేము విడుదల చేస్తున్నాము అన్నారు. కంట్రిబ్యూషన్ పెట్టమనంగానే అభివృద్ధి చెందిన ప్రాంతాలనుంచి గ్రామాల వారు కంట్రిబ్యూషన్ తీసుకు వచ్చి పడేసి వాటర్ స్కీమ్సుని ఎత్తుకపోయారు. ఈ తెలంగాణా వైపు లేకపోతే మెట్ట గ్రామాలు ఉన్నటువంటి, ఆదాయం లేనటువంటి పంచాయతీలు కంట్రిబ్యూషన్ కట్టలేక చివరికి ఒక్క స్కీము కూడా స్టేటు గవర్నమెంటు ద్వారా వాటర్ స్కీము అమలు చేసివటువంటి స్కీము ఉందా అని నేను అడుగుతున్నాను. ఏదైనాఉంటే నెదర్ లాండ్ ఇచ్చిందో లేకపోతే ఇంకోదేశం ఇచ్చిందో, అవి ఏమైనా చేశారేమో గాని రాష్ట్ర ప్రభుత్వ తరపున ఈ మెట్ట ప్రాంతాలలో మంచినీళ్లు అని మొత్తుకున్న చోట, సముద్రం ఒడ్డున మంచినీటి సమస్యే, మెట్ట ప్రాంతాలలో మంచినీళ్ల సమస్యే. ఈ రెండిటికి కలిపి ఒకసారి కంట్రిబ్యూషన్ అని చెబుతారు. నేను ఒక ఉదాహరణ చెబుతున్నాను. నేను ఎం. ఎల్. ఏ ని అయిననాడు ధరఖాస్తు పెట్టబడి ఉన్న తుంగతుర్తి. తాలూకా సెంటరు తుంగతుర్తి వాటర్ స్కీమును నేటికి బయట పెట్టలేదు. కారణం ఏమిటంలే కంట్రిబ్యూషన్ కట్టమంటారు. అక్కడికి పోతే కంట్రిబ్యూషన్ అంటారు. ఇక్కడికి పోతే కరువుతో మేము మల మల మాడి చస్తున్నాము, ఇక కంట్రిబ్యూషన్ ఎక్కడ నుంచి తీసుకు వచ్చి కడతాము అంటున్నారు. అట్లాగే అధ్యక్షా, కాలేజీల సమస్య, స్కూళ్ళ సమస్య ఏది వచ్చినా, స్కూలు బిల్డింగుల సమస్య ఏది వచ్చినా ఈ కంట్రిబ్యూషన్ సమస్య ఏమిటి? వ్యాపార వర్ధతి? నేను ఒకటే ప్రభుత్వం నుంచి సూటిగా అడుగుతున్నాను. ఊరిలో ఉన్న ఇసుక మీరే అమ్ముకుంటిరి. బండలు మీరే అమ్ముకుంటిరి, స్టేటు గవర్నమెంటు. అలాగే ఊరిలో ఏదివచ్చినా రెవెన్యూ మీరే తెచ్చుకుంటారు. తీరా కొసకు వచ్చే సరికి గ్రామాన్ని మీరు కంట్రిబ్యూషన్ కట్టండి అని అంటారు. ఎక్కడ తెచ్చి కట్టాలి అధ్యక్షా? ఇక ఇండ్ల వన్నులు. ఈ ఇళ్ల వన్నులు పరిస్థితి ఎట్లా ఉంది అంటే తెలంగాణాలో లబో లబో మొత్తుకుంటున్నారు. ఆడవారు నన్ను అడుగుతున్నారు. ఊరిలోకి వెళ్లి నప్పుడు, ఈ ఇళ్ళ సర్కారు కట్టించిందా, ఇళ్ల మీద వన్ను వేస్తుందివమిటి? అని. ఇది ఒక పాలసీ చూస్తే నాకు న్యాయం అనిపిస్తూఉంది. మనం కట్టియలేదు ఆ ఇల్లును. మనం వన్ను వేస్తున్నాము పూరిలో. వ్యాపారం వన్నును వసూలు చేయండి. ఎవరయినా ఇల్లు కట్టి బస్తీలలో కిరాయికి యిచ్చుకుంటున్న సందర్భంగా మీరు ఇంటికి వన్నును వసూలు చేస్తే దానికి అర్థం ఉంది. కాని గ్రామంలో వాళ్ళు కట్టుకుని అంతో ఇంతో గుడిసెలు కట్టుకొని నివాసము ఉంటున్నవి లేకపోతే ఎవరైనా ఒక తైతు కొంచెము మామూలు ఇల్లు కట్టుకుని నివాసము ఉంటున్న ఇంటిమీద వన్ను వేయడం అనేది అది ఒక అనాగరిక లక్షణంగానే నాకు కనబడుతుందిగాని అది ఒక నాగరిక లక్షణంగా నాకు కనబడడం లేదు. అందుకని మనం ఏర్పాటుచేసే వసతులు అట్లా పెట్టేవారు కట్టుకున్న ఇంటిపైన మనం వన్ను వేస్తే వర్ధతి ఏదైతే ఉందో అది కరెక్టు కాదనుకుంటున్నాను. అందుకని గ్రామంలో కిరాయికిచ్చే ఇళ్ళు అలాగే లాభం వచ్చేటటువంటి ఇళ్ళ మీద వన్ను వేయాలి తప్ప మామూలు నివాసం ఉండే ఇళ్ళు మీద వన్ను వేయకూడదు అని నేను కోరుతున్నాను. అట్లాగే

ప్రభుత్వం వసూలు చేసే రెవెన్యూలో కొంత పర్సెంటు, గ్రామ వాతావరణంలో సరిహద్దులలో ఉన్న ప్రకృతి సంబంధమైన వనూలు చేసే దానితో కొంత పర్సెంటు ఆ గ్రామానికిచ్చి రావాలి. అట్లాగే ఆ సమితికి ఇచ్చి రావాలి అట్లాగే కొంత భాగము మనము జిల్లా పరిషత్తుకి ఇవ్వాలి. అటువంటి శాస్త్రీయమైన పద్ధతి పెడితేనే దానిలో కొంత మార్పు వచ్చి వారు స్వంతగా నిర్ణయించుకుని వారి కార్యక్రమాలు చేయడానికి వీలుంటుంది. ఆలాగే ముఖ్యంగా మంచినీటి వసతి సమస్య. అధ్యక్షా, నేను ఇందాక చెప్పినట్లు ఈ మంచినీటి సమస్య వచ్చినప్పుడు మెట్ట ప్రాంతాలలో గిరిజన ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధను వహించి కంట్రిబ్యూషన్ పద్ధతిని ఎత్తి వేసి అక్కడ మంచినీటి వసతికి వాటర్ స్కీమ్ను ఏర్పాటు చేయాలి. అవి మినీ గాని, పెద్దవిగాని ఈ కంట్రిబ్యూషన్ పద్ధతి ఎత్తి వేసి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఆట్లాగే అభివృద్ధి కార్యక్రమాన్ని కూడా ఒక మూడు భాగాలుగా విభజించాలని కోరుతున్నాను. ఒకటి ఇంటర్నల్ రోడ్లు. ప్రాథమికమైనటువంటి బడి, ప్రాథమిక విద్యకు సంబంధించిన ప్రాథమికము అయినటువంటి మైనర్ ఇరిగేషనులు వీటిని గ్రామానికి ఉంచి ఇంకా సమితి లెవెలు రోడ్లులు సమితికి ఇచ్చి ఏరియా లెవెల్ జిల్లా పరిషత్తు లెవెలులో వున్నటువంటి రోడ్లను ఒక సమితికి ఒక తాలూకాకి సంబంధమైన రోడ్లను జిల్లా పరిషత్తుకి ఇచ్చి వాటిని ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేయాలి. కాని ఈ మధ్య ఈ మార్పు అడిగేది విడిచిపెట్టి ఇప్పుడు మంచిగా నడవడం లేదు కాబట్టి మార్పు చేస్తాము అని చెప్పి తెలుగుదేశం ప్రభుత్వం వారు లేక తెలుగుదేశం పార్టీ వారు ఒక నినాదము లేవదీశారు. దానిని మాత్రం వ్యతిరేకిస్తున్నాము. అది ఏమిటంటే మండలులు పెడతాము, ఇక చూసుకో కొత్తది వస్తుంది అని చెప్పేవి. వెనకటికి ఎవడో పాత గోళికి కొత్త రంగు వేసి ఈ గోళీ చూసుకో దెబ్బకి కాగు చేస్తుంది జబ్బు అన్నట్లు మీరు మండలులు పెడతాము దానికి పరిష్కారము అంటున్నారు. అది పరిష్కారము కాదు. కాకపోగా ఒక వ్యవస్థకి పంచాయతీరాజ్ వ్యవస్థకి అలవాటు పడిన ప్రజలను మీరు కొత్త విధానం ఏదో తీసుకువచ్చి పెట్టి కలవరపడేసి ఎవరి దగ్గరకు వెళ్ళాలో తెలియకుండా ఇప్పటికే మూడు అంతస్తులుగ ఉంది ఇది. నాలుగు అంతస్తులు, ఐదు అంతస్తులు చేసి ఆ ప్రజలను ఇక మీరు వీటికై ఆలోచించకండి, ఏదైనా మేము ఇస్తే ఇస్తాము లేకపోతే లేదు అనేటటువంటి స్థితికి, చైతన్య హీనుణ్ణి చేస్తుందిది. కాబట్టి మండలుల పద్ధతి వద్దు. దీనిని మానుకుని ఉన్న పద్ధతినే స్ట్రెయిన్ దెన్ చేసుకుని ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నించాలని ప్రత్యేకంగా కోరుతున్నాను. ఒక విషయం చెప్పి ముగిస్తాము అధ్యక్షా. అది ఏమిటంటే కొత్తగూడెము, పాల్వంచ, ఇల్లెందు ఈ మూడు కూడా పట్టణాల రూపము ధరించినాయి. అవి కాగ అభివృద్ధి అయినాయి అంటే ఎక్కువ అయినాయి. పెద్దగా అయినాయి. అభివృద్ధి అంటే జీవితంలో అభివృద్ధి కాలేదు. పెద్దగా అయినాయి, మరి కార్మిక కేంద్రాలుగా ఉన్నాయి. వాటిని మున్సిపాలిటీలుగా చేయాలని వారు కోరుతున్నారు. మరి ఆది జరగాలంటే త్రిగారిని ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకుని జవాబు చెప్పాలని కోరుతున్నాను. ఆట్లాగే ఖమ్మంలో రు. 21

లతులు తోటి ఒక మంచి సీటి స్కీమును గతములో ఏర్పాటు చేసారు. ఇంతవరకు దాని పని జరుగలేదు. దానికి గ్రాంటులు ఇవ్వడం లేదు. అది వెంటనే చేపట్టి పని జరిగేటట్లు చూడాలి. అంతేగాక ఖమ్మంలో ఎన్నడో వెనకటి 1972 జనాభా ప్రాతిపదిక గానే మంచి సీటి ఏర్పాటు ఉన్నది. దీని వలన మంచిసీటికి ఇప్పుడు జనాభా పెరిగి చాల ఇబ్బందులు పడుతున్నారు. కనుక వెంటనే మీరు రెండవ స్కీమును అమలు చేయడానికి పూనుకోవాలని కోరుతున్నాను. అట్లనే తంగతుర్తి వాటర్ స్కీమ్ విషయంలో ప్రత్యేకంగా ఈ మినిష్టరు గారు గురు పెట్టుకుని మంజూరు ఇవ్వాలని కంట్రిబ్యూషన్ పేరుతో ఆపకూడదని కోరుతూ మీరు ఇచ్చిన అవకాశానికి మీకు ధన్యవాదాలు తెలుపుకూ శలపు తీసుకుంటున్నాను.

(మిస్టర్ స్పీకర్ ఇన్ ది చైర్)

శ్రీ సి. హెచ్. జోగారావు (ఎల్లవరం) :---అధ్యక్షా, గిరిజన శాఖా మాత్యులు, ఆర్థికశాఖామాత్యులు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన గిరిజన సంక్షేమ కార్యక్రమం క్రింద ఉన్న బడ్జెటును అభినందిస్తూ హృదయ పూర్వకంగా బలపరుస్తూ తమ ద్వారా వారికి కొన్ని సూచనలు చేయవలచుకున్నాను. అదేమి టంటే యీ బడ్జెటు పర్ పాక్మెన్స్ మొట్టమొదటగా గిరిజన పాపులేషను 1981 లో 81 లతులకు పెరిగినట్లుగా సూచించినారు. అయితే 1976 వరకు యీ పాపు లేషను 16 లతులు మాత్రమే ఉంది. 16 లతులు పాపులేషను యీ గిరిజనులకు ఉద్యోగాలలో వివిధ స్థానాలలో 4 పర్సంటు రిజర్వేషను ఉండేది. ఆ తర్వాత 1931 వచ్చేప్పటికి యింకో 15 లతులు కలిపిన కారణంగా అది 81 లతులకు పెరిగింది. పెరిగినప్పటికీ కూడా యీ 4 పర్సంటు రిజర్వేషను అమలుచేస్తున్నారు. కాని ప్రస్తుతం పెట్రల్ గవర్నమెంటులో యిది 7½ పర్సంటు యిస్తున్నారు. కనుక ఆ 7½ పర్సంటు రిజర్వేషను మా గిరిజనులకు ఉద్యోగాలలో వివిధస్థానాలలో యిప్పించాలని కోరుతున్నాను. ఏజన్సీ పరియాలో ఎడ్యుకేషను చాలా ముఖ్య మైనది. ఈ ఎడ్యుకేషను విషయంలో అక్కడి హాస్టల్ పిల్లలకు ప్రత్యేకంగా కోచింగ్‌కు టీచర్స్‌ను ఆప్పాయింట్ చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు అది యేమీ అమలుజరగడం లేదు. అయితె యీ డబ్బు యేమీ అవుతున్నదో తెలియడం లేదు. కనుక తమ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ గిరిజన శాఖామాత్యులు గిరిజన అభివృద్ధి కార్యక్రమాలు చాలా స్పీడ్‌గా చేపట్టుతున్నారు. కాని కొన్ని లోపాలు వారి దృష్టికి రాని కారణంగా యివి కుంటుపడు తున్నాయనే అనుమానంతో వారికి తెలియజేస్తున్నాను. ఏజన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి జూనియర్ కాలేజీలలో అయితెనేమి, హైస్కూల్స్‌లో అయితెనేమి ఎలిమెంటరీ స్కూల్స్‌లో అయితెనేమి సిబ్బంది సగం మాత్రమే ఉంటున్నారు. ఆ సిబ్బంది గురించి యెన్నిసార్లు అడిగినా కాని జిల్లా లెవెల్‌లో ప్రిన్సిపాలు/ లెక్చరర్సును అప్పాయింట్ చేయడంలో ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు శ్రద్ధ తీసు కోవడం జరగలేదు. ఏజన్సీ ప్రాంతంలో విద్యలేకపోతె ఆ ప్రాంతం యెంత అభివృద్ధి చేసి యెన్ని కోట్లు ఖర్చు పెట్టినా కూడా అది వృథా అని మనవి చేస్తున్నాను, హాస్పిటలు విషయానికి వస్తే ఏజన్సీ ప్రాంతంలో 9 హాస్పిటల్సు

నా నియోజకవర్గం. తూర్పుగోదావరి జిల్లాలో ఉంటే ఆ 9 హాస్పిటల్సులో 9 డాక్టరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అటువంటి పోస్టులు ఖాళీగా ఉంచి అక్కడ హాస్పిటల్సు నామక : పెట్టిన కారణంగా అక్కడ గిరిజనులు ఆ హాస్పిటల్‌కు వెళ్ళి రావడం తప్ప అక్కడ యివ్వడానికి మందులు లేక కాంపౌండర్లు, నర్సులు బజారులో మందులు కొనుక్కోమని ప్రిస్క్రిప్షన్ యిచ్చి ట్రీట్‌మెంటు చేస్తున్నారు తప్ప సరియైన ట్రీట్‌మెంటు చేయడానికి వీలులేదు. మరియు ఏజన్సీ ప్రాంతంలో ఉన్న హాస్పిటల్సులో ఎక్స్‌రే ప్లాంట్ కాని రక్త పరీక్ష చేయించుకోవడానికి లేబరేటరీ లేక పోవడం వల్ల అక్కడ గిరిజనులు రాజమండ్రి, కాకినాడలాంటి హెడ్‌క్వార్టర్స్‌కు 50, 60 మైళ్లువెళ్ళి వచ్చేసరికి రూ. 100ల వరకు ఖర్చుఅవుతుంది. ఆ రూ. 100లు ఖర్చు పెట్టేబదులు ఆ రూ. 100 ల తోనే రాజమండ్రి, కాకినాడలోనే ఖర్చు పెట్టుకొని వైద్యం చేయించుకోవడం సుఖం. ఇటువంటి యిబ్బందులు ఏజెన్సీ ఏరియాలో లేకుండా అక్కడ హాస్పిటల్స్‌లో సరియైన డాక్టర్లను వేసి లేబరేటరీ ఎక్స్‌రే ప్లాంటు మున్నగు సౌకర్యాలు కలుగచేయాలని కోరుతున్నాను. మరి ఎల్.టి.ఆర్. కేసులు ఏజన్సీ ప్రాంతంలో ఉన్నాయి. సంవత్సరముల తరబడి కేసులు ఫైనలైజు చేయడం లేదు. 5, 6 సంవత్సరములు అట్లాగే పెట్టి ఉంచడం వల్ల వారిలో గిరిజనులు, ట్రిబల్స్ మధ్య నానా గొడవలకు దారితీస్తున్నాయి గవర్నమెంటు కోర్టులద్వారా అప్పచెప్పిన కొన్ని భూములు మీద వారు వచ్చి దొంగ పట్టాలు చితిరించుకొని, సంపాదించుకొని మాకు పట్టా ఉంది కోర్టు యిచ్చి నప్పటికి మీకు చెల్లదు, అని డబాయించి దౌర్జన్యం చేస్తున్నటువంటి కేసులుకూడా జరుగుతున్నాయి. కనుక యీ రెండు ట్రాన్సఫర్ విషయంలో కలెక్టరు గారు ప్రత్యేకమైన ఉత్తర్వులు జారీచేసి యిటువంటి కేసులు యేమైనా ఉంటే వాటిని డిసైడ్ చేస్తూ ఇచ్చిన భూములపై సంపూర్ణమైన అధికారం ఉండేట్లు చేయాలనే కోరుతున్నాను. ఏజన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి బ్యాంకులు నామక పెడుతున్నారు కాని అక్కడ కూడా మరల యిన్‌ఫ్లూయన్స్ ఉపయోగించుకొని పలుకుబడి ఉన్నవారికే లోన్స్ యిస్తున్నారు. అది బి.డి.ఓ.ల అయితేనేమి ఎవరు అయితేనేమి సబ్సిడి వాని లోన్ కాని వ్యక్తి విలువనుబట్టి ఇస్తున్నారు, కాని రూలైన్‌గా యిచ్చే పద్ధతిలో లేదు. కనుక సామాన్య గిరిజనునికి ఇది అందేలాగా ఉత్తర్వులు జారీ చేస్తారని అశిస్తున్నాను. ఏజన్సీ ప్రాంతంలో ఎరక్ సొసైటిలు ఉన్నాయి. ఈ ఎరక సొసైటీల వల్ల బినామీ ట్రాన్సేక్షన్స్ ఉన్నాయి. నాన్ ట్రిబల్ డామ్‌నేషన్ యెక్కువ అయింది. అనేక నాన్ ట్రిబ్స్ రాజకీయ నాయకులు అయితేనేమి లేక మిగతావారు డబ్బు ఉన్నవారు వారిని డామినేట్ చేస్తున్నారు పేరుకు మాత్రం గిరిజన సొసైటి అని ఉంటుంది. వారికి ఏమీ వయాసెస కూడా అందకుండా చేస్తున్నారు. ఈ రెస్క్యూవల్ సైసు వచ్చేముందు వారిని నాచిపెట్టిన వారు చాలామంది ఉన్నారు. అటువంటి మెంబర్లను చాచి సొసైటిలు అమ్ముకున్నట్లుగా వారిచేత సంతకం పెట్టించుకొని వీరే మేనేజ్ చేసుకుంటున్నారు. కనుక వారికి అటువంటి కష్టమైన స్థితినుంచి తప్పించడానికి యే విధమైన కార్య

కార్యక్రమాలు చేపట్టాలో మంత్రిగారు సక్రమంగా ఆలోచించి చూస్తారని ఆశిస్తున్నాను. ముఖ్యంగా ఐ. డి. డి. ఎ. లు కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. యిన్ని సంవత్సరములు నుంచి చేపట్టిన కార్యక్రమాలు ఉన్నప్పటికి గిరిజనునికి దినవల్ల యేవాడు ఉపయోగపడ లేదు. మన ప్రభుత్వంలో అయినా అని జరగకుండా సక్రమంగా జరిగేటట్లు మాడడానికి ఒక నిఘా విభాగాన్ని వేయాలి. ఎందుచేతనంటే ఒక జోడు ఎడ్లు ఖరీదు రూ. 1000లు ఉన్నప్పుడు గత ఏప్రియల్, మే నెలలో ఖరీదు చేశారు. రూ. 1000 లు ఖరీదు ఉన్నప్పుడు కూడా రూ. 800 లకు ఎడ్లు కొని రూ. 200లు మీ బి.డి.ఓలు తదితర సిబ్బంది పంచుకొని తిన్నారు. అట్లాగే అప్పుడు అది రూ. 1500లు చేసినప్పుడు కూడా రూ. 800లను కొని రూ. 700లు పంచుకొని తిన్నారు. యిచ్చే విలువ పెంచినారు కాని సరుకు విలువ పెంచడం లేదు. ఈవిధంగా గిరిజనులకు ఉపయోగం జరగడం లేదు. అట్లాగే బండ్లు కూడా రూ. 1500 లు గత ఏప్రియలు, మార్చి వరకు ఉండేది, ఇప్పుడు రూ. 2,200 దాని ఖరీదుచేయడం జరిగింది. అది రూ. 1500లు ఉన్నప్పటికీ కూడా రూ. 1400, 1300లకు కొని రూ. 100, 200లు మధ్య పంచుకొని తినడం జరిగింది. ఇప్పుడు రూ. 2,200 లు ఉన్నప్పటికీ కూడా దానిని రూ. 1500లకు కొని రూ. 700 లు పంచుకొని తింటున్నారు. ఇటువంటి అన్యాయాలు జరగకుండా గిరిజనులకు సక్రమంగా అందేటట్లు సబ్సిడీ మరియు యితరతా్రి యిచ్చేందుకు ఒక నిఘా విభాగాన్ని వేయకపోతే యెన్ని చేసినప్పటికీ ఉపయోగం లేదని మనవిచేస్తు నెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జలగం ప్రసాదరావు (సత్తుపల్లి) :— అధ్యక్షా, ఈ 83-84 లో గిరిజన అభివృద్ధి కోసం మంత్రివర్యులు ప్రవేశపెట్టిన బడ్జెట్టును చూస్తే యిది, అంకెల గారడీగా ఉంది కాని అంతకన్నా యెక్కువ కనపడడం లేదు. లోగడ వారితో కూడా చర్చించడం జరిగింది. ఈగిరిజనులు గుట్టలలోను, మారుమూల ప్రాంతాలలోను ఉండడం జరుగుతోంది. ప్రత్యేకంగా వారికి యీ బడ్జెట్టులో కేటాయించినా, యే కార్యక్రమంలో ఖర్చు పెట్టింది కూడా వారికి అందడం లేదని చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వం అయినా అటువంటిని జరగకుండా చూస్తారని అయన మనవిచేసినారు. గిరిజనులు దోపిడీకి గురి కావడానికి కారణం లోకల్ పీపుల్ వీరే కాకుండా మెయిన్‌గా ఎక్సైజ్ అధికార్స్ దీనిలో యిన్‌వాల్వ్ అయి ఉన్నారు. గిరిజనులు 30,40 సంవత్సరముల మంచి వ్యవసాయం చేస్తున్నప్పుడు యీ మధ్యన వారిని వ్యవసాయం చేసుకోకుండా అబ్‌స్టక్ట్ చేయడం జరుగుతున్నది. 35 సంవత్సరముల తర్వాత, సంవత్సరం క్రితం మేము చెప్పిన తర్వాత అశ్వారావు పేట సమితిలో గోవన్నగూడెం అనే గ్రామాన్ని ఆఫిసర్లు కనుగొని చూడడం జరిగింది. అదేవిధంగా అశ్వారావుపేట సమితిలో అశ్వకంపాలెంలో కూచికుంట హోమ్‌లెట్‌ను కూడా యీ మధ్యనే ఆఫిసర్స్ కనుగొని చూడడం జరిగింది. అక్కడ గిరిజనులు నిచాతినిచంగా బ్రతుకుతున్నారంటే అది యెంతో శోచనీయమైన పరిస్థితి.

అదేవిధంగా గిరిజనులపై ఫారెస్ట్, ఎక్సయిజ్ డిపార్టుమెంటు వాళ్ల ఆగడాలకు అంతులేదు. వాళ్ల హరాస్ మెంటుకు గిరిజనులు గురవుతున్నారు. ట్రయిబల్ ఏరియాలలో డొనేషన్స్ లేకుండా, హైస్కూళ్లు, పర్మిమకి స్కూళ్లను పెడతామని మాట యిచ్చారు. అదేవిధంగా జూనియర్ కాలేజీలను పెడతామని అన్నారు. దానిని గురించి ఈ బడ్జెటులో ఎక్కడా కనిపించలేదు. ఎడ్యుకేషన్ మినిస్టరు గారికి ట్రయిబల్ అంటే వారి దృష్టిలో లేనట్లు కనబడుతున్నది. ఖమ్మంలోని ఎస్.సి., బి.సి. హాస్టళ్లలోని విద్యార్థులు 18 పర్సెంట్ పాసయినారంటే చదువు ఎంతఅధ్వాన్నమైన స్థితిలో వుందో అర్థము చేసుకోండి. ఇరిగేషన్ చూద్దామా అంటే ట్రయిబల్ ఏరియాలో ఎక్కడా కూడా చెరువు కూడా లేదు. అధికారులు దూరంగా వున్న తాండాలలోని గిజనులను చూడడం లేదు. ట్రయిబల్ దూర ప్రాంతాలకు తరలి పోతున్నారు. వాళ్లకు నీటి వసతులు లేవు. గిరిజనుల అభివృద్ధికి హైదరాబాదులో ఒక డైరెక్టరు కార్యాలయం వున్నది. ఈ డిపార్టుమెంటుకు సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు నుండి కొందరు ఉద్యోగులు డెప్యుటేషన్ మీద వచ్చారు. ఇతర డిపార్టుమెంటుల నుండి వచ్చిన వారికి ట్రయిబల్స్‌మీద ఏవిధమైన ప్రేమాభిమానాలుంటాయో నాకు అర్థము కావడం లేదు. మూడు సంవత్సరాల టరమ్ అయిపోగానే వాళ్లు తిరిగి వారి వారి డిపార్టుమెంటులకు పోవడానికి ప్రయత్నిస్తారు. పేరెంట్ డిపార్టుమెంటులో వున్న వారు బాగా పని చేస్తారు. కాని పర్మామెన్స్ లేదు. వాళ్లలో నిస్పృహ వచ్చి-ది. ఇతర డిపార్టుమెంటుల నుండి పి ఓ లను, ఐ.టి.డి. లను పోస్టుచేస్తే, 5-6 నెల్లో లక్షలు ఆర్జించి వాళ్ల డిపార్టుమెంటులకు వెళ్లి పోతున్నారు. వారి మీద ఎంక్వయిరి లేదు. పాల్వంచలో దాదాపు 8-4 పి.ఓ.లను పోస్టుచేశారు. అక్కడ కోట్ల రూపాయలు మిసప్రాపియేషన్ జరిగింది. గిరిజన కార్పొరేషన్ గిరిజనులకు అండగా వుంటుందని పెట్టాగ. అయితే వారికది అడ్డంగా నిలబడింది. గిరిజనులకు పెట్టిన ఆసుపత్రులు పని చేయటం లేదు. వాటికి ఫండ్సు ఎలాట్ చేస్తున్నారు. డాక్టర్లు వుండరు. మందు లుండవు. వయాపైసా ఖర్చు చేయడం లేదు. మొబైలు వ్యాన్ వస్తే డాక్టరు కరకగూడెం జిల్లా హెడ్ క్వార్టర్సులో తిరుగుతూ కాలం గడుపుతున్నారు. ఐ.డి.సి. క్రింద ట్రయిబల్ ఏరియాలో ఇరిగేషన్ బోరులున్నాయి. ఒక్క బోర్ కూడా పని చేయడం లేదు. అవి ఎందుకు పని చేయడం లేదో చూడడం లేదు. ఒక జిల్లాకంతటికి ఒకరిద్దరు ఆఫీసర్లను పెడితే జిల్లాలో వుండే 100 పాయింట్లను చూచే అవకాశముండదు. సమితి లెవల్‌లో ఒక కమిటీని ఏర్పాటుచేసి ప్రతినెలా మీటింగు పెట్టండి. ప్రత్యేకంగా గోపన్నగూడెం, పూచికొండ విషయం సభ దృష్టికి తెచ్చాను. డెప్యూటేషన్ పద్ధతి క్లోజ్‌చేయండి. మొత్తం మీద ట్రయిబల్‌కు న్యాయం చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

12.30 p. m.

శ్రీ టి.సి.మారెప్ప (కళ్యాణదుర్గం):-అధ్యక్షా, సాంఘిక సంక్షేమ, శాఖా మాత్యులు కమ్యూనిటి డెవలప్‌మెంట్ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్లను

బలపరుస్తున్నాను. సాంఘిక సంక్షేమ శాఖలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టిన డిమాండ్లు కొన్ని వున్నాయి. వాటిపై కొన్ని సూచనలు చేస్తున్నాను. ఈనాడు జిల్లాలో కేవలం హాస్టళ్ళ నిర్వహణే ఒక కర్తవ్యంగా భావించి మిగతా సాంఘిక సంక్షేమ కార్యకలాపాలను ప్రక్కకు నెట్టినట్లు కనబడుతున్నది. కారణమేమంటే వెల్ ఫేర్ ఆఫీసర్లు గాని, డిప్యూటీ డైరెక్టర్లు గాని కేవలము హాస్టళ్ళను నిర్వహించి, ఆ హాస్టళ్ళలో వార్డన్సుతో కుమ్మక్కయి వాళ్ళయొక్క బిల్లును పాస్ చేయడంలోనే తమయొక్క కాలాన్ని గడుపుతున్నారు. బలహీన వర్గాల వారికి ఎద్దులు బండ్లు యిప్పించడం గాని, ఇతర సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం గాని జరగలేదు. డిప్యూటీ డైరెక్టర్లుగా వారి పేరు ప్రమోట్ చేయబడిందే గాని, వారికిచ్చిన అధికారాలు ఏమీ లేవు. వారు కేవలము హాస్టళ్ళ నిర్వహణమాత్రమే చేస్తున్నారు. వారికి వార్డన్సును గాని, మాట్రన్స్‌ను గాని ఇతర సిబ్బందిని గాని కనీసము బదిలిచేసే అధికారము కూడా వారికి లేదు. కేవలము వారు ప్రపోజల్ కలెక్టరుకు పంపాలి. కలెక్టరుకున్న మల్టిఫేరియస్ యాక్టివిటీస్ వల్ల, ఈ సోషల్ వెల్ ఫేర్ యాక్టివిటీస్ పై పూర్తిగా నిమగ్నము కాలేకపోతున్నారు. డిప్యూటీ డైరెక్టర్లకు పూర్తి అధికారాలిచ్చిన నాడే పకడ్బందీగా అడ్మినిస్ట్రేషన్ జరుగుతుంది. 1971 లోని సెన్సస్ చూచినపుడు ఎస్. సి. జనాభా ప్రాతిపదిక మీద 14 పర్సెంటు రిజర్వేషన్ చేసినారు. ఈవాడు 1981 సెన్సస్ చూస్తే, జనాభా దామాషా ప్రకారం అది 15 పర్సెంటు వస్తుందా? 16 పెర్సంటు వస్తుందా? అనేది పరిశీలన చేయలేదు. 71 సెన్సెస్‌కు, 81 సెన్సెస్‌కు జనాభా చాలా చాలా రెట్లు పెరిగింది. 14 పర్సెంటును కాలిక్యులేట్ చేస్తే దాన్ని 16 పర్సెంటు చేయవలసి వుంటుంది. ముందు గిరిజనులకు 3 పర్సెంటు మాత్రమే రిజర్వేషన్ వుండింది. ఇప్పుడది 5 పర్సెంటు చేశారు. కారణం ఏమిటంటే జనాభా పెరిగింది. అదేవిధంగా హరిజన జనాభా పెరిగి ది కాబట్టి, వాళ్ళ రిజర్వేషన్ ఎక్కువ చేయాలి. వెనుకబడిన తరగతుల వారికి వర్గీకరణ ఎ.బి.సి.డి. అని గ్రూపులుగా విభజింపడం జరిగింది. అదే విధంగా హరిజనులలోవున్న సబ్ క్యాస్టును బట్టి వారి యొక్క పాపులేషను బట్టి 14 పర్సంటు ప్రకారము లేదా ఇప్పటి జనాభాను బట్టి 15 పర్సెంటు ప్రకారమో వర్గీకరణ జరిపి, ఉద్యోగాలలోను, హాస్టల్ సీట్లలోను ఎ బి.సి.డి. గ్రూపులుగా ఎందుకు పర్సెంటేజి ఫిక్స్ చేయకూడదని అడుగుతున్నాను? సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటులో కొత్తగా రెసిడెన్సియల్ స్కూళ్ళను ప్రవేశపెట్టారు. అది ఆమోదయోగ్యమైన విషయం. విద్యార్థులయొక్క అకెడిమిక్ స్థాయిని మెరుగుపరచడానికి ఈ హాస్టళ్ళలో రెసిడెన్సియల్ స్కూళ్లు ఎంతో ఉపయోగపడతాయి. జిల్లాకు రెండు చొప్పున పెట్టారు. కాలజాలికలకు వేరు వేరుగా పెట్టినారు. ఇది మంచి కార్యక్రమం. ఆ కార్యక్రమం ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత పెట్టారు. ఇట్లాంటి రెసిడెన్సియల్ స్కూళ్లు జిల్లాల్లో ఒక్కొక్క డివిజనుకు పెట్టాలి. అనంతపురం జిల్లాలో మూడు డివిజన్స్ వున్నాయి. స్కూళ్ల సంఖ్యను పెంచాలి. ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన ప్రాంతాలయిన రాయలసీమ ప్రాంతములో జిల్లాకు మూడు స్కూళ్లు చొప్పున పెట్టి, బడుగువర్గాలకు సౌకర్యాలు కల్పించాలి.

ఇప్పుడున్న హాస్టల్స్ విధానములో ఒక వార్డన్ 200 – 800 మంది విద్యార్థులను చూడాలి. వార్డన్ను ఒకవైపు లెక్కలు తయారు చేసుకోవలెను, బిల్లు పాసు చేసుకోవలసి వుంది. విద్యార్థుల స్టాండర్డు చూచుకోవలసి వుంటుంది. ఒకరు ఇన్ని చూడడం చాలా కష్టము కాబట్టి,ట్యూటరును ఎపాయింట్ చేయాలని కోరుతున్నాను.హాళ్లలో సబ్జెక్టువైజ్ ట్యూటర్లను పెట్టినట్లయితే విద్యా ప్రమాణాలు పెరుగుతాయి.ఈ రెసిడెన్షియల్ స్కూల్సులో వార్డెను,మాట్రిన్; ప్రధాన ఉపాధ్యాయుడు:ప్రిన్సిపాల్ ఎవరైనా సరే రాత్రి పగలు అస్కూలులోనే ఉండి కర్తవ్యం చేయడానికిఅవకాశం ఉంది కాబట్టి యీ రెసిడెన్షియల్ స్కూలు విధానం చాలా మంచిది.అది విద్యార్థులకు ఉపయోగపడుతుంది కాబట్టి ప్రతి జిల్లాకు కనీసం రెండు రెసిడెన్షియల్ స్కూల్సు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. తరువాత షెడ్యూల్డ్ కాస్టు; షెడ్యూల్ ట్రయిబ్ వారి కొరకు కార్పొరేషన్స్ పెట్టారు. పకడ్బందిగా వారిని దారిద్ర్యరేఖనుంచి పైకి తీసుకురావడానికి వివిధ పథకాలు వేస్తున్నారు. కాని యీ కార్పొరేషన్ వారు సబ్సిడీ క్రింద 50 శాతం మాత్రమే యిస్తు ఉంటే మిగతా డబ్బు జాతీయ బ్యాంకులవారు యివ్వవలసి ఉంది. కాని బ్యాంకులవారు డబ్బు యివ్వడానికి ముందుకు రావడంలేదు. ఏదైనా ఇనిస్టిట్యూషన్ స్థాపించాలన్నా వ్యాపారం చేసుకోవాలన్నా షాపులు పెట్టుకోవాలన్నా యీ బ్యాంకులవారు 80 శాతం డబ్బు యివ్వాలి. ఎస్.టి.లు, ఎస్.సి.లు; బి.సి. వారు బి.ఏ, ఎం.ఏ. పాస్ అయిన వారు చాలామంది ఉన్నా వారికి ఉద్యోగులు లేకుండా; సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీముల క్రింద డబ్బు రాకుండా చాలా బాధలు పడుతున్నారు. వారు వారి తల్లితండ్రులకు బరువుగా ఉన్నారు. కాబట్టి యీ కార్పొరేషన్స్ వారే మొత్తం డబ్బు ఏదైనా స్కీముకు యిస్తే మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. లేకపోతే యీ పేదవారు బ్యాంకుల చుట్టూ, కార్పొరేషన్స్ చుట్టూ; తహసిల్దారుల చుట్టూ తిరగవలసిన అవసరం వచ్చి చాలా బాధలు పడతారు. ఏదైన కాస్టు సర్టిఫికేటు కావాలన్నా యీ ఆఫీసర్లు చుట్టూ తిరగలేక యిక అప్పు రావనే భావంతో వారు వెనుకకు తిరిగిపోయే పరిస్థితి వస్తున్నది. ఏదైనా సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీముల ద్వారా పూర్తి గ్రాంటు ఒక యూనిట్కు గాని, ప్రోజెక్టుకుగాని యిచ్చే లోను యావత్తు కార్పొరేషన్ వారే మొత్తంగాయివ్వడం మంచిది. తరువాత హాస్టల్సు విషయం తీసుకుంటే కళ్యాణదుర్గ్ మొదలైన తాలూకాలలో 10 హాస్టల్సు మాత్రమే ఉన్నాయి.మిగతాచోట్ల అయితే తాలూకాకు 20, 40 హాస్టల్సు ఉన్నాయి. నా నియోజక వర్గంలో రెండు తాలూకాలకు కలిసి పది హాస్టల్సు ఉన్నాయి.కాక్ వర్డు క్లాసువారికి రెండు హాస్టల్సు తప్పనిసరిగా యీ సంవత్సరం మంజూరు చేయాలని కోరుతున్నారు.అట్లాగే ఆడపిల్లలకు ఒక హాస్టలు,షెడ్యూల్ ట్రయిబ్ వారికి ఒక హాస్టలు కూడానా నియోజకవర్గంలోమంజూరు చేయాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎం ఎర్రియ్యరెడ్డి(భద్రాచలం):—అధ్యక్షా నేను గిరిజనుడను కాబట్టి నాకు ఎక్కువ సైము మాట్లాడడానికి యివ్వాలని కోరుతున్నాను. ఈ గిరిజనుల అభివృద్ధి కొరకు మన ప్రభుత్వం బడ్జటులో పెట్టిన డబ్బు చాలదు. భోగస్ సర్టిఫికేట్లకు సంబంధించి గిరిజనులను కొట్టుకొని తినేవారికి అవకాశం యిచ్చి డబ్బు గడిస్తున్నారు. వారు సంవత్సరాలతరబడి యీ గిరిజనుల డబ్బు ఉప యోగించుకొని లాభాలు పొందుతున్న వారిమీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు? 8ది సంవత్సరాల పరిపాలనలో గిరిజనులకు ఏమి చేసారు? ఆరులు ఎస్.టి.లుగా యీ దొంగ సర్టిఫికేట్లు ఎవరు యిస్తున్నారు? సర్టిఫికేట్లు యిచ్చిన ఆఫీసర్లపైననే చర్య తీసుకోవాలి. ఈ ఎరాక్ సొసైటీలు పెట్టినపుడు ఎస్.టి. పేరుమీద డబ్బు ఉన్నవారు బినామీ సొసైటీలు పెట్టినపుడు వారికి యీ పనులు దారాదత్తం చేస్తున్నారు. ఇవన్నీ కూడా మినిష్టర్లు, అధికారులు కుమ్మక్కు అయి చేసారు. వారు యీ గిరిజనులను గూర్చిపులుగా విడదీసి వారిలో వారికే తగాదాలు పెట్టి నపుడు వారు గిరిజన గ్రామాలకు వెళ్లి వారి యిళ్లమీద లూటీలు చేస్తున్నారు. గిరిజనులకు ఆ నాడు బ్రిటిష్‌వారి హయాములో త్రాగడానికి పర్మిషన్ యిచ్చారు అటువంటప్పుడు ఆ త్రాగే కల్లు అమ్మేవారి సొసైటీలు ఏమిటి? గిరిజనులకు సొసైటీలు పెట్టి వారిని అభి వృద్ధి చేస్తున్నామని చెప్పి లక్షలాది రూపాయలు వృధా చేయడం జరుగుతోంది. ఆశ్రమ పాఠశాలలో యీ గిరిజనులకు సరైన ఎకామిడేషన్, తిండి, గుడ్డ ఉండవు. ఇపుడు మన రాష్ట్రంలో 11 జిల్లాలలో గిరిజనులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని చెప్పారు. వారిని ఏ విధంగా డెవలప్ చేసారనేది లెక్కలు వేసుకుంటే తెలుస్తుంది. ఇక్కడ గిరిజన సభ్యులు చాలామంది ఉన్నా వారికి మాట్లాడ డానికి యిక్కడ సైము యివ్వకపోవడంవల్ల గిరిజనుల కష్టాలు వారు చెప్పలేక పోతున్నారు. గిరిజనులు వ్యవసాయం చేసుకోవడానికి పరికరాలు కొనుక్కోవ డానికి సబ్సిడీ యిస్తున్నపుడు వారు 2000 రూపాయలు ఖరీదు చేసే దుక్కిదున్నే కొనుక్కున్నపుడు ప్రాజెక్టు ఆఫీసర్లు, కాంట్రాక్టర్లతో లాలూచీ పడి యీ రెండు వేల రూపాయలు పంచుకుంటున్నారు. ఆ విషయం నేను రుజువు చేయగలను. ఐ.టి.డి.ఏ వారు వెటర్నరీ పశువుల డాక్టరు వెళ్ళి పశువులు చచ్చిపోయిన వాటికి కూడా బ్రతికి ఉన్న సర్టిఫికేట్లు యిచ్చి గిరిజనులను లూటీ చేస్తున్నారు. అట్టడు గున ఉన్న గిరిజనులకు మీరు చేసే కార్యక్రమం యిదేనా అని అడుగుతున్నాను. బ్రిటిష్‌వారి హయాములో ఏజెన్సీ యాక్టును పెట్టినారు. ఆ యాక్టును యీ ప్రభుత్వం అమలు జరుపగలుగుతున్నదా?

గత ప్రభుత్వం కానీ, ఇప్పటి ప్రభుత్వం కానీ ఆ ఆక్టును ఏమైనా అమలు చేయగలిగారా? భూస్వాముల చేతిలండి గిరిజనులు భూములను ఎందుకు తీసుకోలేక పోతున్నారు? వారు ధనికులు కాబట్టి వారినుండి తీసుకోవడం సాధ్యం కావడం లేదు. బ్రిటిష్ వారిని ఎదించటానికి అల్లూరి సీతారామరాజు విప్లవం జరిపినట్లుగా, ఒక విప్లవం వస్తేనే కానీ ఆ పని సాధ్యం కాదు. నేను 4 సంవత్సరాల నుండి ఈ అసెంబ్లీలో వాగీ వాగీ కనీసం ఆ గిరిజనులకు మంచినీటి

సౌకర్యమైనా కలిగించలేక పోయాను. వారు 4, 5 కి.మీ.లకు పోయి నీరు తెచ్చుకునే పరిస్థితి ఎందుకు వచ్చింది? ఇదేనా ప్రభుత్వం వారికి చేసే సంక్షేమం? అడవి ప్రాంతాలలో గిరిజనులు ఎక్కువ. ఫారెస్ట్ పెడ్యూల్ రేటును నిర్ణయించండి. అసలు ఇచ్చేదే తక్కువ. దానిలో కొంత వర్సెంటేజికి పోతే మిగిలేదేముంది? వారి సంక్షేమానికి ఏదో ఒక చర్యను తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అడ్వయిజరీ కమిటీలో గిరిజన సభ్యుడిని ఉంచి, ఆతని సలహాలను తీసుకోండి. గిరిజన కార్పొరేషన్ పెట్టాయి. గిరిజనుల వద్ద నుండి ఎంతకు కొంటున్నారు? బంక, చింతపండు వగైరాలను తక్కువ ధరకు వారి వద్ద నుండి కొని, ఎంతో లాభానికి అమ్ముతున్నారు. ఆ గిరిజనులకే ఎక్కువ ధర ఇచ్చి వారి అభివృద్ధికి ఎందుకు తోడ్పడకూడదు? ఆ పని చేయకుండా ఇటువంటి బోగస్ బడ్జెటును చూపించడం ఎంతవరకూ శ్రేయస్కరం అని నేను ప్రశ్నిస్తున్నాను.

శ్రీ కె.వి. రత్నం (చింతపల్లి):—అధ్యక్షా, ఈ గిరిజన సంక్షేమానికై ఎక్కువ నిధులను కేటాయించిన సాంఘిక సంక్షేమ మంత్రిగారికి, ఆర్థిక మంత్రి గారికి, నా నియోజక వర్గం తరపున నా ప్రజల తరపున, నా తరపున ధన్యవాదాలు సమర్పిస్తున్నాను 1922లో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు నియోజక వర్గం మనిషిని నేను. అంధ్రప్రదేశ్‌లో 9వ5 గ్రామాలున్న పెద్ద నియోజక వర్గం నాది. ఇప్పటి వరకూ నడవటానికి సరైన దారి లేదు. తెలుగుదేశం తరపున మంత్రిగారికి కనీసం నా నియోజక వర్గంలో జూనియర్ కాలేజీ కూడా లేదు. గత ప్రభుత్వం చేసిందేమీ లేదు. కనీసం ఇప్పుడైనా ఏర్పాటు చేయాలని కోరాను. చేస్తామని వారన్నారు. కాని దురదృష్ట వశాత్తు, ఈ సారి కూడా ఆ పని జరగలేదు. విద్యారంగంలో మా ప్రాంతం చాలా వెనుకబడి ఉంది. స్కూల్స్ ఉన్నాయి. కాని టీచర్ ఉండటానికి కనీసం ఇల్లు కూడా లేదు. బడి సరిగ్గా ఉండదు. పర్నీచర్ లేదు. కనీసం రికార్డులను ఉంచుకోడానికి పెట్టె కూడా లేదు. ఆశ్రమ పాఠశాలలు అవి ఎక్కడ, ఏ పాకలో ఉన్నాయో కూడా తెలీదు. అసలు భవనమే ఉండదు. టీచర్ పని చేసే వారే వార్డెన్‌గా కూడా చేస్తారు రెండు లాభాలనూ వారు పొందుతున్నారు. అది కాకుండా 10వ క్లాసు చదివిన గిరిజనుడిని వార్డెన్‌గా వేస్తే నిరుద్యోగ సమస్యకు కొంత పరిష్కారం ఉంటుంది. కనుక చదువుకున్న గిరిజనులను ఆయా ప్రాంతాలలో వార్డెన్‌లుగా నియమించడం వల్ల వారికీ జీవనోపాధి కలుగుతుందని, నిరుద్యోగ సమస్యను కొంత వరకూ అరికట్టడం కూడా జరుగుతుందనీ మనవి చేస్తున్నాను. ఆరోగ్య శాఖ గురించి చెప్పాలంటే దానిని అనారోగ్యశాఖ అంటే బాగుంటుంది. చింత పల్లి తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో ఒక లేడీ డాక్టరు, ఒక మగ డాక్టరూ ఉన్నారు. కాని వారు ఉండడం లేదు. గిరిజన స్త్రీల స్థితిగతులను చూసేవారు మాత్రం లేరు. గిరిజన అభివృద్ధి డిపార్టుమెంటు వాస్తవానికి చాలా మంచిదే. కాదనలేము. కోట్లాది రూపాయలను ఖర్చుపెట్టడం జరుగుతోంది. అక్కడ వి.వో.గా పనిచేసే ఆఫీసరు, ఎవరైనా కాని, గిరిజన కమిటీ వేసి పనులు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. కాఫీ తోటలు. మా చింతపల్లిలో సుమారు

300 ఎకరాలు ఉన్నా, కనీసం ఏ 20 సంవత్సరాలలో పండించిన తరువాత మాత్రమే గిరిజనులకు 2.5 ఎకరాలను ఇస్తున్నారు. లాభమంతా ప్రభుత్వం తీసుకోవడమూ, ఎండిపోయిన ఎకరాలను గిరిజనులకు ఇవ్వడం అవుతోంది. అట్లా కాకుండా 5 సంవత్సరాలు పండించిన తరువాత ఇచ్చినట్లయితే గిరిజనులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం ఈ విషయాన్ని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను నా నియోజక వర్గంలో అల్యూమినియ ఫ్యాక్టరీని పెట్టాలని సర్వే కూడా చేశారు. భూమి కేటాయించారు. రష్యాతో ఒప్పందం అయింది. కానీ అది ఏమైందో ఇంత వరకూ తెలియదు. ఆ ఫ్యాక్టరీని పెట్టినట్లయితే ఎంతో మందికి జీవనోపాధి కల్పించడానికి అవకాశం కలుగుతుంది కాబట్టి తప్పకుండా పెట్టించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. చిట్టినాయుడు (పాడేరు):—అధ్యక్షా, ఈ షెడ్యూల్ తెగల డిమాండ్లకు కేటాయించిన అంకెలను చూస్తే చాలా ఆశ్చర్యంగా ఉంది. నేను ఒక గిరిజన క్రైబ్‌కు చెందిన వాడిగా చెబుతున్నాను. మన రాష్ట్రంలో విశాఖ జిల్లా ఏజెన్సీ ఎక్కువగా ఉన్న విషయం అందరకూ తెలిసినదే. గిరిజనుల సమస్యలనూ, పరిస్థితులనూ చూస్తే, విశాఖ జిల్లా ఏజెన్సీ చాలా దారుణంగా ఉంది. ఇక్కడ ఒక గ్రామం నుండి మరో గ్రామానికి వెళ్లాలంటే 2, 3 కొండలు ఎక్కి, దిగాలి. ఒక గ్రామానికీ మరో గ్రామానికీ టచ్ లేదు. ఇటువంటి ఏజెన్సీ విషయాలను తమ దృష్టికి తెస్తున్నాను.

1-00 p. m.

మా పాడేరు ప్రాంతము ఏజన్సీ ప్రాంతము. పాడేరు నుంచి ప్లెయిన్ ఏరియాస్‌కు కమ్యూనికేషన్స్‌కి సంబంధించి 4 రోడ్స్ వున్నాయి. ఈ రోడ్ పార్శ్వేషన్ అయినది. సరియైన విధంగా లేదు. ఏ మాత్రం వర్షం వచ్చినా మట్టి అటు ఇటు కొట్టుకుపోతుంది. వి. టి. అయితే తప్ప ఈ రోడ్స్ సక్రమముగా వుండవు. ఈ మెయిన్ రోడ్ నుంచి లోపలి గ్రామాలకు వెళ్లాలంటే లింక్ రోడ్స్ అవసరం. ఏజన్సీ ఏరియా డెవలప్ మెంటులో ఫస్ట్ ప్రయారిటీ కమ్యూనికేషన్స్‌కి యివ్వాలి. గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ చేస్తున్న గిరిజన విద్యార్థులకు కొంత సహకారము యిస్తున్నట్లుగా విద్యా పద్దులో ఉంది. సంతోషము కాంగ్రెస్ ప్రభుత్వ కాలములో చాలా గిరిజన ప్రాంతాలలో చాలా జూనియర్ కాలేజీలు పెట్టడం జరిగింది. విశాఖ జిల్లా ఏజన్సీకి సంబంధించి పాడేరులోను గత సంవత్సరం అరకులోను జూనియర్ కాలేజీలను పెట్టారు. పాడేరులో డిగ్రి కాలేజి పెట్టాలని ప్రతిపాదనవుంది. ఐ.టి.డి.ఎ. ఆఫీసర్ నుంచి దీనికి సంబంధించిన రిపోర్టు వచ్చింది. కాని దాన్ని గురించి ప్రభుత్వం ఏమీ చెప్పలేదు. చింతపల్లిలో ఒక జూనియర్ కాలేజీ పెట్టాలి. గిరిజనకార్పొరేషన్, క్రైబల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు రెండూ అన్నదమ్ములవలె వున్నాయి. వాటివల్ల క్రైబల్స్‌కి బెనిఫిట్స్ వస్తాయనుకొంటే అవి పగటి దొంగలని చెప్పడానికి ఎంతమాత్రము సందేహము లేదు. అధికారులే దానిని నడిపిస్తున్నారని చెబుతున్నాను. హోస్టల్సుకి సంబంధించి చాలా వేస్టు అవుతున్నది. మంత్రిగారి దృష్టికి తీసుకు

వచ్చాను. మేజెలర్వ తేదీన మల్కాపురం ఆశ్రమ పాఠశాలకు వెళ్ళాను. పాఠశాల చూశాను. అక్కడ 80 మంది బోర్డర్స్ వున్నారు. కాని అక్కడ ఆనాడు 15, 20 మంది కంటె లేరు. హెడ్‌మాష్టర్ లేడు. వార్డెన్ 10 రోజుల నుంచి లేడట. హాస్టల్‌లో రికార్డు ఏమీలేవు హెడ్‌మాష్టర్ వార్డన్ ఒకరే. వారంనుంచి లేరట. ఏప్రిల్ చివరనుంచి అలెవెన్సెస్ యివ్వలేదు. వెళ్ళి తీసుకొని వెంటనే గీత వెట్టి దీనికి సంబంధించిన రిపోర్టును ప్రాజెక్టు ఆఫీసర్‌కు, కలెక్టరుకు, మంత్రిగారికి యివ్వడం జరిగింది. అది ఏమి అయినదో తెలియదు. వార్డెన్, ట్రైబల్ వెల్‌ఫేర్ ఆఫీసర్, టి.డి.ఓ. సోదరభావముతో ఈ హాస్టల్‌కి సంబంధించిన డబ్బును వేస్ట్ చేస్తున్నారు. గిరిజనప్రాంతాలకు సంబంధించిన-తవాకు టి.డి.ఓ, వి.డి.ఓ. హాస్టల్ వార్డెన్ ఈ ముగ్గురు అధికారులు ఏదో జన్మలో పెట్టి పుట్టినవారు. వీరు గిరిజన ప్రాంతాలకు అధికారులుగా వచ్చారు అన్నిస్తోంది. ఆవిధంగా వారు తింటున్నాడు. నిజమైన గిరిజనులకు సహాయం ఏమీ అందడంలేదు. ఐ.టి.డి.ఎ. పాడేరులో వుంది. అది కల్పవృక్షములా వుంది. వేరు చక్కగా వుంది. ఆఫీసులో చూస్తే మాయాబజారులా వుంటుంది ఏమి ఖర్చు పెడుతున్నారో తెలియదు. ఖర్చు కన్పిస్తుంది తప్ప ఎంతమంది ట్రైబల్స్ బెనిఫిట్ పొందారో గుర్తిస్తున్నట్లు లేదు. ట్రైబల్ డెవలప్‌మెంటు ఫండ్స్ అన్ని ఈవిధంగా దుర్వినియోగమవుతున్నాయి. డెవలప్‌మెంటు గ్రాంట్స్ సక్రమంగా వినియోగమయేట్లు చూడాలి.

శ్రీ ఎం. వెంకటాస్వామినాయుడు (చంద్రగిరి) :—అధ్యక్షా, సాంఘిక సంక్షేమ మంత్రిగారు, మున్సిపల్ శాఖ మంత్రిగారు, పంచాయతీ రాజ్ మంత్రిగారు పరిశీలించిన డిమాండ్లను బలపరుస్తూ రెండు మాటలు చెప్పదలచుకొన్నాను. జరిగినది, జరగబోయేది చెబుతున్నారు. కాని ఉద్యోగులలోను, నాన్ ఆఫీషియల్స్‌లోను మార్పు వస్తే తప్ప దేశము బాగుపడదు. 27 సంవత్సరాల అనుభవములో పంచాయతీ వ్యవస్థలో ఒక చిన్న యిబ్బంది కల్గినది. గ్రామ స్థాయినుంచి జిల్లా స్థాయి వరకు అన్ని స్థాయిలలోను ఒక సంస్థనుంచి వై సంస్థకు ఎన్నుకొనే విధానం వుండేది కనుక ఒకరినొకరు అనుసరించే విధానం వుండేది. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు పంచాయతీల సర్పంచ్‌లకు డైరెక్ట్ ఎలక్షన్ పెట్టారు పంచాయతీ సభ్యులకు సర్పంచ్‌లకు సంబంధం లేదు. మీటింగు ఎందుకు పెట్టలేదు అంటే వన్ను ఎన్ను కొన్నది వర్జిలు అంటాడు సర్పంచ్ పైన నో కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టడానికి వీరికి అధికారం లేదు. ఇది వరకు సమితి స్థాయిలో సర్పంచ్‌కి కొంచమర్యాదగా వుండేది. సర్పంచ్‌లు ఒప్పుకొంటేనే సమితి స్థాయిలో ఏమైనా ప్యాస్ అయ్యేవి. కష్ట కట్టి ఎవ్వడైనా సమితి అధ్యక్షుణ్ణి దించివేస్తారేమో అనే భయము సమితి అధ్యక్షునికి వుండేది. ఇప్పుడు సర్పంచ్‌కి సమితి అధ్యక్షునికి సంబంధం లేదు. సమితి అధ్యక్షుడు డైరెక్టు ఎలక్షన్ ద్వారా వచ్చారు. ముందు జిల్లా పరిషత్తు చైర్మన్‌కి. మునిసిపల్ చైర్మన్‌కి కూడ డైరెక్టు ఎలక్షన్ అన్నారు. తరువాత దానిని మార్చి మున్సిపల్ కౌన్సిలర్స్ మునిసిపల్ చైర్మన్‌ని ఎన్నుకోవాలి. సమితి సభ్యులు, ఎం.ఎల్ ఎలు

కలిసి జిల్లా పరిషత్తు చైర్మన్‌ని ఎన్నుకోవాలి అనే విధానాన్ని పెట్టారు. ఈవిధంగా వుండుటవల్ల భయంతో ఎట్లా అల్లాడిపోతూన్నారో మనకు అనుభవములో వుంది ఈ చట్టంలో పంచాయితి సర్పంచ్, సమితి అధ్యక్షుల పదవులకు డైరెక్టుఎలక్షన్ కాకుండా మెంబర్ అయి మెంబరు నుండి సర్పంచ్, సర్పంచ్ నుండి సమితిఅధ్యక్షుడు అయ్యే పాత పద్ధతిని ప్రవేశపెట్టాలని మనవిచేస్తున్నాను. పంచాయితి పరిపాలనలో నాకు వున్న 25 ఏండ్ల అనుభవాన్ని బట్టి ఇది చెబుతున్నాను. అలాంటి వ్యక్తులే ప్రజా సమస్యలను తుచ్ఛంగా తెలుసుకోగలరు కనుక పాత పద్ధతి ద్వారా సర్పంచ్, సమితి అధ్యక్ష పదవులకు రావాలి కాని డైరెక్టు ఎన్ని పద్ధతిని రద్దు చేయాలని కోరుతున్నాను. ఈనాడు పంచాయితి రాజ్ ఫండ్స్ చాలా దుర్వినియోగం అవుతున్నాయి. అడిటర్స్, పంచాయితి ఇ. వో.లు తమకు రావలసింది తాము తీసుకొని సంతకాలు పెడతారు. ఎర్రపెన్సిల్‌కు అయితే ఇంత, పచ్చ పెన్సిలకు అయితే ఇంత అని బేరాలు పెట్టి అవిధంగా డబ్బు తీసుకుని సంతకాలు పెడుతున్నారు. నేను డైరెక్టుగా ఎన్నుకోబడినవాడ్ని, నన్ను ఎవరు ఏం చేస్తారన్న ధోరణిలో అధ్యక్షులు ప్రవర్తిస్తున్నారు.

ఇక, హాస్టల్స్ గురించి చెప్పాలంటే గిరిజన, హరిజన, ఇంకోజన అనే వ్యత్యాసం నాకు లేదు. హాస్టల్స్‌లో వుండే బిడ్డలు ఇబ్బంది పాలు కాకుండా చూడాలి. (బెల్) మునిసిపల్ శాఖా మంత్రిగారు మురికి కాల్వల విషయంలో శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తూ సమయం లేదు కనుక మరొకసారి సర్పంచ్, సమితి అధ్యక్ష పదవులకు డైరెక్టు ఎన్నిక కాకుండా పాత పద్ధతి వుండే విధంగా చట్టంలో మార్పులు తీసుకురావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) డి. రవీంద్రనాయక్ (దేవరకొండ) :— అధ్యక్షా, గిరిజన సంక్షేమం గురించి ప్రవేశపెట్టిన ఈ పద్దును చూస్తుంటే వారి అభివృద్ధికి ఏ నిర్దిష్టమైన కార్యక్రమం ఇందులో కనపడటం లేదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) ఎం. కిషన్‌రావ్ :— అధ్యక్షా, వీరు నిన్న మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్ :— వారు మాట్లాడతామన్నారు. ఏం చెయ్యాలి?

(శ్రీ) డి. రవీంద్రనాయక్ :— ముఖ్యంగా రాజ్యాంగంలో గిరిజన హక్కులకు సంబంధించి అయిదవ షెడ్యూల్ ప్రకారం ట్రైబల్ ఎడ్వైజరి కౌన్సిల్ ఏర్పాటు అయినా దాని సమావేశం ఇంతవరకూ పిలవలేదు. దానిని బట్టే గిరిజనులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ వున్నదీ అర్థమవుతుంది. ఎన్నికల ముందు ముఖ్యమంత్రిగారు మన్య ప్రాంతాలలో పర్యటించినప్పుడు గిరిజనుల సంక్షేమానికి తన ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గిరిజనులలో ఏ ఒక్కరికీ కూడా మంత్రిఅయ్యేఅర్హత లేదా అని అడుగుతున్నాను. బ్రయిడ్ బాయిన్ స్కీమ్ అని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కీమును ఈ ప్రభుత్వం ఆపు చేసింది. దీనిని బట్టి కూడా గిరిజనుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ వున్నదో అర్థమవుతుంది.

జిల్లా పరిషత్ ఫండ్స్‌లో గిరిజనులకు 8 వర్శంటు ఇస్తున్నామని చెబుతున్నారు. కాని అక్కడ వారిని అడిగితే అటువంటి ప్రపోజల్స్ మాకు రాలేదని అంటున్నారు. దీనిగురించి మంత్రిగారు ఆలోచించి 8 పర్శంటు కాకుండా కనీసం 8 వర్శంటు అయినా ఇవ్వాలని కోరుతున్నాను. ఆశ్రమ స్కూల్స్‌ను ఈ సంవత్సరం కొనసాగించేయలేదు. రెసిడెన్షియల్ స్కూల్స్ పెడతామన్నారు. వాటిలో గిరిజనులకు 6 వర్శంటు ఇస్తామంటున్నారు. 82 లక్షల జనాభా గల గిరిజనులకు కనీసం 20 వర్శంటు అయినా ఇస్తేనే వారికి న్యాయం చేసినవారు అవుతారు కనుక ఆ ప్రకారం అయినా ఇవ్వాలని కోరుతున్నాను గిరిజన కార్పొరేషన్‌లో జరుగుతున్న అక్రమాలూ, అన్యాయాలు ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు తీసుకువచ్చినా ఇంతవరకూ దానిపై ఏమీ చర్య తీసుకోలేదు. ఇంటీరియల్ ఏజెన్సీలో వున్న గిరిజన తాండాలకు సహాయం చేయటానికి ఇటు గిరిజన కార్పొరేషన్ గాని, అటు బ్యాంకులు కాని ముందుకు రావడం లేదు. వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందచేసి క్రేడిట్ ఇచ్చే మ్యాచింగ్ గ్రాంటు 50 పర్శంటు కూడా తీసుకుని గిరిజనాభివృద్ధి కార్యక్రమాలు తీసుకోవాలి. గిరిజన ప్రాంతాలలో గిరిజనేతరులు సారాకొట్టభవనాలు కడుతున్నారు. వాటిని అరికట్టటానికి చర్యలు తీసుకోవాలి. ఐ.ఎ ఎస్., ఐ.పి ఎస్. అధికారులు కావాలనే ఉద్దేశ్యంతో ఎంతోమంది బోగస్ సర్టిఫికెట్స్ తీసుకున్నారు. అలాంటివి 800 కేసులు ప్రభుత్వం ముందు వున్నాయి. వాటిగురించి ఏమి చర్య తీసుకున్నారని అడుగుతున్నాను. లంబాడి యువతులపై ఆబ్కారి సారా కంట్రాక్టరులు అఘాయిత్యం చేస్తే ఇంతవరకూ వారిపై ఏమి చర్య తీసుకున్నారని అడుగుతున్నాను ఆడవారికి రక్షణ కల్పిస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం వారి రక్షణకు ఏమి చర్యలు తీసుకుంటున్నదని అడుగుతున్నాను. కర్నూలు జిల్లాలో గిరిజన మహిళకు జరిగిన అన్యాయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. దానిపై వారు ఏమి చర్య తీసుకున్నారో తెలియచేయాలి. ఫ్రైబల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూషన్ ఫ్రైబల్ వెల్ ఫేర్ ఫండ్స్‌లో వదుస్తున్నా అందులో 210 సీట్లు వుంటే 40 మాత్రమే ఫ్రైబ్స్‌కు ఇస్తున్నారు. దేవరకొండ, దిండి ప్రాంతములో ఐ.టి.ఐ. ప్రారంభించాము. అవి నడుస్తలేవని పేపర్లో చూశాను. వాటిని ఎత్తివేయవలసిన అవసరం వుందా లేకపోతే నడిపించాలనా అనే విషయాన్ని వారు గుర్తించాలి. రాజ్యాంగములోని 6 వ షెడ్యూలులో కల్పించిన ట్రైబ్స్ ఎడ్వయిజరీ కౌన్సిల్ ద్వారా మీరు ఎటైనా చర్య తీసుకున్నప్పుడు తప్పకుండా అమలు చేయడానికి అవకాశం వుంది. కాలట్టియా కమిటీని తొందరగా పిలిపించి గిరిజనులు పడుతున్న కష్టాలను, అవకతవకలను దూరం చేసే కార్యక్రమాన్ని తీసుకోవాలని మనవి చేస్తున్నాను గిరిజనులలో 88 తెగలు వున్నవి. కొన్ని ఐ టి డి ఎ ప్రాంతములో వుంటారు, కొన్ని తెగల వారు మైదాన ప్రాంతములో వుంటారు. కొంతమంది అధికారులు గాని అనధికారులు గాని వారిలో వైషమ్యాలు కల్పిస్తున్నారు. ఐ టి డి వారి ఫండ్స్ వేరే వారు తినివేస్తున్నారు. వేరే వారి ఫండ్సు మరొకరు తినివేస్తున్నారు. వారిలో అంతర్గత పోరాటాన్ని సాగించే పరిస్థితి వుంది. మైదాన ప్రాంతాలవారికి వేరే

ఫండ్సు వున్నవి. ఐ టి డి ఎ. వారికి కేంద్ర ప్రభుత్వము నుండి వచ్చేటటువంటి బడ్జెటు వేరే వుంది. ఈ బడ్జెటును వేరే వారికి వుపయోగించటానికి వీలు వుండదు. పోతే ప్రభుత్వము పెట్టి గిరిజన రిసర్చ్ యినిస్టిట్యూట్ వారు ఏమి రిసర్చ్ చేస్తున్నారో మంత్రిగారు చూడాలని మనని చేస్తూ యీ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri D. Munuswamy (Kodumur):—Sir, I will give only very few points on Social Welfare fund particularly with regard to the S. Cs and B.Cs., and I do not want to touch other departments, as you said you do not have any time here. మాకు సోషల్ వెల్ఫేరు మినిష్టరుగారు 83–84 లోఎక్కువ బడ్జెటు యిచ్చామని పదే పదే చెబుతున్నారు. ఒక సంగతి బాగా గమనించండి. ఈ రాష్ట్రములో హరిజన జనాభా ఎంత వుంది? ఆ జనాభా కొరకు మీరు యిచ్చినది ఏమీ చాలదు అనేది స్పష్టంగా తెలుస్తుంది. కాబట్టి యీసారి మీరు ఎక్కువ యిచ్చామని చెప్పడం మంచిది కాదు. You can have previous figures compared for the years 1980–81, 1981-82 from the figures of 1970–80. ఈ సోషల్ వెల్ఫేరు డిమాండులో ప్రత్యేకంగా ఎస్.సి ల సంక్షేమానికి కేటాయించే మొత్తం యింక్రీజ్ అవుతుంది గాని ఎప్పుడు తగ్గ లేదు. కాబట్టి యీసారి స్టేటు ప్లానులో ఎక్కువ మొత్తం కేటాయించారని, ఆ మొత్తాన్ని చూచుకొని సోషల్ వెల్ఫేరుకు యీ వాటా యివ్వనలసిన అవసరం ఏర్పడిందని విన్నవించుకుంటున్నాను. మీరు యిచ్చిన నోటులోని కొన్ని పాయింట్సుకు సంబంధించి మాత్రం చెబుతాను. ప్రత్యేకంగా డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటిస్ విషయం చెబుతాను. అంటే క్రితం ప్రభుత్వం చేయలేదని కాదు. ఎక్కడికక్కడ ఆ విషయం గురించి ప్రభుత్వ దృష్టికి వచ్చిన వెంటనే చేశారు. ఈ మధ్యన నా దృష్టికి ఒక విషయం వచ్చింది. అది శ్రీకాకుళం జిల్లాకు సంబంధించిన విషయం. శ్రీకాకుళం జిల్లాలో కోటబొమ్మాళి తాలూకాలో అల్లాడ అనే గ్రామములో సుమారు 60,70 హరిజన కుటుంబాలు వున్నవి. తాగడానికి నీరు లేదు, ఒకే ఒక బావి వుంది. అది కాస్ట్ హిందూస్ కు సంబంధించిన బావి. మా హరిజనులు ఆ బావి వద్దకు వెళ్లి 24 గంటలు నిలబడితే ఒక హరిజన స్త్రీ నిలబడితే—ఎవరైనా దయాదాక్షిణ్యం చేత ఒక కడవ నీరు బావి నుండి తోడి పోస్తే తీసుకపోయే దురదృష్టకరమైనటువంటి పరిస్థితిని మీ దృష్టికి యీ రోజు తెస్తున్నాను. ఇంతవరకు యీ విషయం మీ దృష్టికి రాలేదా అనే ప్రశ్న ఆ ప్రక్కనుండి రావచ్చు. నేను మంత్రిగా పని చేశాను ప్రభుత్వములో ఆ రోజు నా దృష్టికి వచ్చి వుంటే ఆ పని చేయించి వుండేవాడిని. అలాంటి గ్రామాలు ఎన్ని వున్నవో తెలియవు. పైపెచ్చు అది అన్‌టచబులిటీ అనేది తెలుతుందా లేదా చెప్పండి. మా హరిజనులు అక్కడ బావి వద్దకు వచ్చి నిలబడితే బావిని ముట్టుకోకండి, బావిని ముట్టుకుంటే బావిలో పురుగులు పడుతాయనే నినాదం కనబడుతున్నది. 24 గంటలు అక్కడ నిలబడినా తాగడానికి నుంచినీటి లేని పరిస్థితి వుంది. వారు ఎక్కడి నుండి తెచ్చుకుంటున్నారని

అడుగవచ్చు. ఇంకొక ఊరి బయట ఒక చెరువు వుంది. ఆ చెరువులో ఏళుపులను కడుగుతారు, మనుష్యులు బయలుకు వెళ్లి అక్కడ వాష్ చేసుకుంటారు. ఆ అనారోగ్యకరమైనటువంటి వాటరును తెచ్చుకొని అవస్థ పడుతున్నారు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి ఎందకు తెచ్చానంటే వారు ఆ జిల్లావాసులు. వెంటనే చర్య తీసుకొని అక్కడ కలక్టరు నుండి యిన్ఫర్మేషను తెప్పించుకొని ఆ హరిజనులకు నీటి వసతి కల్పించి వారు సుఖంగా గడపడానికి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను. ఇంకొక విషయం. ఆక్కడ మా హరిజన పిల్లలను ప్రభుత్వ స్కూల్‌లోకి ఎప్పుడూ రానివ్వరు. ఆదేమి ఖర్మనో—వారు చిన్న స్కూల్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వం యిన్ని గ్రాంట్సు యిస్తున్నా ఎడ్యుకేషను డిపార్టుమెంటులో ఎంతో లభివృద్ధి జరుగుతున్నదని అందరం నోరెత్తి అరుస్తున్నా. యీ రోజుల్లో కూడ ఆటువంటి కార్యక్రమం వుంటే హరిజనులు ఎంత వృద్ధిలోకి వచ్చారనేది గమనించాలి,

I do not want to generalise this. We have developed. The Congress-I has developed us. The Congress Party has given good upliftment in all respects but I do not want to generalise this particular aspect. అందుకని మంత్రిగారు యీ పర్టిక్యులర్ యిన్‌స్టాన్స్‌లో వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని వారికి వసతులు కల్పించాలని కోరుతున్నాను. ఈ వూరిలో యింకొక తమాషా వుంది. నవరుల యిండ్లలో ఏదైనా పెండ్లి గాని మరో కార్యక్రమం గాని జరిగితే వెట్టి చాకిరి చేయడానికి హరిజనులు వెళ్లాలి. ఒక కడవ మంచినీటికి నోచుకోలేనటువంటి వారు వెట్టి చాకిరి చేసి వేరే వారి సుఖాలకు తాము కష్టపడుతూ ఎన్ని అవస్థల పాలు అవుతున్నారో దీనిన్నుబట్టి మాకు అర్థం అవుతుంది. ఈ విషయంలో మంత్రిగారు వెంటనే చర్య తీసుకొని అక్కడ వున్నటువంటి హరిజనులకు సౌకర్యాలు కలగజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

పోతే హౌసింగు డెవలప్‌మెంటు గురించి దీనిలో చెప్పారు. ఇదివరకు 11 కోట్లు ఎలాట్ చేస్తే 82-83లో—యీసారి 22 కోట్లు చేస్తూ డబుల్ చేశామన్నారు. ప్రతి జిల్లాలో పది వేల యిండ్లు కట్టాలని యావత్తు స్టేటులో రెండు లక్షల చిల్లర యిండ్లు కట్టాలన్నారు. అందులో పక్కా యిండ్లు 6 వేలు, 7 వేలు. కర్నూలు నమిఖికి కోడమూరు నమితికి రెండింటికి నేను శాసనసభ్యుడిని. తెలుగు దేశము ప్రభుత్వం వచ్చిన తరువాత నా గ్రామములో, నీకు వంద యిండ్లు యిస్తామని జిల్లా పరిషత్తు మిటింగులో మా కలక్టరు చెప్పారు. ఆ వంద యిండ్లకు హరిజనులు 800 రోపాయల చొప్పున పేర్ కేపిటల్ కట్టాలంటే ఎంత కష్టమో ఆలోచించండి. అయినా ప్రయత్నం చేశాము. అంత అమౌంటు తీసుకువచ్చి కట్టడానికి సిద్ధమైతే, లేదు, నీకు యిచ్చేది 50 యిండ్లు అన్నారు. మొదట వంద యిండ్లు అని ఇప్పుడు 50 యిండ్లు యిస్తామని ఎందుకు అంటున్నారంటే, ప్రభుత్వం నుండి యిన్‌స్ట్రక్షన్సు వచ్చినవి, కట్ చేయమని, యు వేట్ ఫర్ పం మోర్ సైం, కావాలంటే యింకా 50 యిండ్లు యిస్తామన్నారు 50 యిండ్లుకు డబ్బు కట్టించుకున్నారు. ఆ 50 యిండ్లుకు డబ్బు కట్టించి

పునాదులు వేయడానికి పెద్దలు దిగివచ్చారు. ఐ.డి ఓ. నుండి గాని, కలక్టరు, జాయింటు కలక్టరు నుండి గాని ఏమీ వైవాన్సియల్ హెల్ప్ లేదు, శ్రమిదానం చేయమన్నారు. దానికి ఒప్పుకున్నాము. కొంతవరకు వారు చెప్పిన పరతులు అంగీకరించి గచ్చు సున్నం వేసి కట్టాలనే పద్ధతిలో ఏర్పాటు చేస్తే యీ రోజు మళ్లీ గచ్చు సున్నం వాడ కూడదు, వట్టి బురదను వాడండి అనే పద్ధతి కన్పిస్తున్నది. పైపెచ్చు ముఖ్యమంత్రిగారు అక్కడక్కడ పుపన్యాసాలు యిస్తూ చెప్పారు, వర్షాకాలము రాకముందే యిండ్లు పూర్తి చేస్తామన్నారు. 22 కోట్లు కేటాయించారు. కాని యిటువంటి పద్ధతిలో మీరు నడిస్తే మీ టార్గెటును చేరుకోగలరా అనే సంశయం కలుగుతుందనే విషయం మంత్రిగారికి జ్ఞాపకం చేస్తున్నాను. కాబట్టి యీ విషయాన్ని జాగ్రత్తగా తీసుకోండి. ఇండ్ల కొరకు ల్యాండు ఎక్వయిర్ చేసేప్పుడు డబ్బు యిస్తున్నారు. ల్యాండు ఏ రైతు నుండి అయితే తీసుకుంటున్నారో వారికి యిన్‌స్టాల్ మెంటులో యిస్తున్నారు, దానివల్ల రైతులు బాధపడుతున్నారు. ఒకేసారి మొత్తం ఎమౌంటు యిచ్చి వేయండి. లేకపోతే రైతులు మాటిమాటికి కోర్టుకు పోయి స్టే తెచ్చుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఈరోజు హైకోర్టులో, హరిజనులు యిండ్లు కట్టుకోడానికి ల్యాండు ఎక్విజిషను మేటరులో వున్నటువంటి స్టేలు ఎన్నో మంత్రిగారికి రేపు చెప్పమనండి. దానిమీద ఏమి చర్య తీసుకొంటున్నారో చెప్పాలి. మీకు స్టే ఇచ్చులకు అధికారం ఇచ్చారు. అధికారులు ఒక సైటు చూస్తే అక్కడున్నటువంటి ల్యాండులార్డ్సు ఇక్కడికివచ్చి గవర్నమెంటు ప్లీడర్సుతో కోల్యూడ్ అయి స్టే తీసుకొంటున్నారు దానివల్ల ఇళ్ళు కట్టడానికి సంవత్సరాల తరబడి ఆలస్యం జరుగుతున్నది. అందుచేత ల్యాండు ఎక్విజిషను యాక్టులో మార్పు తీసుకొని రావడానికి ప్రయత్నం చేయండి. మీరు ఆర్డినెన్సులు తీసుకొని వస్తున్నారు. తెలుగుదేశం గవర్నమెంటు వచ్చిన పట్టినుంచి ఇంతవరకు 12, 13, ఆర్డినెన్సులు ఇచ్చారు. అందుచేత ఇటువంటి కష్టాలను తొలగించడానికి, 2 లక్షల ఇళ్ళు కట్టడమనేది సులభంగా జరగాలంటే మీరు ల్యాండు ఎక్విజిషను యాక్టులో మార్పు తీసుకొని రావాలి దానికి ఒక ఆర్డినెన్సు తీసుకొని రావచ్చు కదా? 1983-84 సంవత్సరంలో సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటులో మెడ్యూల్డు కాస్టుకు రెండు కొత్త పథకాలు పెట్టారు. 1. హరిజన వాడలలో లైబ్రరిస్. 2. హరిజన హాస్టల్సులో ఉన్న విద్యార్థులకు టూరిస్టు సెంటర్సు చూపడానికి. హరిజన వాడలలో లైబ్రరిస్ పెడతామని అన్నారు. అవి సిటీలో పెడతారా, జిల్లాలలో పెడతారా, తాలూకాలలో పెడతారా? ఎక్కడ పెడతారు? దానికి మీరు ఇచ్చింది 7 లక్షలు మాత్రమే. Of course, this idea is very good. I do admit and I do respect. I have told the Hon. Minister also. టూరిజం సెంటర్సును ఆ పిల్లలకు చూపించడానికి సుమారు 88 లక్షలు పెట్టారు. ఇది సక్రమంగా ఖర్చు అవుతుందా? దీనివల్ల హరిజన అభ్యర్థులకు ఎంతవరకు లాభం కలుగుతుంది? ఈ విషయంలో నాకు అనుమానం ఉంది. కనుక మంత్రిగారు గమనించి గట్టి చర్య

తీసుకోవాలని మనవిచేస్తున్నాను. We have introduced the S.C. Finance Corporation. This is most important for the economic development of the harijans. అటువంటి పథకానికి ఇంకా ఎక్కువ డబ్బు కేటాయిస్తే బాగా ఉండేది. టూరిస్టు సెంటర్సుకు పిల్లలను ఎప్పుడు తీసుకొని పోతారు? తీసుకొని పోయినట్లు దొంగ సర్టిఫికేట్సు ఇచ్చి ఈ 88 లక్షలు వాడుకోవడానికి వీలౌతుందని మనవిచేస్తున్నాను. ఆ విషయం గురించి మంత్రిగారు ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

BUSINESS OF THE HOUSE

Sri M. Venkaiah Naidu:—Sir, as per rules, if the House wants to sit beyond 1.30 p.m., the Speaker has to take the consent of the House and then only you can extend the time. Now it is 1.32 p.m. The procedure has to be adopted.

మిస్టరు స్పీకరు:—హౌసు కావాలని అంటే కూర్చుందాము లేకపోతే ఎడ్జరన్ చేస్తాను. వైండింగు ఆప్ జరగాలి, తరువాత ముగ్గురు మంత్రులు సమాధానం చెప్పవలసి ఉంది. కావాలంటే ఒక అరగంట కూర్చుందాము.

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు.—ఒక అరగంటలో వైండింగు అప్, ముగ్గురు మంత్రులు సమాధానం చెప్పడం ఎలాగ అవుతుంది? The House-wives will be waiting at their houses.

మిస్టరు స్పీకరు:— ఏమి చేయమంటారో చెప్పండి. మధ్యాహ్నం కూర్చుందామంటే కూర్చుందాము.

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు:—మధ్యాహ్నం 4 గంటల నుంచి 6 గంటల వరకు కూర్చుందాము.

మిస్టరు స్పీకరు:—మధ్యాహ్నం తిరిగి నాలుగు గంటలకు కూర్చుందాము. హౌసును అడ్జెరన్ చేస్తున్నాను.

(The House then adjourned at 1.35 p.m. till 4.00 p. m. in the evening)

The House Reassembled at 4-00 p.m.

(Mr. Speaker in the Chair)

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1984—85

Demands for Grants—(Contd.)

(శ్రీ) డి. మునుస్వామీ:—అధ్యక్షా, మరొక ముఖ్యమైన విషయం హరిజన వెల్ఫేరును గురించి ఏమిటంటే ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్సు యొక్క

ఎన్‌ఫోర్స్‌మెంటు. ఈ విషయంలో ఇచ్చినటువంటి బడ్జెట్ నోటులో సుమారుగా ఐదు కోర్టులు పని చేస్తున్నాయి. మొబైలు కోర్టులు, క్రయిమ్సు ఇతర విషయాలు డిపెక్టు చేసి హరిజనులను ప్రాసిక్యూటు చేసి చేయడానికి అన్నారు. ఈ సందర్భంలో అధ్యక్షా, ఒక చిన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకురావాలను కుంటున్నాను. నాకు రెండు నిమిషాలు పర్మిషన్ ఇస్తే ఈ విషయాలు మీకు క్షుణ్ణంగా చదివి చెబుతాను. గుంటూరు జిల్లా మాచెర్ల తాలూకా కంచరగుంట్ల గ్రామానికి చెందిన హరిజనవాడ పెద్దలు ఈ క్రింద చూపబడిన సంతకములు నిశానీలు చేసి క్రిందికి పంపుకున్న మనవి. మా గ్రామం లో సుమారు 60 కుటుంబాలు హరిజనులు నివశిస్తున్నారు. మా హరిజన వాడ పెద్దలు అయిన గంగివరపు లాజరు 488012 చదరపు అడుగుల స్థలము సర్వే నంబరు 881166 ఐ.మాచెర్ల డిప్యూటీ తాసిల్‌దారు గారిచే పట్టా యివ్వబడింది. ఈ స్థలము దగ్గర గ్రామంలోని అగ్రకులము వారు మా మీద ఉన్న విరోధంవల్ల గిట్టని పరిస్థితులలో దాని ఆధారము చేసుకుని అగ్రకులాల వారు హరిజనులమ హింసించుటకు సమయము కొరకు వేచిఉండి 29-4-83 సాయంకాలము సుమారు 5 గంటల వేల మా హరిజన వాడకు చెందిన యిద్దరు యవపస్తులను వినుకొండ ఏసు సన్ అఫ్ పెద్ద పిచ్చయ్య, కందుకూరి ఏసుదానం సన్ ఆఫ్ పిచ్చయ్య అన్న వారిని గ్రామం లో పట్టుకుని గొంతులకు తాళ్ళు బిగించి గ్రామంలోని పీర్ల సావిడిలో కట్టి వేసి కొట్టినారు. ఈ విషయాన్ని జిల్లా సూపరిటెండెంటు గారికి జిల్లాకలెక్టరు గారికి మన ముఖ్యమంత్రిగారికి కూడా వినతి పత్రము ద్వారా వినిపించుకుంటే ఇంతవరకు కూడా ఏమి యాక్షన్ లేదు. ఆ గ్రామానికి పోలీసు వారు వచ్చారు. వచ్చి సవర్ణులతో చేతులు కలిపి విందులు జరిపించుకుని వారికి నచ్చినటువంటి విధంగా మిమ్మల్ని రక్షిస్తాము అనేటటువంటి ధోరణిలో చెప్పి పోవడం వల్ల ఈరోజుకి అక్కడ ఉన్నటువంటి హరిజనులు గ్రామం విడిచి పెట్టారు అధ్యక్షా. యువకులు బలముగా ఉన్నటువంటి హరిజనులు అందరు గ్రామం వదిలారు. చాలా భయపడుతున్నారు. ఒక్క హరిజన కుటుంబానికి సంభందించినటువంటి ముసలి వారు పిల్లలు మాత్రమే ఆ గ్రామం లో ఉన్నారు. ఎప్పుడు వీరు తిరిగి గ్రామానికి వస్తారో అప్పుడు వారిమీద దాడి చేయాలనే ఉద్దేశం చేత కాచుకుని ఉన్నారు. ఈ సందర్భంలో ఇంతమంది దగ్గర అర్జీలు ఇచ్చుకున్నా అందరిని వేడుకున్నా పార్థించుకున్నా గాని ఏమి జరుగలేదు. కష్టపడి నాకుకూడా ఒక అర్జీ వ్రాసిపంపించారు. ఈ అర్జీని మీ ద్వారా మంత్రిగారికి ఇస్తున్నాను. వెంటనే దీని విషయంలో శ్రద్ధతీసుకోవలసిందిగా నేను కోరుచున్నాను. అధ్యక్షా, మీకు బాగా తెలుసు. మన పట్టణంలో హైకోర్టు బార్ ఎసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. రాఘవరావు గారు ఇంటిలో బలరాం అనేటటువంటి ఒక హరిజన యువకుడు పనిచేస్తూ ఉండేవాడు. వారి ఇంటిలో ఏదో దొంగతనము జరిగిందని రాఘవరావుగారు అతని కుమారుడు, కుమారుని స్నేహితుడు ఈ ముగ్గురు కలిసి బలరాంని హింసించిన పద్ధతి కూడా

పెపర్‌లో మీరు చూశారు. వారి ఇంటిలో ఏదో దొంగతనము జరిగితే వెంటనే పోలీసుకి రిపోర్టు ఇచ్చి వెంటనే పిల్లవాడిని పోలీసులకు అప్పగించి ఆ విషయం ఏదైనా జరిగిఉండాలి. వీరే హింసించిడంవల్ల ఆ పిల్లవాడు 15 రోజు కి ఉస్మానియా హాస్పటలులో మరణించాడు. ఈ విషయాన్ని గురించి ముఖ్యమంత్రిగారు దగ్గరికి ఈ సిటీలో ఉన్నటువంటి 800 మంది హరిజన యువకులు వెళ్ళి ధర్నా చేసి ఒక పెద్ద అర్జీని ముఖ్యమంత్రిగారికి ఇస్తే కూడా ఈ రోజు వరకు ఏమీ చర్య లేదు. పైపెచ్చు ఏమీ చెబుతున్నారు అంటే ఈ విషయం కోర్టుకు పోయింది, కోర్టు వారు తీర్పు ఇవ్వాలి. తీర్పు ఇచ్చిన తరువాత చూస్తాము అనేటువంటి ఒక్క నసూధాం వస్తుందేగాని పరి ఎక్కడ ఈ హరిజనులకు రక్షణ ఏమిటి ? ఆర్టికల్స్ మనకేమో సివిల్ రైట్సు ప్రొటెక్షన్ వగైరా వగైరాలు అన్నీ ఉన్నాయి. ఏమీ ఉండి కూడా లాభం లేదు. ఈ న్యాయ సంచారం ఉండి లాభం ఏమి ? కాబట్టి ఇక నైనా గాని ఒటిట్టంగా చర్య తీసుకుని ఇటువంటి చర్యలు జరగకుండా చూడ వలసివదిగా మీ ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను. Another point is special component plan. అని ఒకటి ఉంది. బహుశ మంత్రిగారు దీనిని క్షుణ్ణంగా చదివినారో ? లేదో నాకు తెలియదు. చదవకపోతే వారు చదవవలసిన అవసరం ఉంది. Entire Social Welfare funds are invovled in this special component plan. ప్రతి డిపార్టుమెంటు హరిజనులకు 15 పర్సంటు ఉపయోగించాలని కేంద్రం 1974లో ఏర్పాటు చేశారు. కాని ఈనాడు కూడా ఆ డిపార్టుమెంటులో ఉన్నటువంటి పెద్దలు హరిజనులకు ఆ 15 పర్సంటు ఉపయోగించడం లేదు. నాలాంటి వారు శాసన సభ్యులు, ఎం.పి.లు ప్రశ్న వేస్తే అప్పుడు దానిని చూసి యేమయ్యా యెందుకు వాడడం లేదని అంటే మేము వేరే డిపార్టుమెంటును వాడుతున్నాము మరల వస్తే హరిజనులకు ఉపయోగిస్తామనే పద్ధతిలోనే జవాబు యిస్తున్నారు. ఈ స్కీమ్స్‌కు యెక్కువ డబ్బు కేటాయించడం కూడా జరిగింది. మీరిచ్చిన నోట్‌లోనే the total allocation of 50 department and corporation is Rs. 139.53 crores under special component plan forming 15.5% of the total Plan outlay of Rs. 896.28 crores. కాబట్టి యిది చిన్న విషయం కాదు దీనికి నేను ఒకటే సూచిక యిస్తున్నాను. దీనికి స్టేట్ హైలెవెల్ కమిటీని అన్ని డిపార్టుమెంటు సెక్రటరీస్‌తో కలిపి యేర్పాటు చేయండి. ఈ విషయాన్ని వారు క్షుణ్ణంగా పరిశీలించి మరల డిస్ట్రిక్ట్ అథారిటీస్‌కు పంపిస్తారు. ఈ సందర్భంలో మంత్రిగారిని కోరేదేమిటంటే క్రితంలో ప్రతి డిపార్టుమెంటులో కన్‌సల్ టేటీవ్ కమిటీలు ఉండేవి. ఇప్పుడవి లేవు. ఆ కన్సల్ టేటీవ్ కమిటీలను తయారు చేయండి. దీనిలో ఎస్.సి. ఐ.సి.లకు సంబంధించిన ఎం.ఎల్. ఏలను యీ కమిటీలలో చేర్చినట్లయితే అక్కడ జరిగినటువంటి విషయాలు శాసన సభ్యుల దృష్టికి వస్తుంది. ఈ శాసన సభ్యులు అక్కడ పని జరిగిందా? లేదా, హరిజనుల అభివృద్ధి కొరకు కేటాయించింది యేమి చేశారనేది చర్చించడానికి మంచి అవకాశాలు ఉంటాయి. కాబట్టి కన్సల్ టేటీవ్ కమిటీలను యేర్పాటు చేయాలి. ఈ నాడు పార్లమెంటులో కూడా యిదే సాంప్రదాయం ఉంది. రెండు నెలలకు

ఒకసారి కన్‌సల్ టేటివ్ కమిటీ వర్తి పోర్టుఫోలియో గురించి డిస్‌కస్ చేస్తారు. కాబట్టి అటువంటి కమిటీని ప్రభుత్వం యేర్పాటు చేసి సక్రమంగా ఉపయోగ పడేటట్లు చూడవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారు ఎస్.సి. కమిటీ ఉంది. ఎస్.సి. ఫైనాన్సియల్ కార్పొరేషను ఉంది కదా అని, పై పెచ్చు కన్‌సల్ టేటివ్ యెందుకని చెప్పవచ్చును. ఏది ఉన్నప్పటికి కితంలో కూడా అవి ఉన్నాయి.

This is most powerful committee at the State level. అక్కడ చేసేటటువంటి వర్క్ ఎగ్జామిన్ చేయడానికి యీ కమిటి పనికి వస్తుంది. ఈ సమయంలో యీ కన్‌సల్ టేటివ్ కమిటీలను యీ స్పెషల్ కాంపొనెంట్ ప్లాన్‌లో యేర్పాటు చేసినటువంటి డబ్బును సద్వినియోగ పరచటానికి ఏర్పాటు చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషను ఉంది. నేను ఉదయమే చెప్పినాను. ఇది కేవలం హరిజనుల ఆర్థిక వనర్లను అభివృద్ధి చేయడానికి యీ ఎంప్లైర్ ఫైనాన్స్ కార్పొరేషన్ పనికి వస్తుంది. ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో హరిజనులకు వివిధ కార్యక్రమాలు, తోటిపని వారి గురించి, చర్మవని వారిని గురించి యింకా యితరత్రా గురించి యిచ్చినారు. ఈ విషయంలో మంత్రిగారికి ఒక విషయాన్ని జ్ఞాపకం చేస్తున్నాను. లెదర్ కార్పొరేషను మన స్టేట్‌లో ఉంది. దీనిని మాజీ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుగారు యేర్పాటు చేశారు. దీనికి కొన్ని కోట్ల యాపాయలు కేటాయించినారు. దీనిలో కేవలంహరిజనులు మాత్రమే పని చేస్తారు కాని మిగిలిన వారు పని చేయడానికి వీలులేదు. ఎందుచేతనంటే చర్మ పని చేసేవారు వీరే. దీనిని చిన్న పోర్టుపోలియో ఇండస్ట్రీస్‌కు డిపార్టమెంటుకు కేటాయించినారు. దీనిని గురించి అక్కడ యెవరు పట్టించుకోవడానికి వీలులేకుండా ఉంది. కాబట్టి యిది కూడా సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటుకు చెందేటట్లు, అక్కడ కేటాయించిన డబ్బు యిక్కడ కేటాయిస్తే దీనిని గురించి క్రమంగా చూడడానికి వీలవుతుందనే ఉద్దేశ్యంతో యీవిషయాన్ని తమద్వారా మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను. ఏమి చెప్పినప్పటికి అంటరానితనం పోవడానికి వీలులేకుండా ఉంది. ఎన్ని చట్టాలు పెట్టినా, యెన్ని రిఫారమ్స్ తీసుకువచ్చినా, యెంత డబ్బు ఖర్చుపెట్టినా యీ సమాజంలో అంటరానితనం పోకుండా యింకా ఉంది. ఇది ఎప్పుడు పోతుందో తెలియదు కాని యీ మధ్యన ముఖ్యమంత్రిగారు ఒక సభలో మాట్లాడుతూ యెవరయినా కాని ఉద్యోగాలకు అర్జీలు యిస్తే కులము పేర్కొనకుండా అర్జీలు యివ్వండి అన్నారు. మంచిదే. ఎప్పుడు జరుగుతుంది అది? అంటరానితనం పోయిన నాడే జరుగుతుంది. అంటరానితనం ఉన్న అన్ని రోజులు హరిజనులకు యీ అవస్థ తప్పదు. మహానుభావులు కీర్తిశేషులు డా. అంబేడ్కర్ గారు తన జీవితకాలం అంతా యీ అంటరానితనం యెట్లా పోతుంది, దీనిని యే విధంగా తొలగించాలని కృషి చేసినప్పటికి వారు కృతకృత్యులు కాలేకపోయినారు. అందువల్ల యీ అంటరానితనం వల్ల బాధపడలేనని యీ హిందూ మతాన్ని వదులుకొని బౌద్ధమతాన్ని స్వీకరించి స్వర్గస్థులయినారు. ఇది ఈ విధంగా ఉంటే, వారిచ్చిన నోటులోనే సమిష్టి భోజనం, కులాంతర వివాహాలు అని

అన్నారు. ఇవి యెంతవరకు అంటరానితనాన్ని పోగొట్టడానికి ప్రయత్నం చేస్తాయి? యీ నాడు సమితి భోజనం అంటున్నారు. ఎందుకు పెట్టాలి? ఎందుచేతనంటే యీ మధ్యన ముఖ్యమంత్రిగారు కృష్ణాజిలా కంకిపాడులో సంక్షేమ భోజనంలో మా మంత్రిగారిని ప్రక్కన కూర్చో పెట్టుకోలేదు. దూరంగా కూర్చో పెట్టినారు. ముఖ్యమంత్రిగారికి యీ ప్రక్కన చైర్మన్, సంయుక్త బోర్డు ప్రసిడెంటు, వైస్ ప్రసిడెంటు, ఆ ప్రక్కన సెక్రటరీ. మా మంత్రిగారు కూర్చున్నారు. అది నేను పత్రికలో ఫోటో ద్వారా చూసినాను.

శ్రీమతి కె ప్రతిభా భారతి :— అధ్యక్షా, మేము యెక్కడెక్కడి వారి జనులు ఉన్నారు ఎక్కడెక్కడ మిగిలిన వారు ఉన్నారు అని ప్రత్యేకంగా ఎంచుకొని కూర్చోలేదు. మేము వారిని వాడలో అందరి మధ్యన గుర్తున్నాము. నేను ముఖ్యమంత్రిగారి ప్రక్కన కూర్చోలేదని, లేకపోతే ఎంకోక ప్రక్కన కూర్చున్నానని అభియోగం చేయడం న్యాయం కాదు.

శ్రీ డి. ముని స్వామి :— న్యాయం, అన్యాయం అనేది కాదు. ప్రజలు పత్రికలో బొమ్మను చూసి చెప్పిన విషయం. వ్యక్తిగతమైన అభిప్రాయం కాదు. హరిజనులు పత్రికలోని బొమ్మను చూసి మన వారు యెక్కడ కూర్చున్నారో చూసినావా అని నాకు చెప్పడంవల్లనే నేను అన్నాను. ఇది న్యాయమా, అన్యాయమా అనే ప్రశ్న కాదు. ఇటువంటి కార్యక్రమాలు చేసినంత మాత్రాన అంటరానితనం పోతుంది అనుకుంటే పొరపాటు అని చెబుతూ తమరు యీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు చెప్పుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. మస్తానయ్య (గూడూరు) :— అధ్యక్షా, సామిక సంక్షేమ పద్దును మంత్రిగారు యీ హౌస్‌లో పెట్టినందుకు దీనిని బలపరుస్తూ వారికి అభినందనలు తెలుపుకుంటున్నాను. గత 35 సంవత్సరములుగా యీ రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెసు కాని కాంగ్రెసు—ఐ కాని వారి నులకు, గిరిజనులకు, వెనుకబడిన జాతులకు పంచవర్షప్రణాళిక ద్వారా కాని, అందిరాగాంధిగారు చేపట్టిన సూత్రాల వల్ల కాని యేమీ లేకు పోయిన దారి లేదు. ఈ పరిజర్వేషను విషయంలో చూసుకుంటే వారికి ఉద్యోగాలలో రావలసిన పర్సంటేజ్ యివ్వలేకపోయినారు. ఈ వాడు మన భారతదేశం మొత్తం మీద చూసుకున్నా మన రాష్ట్రం మొత్తం మీద చూసుకున్నా యీ ప్రదాడ జాతులకు సంబంధించిన యీ బడుగు జాతులు ఒకప్పుడు కొన్ని వేల సంవత్సరాల క్రితం యీ ఆంధ్రదేశంలో వ్యవసాయాన్ని కనిపెట్టినటువంటి, పశుపోషణను వృద్ధి చేసినటువంటి యీ హరిజన గిరిజన అన్ని కూడా యీ బడుగు జాతులకు సంబంధించిన వారే. ఆంధ్రదేశంలో వ్యవసాయాన్ని కనిపెట్టిన యీ బడుగు జాతులు ఆర్య జాతి వచ్చిన తర్వాత అవమానాలకు గురి అయి కానిసలయిపోయినారు. ఈ విధంగా ఆర్యులు వచ్చిన తర్వాత కాకరీ చేసి వారు శిథిలమయిపోయినారు. ఎంతో మంది రాజులు, ఎంతోమంది ప్రభువులు, జమీందారులు, తురుష్కులు, బ్రిటిషువారు ఈ దేశాన్ని పరిపాలించారు. అయితే చివరకు మిగిలింది కాని

సత్యము. వాళ్ళ పశువులు, భూములు పోయాయి, అన్నిటిని లాక్కున్నారు. నల్ల [illegible]లు వచ్చారు. పరిపాలించారు. హరిజన గిరిజనులకు, వెనకబడిన వర్గాలవారికి మేము ఏదో చేస్తామని చెప్పి, ఈరోజు ప్రతిపక్షములో వున్న కాంగ్రెసు వాళ్ళు కూడా మాట్లాడుతున్నారంటే వాళ్ళకు చాలా బాధగా వుంది. 35 సంవత్సరాలు ఈ దేశాన్ని పరిపాలించి, వారు చేసిన అక్రమాలు అన్యాయాలు అందరికి తెలుసు, మన దేశానికి యుద్ధము రాలేదు, వచ్చి మన దేశము కూలిపోలేదు. ఎందుకు ఈ దేశాన్ని వారు ఈ పరిస్థితిలో వాళ్ళ పదలిపెట్టి వెళ్ళిపోయారో? ఎటువంటి లక్ష్మీమాలు జరిగాయనేది మన తెలుగు దేశం ప్రభుత్వము అలోచన చేయవలసిన అవసరమున్నది. వాటినన్నిటిని ఆలోచన చేసియే, ఈ బడ్జెటును మన నాయకుడు తయారు చేశారు. 35 సంవత్సరాలు పరిపాలించినా అంటరాని తనం ఇంతవరకు పోలేదు. ఎనిమిది నెలల క్రిందట వచ్చిన తెలుగుదేశం ఏమి చేయలేకపోయిందంటూ వుంటే నిజంగా నాకు చాలా బాధగా వుంది. డా. అంబేద్కర్ గారు ఎంతో సేవ చేశారు. వారివల్లనే నేనీనాడు రిజర్వేషన్ ద్వారా ఎం.ఎల్.ఏ. ను కాగలిగాను. వారు కూడా రాగలిగారు. సెంట్రల్ లో మంత్రిగా అయ్యారు, 35 సంవత్సరాలు కాంగ్రెసులో వున్నారు. అయితే వారేమి చేశారు? అంటే వారు ఏమి చేయలేకపోయారు. కాబట్టి ఈ బడుగు వర్గాల గురించి ఎంతోమంది ప్రాణత్యాగం చేసినారు. తెలంగాణా ఉద్యమంలో చాలా మంది పేద ప్రజలు ప్రాణత్యాగము చేశారు. శ్రీకాకుళం జిల్లాలో నికృష్టమైన జీవితాన్ని అనుభవించి, హరిజన, గిరిజన, బడుగువర్గాలను ఉద్ధరించ డానికై నా స్నేహితులైన వెంకటపు సత్యం, వంకా సత్యం గారలు, ఇంకనూ చాలా మంది ప్రాణత్యాగము చేశారు. కాని ప్రయోజనం లేకపోయింది. 35 సంవత్సరాలలో ఏమీ జరగలేదో, అపుడు ఈ తెలుగు దేశ ప్రభుత్వమైనా కొంత మేలు చేస్తుందని ఆశిస్తున్నాను. అందువల్లనే కాంగ్రెసు ప్రభుత్వము కన్నా ఈ ప్రభుత్వము బడ్జెటులో కేటాయింపును రెట్టింపు చేసింది కాంగ్రెసు వారు హరిజన, గిరిజనులు, వెనకబడిన తరగతులవారికి వేరువేరు పేర్లతోటి విడివిడిగా హాస్టళ్ళను పెట్టినారు. ఒకప్పుడు ఈ జాతులు ఏక కుటుంబముగా వుండేవి. అటువంటి ఏక కుటుంబాన్ని చీల్చి చండాలంగా చేసి, విడివిడిగా చేశారు హాస్టళ్ళను ఎందుకు సపరేట్ గా చేస్తున్నారు. ఈ ప్రభుత్వములోనైనా వీరినందరిని కలిపి ఒకటిగా చేస్తే బాగుంటుందని నా సలహా.

ఇంతకు ముందు వెయ్యి రూపాయలకు ఇళ్ళు కట్టేవారు. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత రు. 8 వేలకు, 4 వేలకు, 8 వేలకు, కూడా పక్కా ఇండ్లను కట్టిస్తున్నారు. చాలా సంతోషము. కాంగ్రెసు వారు ఈ విషయంలో సంతోషి చాలి. ఎందుకంటే, నాది గూడూరు నియోజక వర్గము. అక్కడ చిన్నపురి గ్రామములో కాంగ్రెసు వారు ఇండ్లు కట్టేశారు. కాని హరిజన, గిరిజనులు ఆ ఇండ్లలో ఉండలేక వదిలివేసి వెళ్ళిపోయారు. ఎందుకంటే అవి పడిపోయాయి. మనుగోలులో కూడా అదే విధంగా జరిగింది. కోట్ల రూపాయలు ఖర్చుచేసి, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు తినేశారు. తినేశేయడం అనేది క్యాన్సర్ లాగా

తయారైంది. ఈ బడ్జెటులో పెట్టిన ప్రతి వయా పైసా కూడా సక్రమంగా వినియోగపడేటట్లు, పకడ్బందీగా చూడాలని కోరుతున్నాను. అన్ని వర్గాల వారికి ఒకేచోట కాలనీ కట్టినట్లయితే వారందరికి బడులు ఒకేచోట వుంటాయి, కాపులు ఒకేచోట వుంటాయి. దీనివల్ల ప్రభుత్వానికి డబ్బు వృధాకాదు. అందరు కలిసి మెలసి వుండారు. కులాల గొడవలు రావు. ఈ అవకాశము యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

4-30 p.m.

శ్రీ బి. పెంచ్. కూచతిరావు :—అధ్యక్షా, సాంఘిక సంక్షేమ పద్దుపైన మాట్లాడే అవకాశం నాకు వచ్చింది. సాంఘిక సంక్షేమం విషయంలో ప్రభుత్వం చేసిన చట్టాలలో ఉన్న లోపాలు సవరించాలి. ఈ ముఖ్య పద్దుపైన చర్చకు తీసుకున్నపుడు ముఖ్యమంత్రిగారు సభలో లేరు. ఆయన కూడా సభలో ఉండి ఉంటే బాగుండేది. ఇప్పుడు 80 లక్షల హరిజనులు ఉంటే యీ సాంఘిక సంక్షేమ పద్దుకు 131 కోట్ల రూపాయల బడ్జెటు పెట్టారు. ఇంకా 81 లక్షల మంది గిరిజనులను, వెనుకబడిన తరగతుల వారిని పై దారిద్ర్య రేఖ నుండి పైకి తీసుకురావటానికి ఈ బడ్జెటు కేటాయించారు. ఈ హరిజనులకు ఉద్యోగాలలో 14 శాతం రిజర్వేషన్స్ కల్పించాలని, విద్య, హాస్టలు సౌకర్యాలు కల్పించాలని, వారికి గ్రామీణ ప్రాంతాలలో నివేశన స్థలాలు ఏర్పాటు చేయాలని గట్టిగా ప్రభుత్వం ఆలోచించినపుడు గ్రామాలలో ఈ గొర్రె పిల్లలు, కోడి పిల్లలు యివ్వడంవల్ల ఈ హరిజనులు పైకి రాగలరా? ఈ బడ్జెటును యింకా మూడింతలు చేసినా యింకా 80 సంవత్సరాలు తీసుకున్నా యీ హరిజనులు, గిరిజనులు, వెనుకబడినవారు యిట్టి పరిస్థితులలో పైకి రాలేరు. కాంగ్రెసు ప్రభుత్వం పరిపాలన చేసినట్లుగానే యీ 8 నెలల కాలంలో తెలుగు దేశం ప్రభుత్వం కూడా వారి ప్లానులు, ఆలోచనలు చూస్తే యీ బడ్జెటులో కనబడుతున్నవి కాని మంచి ఆలోచనలు ఏమీ కనబడడంలేదు. ఏదో కొంత డెవలప్‌మెంటు జరిగినా గాంధీ మహాత్ముడు చెప్పినట్లుగా యీ హరిజనులు స్థానికంగా గ్రామాలలో వారంతటవారు నిలదొక్కుకునేలా స్కీములు వేయాలి. ఈ రోజున లక్షలాది ఎకరాలు బంజరు భూమి కొద్దిమంది భూస్వాముల చేతులలో ఉంది. ఏదో కాంగ్రెసు ప్రభుత్వం చేతుల్లో పంచిపెట్టిన 8 లక్షల ఎకరాలు బంజరు భూమి కూడా లెక్కవేస్తే 100 కు 80 శాతం భూమి ధనవంతుల చేతులలోనే ఉంది. దానిని ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తే తెలుస్తుంది. మనిషికి 5 ఎకరాలు, రెండు జతల ఎడ్లు యిస్తే దున్నుకుంటాడని భావించినా అందులో కూడా డబ్బు ఉన్నవాడు ఆ భూమిని దున్నకొని పైకి రాగలుగుతున్నాడు. మనము కేవలం యీ హరిజనులకు, గిరిజనులకు, వెనుకబడిన తరగతులవారికి హాస్టల్స్ ఓపెన్ చేసి విద్యాభ్యాసము జరిపిద్దామన్నా యీ హరిజనులు పైకి రాలేకపోతున్నారు. వారు నిజంగా పైకి రావాలంటే సమగ్రమైన గ్రామీణ వ్యవసాయ చట్టం కావాలి. ప్రభుత్వం వారు చేసిన యిప్పటి చట్టంలో చెప్పబడింది ఏమిటంటే 4—30 పైసల కూలితో వ్యవసాయ కార్మికుడు బ్రతకాలని వ్రాయడం జరిగింది. పంజాబు

రాష్ట్రంలో ఉన్న చట్టంలో యీ వ్యవసాయ కార్మికులకు 10 రూపాయలు వైన యివ్వాలని వారు అడిగారు. మహారాష్ట్రలో 7, నుంచి 8 నెలలు మంచు పని లేకుండా ఉన్న వారికి ప్రత్యామ్నాయ పర్యాయం చేయడం జరిగింది. వారియానా రాష్ట్రంలో ఒక పూట భోజనంపెట్టి కూలి ఏ రూపాయలు యిస్తున్నారు. భోజనం లేకపోతే మనిషికి 8 రూపాయల నుంచి 11 రూపాయలు కూలి క్రింద యిస్తున్నారు. కాని మన ప్రభుత్వం మాత్రం వ్యవసాయ కూలీలను 4 రూపాయలతో బతకమంటున్నారు. వారి కోరిక 1, 2, 8 జోనులు అంటూ ప్రకటించారు. ఈ వ్యవసాయ కూలీలకు రేటు పెంచుతూ సమగ్రమైన చట్టం యీ ప్రభుత్వం తీసుకురావాలని కోరుతున్నాను ఎక్కువయిన భూములు పంపకం చేయకపోతే ఆ భూములలో వ్యవసాయ కార్మికులు, హరిజనులు, గిరిజనులు కాని బలహీన వర్గాలవారుకాని అనేకమంది అనేక ప్రాంతాలలో ఆ భూములలో ఉండేటట్లుఅన్నీ కొట్టి వేసి వాటిని సాగు చేసుకునే సమయంలో యిదివరకు ప్రభుత్వమే కాకుండా యిప్పటి ప్రభుత్వం కూడా బలవంతంగా ఆ భూములను లాక్కొంటున్నారు. ఉదాహరణకు, కృష్ణా జిల్లా నూజివీడులో 26 వ తేదీన నివేశన స్థలాలకు పట్టాలు యిచ్చి తరువాత 27, 28 తేదీలలో యీ ప్రభుత్వమే ఆ పట్టాలను రద్దు చేయడానికి ప్రయత్నం చేస్తున్నది ఆలాగే చిత్తూరు జిల్లాలో పుత్తూరు తాలూకా విద్యుత్ నగరంలో ఏస్టేటు భూములు ఎక్విజిషన్ అయిన తరువాత కూడా 700 ఎకరాల భూమి లక్కడవున్న 800 మంది హరిజనులు, వెనుకబడిన తరగతుల వారు 7 సంవత్సరాలనుంచి ఒక్కొక్కరు 2 1/2 ఎకరాల చొప్పున ఆక్రమించి సాగుచేసుకుంటుంటే అక్కడ ఉన్న భూస్వాములు వారిని ఆవలకు నెట్టి వేస్తే ఆ హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులవారు దిక్కులేక బజార్లోపడి కనీసము హైదరాబాదు వచ్చి చెప్పుకునే అవకాశము కూడా లేకుండా ఆ 700 ఎకరాల భూమిని వదలివేసుకున్నాడు. ఆ విషయం యిక్కడ ఎవరైనా ఆలోచించారా? అంతే కాకుండా 1974 సంవత్సరంలో ఆక్రమించుకున్న 8 ఎకరాల చొప్పున సాగు చేసుకున్న వారిని బయటకు నెట్టివేసిన సంఘటనల విషయంలో ప్రభుత్వం వద్ద రిపోర్టులు ఉన్నాయి. ఆ భూములను కృష్ణంరాజు, గోవిందస్వామి అనేవారు ఆక్రమించుకొన్నారని ప్రభుత్వానికి తెలుసు. అదే కాకుండా కళ్యాణ వెంటాపురం అనే ఎస్టేటులో 1500 ఎకరాలు చిత్తూరు జిల్లాలో ఆ జమీనులను రద్దుచేసిన తరువాత హరిజనులు, గిరిజనులు వేదవారు ఆక్రమించుకున్నపుడు ఎస్టేటులను రద్దుచేసిన కేంద్రప్రభుత్వం ఆ భూమిని పెద్ద భూస్వాములకు యివ్వమని చెప్పిందా? ఈ తెలుగుదేశం ప్రభుత్వం హరిజనులకు రక్షణ కల్పించకుండా భూస్వాములకు రక్షణ కల్పిస్తున్నది. ఖమ్మం జిల్లాలో అన్నపరాజుపల్లిలో చాలామంది భూస్వాములు ఒక్కొక్కరి చేతుల్లో 1200 ఎకరాల భూమి ఉన్నప్పుడు యీ తెలుగు దేశం ప్రభుత్వం వచ్చి హరిజనులకు, గిరిజనులకు అటువంటి భూమిని పంచుతుందని కలలు కన్నవారు కలలు కన్నారు, కాని భూస్వాములు అనేక రకాలుగా వారు

ఏంపాడించిన భూమిని ఒక్క ఎకరాన్ని ఒక యూనిట్‌గా పెట్టకుండా ఉచిత సన్న సూమిని ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. హరిజనులు, గిరిజనులు అర్థించినా ఆ పని జరగలేదు. 1976 సంవత్సరంలో పెట్టి చాకిరీ చట్టాన్ని తీసుకొని వచ్చి హరిజనులు, గిరిజనులకు వెలుకబడిన వారికి ఆ విధంగా కానీలుగా ఉండి విముక్తి కలుగజేసిన వారికి పరిహారాన్ని ఇచ్చి పునరావాసం కల్పించాలని లోగడ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఆ విధంగా 1980-81 లో 88,01,000 రూపాయలు మంజూరు చేసి 809 మందిని పెట్టి చాకిరీ నుంచి విముక్తి చేసినారు. 1981-82 లో 64,80,000 రూపాయలు మంజూరు చేసి 1642 మందిని కానిస వృత్తి నుండి విముక్తి చేసారు. 1982-83 లో 1,18,80,000 రూపాయలు మంజూరు చేసి 4119 మందిని విడుదల చేసారు. ఇట్లా మొత్తం 80 వేల మందితో 7,670 మందిని కానిస వృత్తి నుంచి విడుదల చేశామని ప్రభుత్వాలు చెబుతున్నాయి. ఇప్పుడు 1983-84 సంవత్సరంలో 68,61,000 రూపాయలు కేటాయించారు. 1982-83 లో 1,18,80,000 రూపాయలు కేటాయించి 1983-84 లో 1,00,000 రూపాయలు కేటాయించడం ఏ విధంగా సబబుగా ఉందో సంబంధిత మంత్రిగారు వివరించాలి. అక్కడ మునిస్వామిగారు చెప్పినట్లు కోకా రాఘవయ్యగారిని చంపిన రామన్న పేటలో గుడిపెలు కాల్చిన్నా, పాలా కూలి అడిగితే హరిజనులు పోలీసు స్టేషనులో చెప్పలేని పరిస్థితులూ యివన్నీ కూడా యీ ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలి. తరువాత తెలుగుదేశం ప్రభుత్వం యిళ్ల స్థలాల కొనుగోలుకు గాను 20 లక్షల రూపాయలు కేటాయిస్తామన్నారు. రెండు లక్షల యిళ్లు నిర్మాణానికి పథకాలు వేసి 180 కోట్ల రూపాయలు యిచ్చేమన్నారు. అది మంచిదే కాని యీ గృహ నిర్మాణంలో హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులవారినుంచి 5 కోట్ల 17 వేల రూపాయలు వాటా ధనంగా వసూలు చేయాలి. గ్రామాలలో ఉండే యీ వేద ప్రజలు ఆ డబ్బును యివ్వగలరా? అందువల్ల ఆ డబ్బు వేద ప్రజలు యివ్వలేరు కాబట్టి ప్రభుత్వం వారు అనుకున్న 2 లక్షలు యిళ్లు కట్టలేరని అనుకోవచ్చును. అప్పు తేవడానికి రిజర్వ్ బ్యాంకు వారిని కోరినట్లయితే రూ. 36 కోట్లు అప్పు ఇస్తారు. చౌక దుకాణాలు పెట్టుకోవచ్చును అంటే ఆ పథకం ఏ రకంగా అమలు జరిగిందో తెలిసినదే. ఇది కూడా అమలు జరగదు. కానీ అమలు జరగవలసిందే. కాకపోతే ప్రభుత్వం బాధ్యత వహించక తప్పదు కనుక మంత్రిగారు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఇక కట్టిన కాలనీలకు కరెంటును మంజూరు చేస్తామన్నారు. మెయిన్ పంచాయతీ కరెంటు తీసుకుంటే తప్ప వీరు గ్రామాలకు కరెంటు సప్లయి చేయడం సాధ్యంకాదు. కట్టిన కాలనీలకు కరెంటు ఇచ్చామన్నారు. కానీ ఎక్కడా సప్లయి కాలేదు. అయినా ఏదో రెండో మూడో గ్రామాలకు మాత్రమే వచ్చింది. దరిద్ర రేఖ నుండి పైకి తీసుకురావడానికి కొంత బడ్జెటు కేటాయించామన్నారు. ఆరవ ప్రణాళిక పూర్తి అయ్యే వాటికి 1984 సంవత్సరానికి 284 కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

కలిపి రూ. 20 కోట్ల 12 లక్షలు కేటాయిస్తే, ఈ మొత్తం ఏ మూలకు సరిపోతుంది? ఇంకొక విచిత్రమైన సంగతి. కమ్యూనిటీ ఇరిగేషన్ వెల్స్ కొరకు కేంద్ర ప్రభుత్వం రూ. 10 కోట్లు మంజూరు చేసింది. ఈ మొత్తాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమకు అప్పు ఇచ్చింది. హరిజనుల కోసం ఇచ్చిన డబ్బును, పాడి పరిశ్రమకు ఇవ్వడమేమిటి? మేము అడిగితే వారు 15 శాతం వడ్డీ ఇస్తారు అందుకే ఇచ్చామనీ, తిరిగి వాపస్ చేస్తారనీ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోగా కేంద్రం ఇచ్చినది కూడా ఇతరత్రా ఉపయోగించడం జరిగే హరిజనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంత శ్రద్ధ తీసుకుంటుందో అర్థం చేసుకోవచ్చును. హరిజనులకు సేద్యపు బావుల త్రవ్వకానికిగాను కేవలం రూ. 55 లక్షలు కేటాయించారు. 83-84 లో రూ. 20 లక్షలు కేటాయించారు. బావుల సంఖ్య 576 కుటుంబాల సంఖ్య 5,926. 80 లక్షల జనానికి రూ. 50 లక్షలు కేటాయించారు. ఈ సంవత్సరం రూ. 20 లక్షలు కేటాయించారు. 576 బావులు త్రవ్వుతారట. తద్వారా ఇరిగేషన్ డెవలప్ చేస్తారట. ఇది సాధ్యమయేదేనా? తెలంగాణాలో నీటి సౌకర్యం లేనేలేదు. ఖమ్మం, నల్గొండ, వరంగల్, శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయనగరంలలో పెద్ద ఆనకట్టలు లేవు. వీటిని డెవలప్ చేయడానికి కనీసం నాలుగయిదు రెట్లయినా పెంచవలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ లోని అనావృష్టి ప్రాంతాలలో సేద్యపు బావులకు వేరే బడ్జెటు కేటాయించారు. ఈ బావులకు రూ. 300 లక్షలు, నెల్లూరుకు ప్రత్యేకంగా రూ. 15 లక్షలు, కృష్ణా జిల్లాకు గడ్డి కొనడానికి రూ. 45 లక్షలు, మొత్తం రూ. 315 లక్షలు కేటాయించారు. అనావృష్టి ప్రాంతాల్లో రైతులకు ఇతర సదుపాయాలు కలుగచేస్తూ, కోటానుకోట్ల రూపాయలు ఇస్తూ, హరిజనులకు ఆయిదో, ఆరో లక్షలు కేటాయిస్తూ, సాంఘిక సంక్షేమానికి ఎక్కువ డబ్బును కేటాయించమని అనడం, ఎంత చిన్న చూపు చూపో తెలుస్తోంది. ఈ కేటాయించిన మొత్తం చాలదు. మరికొంత కేటాయించాలి. సాంఘిక దురాచారాలను సహించమని, హరిజనుల మీద అత్యాచారాలు జరిగితే ఊరుకునేది లేదని తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించింది. కానీ కోకా రాఘవరావుగారి ఇంట్లో బలరాం అనే వ్యక్తిని చంపితే ఏమీ జరగలేదు. బార్ కౌన్సిల్ తీర్మానం చేస్తే, అది ఒక్క ఓటు మెజారిటీతో ఓడించబడింది. అంటే ఆయన బలరామ్‌ను చంపినా కూడా అధ్యక్షుడిగానే ఉండవలసిందే. అది ఆయన ఇష్టం. కానీ ఒక మనిషిని చంపితే, ఇంత వరకూ అతడిని జైలులో పెట్టడం కానీ జామీను ఇవ్వడం కాని జరగలేదు. పేపర్ స్టేట్ మెంటు కోసం ఆయనను పోలీసు స్టేషనుకు రప్పించకుండా, ఇంటికి వెళ్లి జామీను ఇచ్చారు. ఈ రకంగా జరిగితే ఇక హరిజనులకు రక్షణ ఎక్కడ ఉంది? గ్రామీణ ప్రాంతాలలో తిండి, బట్ట, ఇల్లు కూడా లేకుండా, లక్షలాది మంది వ్యవసాయ కార్మికులు దేశంలోని జనాభా తిండి కోసం రైతుల దగ్గర పని చేస్తున్నారు. వీరు చనిపోతే ఒక్క రూపాయి సహాయము కూడా ఉండదు. ఆ రైతు కూలి చనిపోతే దహనానికి అయ్యే ఖర్చుకు గాను వారి పిల్లవాడిని వేరే రైతు దగ్గర పని చేయడానికి ఉంచాలి. ప్రమాదవశాత్తు

చనిపోతే రు. 2,000 ఇస్తామంటున్నారు. ఆ రకంగా కూకుండా మామూలుగా చనిపోయినా వెంటనే రు. 500, అతని కుటుంబానికి రు. 5,000 అయినా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మధ్యాహ్న భోజన పథకాన్ని రు. 80 కోట్ల నుండి రు. 80 కోట్లు తగ్గించి, రు. 50 కోట్లు ఉంచారు. దీనిని పంచాయతీ సమితుల మీద పెడితే వారు కాదన్నారు. ఇప్పుడు కేర్ సంస్థలకు అప్పగించే దశకు వచ్చింది. ఈ కేర్ సంస్థలు విదేశీ సంస్థలు. ఇచ్చిన డబ్బును వారే ఖర్చు పెడితే, అది ఏ రకంగా పోతుందో, ప్రజలు ఎటువైపుకు పోతారో అనేది ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. 1798 ప్రభుత్వ హాస్టల్స్‌ను పెడతామని అన్నారు. బోర్డర్స్ సంఖ్యను పెంచుతామన్నారు సంతోషించవలసినదే. కానీ ఇంకా ఎక్కువ చేయాలి. మరొక అభ్యంతకరమైన విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. 82 మంది ఎస్. సి. ఎం. ఎల్. ఏ లున్నారు. వారు కూడా గమనించాలి, ఒక్కొక్క రెసిడెన్సియల్ స్కూలులో 800 మంది పిల్లల చొప్పున 82 వేల మంది పిల్లలకు రెసిడెన్సియల్ హాస్టల్స్ నిర్మించి, వారికి మంచి ఉన్నత విద్యను నేర్పడానికి గాను, 5 6, 7, 8 తరగతుల వరకు మొదట అవకాశం కల్పిస్తామని అన్నారు. అందరూ సంతోషించారు. ఎం. ఎల్. ఏలు దరఖాస్తులు కూడా ఇచ్చారు. 51 శాతం హరిజనులకు, 9 శాతం హరిజన క్రిస్టియన్స్‌కు 5 శాతం ఎస్.టి. లకు, 5 శాతం ఇతరులకు, మిగతా బి.సి. లకు అన్నారు. చాలా సంతోషించాము. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 19,200 మంది బి. సి. పిల్లలకు మంచి చదువు చదువుకోవడానికి అవకాశము ఉంటుందని సంతోషించాము. నాతో పాటు ఎమ్.సి., బి. సి. సభ్యులు కూడా సంతోషించారు. ఇప్పుడు దానిని రద్దు చేసి, 14 శాతం అన్నారు. ఇది ఊహించరాని నేరము. హరిజన, బలహీన వర్గాల పిల్లలకు మొత్తం 19,200 మంది పిల్లలకు ఆశ చూపి, ఈరోజు 14 శాతం ఇస్తామంటే ఏమిటి? ఈ 19,200 మంది రెసిడెన్సియల్ స్కూల్స్‌లో చదువుకుని పైకి వస్తే, రాబోయే కాలంలో, ఈ రాష్ట్రంలో పెద్ద పెద్ద భూస్వాముల వద్ద పనిచేసే వారు దొరకరనా? నా ఆరోపణ మాత్రం ఇదే. కనుక ఈ పథకాన్ని యథాతథంగా అమలు చేయాలని కోరుతున్నాను. దీనిని తెలుగుదేశం ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకోవాలి. ఒక్కొక్క జిల్లాకు రు. 8 లక్షలు కేటాయించారు. గిన్నెలు మొదలైన సామాగ్రి కూడా కొన్నారు. ఆ సాంఘిక సంక్షేమ అధికారులు ఏ పద్దులో ఖర్చాయాలో అర్థం కాకుండా ఉన్నారు. ఇంత అన్యాయం చేస్తూ, సాంఘిక సంక్షేమానికి కొన్ని కోట్లు ఖర్చు చేస్తున్నాము, హరిజనుల ఉద్ధరణ చేస్తాము అనే మాటలకు అర్థం లేదు. ఈ 19,200 మంది పిల్లలు చదువుకుంటే వచ్చే నష్టమేమిటి? కనుక మంత్రిగారు మరొకసారి పునరాలోచించి, ఈ సంఖ్యను ఇట్లాగే ఉంచాలని కోరుతున్నాను.

4-50 p.m.

హాస్టల్ విద్యార్థుల మీద దౌర్జన్యము జరుగుతోంది. హాస్టల్ బాలికల మీద దౌర్జన్యము జరిగినట్లు చెబితే ఇంతవరకు చర్య తీసుకొనలేదు. సివిల్ సర్వీస్ ఎగ్జామినేషన్స్ కి కోచింగ్ యిస్తున్నామన్నారు. 1980-81లో 42 మంది

అభ్యర్థులకు కోచింగ్ యిస్తే ఫైనల్‌గా 8 మంది సెలక్ట్ అయినారు. 1981-82 లో ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్. పరీక్షలకు 45 మందికి కోచింగ్ యిస్తే 7 మంది సెలక్టు అయినారు. 1980-81లో తెలుగుదేశం ప్రభుత్వం 21 మందికి ట్రెయినింగ్ యివ్వడానికి నిర్ణయించుకొన్నది. హరిజన విద్యార్థులు ఏ 8 వ తరగతో చదివి భూస్వాముల దగ్గర జీతాలకు వుండడమేనా ? వారు బాగా చదువుకొని పైకి రావడానికి అవకాశం లేదా ? తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చేప్పటికి విజయనగరం. రంగారెడ్డి జిల్లా కలెక్టరు ఎస్. సి. వారు వుండేవారు. ఇప్పుడు విజయనగరం కలెక్టరు ఒక్కరే ఎస్.సి. వారు అంతకు ముందు కాంగ్రెస్ పాలనలో 5 మంది ఎస్. సి. వారు జిల్లా కలెక్టరుగా వుండేవారు. ఒకరిద్దరు వుండవచ్చు. గ్రూపు 2 సర్వీసెస్‌కి అపియర్ కావాలంటే 6 మాసాలు చదువుకోవాలి. వారికి స్కాలర్‌షిప్స్ యిచ్చి కోచింగ్ ఏర్పాటు చేయకపోతే చదువుకొన్నవారిని పైకి తీసుకురావడం సాధ్యము కాదు. కొన్ని జిల్లాలలో ఎస్. సి. వారు కలెక్టర్స్‌గా వుండవచ్చు. విశాఖ జిల్లా కలక్టరు అనుమానించదగిన కేసు అంటున్నారు. తప్పుడు సర్టిఫికేట్ యిచ్చి వుండవచ్చు అంటున్నారు. మంత్రి గారు ఎంక్వయిరీ చేయాలి, ఉద్యోగాలలో 14 శాతం రిజర్వేషన్ అమలుచేయాలని వుంది. వీరికి ప్రొమోషన్ రావాలంటే ఎంత కాలము పడుతుందో తెలియదు. జి.ఎ.డి. లో సెల్ వుంది. సంవత్సరానికొకసారి ఉద్యోగుల ప్రొమోషన్ విషయం ఆలోచిస్తున్నారు. ఎన్ని కేసులు వున్నాయి ? ఖమ్మం జిల్లాలో వెంకట్రావు అనే డెప్యూటీతహసీల్దారు, తహసీల్దారు కావడానికి 5 సంవత్సరాలు పట్టింది. 55 సంవత్సరాలకు రిటైర్ మెంట్ అనేటప్పటికి తిరిగి వచ్చేశారు. ఆయనకు 11 మంది పిల్లలు. రెవెన్యూ మంత్రిగారికి చెబితే ఏమీ చేయలేను అన్నారు. గవర్నమెంటుకు పంపిస్తాను అన్నారు. అవకాశం వున్నా వారికి ప్రొమోషన్ యివ్వలేదు. అందువల్ల రిట్రాస్పెక్టివ్‌గా ప్రొమోషన్ యిచ్చినట్లు ఆర్డర్ చేసి వారికి రావలసిన జీతమైన ఇప్పించండి. ఆయన యొక్క దరఖాస్తును పంపిస్తున్నాను. 1978 లో శంకరన్ గారు యిచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్‌ని అమలు చేయడం లేదు. ఎస్. సి. వారికి రక్షణ లేకుండా పోయింది. ఒక కమిటీని వేసి ఎంక్వయిరీ చేస్తే తప్ప వీరికి రక్షణ వుండే అవకాశం కన్పించడం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సి.టి.ఓ, ఆర్.డి.ఓ. సబ్ రిజిస్ట్రార్ 21 మందిని సస్పెండ్ చేసే విచారణ అయి రిపోర్టు గవర్నమెంటుకు వస్తే మరల విచారణ చేయాలని వారిని గురించి అడిగే వారు లేరు. వారు నేరము చేయలేరని ఋజువయినా కూడ ఏమి చేయలేని పరిస్థితి వుంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం. తూర్పు, పశ్చిమ గోదావరి, ఖమ్మం, ఆదిలాబాదు జిల్లాలలో ప్లెయిబల్స్ కోసము ఆక్టు 1 ఆఫ్ 70, ఆక్టు 1 ఆఫ్ 69, ఆక్టు 1 ఆఫ్ 52, ఆక్టు 1 ఆఫ్ 72 ప్రకారం గిరిజన ప్రాంతాలలో గిరిజనులు కానివారు ఒక్క ఎకరం భూమిని కూడ కల్గివుండ కూడదు. ఒక్క యిల్లు కూడ కల్గివుండకూడదు. అద్దెకు కూడ తీసుకొని వుండడానికి వీలులేదు. దీనిని అడ్డము పెట్టుకొని ఖమ్మం జిల్లాలో 30 సంవత్సరాల నుంచి సాగుచేస్తున్న హరిజనులకు ఒక ఎకరం భూమికి కూడ పట్టా రావడానికి

అవకాశం లేదు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సవరించడానికి అవకాశం వుంది. భద్రాచలం ఆర్.డి.ఒగా వున్న కె. ఆర్. ఆనంద్‌గారు 30 సంవత్సరాల నుంచి సాగుచేస్తున్న హరిజనుల నుంచి భూములను తీసుకొన్నారు. శ్రీకాకుళం, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలోని పాలకొండ, పాడేరు, చింతపల్లి, రంపచోడవరం, పోలవరం ప్రాంతాలు, ఖమ్మం జిల్లాలోని ఏజన్సీ ఏరియాలు, ఆదిలాబాదులోని ఏజన్సీ ప్రాంతాలు, వరంగలు జిల్లాలోని ములుగు తాలూకాలో వారికి అవకాశం వుండి కూడ రెండవ శ్రేణి పౌరులుగా వుండేవారు. ఆక్టు 1 ఆఫ్ 1970 ని సవరించాలి. క్రైస్తవుల్ని భూమిని ఎవరికి యివ్వవలసిన అవసరం లేదు. శంకరన్ గారు సెటిల్‌మెంటు ఆఫీసర్ ద్వారా పట్టాలు యిప్పించారు. భూములు లేని వారికి పట్టాలు యివ్వాలి. గుడిసెల నుండి వెళ్లగొట్టారు స్టే యివ్వాలని వాస్తున్నారు. వారికి స్టేయిచ్చే అవకాశం లేదని అంటున్నారు స్టే యివ్వడానికి అవకాశం లేదని సెక్రటరీలు చెబుతున్నారు. ప్రాణము పోతోంది అంటే రక్షణ కల్పించక పోతే ఎట్లా ? మొత్తం 81లక్షల ఏడువేల అరువందల మంది గిరిజనుల జనాభాలో కేవలం ఏభయివేల మందికి చదువు నేర్పుతున్నారంటే తెలుగు దేశం ప్రభుత్వం 5-00 P.M.
వారిని పైకి తీసుకు రావడానికి ఎంత కృషి చేయాలో అర్థమవుతుంది. గిరిజన ప్రాంతాలలో ప్రతివేయి మందికి 180 శిశు మరణాలు జరుగుతున్నాయి. అక్కడ అనారోగ్యం ఎక్కువగా వుండడం వల్ల శిశు మరణాలు ఎక్కువగా జరుగుతున్నది. గిరిజనులు ఉత్పత్తి చేసే వస్తువులను కొనటానికి గిరిజన కార్పొరేషన్ ఏర్పాటు చేయబడింది. ఇంతకు ముందు వున్న చైర్‌మన్ కోట్ల డబ్బు తిన్నారు. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు అంతా లంచాలతో నిండిపోయింది. ఒక హరిజనుడు సర్టిఫికెట్ కావాలంటే పట్వారీ నుండి ఆర్.ఐ. తహసిల్దారు వరకూ ప్రతిచోట డబ్బు ఖర్చు పెట్టవలసి వస్తున్నది గిరిజన ప్రాంతాలలో మొబయిల్ మెడికల్ యూనిట్స్ పెట్టారు. నెలకు 45000 రూపాయలు ఖర్చు చేస్తున్నా అక్కడ మందులు, ఇంజక్షన్స్, ఇతర పోషక పదార్థాలు దొరకడం లేదు. హరిజనుల ఉద్యోగులకు ప్రమోషన్స్ రావడం లేదు. ఇప్పుడున్నట్లు కాకుండా ఇందుకు ప్రత్యేకంగా ఒక కమిటి వేసి ప్రతి ఉద్యోగికి రక్షణ కలుగ చేయాలి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 21 మంది మీద విచారణ జరిపింది. వారికి న్యాయం కలుగచేయాలని, హరిజన గిరిజన సంక్షేమానికి కనీసం ఇప్పుడు కేటాయించిన దానికి రెట్టింపు కేటాయించి వారిని ముందుకు తీసుకురావటానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—అధ్యక్షా, స్త్రీ సంక్షేమానికి గత సంవత్సరం 711 లక్షలు కేటాయించగా ఈ సంవత్సరం అంతకు 1983-84సంవత్సరానికి 1361-91 లక్షలు కేటాయించడం జరిగింది. మహిళా సంక్షేమానికి కేంద్రం ఆమోదించిన ఎనిమిది ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టులు కూడా మంజూరు అయ్యాయి. ఇది వరకు మన రాష్ట్రంలో మూడు వర్కింగ్ వుమెన్ హాస్టల్స్ వుండేవి. ఇంతవరకూ ఈ సంవత్సరం కొత్తగా 8 ఏర్పాటు చేశారు. ఎక్కడ అవసరమో

సర్వే చేసి మాకు పంపవలసిందిగా కలెక్టర్లను కోరగా 8 మంది కలెక్టర్లు ప్రభుత్వానికి రిపోర్టులు పంపారు. ఆ ఎనిమిది చోట్లా వర్కింగ్ వుమెన్ హాస్టల్ మంజూరు చేయడం జరిగింది. మిగిలిన జిల్లా కలెక్టర్ల నుండి రిపోర్టులు రాగానే ఎక్కడెక్కడ ఉవసరమో అక్కడ ఏర్పాటు చేస్తాము. అయిదు సంవత్సరాల లోపు పిల్లలు వుండే కేంద్రాలు ఒక్కొక్క కేంద్రంలో 30 మంది పిల్లలు వుండే క్రిందిలు మన రాష్ట్రంలో 188 వున్నాయి. ఈ సంవత్సరం అదనంగా 60 కేంద్రాలు పెట్టాలనే ఆలోచన వుందని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో 56 బాల సదనాలు వున్నాయి. వీటికి ఈ సంవత్సరం ప్లాను క్రింద 28.625 లక్షలు వాన్ ప్లాను క్రింద 44.55 లక్షలు మంజూరు చేయటం జరిగింది. మరో 19 బాల సదనాలు ప్రారంభించాలనే ఆలోచన ఉంది. మెడ్యూల్డు కాస్టుల ఇండ్ల స్థలాల కోసం గత సంవత్సరం 11 కోట్లు మంజూరు చేస్తే ఈ సంవత్సరం 22 కోట్లు మంజూరు చేయడం జరిగింది. దీనివల్ల 2 లక్షల 50 వేలమంది ఇండ్లస్థలాలు పొందడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఎస్.సి. హాస్టల్స్ ఈ సంవత్సరం 192 ప్రారంభించాలనే ఉద్దేశ్యం ఉంది. ఠంకార్ గారు, స్వరాజ్యంగారు వాటిలో సీట్లు పెంచాలని కోరారు. పది పర్సంటు పెంచే ఆలోచన వుందని ఆదివరలో చెప్పాను. ఇప్పుడు పెంచడం జరిగిందని మనవిచేస్తున్నాను. హాస్టల్ బిల్డింగ్స్‌కు ఈ సంవత్సరం ప్లాను క్రింద 8.5 కోట్లు సెంట్రల్ స్పాన్సర్డు స్కీమ్ క్రింద 2 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఎక్కడెక్కడ సగం సగం కట్టి మధ్యలో ఆగిపోయాయో ముందుగా అటువంటివాటిని పూర్తి చేయించాలని సభ్యులు కొందరు సూచించారు. ముందుగా అటువంటివాటిని పూర్తిచేసి ఆ పిదపనే కొత్త భవనాల నిర్మాణం చేపట్టబడుతుందని మనవిచేస్తున్నాను. స్కౌటింగ్‌కు 2.75 లక్షలు, విజ్ఞాన యాత్రలకు 88 లక్షలు మంజూరు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. పరిశోధనకు 6 లక్షలు, హరిజన వాడలలో గ్రంథాలయాలకు 7 లక్షల 50 వేలు మంజూరు చేయడం జరిగింది ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకూ చదివే పిల్లలకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఇవ్వడం జరుగుతున్నదని, పాలిటెక్నిక్ చదివే వారికి పరికరాలు, ఇంజనీరింగ్ చదివే వారికి కాలిక్యులేటర్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను ఓల్డేజ్ పెన్షన్‌కు గత సంవత్సరం 5.9 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం 7.90 కోట్లు మంజూరు చేయడం జరిగింది. మొబయిల్ కోర్టులకు ఈ సంవత్సరం 50 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ప్రస్తుతం 7 మొబయిల్ కోర్టులు వుండగా అదనంగా మరో 5 ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యం వుందని సభ వారికి మనవిచేస్తున్నాను. వెట్టిచాకిరి నుండి విముక్తి పొందిన వారికి పునరావాసము కోసము 63.70లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. ఇందులో రాష్ట్ర ప్రణాళిక బడ్జెట్ క్రింద 31.85 లక్షలు సెంట్రల్ గవర్నమెంటు స్పాన్సర్డు స్కీము క్రింద 31.85 లక్షలు మంజూరు చేయడం జరిగింది. బలహీన వర్గాల ఇళ్ళ నిర్మాణం కోసం ఈసంవత్సరం 2 లక్షల 20 వేల ఇళ్ళను కట్టాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం

ఉంది. అందుకని 40 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో మంజూరు చేయడం జరిగింది. ఈ ఇళ్ళ నిర్మాణం కూడా దశల వారిగా జరుగుతుంది. మొట్ట మొదట ఫస్టు ఫేజు క్రింద సెమి పెర్మనెంటు హౌసెస్ కి 22 వేలు రూరల్ పెర్మనెంటు హౌసెస్‌కి 83 వేలు అర్బన్ స్కీము క్రింద 80 వేలు అవుతుంది, మొత్తం అంతా కలిపి ఒక లక్ష 40 వేల ఇళ్ళు కట్టాలని అనుకుంటున్నాము. అందులో సెమి పెర్మనెంటు ఇళ్ళు 22 వేల ఇళ్ళు ఏవైతే ఉన్నాయో అవి 3,000 రూపాయల ఇళ్ళు, ఆ మూడు వేల రూపాయలు కూడా గవర్నమెంటు సబ్సిడి. ఎవరైతే బినిఫిషరీస్ ఉన్నారో వారు ఒక్క పైసా కూడా కట్టవలసిన అవసరం లేదు. పెర్మనెంటు హౌసెస్ క్రింద 6 వేల నుండి 7 వేల వరకు కూడా ప్రభుత్వం కడుతుంది. 6 వేల నుండి ఏడు వేల రూపాయలు ఖరీదు చేసే ఇళ్ళు కన్‌స్ట్రక్టు చేయడం జరుగుతుంది. దానిలో ఏమో మూడు వేల రూపాయలు అప్పుగా ఇవ్వడం జరుగుతుంది. అర్బన్ స్కీము క్రింది 9 వేల రూపాయల ఇళ్ళు కడతాము అన్నాము. దీనిలో 7,700 రూపాయలు అప్పుగా ఇవ్వడం జరుగుతుందని కూడా తెలియజేస్తున్నాను. అందులో 40 కోట్ల రూపాయల బడ్జెట్ ఉండగా వివిధ సంస్థల నుంచి కూడా హడ్కో వారు రూ. 20 కోట్లు, ఎల్.ఐ.సి. లేక జి.ఐ.సి. వారు రూ. 10 కోట్లు బ్యాంకువారు 10 కోట్లు రుణము ఇవ్వడానికి ముందుకు రావడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. తరువాత ఒక్కొక్క క్వార్టరుకి సిమెంటు 60 వేల టన్నులు ఇవ్వడం జరిగింది. ఫస్టు క్వార్టరు 60 వేల టన్నులు ఇప్పటికే తీసుకోవడం జరిగిందని కూడా చెబుతూ ఉన్నాను. తరువాత వికలాంగుల సంక్షేమం. వికలాంగుల సంక్షేమం కోసం 1982-83వ సంవత్సరంలో 92.10 లక్షలు కేటాయించగా ఈ సంవత్సరం, 83-84వ సంవత్సరంలో 204.01 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. వికలాంగుల విద్యార్థి వేతనాలు 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు నెలకు 25 రూపాయలు 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు 35 రూపాయలు నెలకు ఇవ్వడం జరుగుతుంది. దీని కొరకు 7 లక్షల రూపాయలు ఈ సంవత్సరం కేటాయించడం జరిగింది. తరువాత నిరుద్యోగులకు ఒక నెలకి ఒక్కొక్కరికి 80 రూపాయలు. అదృష్టవశాత్, 1982-83వ సంవత్సరం మూడు లక్షల రూపాయలు మంజూరు చేయగా ఈ సంవత్సరం 45 లక్షల రూపాయలు మంజూరు చేసింది. అంటే 15 రెట్లు అధికంగా మంజూరు చేశాము. హైనాన్స్ కార్పొరేషన్ ఉంది, 1982-83వ సంవత్సరం 15 లక్షల రూపాయలు కేటాయించగా ఈ సంవత్సరం 83-84వ సంవత్సరం రెట్టింపు 30 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అంతే కాకుండా ఆర్టి ఫిషియల్ లింబ్సును తయారు చేయడం జరుగుతూ ఉంది. ఇక్కడ నిజాం ఆర్థోపెడిక్ హాస్పటల్‌లో ఒక కేంద్రాన్ని ఇంటర్ డ్యూస్ చేయడం జరిగింది. అంతే కాకుండా తిరుపతిలో 1983 వ సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీన ముఖ్యమంత్రిగారు ఓపెన్ చేయడం జరిగింది. అంతే కాకుండా విశాఖపట్టణంలో కూడా ఇటువంటి కేంద్రాన్ని స్థాపించాలనే ఉద్దేశంతో ఉంది. బిల్డింగు ఆది కూడా తయారు అవుతోంది. సాధ్యమైనంత త్వరలో దానిని ప్రారంభించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అక్కడ

ఆర్టిఫిషియల్ లింబ్స్ తయారు చేయడం జరుగుతుంది. తరువాత ఎవరైతే కాళ్ళు లేనటువంటి వారు ఉన్నారో అటువంటి వారికి 300 మందికి కూడా ఇవ్వడం జరిగింది. పోలియో వచ్చినటువంటి వారికి 500 మందికి ఈ ఆర్టిఫిషియల్ లింబ్స్ ఇవ్వడం జరిగింది. ఇక్కడ ఈ కేంద్రంలో ఫ్రీ ఆఫ్ కాస్టులో భోజనం ఇవ్వడం జరుగుతుంది. తరువాత పీతో వచ్చినటువంటి ఇంకొకరికి ఫ్రీగా భోజనము, వసతి సౌకర్యాలు కూడా కలుగజేస్తూ ఉన్నాము. అంతే కాకుండా వెనుకబడిన తరగతుల సంక్షేమం ; బడ్జెట్ అధ్యక్షా, 1982-83 వ సంవత్సరం 935.18 లక్షల రూపాయలు మంజూరు చేయగా 1983-84 వ సంవత్సరం 1,480 లక్షల రూపాయలు మంజూరు చేసిందని తెలియజేస్తున్నాను. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి సంబంధించి సెంట్రల్ గవర్నమెంటు అసిస్టెన్సు ఉండదు. స్టేటు గవర్నమెంటు బడ్జెట్‌లోనే ఇవ్వవలసి వుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రిజర్వేషను, వారికి 25 పర్సంటు ఇవ్వవలసి ఉంది. ఎ. బి. సి. డి. అని ఉంది. విద్యకు స్కాలర్‌షిప్‌లు 1 నుంచి 2 వ తరగతులకు సంవత్సరానికి 30 రూపాయలు మూడు నుండి నాల్గవ తరగతి చదివేటువంటి వారికి 45 రూపాయలు 5 నుంచి 7 వ తరగతి చదివే వారికి 50 రూపాయలు 8వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు 70 రూపాయలు ఇంటర్ మీడియట్‌కి 80 రూపాయలు డిగ్రీ వారికి 120 రూపాయలు కూడా ఇవ్వడం జరుగుతుంది. క్రొత్తగ హాస్టల్సు. స్టూడెంట్సు చాలా మంది ఉండడం చేత క్రొత్తగా కొంత వరకు హాస్టల్సు పెంచడం జరుగుతోంది. వాటి కొరకు 782.62 లక్షలు మంజూరు చేయడం జరిగింది. తద్వారా 5 వేల మంది స్టూడెంట్సుని ఎక్కువగా తీసుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇక్కు కూడా ఇవ్వడం జరుగుతూ ఉంది. పోయిన సంవత్సరం 81-82 వ సంవత్సరం 10 లక్షలు మంజూరు చేయగా 1983-84 వ సంవత్సరం 18 లక్షలు రూపాయలు మంజూరు చేయడం జరిగిందని కూడా తెలియజేస్తున్నాను. హాస్టలు స్టూడెంట్స్‌కి ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చేందుకు అంటే ట్యూషన్ ఫీజు. 7వ తరగతి, 10 వ తరగతి చదువుతున్నటువంటివారు చదువు సరిగా చదవడం లేదు, కొంత మంది స్టూడెంట్స్‌కి మంచి మార్కులు రావడం లేదు, ఎక్కువ పెర్సంటేజి రావడం లేదు, పాస్ అయినటువంటి విద్యార్థులు చాల తక్కువ ఉంటున్నారు అని గౌరవనీయులైన సభ్యులు తెలియజేశారు. మరి ఇంతకు ముందు కూడా వారు చెప్పడం జరిగింది. అయితే ఇంతకు ముందు కూడా కోచింగు ఇవ్వడం జరుగుతూ ఉంది అదే విధంగా కంటిన్యూ చేస్తామని తెలియజేస్తున్నాము. 1982-83వ సంవత్సరంలో నాలుగు లక్షలు రూపాయలు మంజూరు చేయగా ఈ సంవత్సరం 8.30 లక్షల రూపాయలు మంజూరు చేశాము. విజ్ఞాన యాత్రల విషయంలో ఈ సంవత్సరం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేశాము. లాయర్సు, అధ్యక్షా, ఎవరైతే లా గ్రాడ్యుయేట్స్ ఉన్నారో వారు 58 మందికి ఫస్టు ఇయరులో వారు ఆర్టికంగా మరి వారు పైకి రానటువంటి

స్థితిలో ఉంటారు కనుక వారి కోసం మొదటి సంవత్సరంలో 53 మంది లా గ్రాడ్యుయేట్స్‌కి మొదటి సంవత్సరం 800 రూపాయలు రెండవ సంవత్సరం 860 రూపాయలు మూడవ సంవత్సరం 400 రూపాయలు ఇవ్వడం జరుగుతోంది. అంతేగాక ఎన్‌రోలుమెంటు ఫీజు క్రింద 585 రూపాయలు, బుక్సు కొరకు, ఫర్నిచరు కొరకు ఒక వెయ్యి రూపాయలు ఇవ్వడం జరుగుతోంది. కులాంతర వివాహం చేసుకున్నవారికి ఇవ్వులకి 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. హాస్టలు బిల్డింగు కోసం 1982–83వ సంవత్సరంలో రు. 30 లక్షలు మంజూరు చేయగా 1983–84వ సంవత్సరం రు. 35 లక్షలు మంజూరు చేయడం జరిగింది. గిరిజన సంక్షేమం కోసం 31 కోట్ల 67 లక్షల 87 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. మొత్తం రాష్ట్రంలో దిగ్గర దగ్గర 32 లక్షల వరకు గిరిజనులు ఉన్నారు. వారిని దృష్టిలో పెట్టుకుని అధికంగా బడ్జెటు మంజూరు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. పాఠశాలలకు వెళ్ళేటటువంటి వారు 3 లక్షల 10 వేల మంది స్టూడెంట్సు ఉన్నారు. వారికోసము బుక్సు నోటుబుక్సు స్లేట్స్ బుక్స్ ఫ్రీగా ఇవ్వడం జరుగుతుంది. అంతే కాకుండా ఇంజనీరింగు, డాక్టర్సు వాళ్ళలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేస్తున్న వారికి సంవత్సరానికి వెయ్యి రూపాయల చొప్పున పుస్తకాలకు ఇవ్వడం జరుగుతూ ఉంది. ఇంజనీర్స్, డాక్టర్సు గ్రాడ్యుయేషను చేస్తూ ఉంటటువంటి స్టూడెంట్సు 2000 మందికి ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతోంది. అంతే కాకుండా పాలిటెక్నిక్ స్టూడెంట్సుకి 600 మందికి బుక్సు కోసం ఒక్కొక్కరికి 300 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. అంతే కాకుండా ఈ గిరిజనులకు బైట్ బోయిన్ స్కీము క్రింద 800 మందిని పబ్లిక్ స్కూలులో 5000 రూపాయలు ఒక్కొక్కరికి ఇవ్వడం జరుగుతూ అదే స్కూలులో పబ్లిక్ స్కూలులో జాయిన్ చేయడం జరిగింది; ఈ సంవత్సరం మంచి కాన్వెంట్సులో పంద మందిని తీసుకుని 2,500 రూపాయలు ఖర్చు పెట్టి ఒక్కొక్కరికి, వంద మందిని ఎడ్మిట్ చేయడం జరిగింది. స్కావుట్ క్రింద 1982–83 వ సంవత్సరం 75 వేల రూపాయలు మంజూరు చేయగా 1983–84 వ సంవత్సరం 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. పాఠశాలల కొరకు ఉపాధ్యాయుల క్వార్టర్సు కొరకు హాస్టలు బిల్డింగ్సు కొరకు 80 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. పబ్లిక్ ఫెసిలిటీస్ ఏవైతే ఉన్నాయో, డ్రింకింగు వాటరు, శానిటరీ ఫెసిలిటీసు ఇంటర్నల్ రోడ్సు వాటి కోసం కూడా 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఏజన్సీ ప్రాంతాలలో పని చేసే వారికి ఎస్.ఆర్.టి. క్రింద 960 ఇళ్లు 2 ఆర్.టి. క్రింద వంద ఇళ్లను మంజూరు చేయడం జరిగింది. 1983–84 వ సంవత్సరంలో 40 హాస్టల్సుని మంజూరు చేయడం జరిగింది. ఈ హాస్టల్సు కొరకు 40 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అంతేకాకుండా ఒక్కొక్క హాస్టలులో 50 మంది స్టూడెంట్సు ఉంటారని తెలియజేస్తున్నాను. నిరుద్యోగ గ్రాడ్యుయేటుకి ఆరు నెలల వరకు వంద రూపాయలు పోస్టు గ్రాడ్యుయేటుకి

5-20 p. m. 150 రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతూ ఉందని తమ ద్వారా గౌరవనీయులైనటువంటి సభ్యులకు తెలియజేస్తున్నాను. కొంత మంది గౌరవసభ్యులు కొన్ని సలహాలు ఇవ్వడం జరిగింది. శ్రీ నమ్మయ్యగారు మరికొంతమంది సభ్యులు ఈ బడ్జెటు అంతా ఒంకెల గారడి అన్నారు. అంకెల గారడి కాదు. కార్యక్రమాలు ఏ విధంగా చేబట్టాలని అనుకుంటున్నామో ఆ విధంగా చెప్పడం జరిగింది. లాండు ఎక్విజిషనులో స్టేలు రావడంవల్ల చాలా కేసులు పెండింగులో ఉన్నాయని కూడా వారు అన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం రాకముందు స్టేలు లేవని చెప్పడం భావ్యం కాదు. అందులో చాలా భాగం అంతకుముందు స్టేలు తెచ్చుకొనడం జరిగింది. ఈ 8 మాసాలలో స్టేలు వచ్చినవి చాలా తక్కువేనని మనవిచేస్తున్నాను. ఈ స్టేల విషయంలో నేను ఒక మాట చెబుతాను. ఇప్పుడు స్టేలు గవర్నమెంటు ద్వారా తీసుకొనడం జరుగుతున్నది. ఇంతకుముందు మినిస్టరుగారు స్టేలు ఇవ్వడం జరుగుతూ ఉంది. ఇప్పుడు అది స్టాప్ చేయడం జరిగింది. శ్రీ అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ విధంగా స్టేలు ఇవ్వడం జరిగింది. చీఫ్ మినిస్టరు గారికి ఒక్కరికే ఆ అధికారం ఉందని వారు చెప్పడం జరిగింది. ఈ మధ్య జస్టిస్ పి.ఎ. చౌదరిగారు ఒక జడ్జిమెంటు ఇచ్చారు. గవర్నమెంటుకు స్టేలు ఇచ్చే అధికారం లేదు, కోర్టునుంచి మాత్రమే తీసుకోవాలని వారు చెప్పడం జరిగింది. నేను దానిని గురించి ముఖ్యమంత్రి గారికి వ్రాసాను. మాజీ ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య గారు ఈ విధంగా ఇవ్వడం జరిగింది, వారు చీఫ్ మినిస్టరుకు అధారిటి ఉందని అన్నారు, ఇప్పుడు వచ్చిన జడ్జిమెంటు ప్రకారం గవర్నమెంటుకు స్టే ఇచ్చే అధికారం లేదని చెప్పడం జరిగింది. కనుక ఈ విషయంలో ఏమి చేయాలని ముఖ్యమంత్రిగారికి వ్రాసారు, వారినుంచి జవాబు కోసం ఎదురు చూస్తున్నాను. ఈ స్టేలు ఏవైతే కోర్టులో ఉన్నాయో వాటి గురించి రెవ్యూ పెట్టాలనే ఉద్దేశంతో ఉన్నాను. సాధ్యమైనంత తొందరలో పెట్టి డిస్కస్ చేస్తామని మనవిచేస్తున్నాను. మొదటి సంవత్సరం అడ్వకేట్సుకు 300 రూ. లు రెండవ సంవత్సరం 350 రూ.లు, మూడవ సంవత్సరం 400 రూ.లు ఏదైతే ఇస్తున్నామో దానిని ఇంకా పెంచాలని చెప్పడం జరిగింది. ఇది పోయిన సంవత్సరం ఇంప్లిమెంటు చేయడం జరిగింది. దానిని పరిశీలించి తప్పకుండా చర్య తీసుకొనడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. వారు బోగస్ సర్టిఫికేట్సు గురించి కూడా చెప్పారు. వారు బోగస్ సర్టిఫికేట్సుతో ఉన్నారని ఇవ్వచ్చేమను ఇస్తే వాటిమీద తప్పకుండా చర్య తీసుకొనడం జరుగుతుంది. ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు మెస్ చార్జెస్ 85 రు.ల నుంచి 120 రు.లకు, 185 రు.ల నుంచి 180 రు.లకు పెంచాలని వారు చెప్పడం జరిగింది. ఆ విషయం పరిశీలిస్తామని మనవిచేస్తున్నాను. లైబ్రరీలను స్థాపిస్తున్నారు కదా వాటిని గ్రామీణ ప్రాంతాలలో పెట్టాలని వారు కోరడం జరిగింది. ఎక్కడైతే మేజర్ పంచాయతీలు ఉన్నాయో అక్కడ పెట్టాలని అనుకొంటున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఓల్డు ఏజ్ పెన్షన్సులో అవకతవకలు జరుగుతున్నాయని చెప్పారు. అటువంటి అవకతవకలు జరిగితే వాటిమీద తప్పకుండా చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను, హరిజన

కలెక్టర్సును జిల్లాలో ఉంచడం లేదు, వేరే వారిని వేస్తున్నారని, ఇది న్యాయం కాదని శ్రీ సమ్మయ్యగారు చెప్పారు. శ్రీ సమ్మయ్యగారికి ఉద్దేశం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. వారంతా సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్సు అయినారు. కనుక కీలకమైన పదవులలో—సెక్రటరీస్‌గా, డైరక్టర్సుగా, మేనేజింగ్ డైరక్టర్సుగా ఉండకూడదా? ఒకప్పుడు కలెక్టరుగా పనిచేసిన వారందరూ సీనియర్ ఐ.ఎస్. ఆఫీసర్స్ అయిపోయారు కనుక సెక్రెటరీస్‌గా, డైరెక్టర్సుగా, మేనేజింగ్ డైరెక్టర్స్‌గా వారిని ఇంకా కలెక్టర్సుగా వేయాలని చెప్పడం న్యాయం కాదు. జి.సి.సి.లో అవకతవకలు జరుగుతున్నాయని వారు చెప్పడం జరిగింది. మా నోటీసుకు రావడం జరిగింది. వాటిపైన ఎంక్వయిరీ జరుగుతున్నది. కొంతమంది అధికారులను సస్పెండు చేయడం జరిగింది ఇంకా కట్టుదిట్టమైన బందోబస్తు చేస్తాము. తప్పు చేసిన వారి మీద చర్య తీసుకుంటాము. పెనుకబడిన తరగతులవారు ఎవర్నైతే వృత్తులు చేసుకొంటున్నారో వారికి లోన్సు ఇవ్వాలని చెప్పారు. ఇప్పుడు ఇస్తూనే ఉన్నాము. మురళీధరరావుగారి రిపోర్టు గురించి అడిగారు. మురళీధరరావుగారు తమ రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించారు. అది పరిశీలనలో ఉందని మనవిచేస్తున్నాను. శ్రీ నాగభూషణరావుగారు మాట్లాడుతూ హాస్టలు వార్డెన్సు భోజనం సరిగా పెట్టడం లేదని అన్నారు. వారి విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాము. దానిని ఒక అడ్వయిజరీ కమిటీ కూడా వేయడం జరిగింది. ఆ కమిటీలో చైర్మన్‌గా ఆర్.డి.ఒ ఉంటారు. లోకల్ ఎమ్ఎల్ఏస్, ఎమ్ఎల్‌సిలు, ఎమ్‌పిలు సభ్యులుగా ఉంటారని మనవి చేస్తున్నాను. అలాగే గౌరవ సభ్యులు ఇళ్ళ స్థలాల గురించి చెప్పడం జరిగింది. ఇళ్ళు ఉన్న వారిని కూడా ఈ 2 లక్షల 20 వేల ఇళ్ళలో ఇవ్వాలని కోరడం జరిగింది. హౌసు సైట్సు లేనటువంటి వారు, ఇళ్ళు లేనటువంటి వారు చాలా మంది ఉండగా, ఇప్పటికే ఒక రకమైన ఇల్లుగల వారిని తీసుకుంటే మిగిలిన వారి విషయంలో ఏమి చేయాలని ఆలోచించవలసి ఉంటుంది. ఇళ్ళు లేనివారికి చేకవ్ చేసి హౌసుసైట్సు ఉన్నవారి విషయంలో తప్పకుండా చర్య తీసుకొనడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. స్కాలర్‌షిప్స్ విషయంలో అలస్యం చేస్తున్నారని చెప్పారు. అటువంటి అలస్యం ఈ సంవత్సరం చేయమని మనవి చేస్తున్నాను. 2, 3 హాస్టల్సుకు సంబంధించి ఒక వార్డెన్ ఉంటున్నారని శ్రీమతి సుమనగారు చెప్పారు. ఒక్కొక్క హాస్టలుకు ఒక వార్డెన్‌ను నియమిస్తామని మనవిచేస్తున్నాను. ఆశ్రమ స్కూల్సులో పరిత్యేకమైనటువంటి వార్డెన్ లేరని వారు చెప్పారు, పరిత్యేకంగా వార్డెను ఉండరు. స్కూలు టీచరే వార్డెనుగా ఉంటారని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ కిషన్‌సింగుగారు మాట్లాడుతూ గిరిజనులకు 3 వేల రు.ల ఖరీదు చేసే ఇల్లు కడతామని అన్నారు, 6 వేల రు.లు ఖరీదు చేసే ఇల్లు ఎందుకు చేకవ్ చేయడం లేదని అన్నారు. గిరిజనులు ఆర్థికంగా వెనుకబడినవారు. వారికి 3 వేల రూ.ల ఖరీదు చేసే ఇల్లు తీసుకొనడం జరుగుతుంది. అంతేగాకుండా వారంతట వారే ఇల్లు కట్టుకొనడం జరుగుతూ ఉంటుంది. శ్రమదానం చేస్తూ ఉంటారు. వారికి కలప చౌకగా దొరుకుతుంది. కనుక 3 వేల రూ. లు అయిన ఐదు వేల రూపాయలు ఖరీదు

చేసే ఇల్లు తయారు అవుకుంది. ఈ 6 వేల రూ. లని గవర్నమెంటే లేకప్ చేస్తుంది కాని బెనిఫిషిరీస్ ఒక్క పైసా కూడా ఇవ్వనవసరం లేదు. 6 వేల రూ. లు ఖరీదు చేసే ఇల్లు కావాలని అంటే తప్పకుండా వారిని కూడా 6 వేల రూ.ల స్కీములో కవర్ చేస్తామని మనవి చేస్తున్నాను. మార్జిన్ మనీ కోసం గిరిజనులు హైదరాబాద్ వరకు రావలసి ఉండని చెప్పారు. వారు హైదరాబాద్ రావలసిన అవసరం లేదు. కలెక్టర్సుకు మేము ఆదేశాలు ఇచ్చాము—గిరిజనులకు అక్కడే ఇవ్వాలని చెప్పడం జరిగింది. గౌరవసభ్యులు శ్రీ కునుమేళ్ళ రామేశ్వర రావు గారు మాట్లాడుతూ హాస్టల్స్ దూరంగా ఉంటున్నాయని చెప్పారు. ఆడపిల్లల హాస్టలు బిల్డింగ్సు కట్టేప్పుడు, అద్దెకు తీసుకునేప్పుడు ఊరికి మధ్యలో ఉండాలనే నిబంధన పెట్టడం జరిగింది. బాయిస్ హాస్టలు దూరంలో ఉన్నా పరవాలేదని అనుకున్నాము. వారికి కూడా ఊరికి మధ్యలో కట్టించాలనే అభిప్రాయం ఉంది. అది పరిశీలించి స్థలం దొరికితే ఊరికి మధ్యలో కట్టడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా ఈ 14 పర్సంటు ఎస్. సి. రిజర్వేషను కూడా సరిగా ఇంప్లిమెంటు చేయడం లేదని వారన్నారు. అటువంటి కేసులు ఏమైనా ఉన్నట్లయితే నా నోటీసుకి తీసుకొస్తే తప్పకుండా చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను. గౌరవనీయ సభ్యురాలు శ్రీమతి ఉమా వెంకటరామ రెడ్డిగారు చెబుతూ క్రొత్త స్కీములు మీరు ఏమీ లేకప్ చేయలేదు అన్నారు. వారు ఏమైనా ప్రపోజలు చేసినట్లయితే తప్పకుండా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. ఉపాధి కల్పన చదువుకున్న వారికి కూడా కావలసిన అవసరం ఎంతైనా ఉందని కూడా వారు చెప్పడం జరిగింది. అది కూడా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. ఆశ్రమ స్కూల్సు తీసివేయడంలేదని వారికి తెలియజేస్తున్నాను ఆశ్రమ స్కూల్సు ఉంటూ 40 లక్షల రూపాయలను 40 హాస్టల్సుకి ఇవ్వడం జరిగింది. వీటికి బదులుగా రెసిడెన్షియల్ స్కూల్సు పెడితే బాగుంటుందేమో అని పరిశీలనలో ఉంది. ఏది ఏమైనప్పటికి ఆశ్రమ స్కూల్సుని మాత్రం తీసివేసే ప్రపోజల్ లేదని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు కోట భాస్కరరావు గారు రెసిడెన్షియల్ స్కూల్సు గురించి చెప్పారు. ఇంకా ఇతర సభ్యులు కూడా రెసిడెన్షియల్ స్కూల్సు విషయంలో ప్రశ్నలు వేయడం జరిగింది. రెసిడెన్షియల్ స్కూల్సు మొట్టమొదటగా లేకప్ చేయాలని అనుకున్నాము. అందులో 50 శాతము హరిజనులకు 9 శాతము హరిజన క్రిస్టియన్సు, 30 శాతము బి.సి. 5 పెర్సంటు ఫార్వర్డ్ క్లాసు 5 శాతము స్పేర్‌లో అక్కడ ఆరిజర్వేషను ప్రకారం ఇవ్వాలి అనే ఉద్దేశంతో అనుకున్నాము అయితే ఎస్.టి. హాస్టల్సుకి బదులుగా ఈ రెసిడెన్షియల్ స్కూల్సు తీసుకోవాలనే ఉద్దేశం అప్పుడు ఉండేది. దాని పరికారంగానే మరి లా డిపార్టుమెంటుకి పంపిస్తే 95 పర్సంటు రిజర్వేషను అట్లా ఆ విధంగా వీకర్ సెక్షన్సుకి ఇచ్చి 5 శాతము ఇతర కాస్టులకు ఇవ్వడం వీలు పడదు ఆ విధంగా చేయడానికి వీలు లేదు అని కూడా వారు చెప్పడం జరిగింది. అందుకనే డ్రాప్ చేసుకుంటూ హాస్టల్సు మామూలుగా పెట్టాలి అనే ఉద్దేశంతో అంతే కాకుండా రెసిడెన్షియల్ స్కూల్సు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు లేకప్ చేస్తూ ఉంది. ఈ డబ్బులో రెసిడెన్షియల్

5-30 p. m.

స్కూల్స్‌కి సంబంధించినంతవరకు కూడా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు జనరల్ ఫండులోనుంచే కన్‌స్ట్రక్షన్ చేస్తూ ఉంది ఈ ఎస్.టి ఫండులోనుంచి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు అని కూడా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు కృష్ణబాబు గారు లాండు ఎక్వయిరు చేసిన తరువాత కాంపెన్ సేషను చెల్లించ లేదు అన్నారు. ఎక్కడ కాంపెన్‌సేషను ఇవ్వలేదో అది నా నోటీసుకి తీసుకు వస్తే తప్పకుండా కాంపెన్ సేషన్ ఇప్పిస్తామని తెలియజేస్తున్నాను. శ్రీమతి మల్లు స్వరాజ్యంగారు ఎకనామికల్లి బ్యాక్ వర్డు స్టూడెంట్సుకి హాస్టలులో సీట్సు ఇవ్వాలని అన్నారు. ఇప్పుడు ఇస్తూ ఉన్నాము. ఎస్.బి. హాస్టలులో గాని ఎస్. సి. హాస్టలులో గాని వెనుకబడిన తరగతులవారి హాస్టలులో గాని 5 పర్సంటు అర్హులుగా వెనుకబడినటువంటి వారికి రిజర్వేషను ఉంది అని తెలియజేస్తున్నాను. గరల్స్ హాస్టలు కావాలని వారు కోరడం జరిగింది. తప్పకుండా పరిశీలిస్తాము. ఇప్పటివరకు మేము గరల్స్ హాస్టల్సు ఇస్తూనే ఉన్నాము. ఈ సంవత్సరం కూడా ఇస్తాము. శానిటరీ ఫెసిలిటీస్ కావాలని లాండు ఎక్వయిరు చేయాలని వారు చెప్పారు. తప్పకుండా పరిశీలిస్తాము. అత్యవసరణ కోసం ఒక కేంద్రాన్ని పెట్టారని వారు కోరారు. తప్పకుండా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాము. గౌరవ సభ్యులు శ్రీ బోగారాపు గారు చెబుతూ జూనియర్ కాలేజీలలో స్టాఫ్ సరిగా లేదని అన్నారు. ఈ విషయంలో నేను ఎడ్యుకేషన్ మినిస్టరుగారితో మాట్లాడతానని మనవి చేస్తున్నాను. మనుష్యులను చూస్తే లోన్సు ఇస్తూ ఉన్నారు గాని నిజమైన వీరలకు లోన్సు ఇవ్వడం లేదని కూడా వారు చెప్పడం జరిగింది. కాని అటువంటిది ఏమీ లేదు. అటువంటివి కేసులు ఏమైనా ఉన్నట్లయితే నా నోటీసుకి తీసుకు వచ్చినట్లయితే తక్షణమే తగు చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గౌవర సభ్యులు జలగం ప్రసాదరావుగారు హాస్టలులోని స్టూడెంట్సు చాల తక్కువ మంది పాస్ అవుతున్నారు అని అక్కడ సరిగా ఇంటరెస్టు తీసుకోవడం లేని ఉన్నారు. ఈ సంవత్సరం తప్పకుండా ఇంటరెస్టు తీసుకుంటామని వారికి తెలియజేస్తున్నాను. ఇంతకముందే నేను చెప్పాను. 7వ తరగతికి 10వ తరగతికి సంబంధించినంతవరకు ట్యూషన్ పెడతాము అని చెబుతూ ఉన్నాను. ముందునుంచి కూడా మరి ఈ స్టూడెంట్సుకి ఎక్కువ శ్రద్ధ తీసుకోలేదేమో అని నాకు అభిప్రాయం ఉంది. మేము వచ్చింది జనవరిలోనే అప్పటికి స్టూడెంట్సు అందరు చదువుకోవడం జరిగింది. మా పరిభుత్వం వచ్చిన తరువాత ఎగ్జామినేషన్సుకి మాత్రమే వెళ్లారని తమ ద్వారా గౌవర సభ్యులకు తెలియజేస్తున్నాను అధ్యక్షా. ఏది ఏమైనప్పటికి మేము మాత్రము చక్కగా స్పెషల్ ఇంటరెస్టు తీసుకుని ట్యూషన్ బాగా ఇప్పించివారు ఎక్కువ పెర్సంటు పాస్ అయ్యేటట్లు చూస్తామని మనవి చేస్తున్నాను. హాస్పటల్ గురించి కూడా వారు చెప్పారు. తప్పకుండా చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాము. ట్రయిబలు ఏరియాస్‌లో బోర్సు అవి కూడా సరిగా పని చేయడం లేదని కూడా వారు చెప్పారు. తప్పకుండా పరిశీలిస్తామని ఇవి అన్నీ వాటికి సంబంధించిన శాఖ

మంత్రులతో మాట్లాడుతామని తెలియజేస్తున్నాను (శ్రీ మారప్పగారు హాస్టల్ వార్డెన్స్‌తో డిప్యూటీ డైరెక్టర్స్ కుమ్మక్కు అయి డబ్బులు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. అటువంటి కేసు ఏమైనా నా నోటీసుకి తీసుకువచ్చినట్లయితే నేను తప్పకుండా చర్య తీసుకుంటాను. అంతేకాకుండా వారు ఒక విషయం తెలియజేస్తూ డిప్యూటీ డైరెక్టర్స్‌కి అధికారాలు ఇవ్వడం లేదు, హాస్టల్స్ వార్డెన్స్‌కి కూడా వారు ట్రాన్స్‌ఫరు చేస్తే బాగుంటుందేమో అని అభిప్రాయం తెలియబుచ్చారు. అధ్యక్షా, వారే చెప్పారు. హాస్టల్స్ వార్డెన్స్‌తో కలిసి కుమ్మక్కు అయి డబ్బులు తీసుకుంటూ వున్నారు అని. మరి అటువంటి విషయంలో ఏదో డిప్యూటీ డైరెక్టర్స్ వార్డెన్స్ ట్రాన్స్‌ఫరు చేసినట్లయితే ఆ విషయంలో కుమ్మక్కు అయి లంచాలు తీసుకోరా అనేటటువంటి అనుమానం మాకు ఉండడం బట్టి కలెక్టరుకి అథారిటీ ఇచ్చామని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎస్.టి. రిజర్వేషనులో కూడా ఏ విధంగా బి. సి.లకు ఎ.బి.సి.డి లుగా విభజించి ఎ తరగతి వారికి 7 పర్సంటు, బి. తరగతి వారికి 10 పర్సంటు సి. తరగతి వారికి 1 పర్సంటు డి. తరగతి వారికి 7 పర్సంటు ఇచ్చినట్లుగానే ఈ ఎస్. టి. లకు కూడా అట్లా రిజర్వేషను పెట్టి ఈ 14 పర్సంటులో సబ్ కాస్టులకుగాను రిజర్వేషను పెట్టి ఆ విధంగా ఇవ్వాలని కూడా వారు తెలియజేయడం జరిగింది. అది స్టేటు గవర్నమెంటు చేసింది కాదు, సెంట్రల్ గవర్నమెంటు చేసింది కాదు, లేకపోతే రాజ్యాంగ బద్ధము కూడా కాదని తమ ద్వారా తెలియజేస్తున్నాను. (శ్రీ ఎర్రియ రెడ్డిగారు బోగస్ పర్టిఫికెట్సు పైన చర్య తీసుకోవాలని కోరారు. తప్పకుండా చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను. ఆశ్రమ పాఠశాలల గురించి కూడా తెలియజేస్తూ వారు సరిగా పని చేయడం లేదని అన్నారు. వాటి పైన కూడా చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను. జి. సి. సి. లలో రేట్లు పెంచాలి అన్నారు. వాటి గురించి తప్పకుండా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. (శ్రీ కె. వి రత్నంగారు కాఫీ తోటల విషయంలో వారు చెప్పారు. అందులో ఫారెస్టు డిపార్టుమెంటుకి సంబంధించి కూడా ఉంది. భూములు వారివి. తోటలు పెంచడం మన గిరిజనుల సంక్షేమానికి సంబంధించి ఉంటుంది. అయితే ఇక్కడ తమ ద్వారా గౌరవనీయులైనటువంటి సభ్యులకు ఒకటి తెలియజేస్తున్నాను. ఏవైనా గవర్నమెంటు భూములలో కాఫీ తోటలు పెంచితే అవి గిరిజనులకు ఇవ్వడం జరుగుతుంది గాని ఫారెస్టు డిపార్టుమెంటుకి సంబంధించి వారు ఫారెస్టు ఏరియాలో కాఫీ తోటలు పెంచిన విషయంలో మాత్రం ప్రత్యేకంగా వారితో మాట్లాడవలసిన అవసరం ఉంది కాబట్టి తప్పకుండా ఈ విషయంలో పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. (శ్రీ చిట్టి నాయుడు గారు ట్రైబల్ ఏరియాలోని కమ్యూనికేషన్సు విషయం చెబుతూ ఎంతైనా అవసరం ఉందని వారు చెప్పడం జరిగింది. పంచాయతీరాజ్ మినిస్టరు గారితో నేను మాట్లాడతానని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. డిగ్రీ కాలేజి గురించి వారు చెప్పడం జరిగింది. ట్రైబల్ వెల్ఫేరు డిపార్టుమెంటు నుంచి ఆల్‌రెడీ ప్రపోజల్ పంపించినాము. అది ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకి సంబంధించింది. వారు కోఆప్ చేయవలసిన అవసరం ఉంది. డిగ్రీ కాలేజీలకు కానివ్వండి కాలేజీలకు కానివ్వండి వారి

ప్రభుత్వంలో అంటే కాంగ్రెసు ప్రభుత్వంలో ఎన్నో కార్యక్రమాలు తెచ్చి ఎన్నో కాలేజీలు పెట్టాము ఆ ఘనత మాకే దక్కుతుంది అని వారు అన్నారు. నిజమే కావచ్చు. అంతేకాకుండా ఇంకొకటి. మరి పాలిటెక్నిక్ కాలేజీ పాడేరు లోనే పెట్టాలి అని అనుకున్నాము. అదే విధంగా మేము పౌండేషన్ మొదలు వేశాము. తద్వారా పాలిటెక్నికల్ కాలేజీని కూడా ఓపెన్ చేస్తూ ఉన్నాము. ఈ ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

తరువాత వారు ఒక మల్కాపురం ఆశ్రమ స్కూలు గురించి చెబుతూ వారేదో తెలియజేసినారు. ఆ విషయాన్ని గురించి నాకు వివరాలు యిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటానని మనవిచేస్తున్నాను. ఐ.టి.డి.ఎ. గురించి తెలియజేసినారు. ఆ జిల్లాకు సంబంధించి ఐ.టి.డి.ఏ. లో ప్రతి ఒక ట్రయిబల్ మెంబరు ఒక ఎం.ఎల్.ఏ, ఎం.ఎల్.సి. ఎం.పి. ట్రయిబల్ యేరియా సమితి ప్రసిడెంటు, సభ్యులు ఉంటారు. కాబట్టి యేవైనా గొడవలు జరిగినా, యెటు వంటి అవాంఛనీయమైన సంఘటనలు జరిగినా మాకు తెలియజేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. వారెట్లాగూ అందులో సభ్యులుగా ఉంటారు కాబట్టి అక్కడ యేదైనా జరిగితే వీరు కూడా అరికట్టవచ్చునని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవనీయులైన సభ్యులు రవీంద్రనాయక్‌గారు తెలియజేస్తూ బైర్‌బ్ బాయిన్ స్కీము స్టాప్ చేసినారన్నారు. అది నిజంకాదు. వారు మంత్రిగా కూడా కొంతకాలం ఉండి ఆ విధంగా అనడం సమంజసం కాదు. వారి హయాంలోనే కాదు మా హయంలో కూడా యీ బైర్‌బ్ బోయిస్ స్కీము క్రింద 8 మందిని పబ్లిక్ స్కూలులో జాయిన్ చేసినాము. 100 మందిని మంచి కాన్వెంట్‌లో యీ సంవత్సరం జాయిన్ చేసినామన గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రెసిడెన్షియల్ స్కూల్స్ విషయంలో వారు తెలియజేసినారు. గిరిజనుల డబ్బుతో కడుతున్నారన్నారు. ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు లేకప్ చేసింది. మేము సోషల్ వెల్ ఫేర్ నుంచి మా హాస్టల్ ఫండ్స్‌లో నుంచి ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు యివ్వడం లేదని మనవిచేస్తున్నాను. బోగస్ సర్టిఫికెట్స్ విషయంలో కూడా వారు చెప్పినారు. అవి ఉంటే తెలియజేయండి. తప్పకుండా చర్య తీసుకుంటానని తెలియజెస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ డి. మునస్వామిగారు చెపుతూ శ్రీకాకుళంకు సంబంధించిన ఒక కేసు తెలియజేసినారు. అది అందరికి తెలియజేసినామని అన్నారు. కాని అది నా వరకు రాలేదు. జాబితో నీరు తీసుకునేందుకు అనుమతి యివ్వడం లేదని వారు చెప్పడం జరిగింది. ఈ విషయం యింతవరకు తెలియజేయలేదు. ఇప్పుడు నా దృష్టికి తీసుకొని వచ్చినారు కాబట్టి దీనిమీద వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది. అంతేకాకుంటా యీ సీకర్ సెక్షన్‌కు హవుసింగ్ స్కీము క్రింద రూ. 11 కోట్లు బదులు రూ. 22 కోట్లు మంజూరు చేసినామనివారు చెప్పినారు. రూ. 11 కోట్లు కాదు. పోయిన సంవత్సరం రూ. 11 కోట్లు యీ సంవత్సరం రూ. 22 కోట్లు మంజూరు చేసింది

హౌసింగ్ సైట్స్‌కు కాని పికర్ సెక్షన్ హౌసింగ్ స్కీము క్రింద కాదు. సీకర్ సెక్షన్ హౌసింగ్ స్కీము క్రింద రూ. 40 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అంతేకాకుండా యీ లైబ్రరీస్ విషయం చెప్పినారు. నేను కూడా తమ ద్వారా యింతకు ముందు తెలియజేసినాను. ఏవైతే మేజరు పంచాయితీలు ఉంటాయో అందులో మేజరు పంచాయితీలకు సంబంధించి హరిజన వాడలలో యీ లైబ్రరీస్‌ను పెట్టిస్తామని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీనివాస్తవయ్యగారు ఎస్. టి. ఎస్. సి. బి. సి. హాస్టల్స్ ఒకచోటనే పెడితే బాగుంటుందని సలహా యివ్వడం జరిగింది. ఇప్పటికే ఎస్ టి.ఎస్.సి.బి.సి. హాస్టల్స్‌లో రిజర్వేషన్స్ ఉన్నాయి ఆ విధంగా అందరికి అవకాశాలు కల్పిస్తున్నాము. అయితే యేవైతే హాస్టల్స్ ఉన్నాయో ఎస్.టి. హాస్టల్స్‌లో 50 పర్సంటు ఎస్.టి. లకు, మిగిలిన సీట్సు యితరులకు యిస్తున్నాము. అదేవిధంగా బి.సి. హాస్టల్స్‌తో 70 పర్సంటు బి.సి. లకు, మిగిలిన యితర కమ్యూనిటీలకు యిడ్వడంజరుగుతోంది. ఇందులో హరిజన హాస్టల్స్‌లో ఒక్క హరిజనులకే, గిరిజన హాస్టల్స్‌లో ఒక్క గిరిజనులకే అట్లాగే బి.సి. హాస్టల్స్‌లో ఒక్క బి.సి. లకే యివ్వడం లేదని మనవిచేస్తున్నాను. అంతే కాకుండా హౌసెస్ గురించి వారు చెప్పడం జరిగింది ఏవరయితే హౌస్‌లు కడతామో అని ప్రత్యేకంగా హరిజనులకు వెనుకబడిన తరగతులకు వారికి ఒక్కొక్క కులానికి సంబంధించి కనస్ట్రక్షన్ చేయకుండా అందరికీ కలిసి యింటిగ్రేటెడ్ కాలనీలు కట్టాలనే అభిప్రాయాన్ని వారు తెలియజేసినారు. గత ప్రభుత్వంలో ఆ విధంగా కట్టడం జరిగింది. కాని యీ సంవత్సరం మనము పికర్ సెక్షన్‌కు హౌసింగ్ స్కీము క్రింద రీకఫ్ చేయడం జరిగింది. ఆ విధంగా రూ. 6,000 రూ. 8.000లు రూ. 9,000 లు స్కీము క్రిందనే రీకఫ్ చేసినాము కాని ప్రత్యేకంగా హరిజనులకు, వెనుకబడిన తరగతుల వారికి యిళ్లు కట్టడం లేదని మనవిచేస్తున్నాను. గిరిజనులకు ఒక్కరికే ఆ విధంగా యెందుకు కట్టడం జరుగుతున్నదంటే వీరు అడవులలో ఉంటారు అందువల్ల గిరిజనులకు ప్రత్యేకంగా కనస్ట్రక్షన్ చేస్తున్నామని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ భూపతిరావుగారు మాట్లాడుతూ కొన్ని కేసులు గురించి చెప్పినారు. వాటి విషయంలో తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా రూ. 40 కోట్లు బడ్జెటులో యివడం జరిగినది యే విధంగా పూర్తిచేస్తారని అంటే యీ సంవత్సరానికి 2 లక్షల 20 వేలు యిళ్లు తప్పకుండా పూర్తి చేస్తానని తెలియజేస్తున్నాను. డిప్యూటీ డైరెక్టరు సోమయాజులుగారి గురించి చెబుతూ హాస్టల్స్‌లో అడపిల్లలను అవమానపరచి నందుకు వారిని యేమి చేసినారో తమకు చెప్పలేదని అన్నారు. ఇది హౌస్‌లో లాస్టుటైము నేను చెప్పడం జరిగింది. వారిని హాస్టల్స్‌కు సంబంధం లేకుండా ట్రయిబల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటుకు సంబంధించి అక్కడకు ట్రాన్సఫర్ చేయడం జరిగింది. ఐ ఎ. ఎస్. అఫీసర్స్ గురించి యింతకు ముందు క్లారిఫై చేసినాను. 14 వర్సంటు యెక్కడయితే అమలు చేయకుండా ఉన్నారో నాకు

తెలియజేస్తే ఆ 14 పర్సంటు అమలుచేసే విధంగా చేస్తానని తెలియజేస్తూ నేను ప్రతిపాదించిన యీ డిమాండ్స్ అన్నిటిని అంగీకరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. భాస్కరరావు :—అధ్యక్షా ఇప్పుడు అర్థిక శాఖమాత్యులుగారు ప్రవేశ పెట్టిన యీ డిమాండ్స్‌లో తెలుగులో ఒక విధంగాను, ఇంగ్లీషులో ఒక విధంగాను ఫిగర్స్ ఉన్నాయి. అదేమిటంటే తెలుగులో 15.17 అని యిచ్చినారు. ఇదే ఇంగ్లీషులో 15.58 అని యిచ్చినారు. ఏ ఫిగరు కరెక్ట్.

శ్రీమతి కె ప్రతిభాభారతి :—ఇంగ్లీషే కరెక్ట్.

శ్రీ కె. భాస్కరరావు :—ఇంగ్లీష్ కరెక్ట్ అయితే అదేవిధంగా పాపులేషను కూడా 14.47 అని యిచ్చినారు. ఇంగ్లీషులో అయితే 14.87 అని ఉంది. ఇంగ్లీషులోనే కరెక్ట్ అయితే దానిని రెక్టిఫై చేస్తే అది మొత్తం 15 ఫిగర్ అవుతుందని మనవిచేస్తున్నాను. తర్వాత యీనాడు హరిజనులకు కలవరపరచేది యీ ఫిగర్స్ కాని యీ స్టేటిస్టిక్స్ కాని కాదు. మేము మంత్రిగారు ముందు పెట్టినాము. ముఖ్యంగా కోకారాఘవరావుగారి యింటిలో హత్య గురించి మేము తీసుకు వచ్చినాము. దీనిమీద యీ హౌస్‌కు ఎస్యూరెన్స్ యిస్తే బయట హరిజనులు శాంతిస్తారని మనవిచేస్తున్నాను. అదేవిధంగా పార్వతమ్మగారు మానభంగం గురించి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. దీనిమీద యేదైనా ఎస్యూరెన్స్ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:—ఈ ఏట్రాసిటీస్ ఒకటి, రెండు కాదు. యివి యెక్కడయితే జరుగుతున్నాయో అన్ని విషయాలు తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. కిషన్‌సింగ్ (భాన్సువాడ):—అధ్యక్షా, మన మంత్రిగారు యేదైతే చదివినారో అది చాలా చక్కగా ఉంది. కాని నేను అడిగిన కొన్ని పాయింట్స్‌కు దీంలో రాలేదు. అవి యేమిటంటే యెవరయితే బోగస్ సర్టిఫికేట్స్ యిస్తారో ఆ అధికారుల మీద చర్య తీసుకోవాలి. ఈ బోగస్ సర్టిఫికేట్స్ వల్ల యేవరయితే లాభం పొందుతున్నారో వారి విషయంలో నేను చెప్పలేదు. అటువంటి అధికారుల మీద చర్య తీసుకోండి, అప్పుడు ఆ అధికారి బోగసు సర్టిఫికేట్స్ యివ్వడానికి అవకాశం ఉండదని చెబుతున్నాను. రెండవది జిల్లాలో హాస్టల్స్ ఉన్నాయి. దీనికి చైర్మన్‌గా ఆర్. డి. ఓను పెట్టినారు. ఆ ఆర్. డి. ఓ గారికి యెన్నో పనులు ఉంటాయి. కనుక ఆయన మీటింగులో పాల్గొనడం లేదు. నిజామాబాద్‌లో ఆర్.డి.ఓ. గారు యింతవరకు మీటింగ్ కూడా పెట్టలేదు. కాబట్టి యిది ఎం.ఎల్.ఏ. గారికి చైర్మన్ పదవి యిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. మూడవది ప్లెయిన్ యేరియాలో ఆశ్రమ స్కూల్స్ గురించి చెప్పినారు. గిరిజన యేరియాలలోనే ఆశ్రమ స్కూల్స్‌ను స్థాపిస్తున్నారు. ప్లెయిన్ యేరియాస్‌లో లేదు. కనుక ప్లెయిన్ యేరియాస్

ఆశ్రమ స్కూల్స్ స్థాపిస్తారని ఆశిస్తున్నాను. ప్రమోషన్స్ విషయంలో కూడా గిరిజనులకు వారి నిష్పత్తి ప్రకారం ప్రమోషన్స్ రావాలి. ఆ దరితో ప్రమోషన్స్ రావాలంటే చాలా శ్రమ పడుతుంది. కనుక వీరి ప్రమోషన్స్ విషయంలో యినస్ట్రక్షన్స్ యిస్తారా అని అడుగుతున్నాను. పంచాయితీరాజ్ వారు సూళ్ళను దూరంగా వున్న గిరిజన తాండాలలో పెట్టడంలేదు. ఎస్.టి. ట్రయిబల్ వెల్ఫేర్ నుండి కూడా పెట్టడం లేదు ఎవరిద్వారా పెడతారో అది తేల్చి చెబితే బాగుంటుంది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—పరిశీలన చేయిస్తాను.

శ్రీ కె. వివేకానంద :—అధ్యక్షా, మొబైల్ కోర్టు మా పశ్చిమ గోదావరి జిల్లాలో పెట్టారు. ఇవి హరిజనుల కోసము ఉపయోగపడుతున్నాయా ? లేక వాళ్లను కష్టపెట్టడానికి ఉపయోగపడుతున్నాయా మాకు అర్థము కావడం లేదు. 10 కేసులున్నచోటకు మొబైల్ కోర్టు వస్తున్నది. అయితే అవమానానికి గురైన వ్యక్తి 50 మేళ్ళు లేక 50 కి. మీ. దూరంలో వున్నప్పుడు అతను అంత దూరం నుండి వచ్చే పరిస్థితి కలుగుతున్నది. జిల్లా యొక్క హెడ్ క్వార్టర్సుకు వెళ్ళి, అక్కడ మొబైల్ కోర్టు యొక్క జడ్జీకి గిరిజనులు పిటిషన్ యిచ్చే పరిస్థితి కలుగుతున్నది. మనకు దగ్గరలో వున్న సబ్ కోర్టును వదలి, దూరంగా వుండే మొబైల్ కోర్టులో న్యాయం జరుగుతుందని వెళ్ళితే, అక్కడ కేవలము హరిజనులకు యిబ్బందులు కలుగుతున్నాయి. దీన్ని ప్రభుత్వము పరిశీలనచేసి, ఎక్కడయితే హరిజనులకు అన్యాయం జరుగుతుందో ఈ మొబైల్ కోర్టు అక్కడికే వెళ్ళి విచారణ జరిపేటట్లు చేస్తారా ? ఈ పిటిషన్ కూడా దగ్గరలో వున్న పోలీసు స్టేషన్ ద్వారా గాని లేదా దగ్గరలో వున్న ఏ అధికారిద్వారాగాని ఆ జడ్జికివెళ్ళి, అక్కడ మరల విచారణ జరిగే ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—మనస్ఫూర్తిగా పరిశీలన చేయిస్తాను.

శ్రీమతి జి. సుమన (పాయకరావుపేట) :—అధ్యక్షా, ఆశ్రమ పాఠశాల విషయంలో లోకల్ పీపుల్ ఇంచార్జిగా వున్నారని మంత్రి గారన్నారు. కాని మా పాయకరావుపేటలో 15 కి. మీ. దూరంలో వున్న ఆశ్రమ పాఠశాలను మా వూరిలో వున్న హాస్టలు వార్డనే ఇంచార్జిగా వున్నారు. ఆశ్రమ పాఠశాలకు తప్పకుండా ప్రత్యేకంగా ఒక వార్డన్ కావలెను. ఎందుకనగా రెండింటిని ఒకరే చూడలేరు. హాస్టల్లలో వున్నది చిన్న పిల్లలు. వాళ్ళకు ఎక్కువ కేర్ కావలెను మంత్రి గారు ఆలోచించి, హాస్టళ్ళకు ప్రత్యేకంగా వార్డన్ పోస్టులు మంజూరు చేస్తారా ? ఏ విషయమైనా హరిజనులకు ఎలాంటి అన్యాయం జరిగినా, అది నా దృష్టికి తెస్తే తప్పకుండా చర్య తీసుకుంటానని మంత్రి గారన్నారు. అయితే జలరాం విషయంలో, కోకా రాఘవరావు గారిని ఎందుకు అరెస్టు చేయలేదు ? అయితే బెయిల్ వుంది. దాన్ని ఎందుకు కాన్సెల్ చేయలేదు ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—ఆయన బెయిల్‌పై వున్నారు. గౌరవ సభ్యులు రెసిడెన్సియల్ స్కూళ్ళను గురించి చెప్పారు. ఆశ్రమ పాఠశాలలో

విషయంలో ఎవరయితే హెడ్మాష్టరుగా వుంటారో వారే వార్డన్‌గా వుంటారు. ఎవరినో వార్డన్‌ని ఇంచార్జిగా పెట్టారని అన్నారు. తప్పకుండా చర్య తీసుకుంటానని తెలియజేస్తున్నాను.

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు :— మంత్రిణి గారు సమాధానమైతే చక్కగానే చెప్పారు. 10 పర్సెంట్ సీట్స్ హాస్టళ్లలో పెంచుతామని అన్నారు. ఎప్పటినుండి అది అమలోకి వస్తుంది? వంద హాస్టళ్లు కొత్తగా యిస్తామని అన్నారు. కాంగ్రెసు వారు కూడా వంద హాస్టళ్లు డిసెంబరులో యిస్తామని చెప్పి, మార్చిలో క్లోజ్ చేశారు. వీరికి కూడా ఆ అలవాటు వుందా? లేకపోతే ఈనెల ఆఖరిలో ఓపెన్‌చేసి త్వరలో అడ్మిషన్స్ పూర్తి చేస్తారా? దీనిపై ఒక సున్నితమైన సమస్య మొన్న శాసన సభలో చర్చకు వచ్చింది. మంత్రి గారు సమాధానము చెబుతూ, ఇది సెంట్రల్ పాలసీ అని అన్నారు. ఈనాడు హరిజన వర్గాలలో, వాళ్లకు యిచ్చే రిజర్వేషన్లలో కేవలం కొంతమందికి మాత్రమే లాభము చేకూరుతున్నదని, అందరికి న్యాయం జరగడం లేదని ఒక ఆందోళన ఇపుడివుడే వస్తున్నది. ఇది మనం తక్కువగా ఆలోచన చేస్తే ప్రమాదం వస్తుందని అంటున్నాను. ఈ సభలో వున్న రాజకీయ వేత్తలందరూ తీవ్రంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను. We all believe, we are committed to the welfare of Scheduled Castes. No doubt about it and everybody accepted it and the Constitution also provided certain guarantees to them. ఈవాళ వచ్చిన వాదం ఏమిటంటే మాదిగ, ఇతర వర్గస్థులు జనాభాలో ఎక్కువ సంఖ్యలో వున్నారు గనుక తగిన సంఖ్యతో ఉద్యోగాలు రావడంలేదనే ఒక ఆందోళన నానాటికి పెరుగుతున్నది. గత సమాపేశములో అసెంబ్లీకి కొంతమంది విద్యార్థులు వచ్చి కరపత్రాలు వేస్తే, మనం వాళ్లను మందలించి బైట్లకు పంపవలసిన పరిస్థితి వచ్చింది కూడా. రాష్ట్ర ప్రభుత్వము ఈవిషయాన్ని తీవ్రంగా ఆలోచించి న్యాయస్థాన నిపుణులతో చర్చించి, బ్యాక్‌వర్డ్ క్లాస్‌లో ఎ.బి.సి.డి. గ్రూపులుగా ఏవిధంగా చేశామో అదేవిధంగా హరిజనులకు కూడా వాకున్న కోటాలోనే గ్రూపువారిగా రిజర్వేషన్ చేయుటకు ఆలోచన చేసిందా?

శ్రీమతి పర్తిభా భారతి :— 10పర్సెంట్ సీట్లు అధికంగా హాస్టళ్లలో పెంచామని చెప్పడం జరిగింది. కొత్త హాస్టళ్లకు కూడా ఉత్తరువులు యివ్వడం, వంద హాస్టళ్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎప్పటినుండి అంటే ఈ సెషన్ వాటిని యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. రిజర్వేషన్ గురించి తెలియజేశారు. తప్పకుండా పరిశీలన చేస్తాము.

(శ్రీ) సి. జంగారెడ్డి :—ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసరు కొడుకు, ఒక మంత్రి గారి కొడుకు అంటే మన వెంకటస్వామి గారే వున్నారనుకోండి. వాళ్లకు పర్మనెంట్ రిజర్వేషన్ ఎందుకు వుండాలి? ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసరుకు రిజర్వేషన్ యిచ్చిన తరువాత వారికుటుంబములో వున్నవారు సోషల్‌గా ముందుకు వచ్చినట్టే

కదా. మరివారి పిల్లలకు రిజర్వేషన్ ఎందుకు? వేరే వారికి యివ్వవచ్చుకదా. దీన్ని ఆలోచించి కేంద్రప్రభుత్వానికి మార్గదర్శకం అవ్వతుందా? మీరు రెండు సారులు ఎం.ఎల్.ఎ. అయ్యారు. మరల మూడవసారి మీకు రిజర్వేషన్ ఎందుకు యివ్వాలి? వేరే వారికి ఎందుకు యివ్వకూడదు? ఈవాళ ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసరు కొడుకు ఎం.బి.బిఎస్. ఎంట్రెన్స్‌లో కూర్చుంటాడు, మా పూరిలో వున్న హరిజనుని కొడుకు కూర్చుంటాడు. అయితే ఎంట్రెన్స్‌లో ఆఫీసరు కొడుకే పాస్ అవుతాడు. హరిజనుని కొడుకు పాసవడానికి వీలులేదు. కాబట్టి దీన్ని డీనోటిఫయి చేస్తే తప్ప మన రొటేషన్ ఫాలో అవడానికి వీలు లేదు. హరిజనులలో డబ్బున్నవారు ఎక్స్ప్లాయిట్ చేస్తున్నారు కాబట్టి దీన్ని తగ్గించాలి. ఈ ప్రభుత్వము ఒక నిర్ణయం తీసుకొని కాన్స్టిట్యూషన్ ఎమెండ్ మెంట్‌కు ప్రయత్నిస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—ఇది కాన్స్టిట్యూషన్‌లోనే ఆ విధంగా వుంది. ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయం కాదు. భారత దేశానికి సంబంధించిన విషయం.

శ్రీ కె. ప్రసాదరావు:—ప్రయిమరీ, హైస్కూళ్లను కాలేజీలను ట్రయిబల్ ఏరియాలలో డొనేషన్ లేకుండా పెట్టే ఆలోచన వుందా? ట్రయిబల్స్ మీద హారాస్ మెంటు జరుగుచున్నది. చర్య తీసుకొంటామని లెటరు మీద నాకు హామీ యిచ్చారు. డిపార్టుమెంటులకు ఆదేశాలిస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—తప్పకుండా ఆలోచిస్తాను.

శ్రీ కె. వెంకటేశ్వర రావు:—మొదట రెసిడెనిషియల్ స్కూళ్లను, హాస్టళ్లను కూడా అక్కడే ఏర్పాటు చేయాలని అన్నారు. తరువాత కొన్ని కాంప్లికేషన్స్ వచ్చాయి ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ తన జనరల్ ఫండ్సు నుండి ఖర్చు చేసే ఏర్పాటు చేయాలని అనుకొన్నారు. ప్రస్తుతం హాస్టళ్ల పని చేసే తీరును గురించి తీవ్రమైన అసంతృప్తి చెందిన విషయం సర్వేసర్వత్రా వుండడంవల్ల రెసిడెన్షియల్ సిస్టం ఆఫ్ స్కూల్ ఏర్పాటు చేయాలనే ఆలోచన మీకు వచ్చిందా? అంటే సోషల్ వెల్ఫేర్ గ్రాంట్స్, ఎస్.సి; ఎస్.టి. ల యొక్క రిజర్వేషన్ డిస్టర్బ్ కాకుండా, క్రమశిక్షణ లోపించి భ్రష్టాచారానికి పాలుపడుతున్న దశలో రెసిడెన్షియల్ సిస్టం ఆఫ్ స్కూల్ ఏర్పాటు చేయడంలో మీకేమైనా అభ్యంతరం వుందా? హాస్టళ్లకు బదులు సోషల్ వెల్ఫేర్ ఫండ్సునే
6-00 p. m. వాడుకోండి. రెండవది 40 కోట్ల రూపాయలు పీకర్ సెక్షన్స్ హవుసింగ్ స్కీముకు బడ్జటుగా నిర్ణయించారు. ప్రతి బ్లాకులో 450 ఇళ్లు కట్టాలని ఆదేశాలు యిచ్చారు. మరల రెండవసారి ఆ సంఖ్యను తగ్గించి ప్రస్తుతం 250 ఇళ్లు చొప్పున చేసి రెండు దశలలో యీ స్కీము పూర్తిచేయాలనే ఆలోచనలో ఉన్నారు కాని యీ మార్పులోవల మొత్తం స్కీము ఒకేసారి చొక్ చేసినందుకువల్ల ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమిటి?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—ఈ హౌసింగ్ స్కీమును ఒకేసారి షేకప్ చేయాలంటే లోన్సుకుడా తీసుకోవాలి. అందుకని మొదటిఫేస్, రెండవ ఫేస్ క్రింద తీసుకొని కనస్ట్రక్షన్ చేస్తున్నాము. ఇక రెసిడెన్షియల్ స్కూల్సు ఎక్కువచేయడం విషయంలో తప్పకుండా పరిశీలనచేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె.పి. రెడ్డయ్య :—కొందరు సభ్యులు సజెషన్ చేస్తూ యిప్పటికే హరిజనులు, గిరిజనులకు రిజర్వేషన్స్ యిచ్చినందువల్ల ఒక లెవెల్‌కు వచ్చారు కనుక ఈ అవకాశాలు మిగిలిన వారికి కూడా యివ్వాలన్నారు. కానీ ఉద్యోగాలకు కావలసిన క్వాలిఫికేషన్స్ సంపాదించనవారి విషయంలో ఏమి రక్షణ కల్పిస్తారు? ఈ హరిజనులు, గిరిజనులు విద్యలో బాల్యదశలోనే ఉన్నారు. అందువల్ల రిజర్వేషన్స్ ఆపుచేయాలనే ఆలోచన రానక్కరలేదు. ఇపుడు ఎన్.టి.ఆర్ లాంటివారు ఉన్నారంటే ఆయన పైకి వెళ్లిపోతున్నారు. ఆయనను ఆగమని చెప్పలేము కాబట్టి ఫార్వర్డ్ క్లాసులవారి విషయంలో ఈ రిజర్వేషన్స్ ఉండాలనేది యిక్కడ తీసుకురాకూడదు.

శ్రీ బి.పెంచ్. భూపతిరావు :—లా డిపార్టుమెంటువారు అభ్యంతరం పెట్టారు కాబట్టి ఈ హాస్టల్సులో 95 శాతం హరిజనులకు యివ్వడం అభ్యంతరం వచ్చిందని మంత్రిగారు అన్నారు. ఆ విధంగా చట్టప్రకారంగా అభ్యంతరం వస్తే యిపుడు పెట్టే 800 హాస్టల్సు రెసిడెన్షియల్ స్కూల్సుగా మార్చండి. ఎందుకంటే విద్యార్థులకు ఒక స్టాండర్డులో చదువుకావాలి. ఆ చదువు వారు ఉద్యోగాలు సంపాదించుకోవడానికి తోడ్పడాలి. తరువాత రిజర్వేషన్స్‌లు ఏ విధంగా బ్రోచర్ ప్రకారం డిపార్టుమెంటులలో చేస్తున్నారో కూడా ఏడాదికొక సారి రిపోర్టులు గవర్నమెంటుకు పంపాలనే ప్రొవిజన్ ఉంది. "Any special progress of Scheduled Castes, Scheduled Tribes and Backward Classes in Service of Government of Andhra Pradesh (General Administration Department) 1976" దానిలో ఏమి ప్రాసారంటే ప్రతి సంవత్సరం హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులవారు ఎంతమందిని రిక్రూట్‌చేసినదీ ప్రతి జిల్లానుంచి రావాలనే విధంగా ఉన్నప్పుడు ఆది అమలు జరగడంలేదు గనుక దానిని అమలుచేయడానికి మంత్రిగారు గట్టి చర్యలు ఏమితీసుకుంటారు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—రెసిడెన్షియల్ స్కూల్సు ఓపెన్ చేయడం విషయంలో 800 హాస్టల్సును యీ స్కూల్సుగా కన్వర్టు చేయమని అన్నారు కాని హాస్టల్సుగా పెడితే టీచింగ్ స్టాఫ్ ఉండదు. రెసిడెన్షియల్ స్కూల్సు పెడితే మరల టీచింగు స్టాఫ్ కావాలి. దానికి ఎడ్యుకేషన్ డిపార్టుమెంటువారిని అడగాలి. ఏది ఏమైనా సభ్యులు చేసిన సూచనను తప్పకుండా పరిశీలన చేస్తాము.

శ్రీ బరికి దుక్కులబడు (శృంగవరపుకోట) :—ఈ గిరిజనులకు ఇళ్ళు కట్టాలంటే ఆఫీసర్లకు లంచాలు యిచ్చి యిళ్ళు కట్టించాలి. హరిజన, గిరిజనులకు

యిచ్చే నాగలి తోన్నులో కూడా లంచాలు యివ్వాలి. గృహాలకోసము చిన్న తరహా అడవి సంపదను ఉచితంగా తీసుకోవడానికి అనుమతి యిస్తున్నామన్నారు. అంటే అర్థం ఏమిటి ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—నేను మావుప్ సైట్స్ విషయంలో చెప్పాను. గిరిజనులు ఇళ్లు కట్టుకునేటపుడు అటవీ సంపదను ఉచితంగా తీసుకునే అవకాశం ఉంటుంది.

కుమారి టి. వెంకటరత్నం :— ఈ హాస్టల్సులో వార్డెన్లు కూడా ఉండడానికి వసతి ఏర్పాటు చేసే ఆలోచన ఏమైనా ఉన్నదేమో మంత్రిగారు చెబుతారా? మహిళా హాస్టల్సు విషయంలో ఆ పొగ్రినిజన్ లేకపోతే ఆడపిల్లలకు రక్షణ ఉండదు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:—మహిళా హాస్టల్సుకు సంబంధించినంతవరకూ మాట్రిన్స్ ఆ హాస్టల్సులోనే ఉంటే బాగుంటుందనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది.

శ్రీ పి. మహేందర్‌నాథ్:—అధ్యక్షా, స్వాతంత్ర్య సమరయోధుల పెంషన్ విషయంలో నేను సమాధానం చెప్పవలసి వచ్చినప్పుడు యిక్కడ నాగభూషణ రావుగారు ఒక్కరు ఆ విషయం మాట్లాడేరు. వారు అన్నది ఏమిటంటే యీ ఫ్రీడమ్ ఫైటర్‌లో పాల్గొన్నవారు పెట్టుకున్న అర్జీలు సత్వరం పరిష్కారం కావాలన్నారు. గౌరవసభ్యుల అభిప్రాయంతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. ఫ్రీడమ్ ఫైటర్స్ పెంషన్స్ కొరకు 31—10—1979 వరకూ 14,002 అప్లికేషన్స్ వచ్చాయి. అందులో 4,668 అప్లికేషన్స్ విచారణలో ఉన్నాయి. మిగతావి అన్ని కూడా పరిష్కారము చేయబడినవి. విచారణలో ఉన్న అప్లికేషన్స్ అన్ని కూడా వీలైనంత తొందరలో పరిష్కారం చేయడం జరుగుతుంది. తరువాత కొందరు స్వాతంత్ర్య సమర యోధులు వారికి శిక్షపడని సందర్భంలో కోర్టుకు క్షమాపణ చెప్పుకున్నవారు ఉన్నారు. అటువంటివారు పెట్టుకున్న అర్జీలమీద పెంషన్స్ కూడా యివ్వడం జరుగుతోంది. తరువాత ఈ అప్లికేషన్స్ పెట్టుకోవడానికి గడువు దాటిపోయిన తరువాత వచ్చిన అప్లికేషన్స్‌ను కూడా విచారించి వానికి పెంషన్ యివ్వడం జరుగుతోంది. ఈ సంవత్సరం యీ పెంషన్స్‌కొరకు 4 కోట్ల 82 లక్షల రూపాయలు యీ ప్రభుత్వ బడ్జటులో పొందుపరచడం జరిగింది. కనుక స్వాతంత్ర్య సమరయోధుల అభిమానాలతో యీ ప్రభుత్వం చూస్తున్నదని సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. జంగారెడ్డి:—వరంగల్, కరీంనగర్ జిల్లాలలో దాదాపు 12 వేల బోగస్ కేసులున్నట్లు తేలింది. నిర్ధారణ అయింది. పోయిన ప్రభుత్వమే ఆ కేసులను రద్దు చేసింది. వాటిని రికవర్ చేయడానికి ఏ చర్య తీసుకుంటున్నారు? వారి మీద క్రిమినల్ ఆక్షన్ తీసుకుంటారా?

శ్రీ పి. మహేందర్‌నాథ్:— ఆయా కలెక్టర్లను విచారించమని ఆదేశాలివ్వడం జరిగింది. బోగస్ అని తేలితే పెన్షన్ ఆపివేయడమే కాకుండా, ఇచ్చిన పెన్షన్లను రికవర్ చేయమని కూడా ఆదేశాలివ్వడం జరిగింది.

శ్రీ పి. హెచ్. జంగారెడ్డి:— వరంగల్, కరీంనగర్‌లలో 12 వందల కేసులు బోగస్ అని తేల్చబడ్డాయి. విచారణకు కూడా వచ్చాయి. గత ప్రభుత్వం చాటిని అపిలేసింది, హైకోర్టుకు వెళ్ళుకుంటే రిట్ డిస్‌మిస్ అయింది. అయినా ఇంత వరకూ రికవరీ జరగలేదు. రెవెన్యూ ఆక్ట్ క్రింద ఏమి చర్య తీసుకుంటారు? క్రిమినల్ ఆక్షన్ తీసుకుంటారా? ఈ కేసుల వారు సెంట్రల్ గవర్నమెంటుకు వెళ్ళుకుంటే, కమిటీలో తీర్మానం చేసి రికమండ్ చేస్తున్నారు. కనుక రద్దు అయిన కేసులను టాలీ చేసి, వసూలు చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీ పి. మహేందర్‌నాథ్:— బోగస్ అని రుజువయితే పెన్షన్ ఆపి వేయడమే కాకుండా, ఇది వరకు ఇచ్చినది కూడా రికవరీ చేయడానికి ఆదేశాలు ఇచ్చాము.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి:— ఫ్రీడం ఫైటర్స్‌కు సెంట్రల్ గవర్నమెంటు కానీ స్టేటు గవర్నమెంటు గాని ఇచ్చే పెన్షన్, అండర్ గ్రౌండ్‌లో పనిచేసినవారికి, రికార్డులేకపోయినా ఇస్తామన్నారు. దానిని గురించి ఆలోచిస్తారా?

శ్రీమతి ఎ. స్వరాజ్యం:— దానికి సంబంధించినదే. అండర్ గ్రౌండ్‌లో ఉద్యమంలో పని చేసిన వారికి స్టేట్ కమిటి రికమండ్ చేసినా సెంట్రల్ గవర్నమెంటు అంగీకరించని కేసులు కొన్ని ఉన్నాయి. అటువంటి వాటిని ఇప్పుడు పునఃవినారించి, పెన్షన్ మంజూరు చేస్తారా?

శ్రీ పి. మహేందర్‌నాథ్:—రికార్డు ఉంటే అంగీకరిస్తాము.

Mr. Speaker:— Now I take Cut Motions from No: 73 to 82.

Mr. Speaker :— The Question is.

To reduce the allotment of Rs. 226,13,52,000/- for Social Welfare by Rs. 100/-

సాంఘిక పంజేమ హాస్టళ్లులో అపరిశుభ్రతను అరికట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 226,13,52,000/- for Social Welfare by Rs. 100/-

వసతి గృహాలలో విద్యార్థుల ఎంపికలో జరుగుచున్న అవకతవకలను అరికట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 226,13,52,000/- for Social Welfare by Rs. 100/-

జిల్లాకు రెండు వసతి గృహాముల ఎంపికలో ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 226,13,52,000/- for Social Welfare by Rs. 100/-

ప్రకాశంజిల్లా మార్కాపురం డివిజన్‌లోని బెస్తవారిపేట సమితి పరియాలోని హరిజన, గిరిజన, ఇతర వెనుకబడిన తరగతుల హాస్టళ్లలో విద్యార్థులను చేర్చుకొనుటకు యింతవరకు ఎంపిక చేయనందుకుగాను.

To reduce the allotment of Rs. 226,13,52,000/- for Social Welfare by Rs. 100/-

కరీంనగర్ జిల్లా మంథెన నియోజక వర్గంలో బలహీన వర్గాలకు పాంఫిక పంపిణీ గృహవసతి వథకాన్ని చేపట్టనందులకుగాను.

To reduce the allotment of Rs. 31, 67, 84, 000/— for Tribal Welfare by Rs. 100/—

గిరిజన ప్రాంతాలలో ఉపాధి పథకాలు చేపట్టనందుకు, రహదారి సౌకర్యాలు కల్పించనందుకు. ఆరోగ్య, వైద్య, మంచినీటి సదుపాయ వథకాలు చేపట్టనందుకుగాను —

To reduce the allotment of Rs. 31, 67, 84, 000/— for Tripal Welfare by Rs. 100/—

అటవీ సంపదను గిరిజనుల నుండి కొనుటలో గిరిజన కార్పొరేషన్ శ్రద్ధ వహించనందుకు నిరసనగా —

To reduce the alltement of Rs. 13, 51, 83, 100/— for Women and Child Welfare by Rs.100/—

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఆరికడ్తామనికావించిన వాగ్దానాలకు భిన్నముగా ఇటివల రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలను అరికట్టుటలో వైఫల్యంచెందిన ప్రభుత్వం విధానానికి నిరసనగా.

To reduce the alletment of Rs. 13, 51, 83, 100/— for Women and Child Welfare by Rs. 100/—

మహిళలకు గ్రామీణ ప్రాంతాలలో మరుగు దొడ్ల నిర్మాణమునకు తగిన నిధులు కేటాయించనందుకు.

To reduce the allotment of Rs. 13, 51, 83, 100/— for Women and Child Welfare by Rs.100/—

స్త్రీ సంక్షేమం కొరకుగాని, శ్రీ జనాభ్యుదయం కొరకు నూతన పథకాలేమి ప్రభుత్వం చేపట్టనందుకు నిరసనగా —

Mr. Speaker:— The question is:—

"That the Government be granted a sum not exceeding Rs.226,13,52,000 under Demand No: XXVII-Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 31,67,84,000 under Demand No: XXVIII - Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 13,51,83,100 under Demand No: XXIX - Women and Child Welfare."

Motion was adopted and the Demands were granted.

Urban Development etc. (Contd.)

శ్రీ పి. కోటేశ్వర రావు (ముదినేపల్లి) :—అధ్యక్షా, మునిసిపల్ శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ డిమాండ్లను ఆలోచించటకి పోవడానికి అనేక కారణాలున్నాయి. తెలుగు దేశం పార్టీవారు ప్రజాస్వామ్యం గురించి, ప్రత్యేకంగా పంచాయతీరాజ్ గురించి వారి ప్రణాళికలలో చాలా చక్కగా చెప్పారు. "ప్రజాస్వామ్యానికి అంకితులమయినాము. ప్రజాస్వామ్య పరిరక్షణకు తెలుగుదేశం శాయశక్తులా పోరాడుతుంది. రాజకీయాలలో ఉన్నత నైతిక విలువలను, ప్రజాస్వామ్య సంప్రదాయాలను కంటికి రెప్పలా కాపాడుతుంది" అనే విషయాలను వారు ఊరూరు చెప్పారు. కాని వారు వచ్చి 8 నెలలు అయినా, కార్పొరేషన్ ఎన్నికలు జరగలేదు. సుమతి అధ్యక్షుని ఎన్నికలు లేవు. చేయాలనే ఆలోచన కానీ అటువంటి పరిస్థితి కానీ ఎక్కడా కనబడడం లేదు. అటువంటి ప్రజాస్వామ్యం మీద వారికున్న విలువ ఎంతవరకనే అనుమానం వస్తుంది. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గురించి కూడా వారు ప్రత్యేకంగా పేర్కొన్నారు. పంచాయతీరాజ్ సంస్థలకు పెచ్చు అధికారాలుండాలి. అభివృద్ధి కార్యక్రమాలు జయప్రదంగా సాగాలంటే, స్థానిక సంస్థలకు పెచ్చు అధికారాలుండాలి. అవి చక్కగా పని చేయాలి. దానికి గాను ఆర్థిక వనరులు ఎక్కువగా కలుగచేయాలని కూడా ఎన్నో రకాలుగా వారు చెప్పారు. కాని చేతలలో మాత్రం అటువంటి విలువలు కనబడడం లేదు, "మాటలు కోటలు దాటుతున్నాయి. కాలు గడప దాటడం లేదు." గ్రామాలలో నివసించే 100 కి 80 మంది ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు అమలుపరచాలంటే ఈ సంస్థలు తప్ప వేరే గత్యంతరం లేదనే సంగతి మనందరకూ తెలిసినదే. ఆర్థికంగా గ్రామీణులు మరింత ముందుకు పోవాలంటే సహకారరంగము కూడా చక్కగా పని చేయాలి. అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయాలు ఎలక్షన్స్‌లో చెప్పడమే కానీ ఆచరణకు రావడం లేదు. ఒక్క తెలుగుదేశం ప్రభుత్వము అనే కాదు. గతంలో కూడా కొంత కాలం తరువాత కాంగ్రెసు వారి హయాంలో కూడా పరిస్థితి ఇదే రకంగాఉంది. తెలుగు దేశం సభ్యులు వసంత నాగేశ్వరరావు గారు. చంద్రశేఖర్ గారు చాలా చక్కగా చెప్పారు. 59 నుంచి పంచాయతీ రాజ్ ఎట్లా పని చేసింది, 72 తరువాత

ప విధంగా ఉంది అనే విషయాల మీద వారు చాలా ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం కూడా గనునించే ఉంటుంది. వసంత నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ 1972లో పట్టిన గ్రహణాన్ని కరణం రామచంద్రరావు గారు అయినా ఏమి చేస్తారో అవి అన్నారు. ఆ గ్రహణాన్ని సాంతం మింగివేయడమే జరిగిందని నేను భావిస్తున్నాను. పంచాయతీరాజ్ సంస్థలకు ఎటువంటి అధికారాలు ఇవ్వడం లేదు. కనీసం ఇటివరకు టీచర్లను బదిలీ చేసే అధికారం ఉండేది. అది కూడా ఇప్పుడు లేదు. అటువంటి ప్రభుత్వం పరిపాలన చేస్తున్నది. ఎలిమెంటరీ స్కూలు టీచర్ కు బదిలీ కావాలంటే హైదరాబాదులోనే సెక్రటేరియట్‌లోని ఎ. సి. గదుల చుట్టూ తిరిగితేనే అది జరుగుతుంది. లేకపోతే జరగదు. పరిస్థితి ఈ రకంగా ఉంది. 58 నుంచి 55 వరకు రిటైర్ మెంటు వయస్సు తగ్గించడం వలన ఎంతో మంది ఉపాధ్యాయులు రిటైర్ అయినారు, ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ ఉపాధ్యాయులు లేరు. గ్రామాలలో ఎలిమెంబరీ స్కూల్స్‌లో కాని హైస్కూల్స్‌లో కానీ పంచాయతీరాజ్ వంస్థలు నడిపే ఇన్‌స్టిట్యూషన్స్‌లో కొన్ని చోట్ల అటెండెన్స్ వేయడానికి కూడా కావలసిన మాస్టర్స్ లేరు. మెంపరరీగా నర్దుబాటు చేద్దామని, సమితి అధ్యక్షుడు ప్రయత్నం చేద్దామన్నా కూడా క్రొత్తగా వచ్చిన ఆర్డర్స్ వల్ల ఏమి చేయడానికి వీలు కావడం లేదు. అసలు ఆ స్కూల్స్ ఉన్నాయో, లేదో కూడా గ్రామస్థులకు తెలియని పరిస్థితిగా ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చి 8 నెలలు అయింది. ఇంత వరకూ అపాయింట్ మెంట్స్ లేవు. రిటైర్ మెంట్స్ అయి కూడా 8 నెలలు అయింది. ఇంతవరకూ ఉపాధ్యాయులు లేరు. పంచాయతి రాజ్ సంస్థలలో ఎడ్యుకేషన్ ముఖ్యమయినది. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కాని, సెకండరీ ఎడ్యుకేషన్ కాని గ్రామాలలో ఏమిచేయాలో తెలియని పరిస్థితిగా ఉంది. మరి ముఖ్యమైన ఎడ్యుకేషన్‌ను, ఎకనామిక్ మెజర్‌లో ఈ రకంగా చేశారా లేక అశ్రద్ధా లేక చెప్పే వాటికి చేసే వాటికి సంబంధం ఉండదనే అభిప్రాయమా అనేది అర్థం కావడం లేదు.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత జిల్లా పరిషత్తులలో సింపుల్ ఓట్ మెజారిటి తీసుకువచ్చారు. స్థిమితముగా కొంతకాలము వుండి పని చేయడానికి అవకాశం లేని పరిస్థితి కల్పించారు కొన్ని జిల్లాపరిషత్తులు తెలుగుదేశం అధీనములోకి వచ్చాయి. వారి పరిస్థితి ఎట్లాగేవుంది ఏ నిర్ణయం తీసుకొనే పరిస్థితిలేక అయోమయ పరిస్థితిలో చైర్మన్‌లు వున్నారు. పంచాయత్‌రాజ్ సంస్థలలో ఈ ప్రభుత్వం అనిశ్చిత పరిస్థితిని కల్పించింది. పంచాయతీరాజ్ సర్వేసెన్ని స్టేట్ సర్వీసెస్ కిందకు ఆంజయ్యగారి ప్రభుత్వం తీసుకురావడానికి అంగీకరించినది. కాని తెలుగుదేశం పరిస్థితి వున్నది కూడ వుండనివ్వకుండ చేసే పరిస్థితిని కల్పిస్తున్నారు. పంచాయితీ సంస్థల ద్వారా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనేది బాగా అర్థము చేసుకోవాలి. నూటికి 80 మంది జనాభా గ్రామాలలో వుంటున్నారు. వారి పరిస్థితి ఏమిటి? గ్రామప్రాంతాలలో సరియైన రోడ్స్ వున్నాయా? కొన్ని హేమ్లట్స్‌లో ఎలిమెంటరీ స్కూలు లేని పరిస్థితి వుంది. 55 సంవత్సరాల నుంచి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేసిందని కొండరు అంటున్నారు 1959 నుంచి పంచాయతీరాజ్‌ని మూడు పువ్వులు ఆరు కాయలుగా చేసింది మనకు స్వాతంత్ర్యము వచ్చేనాటికి కృష్ణా జిల్లా 8 హైస్కూల్స్ వుండేవి ఈ రోజున 250 హైస్కూల్స్ వున్నాయి. 1959 నుంచి ఎన్నో స్కూల్స్ పెట్టారు, ఎన్నో రోడ్స్ వేశారు. నూటికి 20 మంది జనాభా వున్న ఆర్బన్ ఏరియాస్ గురించి తహతహలాడుతున్నాము. రోడ్స్ చాలా అధ్వాన్నముగా వున్నాయి. గతుకుల రోడ్స్. రిజాలో వెళ్లాలంటే కూడ తగిన భద్రత లేదు. గ్రామాలలో చూస్తే అప్రోచ్ రోడ్స్ లేని గ్రామాలు ఎన్నో వున్నాయి. ధాన్యము బస్తా తీసుకురావాలంటే మోకాలు లోతు బురదలో నడిచి తీసుకురావలసిన పరిస్థితి వుంటున్నది. నూటికి 80 మంది నివసించే గ్రామప్రాంతాలను మరచిపోవద్దు. తలకు అర్రూపాయి కూడ ఖర్చు పెట్టని పంచాయతీలు వున్నాయి. మనము సమితులకు, జిల్లా పరిషత్తులకు 94 కోట్లు యిస్తున్నాం. అది తలకు ఎంత వస్తుందనేది ఆలోచించాలి. రవాణారంగ సౌకర్యాన్ని కలుగచేస్తున్నామా? ఎలిమెంటరీ స్కూల్స్ పెడుతున్నామా? బడ్జెటును గతములోకంటే కొంత పెంచవచ్చు. ఇవన్నీ ఖర్చు అవుతాయనే నమ్మకము నాకు లేదు. ఎకానమీ మెజర్స్ అని ప్రతి విషయంలోను కోత. సగము యిస్తే మిగతా డబ్బు ఎక్కడ నుంచి తీసుకువస్తారు? జిల్లా పరిషత్తుల క్రింద చేసిన పనులకు పేమెంట్స్ ఎక్కడ నుంచి జరగాలి? సగము డబ్బు ఈ సంవత్సరం చూపిస్తున్నారు. గతములో 10 శాతము కంటిన్‌జెన్సీ క్రింద యిచ్చేవారు. తరువాత 6 శాతము యిస్తున్నారు. దానిని పెంచాలని చెబుతున్నాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎకానమీ మెజర్స్‌అని కట్ చేశారు. డబ్బు ఎక్కడ నుంచి తెచ్చి ఇస్తారు? హైస్కూల్స్‌లో నైట్ వాచర్స్‌కి జీతాలు ఎక్కడనుంచి తెచ్చి యిస్తారు? చీపుళ్లు ఎక్కడ నుంచి కొంటారు? ఎకానమీ అని కోత విధించడమా? ఈ బడ్జెట్ విధానము, ఈ ఎకానమీ ఏమిటో ఈ ప్రభుత్వానికి యింత వరకు అర్థము కానందుకు విచారపడుతున్నాను. తెల్లవారేసరికి అన్నీ జరుగుతాయనే తప్పుడు ఆలోచనలో వున్నవాణ్ణి కాదు. అడ్మినిస్ట్రేషన్‌లో ఏ విధంగా వాడుపు చేయాలి? ఎక్కడ కోత విధించాలి, ఎక్కడ ఇవ్వాలనే ఆలోచన మనకు వుండాలి. మానుంచి సలహాలు తీసుకోవాలని చెప్పడంలేదు. వసంత నాగేశ్వరరావుగారు చాలా సలహాలు యిచ్చారు. సమితి ప్రసిడెంట్స్ చేసిన పెద్దలు అటువైపున వున్నారు. వారు కొంత ఆలోచన చేయాలి. దేనికి తోస్తే దానికి కట్ అంటే దేశం అధోగతి పాలవుతుంది. కాల్వలకు రిపేరు లేకపోయేటప్పటికి ఎన్ని కోట్ల రూపాయలు రైతులు నష్టపోయారో తెలుసుకోవాలి. ఇటువంటి కట్స్ పంచాయతీరాజ్‌కి కూడ పెట్టడం దురదృష్టకరము. టీచర్స్‌కి జీతాలు యివ్వకపోతే ఏమి చేస్తారు? రిసెలఁనుంచి జీతాలు లేవు. పంచాయతీ పోరంబోకులకు సంబంధించి ఒక జి. ఓ. వుంది. మంత్రిగారికి చెబితే ఎప్పుడో యిచ్చామని చెబుతున్నారు. సర్వే చేయించి గ్రామములో మీ ఆస్థి యిది అని సర్పంచ్‌లకు అప్పగించే పరిస్థితి కలుగచేస్తారని అడుగుతున్నాను. పంచాయతీరాజ్‌లో మండలాలు అని కొత్త కల్లోలం సృష్టించారు

6-30 p. m. అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వానికి ఒక విషయం మనవి చేస్తున్నాను. బల్వంతరాయ్ కమిటి, అశోక్ మెహతా కమిటి, నరశింహం కమిటి, వెంగళ రావు కమిటి రిపోర్టులు వున్నాయి. ఈ కమిటి రిపోర్టులను తుణ్ణంగా పరిశీలించండి. నరశింహం కమిటి రిపోర్టు కూడా చూడండి. అందులో మండలాల గురించి తుణ్ణంగా ఆలోచించడం జరిగింది. అనేకమంది పెద్దలతో, సర్పంచులతో, సమితి అధ్యక్షులతో, జిల్లా పరిషత్ అధ్యక్షులతో కలిసి ఆలోచించడం జరిగింది. పంచాయితీరాజ్ గురించి పరిశోధనలు జరిపిన అధికారులతో చర్చించడం జరిగింది. పంచాయితిరాజ్‌లో మన ఇష్టం వచ్చినట్లుగా చట్టాలు చేస్తే ప్రజలు ఊరుకునే పరిస్థితిలో లేరు. గ్రామాలలో ప్రజలు కూడ తెలివితేటలు గలవారయ్యారు. అక్కడా విద్యావంతులున్నారు. జరుగుతున్న మార్పులు వారు అంతా గమనిస్తున్నారు. అందువల్ల ఏదైనా మార్పు చేసే ముందు జాగ్రత్తగా ఆలోచించి చేయండి. లీడర్‌షిప్ ఏ విధంగా ఉంటే బాగుంటుందో ఆలోచించి చేయండి. హ్యాబిట్స్‌ను కూడా పరిపాలించుకోవాలనే తాపత్రయం అక్కడి ప్రజలలో కలుగుతున్నది. స్టాఫ్ ఎక్కువగా వుండనే అభిప్రాయం వుంటే వున్న సమితులను రెండు చేయండి. కాంగ్రెసువారు పెట్టిన పేరు బాగుండలేదని అనుకుంటే వేరే పేరు పెట్టండి. అక్కడ వుండే సర్పంచ్‌కి, సమితి అధ్యక్షునికి అధికారాలు వుంటే తమ గ్రామాలలో ఎక్కడ ఏమి బెనిఫిట్ కలుగుతున్నదో ప్రజలంతా గ్రహిస్తారు. అదే సోషల్ వెల్ఫేర్ ఆఫీసరో మంత్రిగారో ఇక్కడ వుండి ఒక ఆర్డర్ పాస్ చేస్తే ఎవరికి ఇండ్లు ఇచ్చారో, ఎవరికి ఎందుకు ఇవ్వలేదు ప్రజలకు అర్థం కాదు. ఇండ్లు ఇచ్చిన వారు తమ ఇండ్లలో వుండటం లేదు. ఎవరికి ఇండ్లు అవసరమో వారికి ఇండ్లు ఇవ్వడం లేదు. ఎవరికి వాస్తవంగా ఇండ్లు అవసరమో సర్పంచ్‌కు తెలుస్తుంది కాని అధికారులకు తెలియదు. సోషల్ వెల్ఫేర్‌ను పంచాయితీరాజ్ నుండి తొలగించి నందువల్ల కల్గిన అనర్థం ఇది. అలాగే యానిమల్ హస్బెండ్రిని, ఎగ్రికల్చర్‌ను తీసేశారు. దోమకాటు ఎక్కువగా వుందంటే అక్కడ ఏ డిమాన్‌స్ట్రేటరూ కనిపించడు సమితి ఆఫీసుకు ఫోన్ చేసినా అక్కడ ఎవరూ వుండరు. డైరెక్టరుగారు మంత్రిగారు వచ్చినప్పుడు తప్ప తరువాత కనపడరు. సమితి స్టాఫ్‌పై అధ్యక్షునికి అధికారం వుంటే పరిస్థితి ఇలా వుండదు. రైతులు తమ కష్టసుఖాలను అధ్యక్షునికి ఆర్.డి.వో, దగ్గరకూ ప్రజలు పోవాలంటే ఎంత కష్టమో కూడా మనం ఆలోచించాలి. పంచాయితీరాజ్ నుండి క్రమేపీ ఒక్కొక్క డిపార్టుమెంటునూ తీసేస్తున్నారు. క్రిందటి సమావేశంలో మైనర్ ఇరిగేషన్‌కు పంచాయితీలకు హ్యాండోవర్ చేయాలని చాలామంది సభ్యులు చెప్పారు. ఇదివరలో 200 ఎకరాలు మెన్‌టనెన్స్ చేసే దానిని ఇప్పుడు వంద ఎకరాలు చేశారు తిప్పివేయదలచుకుంటే మొత్తం తీసేయండి. నా అభిప్రాయం పంచాయితీల క్రిందనే మైనర్ ఇరిగేషను వుంటే రైతులకు లాభంగా వుంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం దిగబోయే ముందు ఎకరానికి 20 రూపాయలు మెట్టెనెన్సు వుండాలని నిర్ణయించడం జరిగింది. ఆ విధంగా జి.ఓ. ఇస్యూ చేయడం కూడా జరిగింది,

దానిని కమ్యూనికేట్ చేయకుండా తెలుగుదేశం ప్రభుత్వం అవుచేయడం జరిగింది. వీరు ఎకరానికి 9 రూపాయలు పెట్టారు. 9 రూపాయలతో ఎలా అవుతుందో ఆలోచించాలి. కేంద్రం నుండి డబ్బు తెచ్చుకుటూ, మనం సేల్స్‌టాక్స్ ద్వారా, ఇతర మార్గాల ద్వారా డబ్బు సంపాదిస్తూ చెరువులు బాగు చేయటానికి వది రూపాయలు ఇవ్వటానికి ఎందుకు బాధ పడుతున్నారో అర్థం కావడం లేదు. నేను అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చాను. దాదాపు వంద సంవత్సరాల నుండి మైనర్ ఇరిగేషను ట్యాంక్సు క్రింద ఆయకట్టును రిసర్వ్ చేసి రిజిష్టరు చేయలేదు. గతంలో పది ఎకరాలు సాగు అవుతుంటే ఇప్పుడు వంద ఎకరాలు సాగు అవుతున్నది. ఎక్కువ సాగు చేస్తున్నదానికి పెనాల్టీలు కట్టవలసి వస్తున్నది. నరసింహంగారి కమిటి రిపోర్టులో అనేక విషయాలు విపులంగా వున్నాయి. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు తీసుకోవాలి. పెర్ క్యాపిటా పెంచారు. సంతోషం. మ్యాచింగ్ గ్రాంటు 60 లక్షలు పెట్టారు అన్ని సమితులకు 60 లక్షలు ఎలా సరిపోతుందో ఆలోచించాలి. ఒక సమితిలో ఒక లెట్రిన్ కట్టటానికి కూడా చాలదు. న్యూట్రిషను ప్రోగ్రాం పెట్టారు. మధ్యాహ్న భోజన పథకం ఎలా అమలు జరుగుతున్నదో ఇదీ అలాగే జరుగుతున్నది. ప్రభుత్వం 80 లక్షలు ఖర్చు పెడుతున్నది. చేసే కార్యక్రమం సక్రమంగా చేయండి. ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము, రూరల్ వాటర్ సప్లయి స్కీము వుంది. మంచి నీటి కార్యక్రమం చాలా పెద్ద ఎత్తున్న జరపాలనే తలంపు కేంద్రప్రభుత్వానికి వుంది గత ప్రభుత్వం కూడా అలాగే ఆలోచించింది. ఈ ప్రభుత్వ కూడా ఆలోచిస్తున్నది కాని వేస్తున్న బోర్స్ వల్ల ఉపయోగం వుండటం లేదు. కరువు వచ్చిందని లక్షలు, కోట్లు ఖర్చు పెడుతున్నారు కాని ఆది వేస్ట్ అవుతున్నది, రూరల్ ఏరియాస్‌లో వున్న ప్రజలందరకూ నీరు సప్లయి చేయాలంటే ఒక పెద్ద స్కీము, కాంప్రెహెన్సివ్ స్కీము గురించి ఆలోచించాలి. ఒక బోర్ వేయిస్తే నీరు రావడం లేదు. ఒక చెరువు త్రవ్వితే కూలిపోతున్నది, కొన్ని గ్రామాలలో కాలువలోని నీరు త్రాగవలసివస్తున్నది. గుడివాడ, కైకలూరు, మండవల్లి, బందరు తాలూకాలలో మురుగు నీరు వస్తున్నా అదే త్రాగవలసిన పరిస్థితులు వుంటున్నాయి. అటువంటి పరిస్థితులను కూడా ప్రభుత్వం గమనించి ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయిస్కీమ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. అందరకూ మంచినీరు అందేట్లు చూడాలి. ఇక, షుగర్ కేన్‌కు సంబంధించి క్రషింగ్ చేసిన ప్రకారం పంచాయితీ రాజ్‌కు 66 పర్సంట్, ఆర్ అండ్ బికి 33పర్సంట్ మున్సిపాలిటీలకు 1పర్సంట్ రావలసివుంది గతంలో 7,8 సంవత్సరాల క్రితం లెక్కలు తీసి ఏరియల్స్‌ను ఆ ప్రాంతాలలో ఇచ్చారు కాని ఖండసారికి సంబంధించి ఈ రోజు వరకూ డబ్బురాలేదు ఖండసారికి సంబంధించి పంచాయతీరాజ్‌కు వెళ్ళో రావలసివ వాటా రావడంలేదు ఎస్టిమేట్ కమిట్ అయింది కూడా రావడ లేదు పంచాయతీరాజ్ సక్రమంగా పని చేయాలన్నప్పుడు వాటి ఆర్థిక వివరులు పెంచాలి. గతంలో మేము అనేక సూచనలు చేశాము.

:: బెల్ ::

వాటిని ఇంప్లిమెంట్ చేయండి. అనధికారులకు అవకాశం ఇవ్వండి, కేవలం మంత్రులు, సెక్రటరీలే తెలివిగలవారు, నిజాయితీగలవారు అనే అభిప్రాయం వున్నంతవరకూ ఈదేశం బాగుపడదు. అవినీతిపరులు అన్ని వర్గాలలోనూ అన్ని పార్టీలలోనూ వుంటారు. అన్ని మంత్రి వర్గాలలోనూ వుంటారు. కేవలం ఐ.ఎ.ఎస్. అధికారులు, మిగిలిన ఉద్యోగులలోనే వుందనుకోవడం పొరబాటు. వారిలోనూ మంచివాళ్ళు వుంటారు, వారిలోనూ చెడ్డవారు వుంటారు. పంచాయితీ రాజ్ ఇన్‌స్టిట్యూషన్స్ పై నమ్మకంవుంచి వాటిని ప్రోత్సహించాలి. గ్రామాలు బాగు పడాలంటే వారికి అధికారాలు ఇవ్వాలి కాని పైదరాబాదులో కూర్చుని ఆర్డర్స్ ఇస్తే కార్యక్రమాలు జరగవని మనవిచేస్తున్నాను. ఒక గ్రామంలో ఒక ఎప్రోచ్ రోడ్ శాంక్షన్స్ అయితే సాయంత్రానికల్లా ఆ గ్రామంలో అందరకూ తెలుస్తుంది. ఎవరికి ఇచ్చారో, ఎవరు డబ్బు తిన్నారో కూడా వారికి తెలుస్తుంది. అందువల్ల ప్రజలకు జడిసి అక్కడ కార్యక్రమాలు సక్రమంగా వారు చేస్తారు. ఇక్కడ నుండే అన్నివసతులకు ఆర్డర్లు ఇస్తే ఆ డబ్బు ఎక్కడకు పోతున్నదో ఎవరికీ తెలియదు. ఇవన్నీ దృష్టిలో వుంచుకొని సర్పంచులకు అధికారాలు ఇవ్వాలని, వారిని నమ్మి ఈ కార్యక్రమాలను ప్రోత్సహించాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు:— అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాభివృద్ధికి ఏకైక మార్గం పంచాయతీరాజ్ వ్యవస్థ అనేదానిలో నిర్వివాదాంశం. ఇది అందరూ ఒప్పుకున్న సత్యం. మన రాష్ట్రంలోని జనాభాలో 80% గ్రామాలలో ఉన్న మాట యథార్థం. వారి సంక్షేమం కోసం పంచాయతీ రాజ్ సంస్థలు కృషి చేస్తున్నాయి. అందుకే కమ్యూనిటి డెవలప్‌మెంటు డిమాండును నేను మూవ్ చేసాను. ఆ డబ్బు సద్వినియోగం చేయడానికి సభ వారి ఆమోదం తెలపాలని కోరుతున్నాను. ఈ డిమాండు మొత్తం 94 కోట్ల 48 లక్షల 44 వేలు అయినప్పటికి పంచాయతీ రాజ్ సంస్థలద్వారా ఖర్చు పెట్టే మొత్తం 365 కోట్ల రూపాలు. మన రాష్ట్రంలో 19, 550 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. అందులో ఎస్.సి సర్పంచులు 2,519, ఎస్ టి సర్పంచులు 1597. మేజర్ పంచాయతీలు 705. శ్రీ నరేంద్రగారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల మెయిన్ టెనెన్సు గ్రాంటు చాలా తక్కువ ఉందని చెప్పారు. అది మెయిన్‌టెనెన్సు గ్రాంటు నుంచి తీసుకున్న డబ్బు. సెంట్రల్ రోడ్ ఫండ్సు క్రింద, ఇతరత్రా వచ్చే డబ్బు తోను వేరే కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. పంచాయతీ రాజ్ సంస్థలయొక్క రోడ్లు చూస్తే మొత్తం 76,329 కిలో మీటర్లు. జిల్లా పరిషత్ రోడ్లు 37,584 కిలో మీటర్లు, పంచాయతీ సమితుల రోడ్లు 38,745 కిలో మీటర్లు ఉన్నాయి. ఇది జనరల్ రోడ్ల క్రింద. ఇది కాకుండా ఎప్.ఆర్.ఐ.పి. క్రింద చాలావుగా 25,176 కిలో మీటర్లు రోడ్లు వేరే ఉన్నాయి. అదేమాదిరిగా షుగర్ కేన్ సెస్ క్రింద వేరే రోడ్లు ఉన్నాయి. మెయిన్‌టెనెన్సు గ్రాంటు క్రింద తీసుకున్నది తప్ప మిగిలినది మీరు దృష్టిలోకి తీసుకోలేదు. పంచాయతి

రాజ్ వ్యవస్థ క్రింద రోడ్ల కార్యక్రమం చేబట్టబడింది. అది జరుగుతున్నది. మైనర్ ఇరిగేషనుకు కూడా సరైన నిధులు కేటాయించాలని సూచించారు. దానిని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషను మెయిన్ టెనెన్సుకు 100 లక్షలు చేయబడింది, 1982-83లో రెస్టొరేషనుకు 22 లక్షలు ఉంటే ఈ సంవత్సరం దానిని 100 లక్షలకు పెంచడం జరిగింది. దీనితో 635 హెక్టార్లను పెంచుకొని 9,855 ఎకరాలు స్టేబిలైజేషనుకు వస్తుందనే ఉద్దేశంతో మైనర్ ఇరిగేషనుకు ఫండ్సు పెంచడం జరిగింది. అదేవిధంగా డి. ఆర్. డి. ఎ., ఐ. ఆర్. డి. పి. ఫండ్సును సక్రమంగా చూడాలని సూచించారు. ఆ కార్యక్రమం తప్పకుండా చేబట్టబడుతుంది, తరువాత పంచాయతీరాజ్ వ్యవస్థలకు ఎక్కువ అధికారాలు ఇవ్వాలని గౌరవసభ్యులు సూచించారు. సోషల్ వెల్ఫేరు యాక్టివిటీసు, డెవలప్‌మెంట్ యాక్టివిటీసు అన్ని అనధికారుల చేతికిందకు తీసుకొని రావాలని, వాటిని పటిష్టంగా చేయాలని సూచించారు. అధికార వికేంద్రీకరణ జరిగి సమితి అధ్యక్షులకు, జిల్లా పరిషత్ చైర్మన్‌లకు అధికారాలు ఇవ్వాలని సూచించారు. ఇప్పుడున్నటువంటి వ్యవస్థ సరిగా లేదని ఒక నూతన విధానాన్ని రూపొందించాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం అటువైపు ఆలోచన చేస్తున్నది. ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. వచ్చిన తరువాత సభ ముందు ఉంచడం జరుగుతుంది. అధికార వికేంద్రీకరణ చేసి అనధికారుల చేతులలో డెవలప్‌మెంట్ వింగ్సు అన్ని పెట్టి సక్రమంగా ఈ సంస్థలను పని చేయించాలని, ఆర్థికంగా పటిష్టం చేయాలని ప్రభుత్వ లక్ష్యం అని మనవిచేస్తున్నాను. జలగం ప్రసాద్‌రావుగారు మాట్లాడుతూ పి.ఎస్.సి.లలో డ్యూయల్ పాలసీ పనికిరాదని చెప్పారు. వారి అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవించడం జరుగుతుంది. అటువైపు పరిశీలన జరుగుతున్నది. మొత్తం పి.ఎస్.సి. లను సమితి కంట్రోల్‌లో పెట్టి వాటిని బాగా పని చేయించాలని ప్రభుత్వానికి ఉంది. ఆళ్వారుపేట సమితిలో నాచారం గ్రామ పంచాయతిలో వలసింగు కాలని గురించి డబ్బు తీయడం జరిగింది కాని ఆ వలసింగు కాలని కాలేదని చెప్పారు. ఆ విషయం గురించి తెలుసు కాని సభ్యునికి అందజేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. శ్రీ చందర్‌శేఖర్ గారు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ సంస్థలకు ఎక్కువ అధికారాలు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం ఆ వైపే ఆలోచిస్తున్నది. నూతన విధానాన్ని రూపొందించాలనే ప్రయత్నంలో ఉన్నాము. ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత తెలియజేస్తాము. గౌరవ సభ్యులు ఇచ్చిన ఆ సూచనలన్ని దృష్టిలో ఉంచుకొని తీసుకునే నిర్ణయాలలో వాటిని కూడా భాగస్వాములుగా చేస్తామని మనవిచేస్తున్నాను. టీచర్సు బాన్ గురించి చెప్పారు. మొత్తం పోస్టులు సెప్టెంబరులోగా పూర్తి చేయాలనే ఉద్దేశం ఉంది. డిస్ట్రిక్టు సెలక్షను కమిటీల ద్వారా 16 వేల పోస్టులు భర్తీ చేయడం జరిగింది. ఇంకా ఖాళీగా ఉన్న హిందీ పండిట్సు పోస్టులు కాని, తెలుగు పండిట్సు పోస్టులు కాని ఇతర ఖాళీలు అన్నీ ఈ సెప్టెంబరు నెలాఖరులోగా పూర్తి చేయాలని ప్రభుత్వ ఉద్దేశం. ఈ బాన్ మేము పెట్టింది కాదు, ఇదివరకటి నుంచి ఉంది. కొత్తగా మేము

ఇంటర్‌డ్యూస్ చేసింది ఏమీలేదని మనవి చేస్తున్నాను. ఈ హౌసు అయిన తర్వాత దానిని గురించి ఆలోచన ఉందని మనవిచేస్తున్నాను. శ్రీ కిమిన్ గారు మాట్లాడుతూ హ్యామ్‌లెట్సుకు సీటివ్వడం కలుగజేయాలని, గ్రామ సభల విషయంలో ఎంక రేజి చేయాలని సూచించారు. గతంలో 250 మంది జనాభా ఉన్న పరిదేశాలకు సీటివ్వాలని ఉంటే ఆ విధంగా కాకుండా 100 జనాభా ఉన్నప్పటికి తప్పకుండా సీటివ్వాలని కల్పించాలని ఈ సంవత్సరం 40 కోట్లు అనంగా కేటాయించడం జరిగింది. ఇప్పటికే 12 కోట్లు కేటాయించడం జరిగింది 100 మంది జనాభా ఉన్న హ్యామ్‌లెట్సుకు కూడా ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చి చేయాలని ఇదివరకే చెప్పడం జరిగింది. సమితి అధ్యక్షులపై కాని జిల్లా పరిషత్ చైర్మన్‌లపైన కాని నోకాన్ఫిడెన్సు మోషను పెట్టే అవకాశం ఉండాలని అన్నారు. 180 రోజులలో గ్రామ సభ జరుపకపోయినా ఎస్.టి., ఎస్. సి. సర్పంచ్‌లకు ఉండే అవకాశం కల్పించాలని అన్నారు. ఈ సూచనను తప్పకుండా రేపు రాబోయే నూతన విధానంలో ఆలోచించడం జరుగుతుంది. శ్రీ రజాబ్ అలీగారు మాట్లాడుతూ గ్రాంట్సు అధికంగా చేయాలని, వాటిని ఆర్థికంగా పటిష్టం చేయాలని సూచించిచారు. దానిని గురించి ఆలోచన చేయడం జరుగుతుంది. సత్తెనపల్లిలో పిడబ్ల్యుఎస్ స్కీము గురించి వారు ఒక సూచన చేసారు. అది ఏ స్టేజిలో ఉందో తెలుసుకొని వారికి తెలపడం జరుగుతుంది. సమితి పరిపాలనలో శాసనసభ్యులకు తగిన ప్రాధినిధ్యం కలిపించాలని జీవులను వాడే అవకాశం కలిగించాలని శ్రీ కాశిరెడ్డిగారు, రవీంద్ర నాయక్ గారు, మోహన రెడ్డిగారు, ఇంకా కొంత మంది గౌరవసభ్యులు సూచించారు. ఇవన్నీ ప్రభుత్వం ఆలోచించాలనే ఉద్దేశంతో ఉంది. విలైనంతవరకు ఘర్షణ లేకుండా అనధికారులను, శాసన సభ్యులను అందరిని కలుపుకొని పోవాలని ఆలోచించడం జరుగుతుంది. శ్రీ కె. వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న త్రీ టైర్ సిస్టం బాగానే ఉంది, దీనిని పటిష్టం చేసి ఎక్కువ అధికారాలు ఇస్తే బాగుంటుందని చెప్పారు. రెస్టోరేషన్ మెయిన్‌టెనెన్సు గ్రాంట్సు మైనర్ ఇరిగేషనుకు పెంచాలని కూడా వారు చెప్పారు. మైనర్ ఇరిగేషను విషయంలో కావలసిన గ్రాంట్సు ఇప్పటికే పెంచడం జరిగింది. త్రీ టైర్ సిస్టం బాగానే ఉందని అంటున్నారు కాని ఏ విధంగా పని చేయించాలో దానికి ఆలోచన చేయడానికి నూతన విధానాన్ని ఆలోచిస్తున్నాము నిపుణుల సిఫార్సులు చాలా ఉన్నాయి. వాటిని పరిశీలిస్తున్నారు. నూతన విధానం ఏవిధంగా ఉంటే విమర్శలకు గురికాకుండా ఉంటుంది. ఈ సంస్థలు పని బాగా చేయగలుగుతాయనే ఉద్దేశంతో సమాలోచనలు జరుగుతున్నాయి. ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది, సభ ముందు ఉంచుతామని మనవిచేస్తున్నాను. తుంగతుర్తి పిడబ్లుఎస్ స్కీమును త్వరగా మంజూరు చేయించాలని చెప్పారు. పిడబ్లుఎస్ స్కీములకు ఎక్కువగా నిధులు కేటాయించడం జరిగింది కనుక కొత్తగా ఇబ్బంది ఉండకపోవచ్చును. తుంగతుర్తి అయితే 10 లక్షల లోపు వస్తున్నది కనుక జిల్లా పరిషత్ చేసుకునే

అధికారం ఉంది. గతంలో ఒక లక్ష వరకు శాంక్షను చేసే అధికారం సమితులకు, జిల్లా పరిషత్‌లకు ఉంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 10 లక్షల వరకు ఉన్న వర్క్స్ అన్ని జిల్లా పరిషత్ లెవెల్‌లో చేసుకోవచ్చునని జి.ఒ. ఇస్యూ చేయడం జరిగింది. అదేవిధంగా పిడబ్ల్యుఎస్ స్కీములు వచ్చేప్పటికి 4 వేల రూపాయల పైబడిన వాటికి కాంట్రిబ్యూషను కట్టాలనే నిబంధనను సడలించి 10 వేల వరకు ఆదాయం వున్న గ్రామ పంచాయతీలకు కూడా ఈ నిబంధన నుంచి మినహాయించి సబ్సిడీ లేకుండా పిడబ్లుఎస్ స్కీమ్స్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయము తీసుకున్నది. అటువంటి అభ్యుదయ కార్యక్రమాలు ఎన్నో చేయడం జరిగింది. డిఎస్‌పిలు 1981 నుండి డిఫంక్టు అయి ఉంటే ఇప్పుడు వాటిని పునరుద్ధరించడం జరిగింది. విద్యాలయాలలో ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థులుంటే ఎలాగని చెప్పి టీచర్స్ సెలక్షను కోసం డిఎస్‌సి లను పునరుద్ధరించి ఆ కార్యక్రమం తీసుకోబడింది. ఈ ఎలక్షన్స్ కోసము అని కార్యక్రమము తీసుకోబడ్డది. 7-00 p. m.
ఈ మాదిరిగానే ఇంకా మిగతా పెద్దలు కూడా కోటేశ్వరరావు గారు కూడా మాట్లాడుతూ, వారికి చాల అనుభవము ఉంది; పంచాయతీరాజ్ వ్యవస్థలో అన్ని కమిటీలలో కూడా వారు సభ్యులు చాచాపుగా, వారు ఎన్నో సూచనలు చేసినారు. వాటి అన్నిటిని కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని అక్కడ రెస్టోరేషన్ గ్రాంటు కానివ్వండి టీచర్స్ విషయంలో కానియ్యండి ఎడ్యుకేషన్ విషయంలో కానియ్యండి తరువాత ఇతరతాగి అన్ని విషయాలలో కూడా సభ్యులందరు చేసిన సూచనలను దృష్టిలో పెట్టుకుని ఈ సంస్థలను పటిష్టవంతముగా పని చేయించిన నాడే గ్రామీణ భారతంలో మార్పువస్తుందని గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరగ గలుగుతాయి అని, త్వరితగతిని అమలులోనికి వస్తాయిఅనే ఉద్దేశం తోనే ఈ సూచనలు అన్నీ తీసుకుని గ్రాంట్లు మొత్తం గత సంవత్సరం కంటే ఎన్నో రెట్లు ఎత్తు గ్రాంట్సు పెంచడం జరిగింది ఇంకా ఆదనంగా షది కోట్ల రూపాయిలు ఎన్.ఆర్.ఇ.పి. క్రింద కేంద్ర ప్రభుత్వం నుంచి తేవడానికి కూడా కృషి జరుగుతూ ఉన్నది బహుశ వస్తుందని ఆశ కూడా ఉన్నది కనుక ఈ సభ్యులందరు వారు వారి సూచనలు ఇచ్చి సహకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ పంచాయతీరాజ్ యొక్క కట్ మోషన్సు అన్ని ఉప సంహరించుకుని ఈ మొత్తం డిమాండు గ్రాంటును 94 కోట్ల 48 లక్షల 44 వేల రూపాయల గ్రాంటును మంజూరు ఇవ్వవలసిందిగా సభను కోరుతూ ఉన్నాను.

శ్రీ పి. కోటేశ్వరరావు:—ఈ సమితులకు ఎలక్షన్సు పెడతారా లేదా ? మైనర్ ఇరిగేషన్ మెంటెనెన్సు గ్రాంటు 9 రూపాయలు కాదు కనీసం 29 రూపాయలు ఇవ్వాలి అనే విషయాన్ని చెప్పాను. గత ప్రభుత్వం కూడా ఒక నిర్ణయం తీసుకుంది. మరల 9 రూపాయలకే వచ్చారు. 9 రూపాయలతో మెంటెనెన్సు జరగదు అని చెప్పాను. వారు జనరల్‌గా గ్రాంటు పెంచాము అన్నారు. అసలు మెంటెనెన్సు గ్రాంటు 20 రూపాయలు కాడికి పెంచుతారా లేదా ?

(శ్రీ కె. రామచంద్రి రావు :— ఇప్పుడు 9 రూపాయలు ఉన్న మాట వాస్తవమే. దానిని పెంచడానికి ప్రభుత్వం పరిశీలన చేస్తూ ఉంది. పెంచుతామని చెబుతున్నాను. సమితి ఎలక్షన్ల విషయంలో నవంబరు దాకా వాయిదా వేయడం జరిగింది. కొన్ని జాగాలలో వోటర్ల లిస్టులు కాలేదు, సాంకేతిక కారణం వల్లనే వాయిదాలు వేయడం జరిగింది. నవంబరు తరువాత జరిపించాలి అనే మా ఉద్దేశం.

(శ్రీ పి. కోటేశ్వరరావు :—నవంబరులో జరుపుతారా?

(శ్రీ కె. రామచంద్రరావు :—వోటర్ల లిస్టు పూర్తి కాగానే జరపాలి అనేది ప్రభుత్వ ఉద్దేశం.

(శ్రీ పి. కోటేశ్వరరావు :—అధ్యక్షా, ఒక చిన్న సూచన. మంత్రి వర్యులు ఈ సిస్టమ్ అందరు కూడా సరిగా పని చేయడం లేదనేటటువంటి అసంతృప్తి వ్యక్తం చేశారు అందువల్ల ఈ కమిటీ రిపోర్టులు అవి అన్నీ కూడా చూసి త్రిస్థాయి సిస్టమా, టు టైర్ల సిస్టమా, పోరు టైరు సిస్టమా అనేటటువంటి ఆలోచన తరువాత ప్రభుత్వం పరిశీలన చేస్తుంది అన్నారు. నేను అనుకున్నది, నేను అర్థము చేసుకున్నది, ఏ సభ్యుడు కూడా ఈ సిస్టమ్ బాగుండ లేదు కాబట్టి ఈ పని చేయడం లేదు అని ఎవరూ చెప్పలేదు. సిస్టమ్ బాగానే ఉంది. ఆ సిస్టమ్ తగిన విధంగా ప్రభుత్వం వారికి ప్రోత్సాహం ఇవ్వలేదు, పని చేయనివ్వడం లేదు, ఆర్థిక వనరులు ఇచ్చి అధికారాలు ఇవడంలేదు అనే విషయం చాలామంది సభ్యులు వ్యక్తం చేసినటువంటి అభిప్రాయం. అంతే గాని ఈ ఉన్నటువంటి సిస్టమ్ సరిగా పని చేయడంలేదు అనే అభిప్రాయం, సిస్టమ్ బాగుండ లేదు అనే అభిప్రాయం మాత్రం ఎవరూ చెప్పలేదు. అది మంత్రిగారు నోటు చేసుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ కె. రామచంద్రరావు :—అధ్యక్షా, సిస్టమ్ అంటే ఇప్పుడు సమితి ప్రెసిడెంటు క్రింద కానియండి, చైర్మన్ క్రింద కానీయండి మొత్తం ఎడ్మిని స్ట్రేటివ్‌గా ఆఫీసర్లు లేరు కాబట్టి సోషల్ వెల్ఫేరు తీసివేయబడ్డది. ఎడ్యుకేషన్ తీసివేయబడ్డది అట్లా అన్నీ చెబుతూనే ఉన్నారు. కాని చెబుతూ సిస్టమ్ బాగా లేదు అని సభ్యుని అభిప్రాయం కాదు అని అంటే నేను ఏమి చెప్పను? అది మీరే గమనించాలి, అధ్యక్షా, దీంట్లో మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ ఉద్దేశం, వీటిని పటిష్టవంతంగా పని చేయించాలి అనేది ప్రభుత్వంయొక్క లక్ష్యము. దానికి మార్గం ఏమిటి అనేది అన్వేషణలో ఉన్నది, ఇప్పటికే కొన్ని కమిటీలు ఉన్నాయి. వారు కూడా అలాంటి కమిటీలో సభ్యులుగా ఉన్నారు. అనుభవజ్ఞులు వారు. వీరందరి సలహాలు తీసుకుని ఇంకా అదనంగా కొన్ని సలహాలు ఏవైనా రాగలిగితే కోర్డికరించుకొని ఒక నూతన స్వరూపాన్ని ఇవ్వాలి అనేది ప్రభుత్వ ఉద్దేశం తప్ప మరింకేమీ కాదు. ఇక నుంచి పంచాయతీ సంస్థలను బాగా పని చేయించాలి అన్నదే ప్రభుత్వం యొక్క ఏకైక లక్ష్యము.

(శ్రీ) పి. కోటేశ్వరరావు :—మంత్రివర్యులు చెప్పినది వాస్తవం. ఇతర డిపార్టుమెంటులు అన్నిటిని కూడా అందులోనుంచి తీసివేశారు అంటున్నారు. అది యదార్థమే. సిస్టమ్ అంటే ఈ డిపార్టుమెంటునుంచి తీసివేశారు అని కాదు. గతంలో 1959 నుంచి 72 వరకు ఏ యే డిపార్టుమెంటులు ఉన్నాయో అవి అన్నీ కూడా ఉంచండి. ఈ పంచాయతీ, ఈ మండలి, ఈ జిల్లా పరిషత్తులు సిస్టమ్ అనే త్రిశైరు సిస్టమ్ గానే ఉంచి వాటికి ప్రత్యేక అధికారాలు గతములో ఏ విధంగా అయితే ఇచ్చారో వాయకులు ఆ విధంగా ఇచ్చే పని చేయించాలి అనేటటువంటి కోరిక తప్పితే ఇప్పుడు అసలు ఉన్న సిస్టాన్ని మార్చమని అనడంలేదు. ఒరిజినల్‌గా ఉన్నటువంటి 1959లో బలవంతరాయి మెహతా కమిటీ ప్రకారం ఏ సిస్టమ్ అయితే వచ్చిందో ఏ విధంగా అయితే పని చెసినాయో ఆ పని చేసినప్పుడు ఎన్ని కార్యక్రమాలు గ్రామాలలో జరిగినాయో అవి అన్నీ కూడా దృష్టిలో ఉంచుకున్నప్పుడు ఆ విధంగా తీసుకురమ్మని కోరుతున్నాము గాని సిస్టాన్ని మార్చమని చెప్పడంలేదు.

(శ్రీ) కె. రామచంద్రరావు :—ఇప్పుడు సిస్టాన్ని మార్చుతున్నామనికూడా నేను చెప్పడంలేదు కదా, అధ్యక్షా. పరిశీలన చేస్తున్నాము. అంతే తప్ప ఈ సిస్టమ్ మారిపోయింది ఈ స్వరూపములో ఉంది అని నేను చెప్పడంలేదు. ఆ నిర్ణయానికి వచ్చిన తరువాత సభ ముందు ఉంచడం జరుగుతుంది. అప్పుడు సభ వారు అభిప్రాయాలు చెప్పవచ్చు. అంతకు మించి ఇప్పుడు సిస్టమ్ మారుస్తామని నేను అనలేదు.

(శ్రీ) కె. వెంకటేశ్వరరావు :—ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా ఒక వేళ వ్యవస్థాగతమైన మార్పులు ప్రవేశ పెట్టే ఆలోచనే ప్రభుత్వానికి ఉంటే ఈ మార్పులు తీసుకు వచ్చే సందర్భంలో ఎక్స్‌పీరియన్స్ ఉన్న లెజిస్లేటర్సు యొక్క ఇన్‌వాల్వ్‌మెంటు ఏమైనా ఉంటుందా? లేదా, 2. త్రీశైలం ప్రోజెక్టు ఏరియాలో బ్యాక్ వాటర్సు వచ్చినందుకు సబ్ మెర్జి అయిన గ్రామాలు వంద వరకు ఉన్నాయి. ఆ సబ్ మెర్జి అయిన గ్రామాలకు మారుగా కొత్త సెటిల్‌మెంట్సు ఈవాడు ఉద్భవించినాయి. ఈ కొత్త సెటిల్‌మెంట్సుకి పెపర్‌టు జూరిసిడిక్షన్ ఫిక్సు చేసి గ్రామ పంచాయతీ ఏరియా నోటిఫై చేసే పరిస్థితి ఇంతవరకు రాలేదు. వాటిని నోటిఫై చేసి ఎలక్షన్సు జరిపించే ఉద్దేశంతో ఉన్నారా? ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

(శ్రీ) కె. రామచందర్‌రావు:— ఆ ముంపు గ్రామాలు క్రొత్తగా సెటిల్‌మెంట్సు వాటి గురించి ఒక రిప్రజెంటేషను ప్రభుత్వానికి అందింది. అవి నోటిఫై చేసి ఎలక్షన్సు పెట్టాలి అనేది ప్రభుత్వ ఆలోచనలో ఉంది.

(శ్రీ) కె. వెంకటేశ్వరరావు:— మొదట అడిగిన దానికి చెప్పలేదు. లెజిస్లేటర్సు ఇన్‌వాల్వ్‌మెంటు లేకుండా మార్పులు తేదలచుకున్నారా?

(శ్రీ) కె. రామచంద్రరావు:— నిర్ణయానికి వచ్చిన తరువాత అది సభ ముందు ఉంచడానికి ఆలోచన జరుగుతుంది, అధ్యక్షా.

(శ్రీ వై. రామకృష్ణుడు:— అధ్యక్షా, ఈ హౌసింగు ప్రోబ్లెమ్ అనేది యూనివర్సల్‌గా వస్తూ ఉంది. మరి ఈ ప్రోబ్లెమ్ కూడా నుంచి సిటీస్‌కి ఎక్కువ జనం రావడం వల్ల ఇతర ఇండస్ట్రీయల్‌గా ఎక్కువ డెవలప్ కావడం వల్ల అర్బనైజేషన్ అనేది ఎక్కువ అవడం వల్ల కూడా ఈ హౌసింగు ప్రోబ్లెమ్ ఎక్కువగా ఉంది. మరి ఈ ప్రోబ్లెమ్‌ని సాల్వ్ చేసే విధంగా నాలుగు స్కీమ్స్ డిపార్టుమెంటు కూడా తయారు చేయడం జరిగింది. ఇ.డబ్ల్యు.ఎస్. ఎకనామిక్ల్ వీకర్ సెక్షన్స్ వారికి ఒక స్కీము, అదే విధంగా లో క్లాస్ ఇన్‌కం గ్రూప్‌కి మిడిల్ క్లాస్ ఇన్‌కం గ్రూప్‌కి హై క్లాస్ ఇన్‌కం గ్రూప్‌కి నాలుగు విధాలుగా చేసి ఈస్కీమునికూడా ప్రవేశ పెట్టడం జరిగింది. దీని మూలంగా ఈ హౌసింగు ప్రోబ్లెమ్ కొంతవరకు సాల్వ్ చేయడానికి ప్రభుత్వం తలపెట్టిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ హౌసెస్ కట్టె విధానం కొన్ని కొన్ని ఏజన్సీలు కూడా ప్రభుత్వం యేర్పాటు చేయడం జరిగింది. దాదాపు ఏడు ఏజన్సీల వరకు ప్రభుత్వం తలపెట్టిందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. దీంట్లో ముఖ్యంగా హౌసింగు బోర్డు ఇంపార్టెంటు అయింది. ఈ హౌసింగు బోర్డు మీద కూడా గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో కామెంట్సు కూడా చేయడం జరిగింది, ఎన్నో ఇర్రిగ్యులారిటీసు జరిగాయని. మరి ఈ హౌసింగు బోర్డు 1970వ సంవత్సరం వరకు ఈ ట్విన్ సిటీస్ కే పరిమితం అయి ఉండేది. 1970 తరువాత రాష్ట్రీ వ్యాప్తముగా దీనిని అప్లయి చేయడం కూడా జరిగిందని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఈ హౌసింగు బోర్డుకి 16 డివిజన్సు క్రింద, రీజినల్ డివిజన్సు క్రింద డివైడు చేయడం దానికి రీజినల్ ఆఫీసరుని కూడా పెట్టడం జరిగింది. మరి దీనిని ఈ విధంగా అమలు జరుపుతూ హౌసింగు ప్రోబ్లెమ్ ఉన్న చోట హౌసింగు ప్రోబ్లెమ్ లేకుండా చేయాలి అనే ప్రభుత్వ ఉద్దేశంతో తలపెట్టిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను. ఇప్పటివరకు ఈ హౌసింగు బోర్డు కన్‌స్ట్రక్టు చేసినవి 22,629 ఇళ్లు. అదే విధంగా ఇంకా 20 వేల 258 హౌసెస్ వేరియస్ స్టేజిస్‌లో ఉండడం జరిగిందని మనవి చేస్తున్నాను. మరి ఈనాడు 83-84వ సంవత్సరంలో 64 స్కీమ్సు ఈ ప్రభుత్వం చేపడుతుంది దానికి దాదాపు 8,569 లక్షలు కూడా హడ్కో వారు లోన్సు ఇవ్వడానికి కూడా సిద్ధముగా ఉన్నారని మనవి చేస్తున్నాను అంతేకాకుండా 83-84 బడ్జెట్ రు. 219 లక్షలు కేటాయించడం కూడా జరిగిందని మనవి చేస్తున్నాను. . మరి ఇక పోతే అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీస్ తీసుకున్నట్లయితే మన రాష్ట్రంలో అంతట 5 అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీస్ ఉన్నాయి. ఆ 5 కాకుండా ఖులీ ఖుతుల్‌పా అని ఓల్డు సిటీలో ఒక అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ ఉందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మరి ఈ అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీస్ ద్వారా కూడా హౌసింగు ప్రోబ్లెమ్స్ అయితేనేమి ఇంటి గ్రెడెడ్ స్లమ్ ఇంప్రూవ్‌మెంటు స్కీము క్రింద అయితేనేమి మరి ఏ విధంగా అయితేనేమి హౌసింగు ప్రోబ్లెమ్ గాని మాష్టరు ప్లాను తయారు చేయడం గాని టవున్ ప్లాను తయారు చేయడం గాని అటువంటి కార్యక్రమం చేయడం జరుగుతుంది.

అంతేకాకుండా యీ వాటర్ సప్లయి చేయడం, సివిక్ ఎమినిటిస్ కూడా 7-10 p.m.
ప్రొవైడ్ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి రూ.862 లక్షలు యీ సంవత్సరంలో కేటాయించడం జరిగింది. అదే విధంగా వైజాగ్ అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి రూ.93 లక్షలు కేటాయించడం జరిగింది. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి రూ.32 లక్షలు కేటాయించడం, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి 43 లక్షలు విజయవాడ గుంటూరు, తెనాలి అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి రూ.76 లక్షలు కేటాయించడం జరిగింది. అంతేకాకుండా కుటీరుతుప్పా అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి రూ.150 లక్షలు యీ బడ్జెటులో శాంక్షన్ చేయడం జరిగింది. ఈ విధంగా యెన్నో సౌకర్యాలు సివిక్ ఎమినిటిస్ అయితేనేమి వాటర్ సప్లయి, డ్రయినేజ్ మెదలైన ఫెసిలిటీస్ అర్బన్ డెవలప్‌మెంటు ద్వారా హుడ్‌సింగ్ బోర్డు ద్వారా రావచ్చును. ఇవన్నీ ఒంటరిగరాలలో అయితేనేమి, మిగతా మున్సిపాలిటీలలో దాదాపు 88 మున్సిపాలిటీలు ఉన్నాయి. మూడు కార్పొరేషన్స్, 8 నోటిఫైడు యెరియాస్ మన రాష్ట్రంలో ఉండడం జరిగింది. వీటి అన్నిటికీ నిత్యావసర సమస్యలను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా, తర్వాత కార్పొరేషన్ ద్వారా గవర్నమెంటు ద్వారా సాల్వ్ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. బడ్జెటు డిస్కషన్‌లో కొంతమంది సభ్యులు మాట్లాడుతూ కొన్ని సమస్యలు తీసుకురావడం జరిగింది. దీనికి సమాధానంగా మొట్టమొదట శ్రీ డి. సత్యనారాయణగారు, మాట్లాడుతూ యీ నిజామాబాదు మున్సిపాలిటీలో డబుల్ నెంబరు వార్డు ఉందని దానిని తొలగిస్తే బాగుంటుందని మనవిచేశారు. దేనికయినా రిజర్వేషను చేసేటప్పుడు 50 పర్సంటు లోపు ఉంటే అది రిజర్వేషన్ చేయడం జరుగుతుంది: 50 పర్సంటు దాటిన తర్వాత రిజర్వేషను అంటూ ఉండదు. జనరల్ సీటుగా డిక్లేర్ చేయడం జరుగుతుంది. ఈ డబుల్ నెంబరు వార్డు గురించి ఆలోచించి తప్పకుండా దానిని తీసివేయడానికి తగిన చర్య తీసుకుంటాము, ఆదేవిధంగా శ్రీమతి మల్లు స్వరాజ్యంగారు పాల్వంచ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా చేయాలని కోరడం జరిగింది దానిని గురించి ఖమ్మం జిల్లా కలక్టరుకు దాని యొక్క వివరాలు పంపించవలసిందిగా కోరడం జరిగింది. ఆ వివరాలు వచ్చిన తర్వాత ప్రభుత్వం పరిశీలించి తప్పకుండా చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా శ్రీమతి మల్లు స్వరాజ్యం గారు మాట్లాడుతూ ఖమ్మం వాటర్ సప్లయి యింప్లిమెంటేషన్ యేమి అన్నారు. దానికి రూ. 21,60,000 లు శాంక్షన్ చేయడం జరిగింది. దానికి కొండర్స్ పిలవడం జరిగింది. ఈ కొండర్స్ కొద్దిగా ఎక్సెస్ ఎమౌంట్ కావడం వల్ల వాటిని రిజక్టు చేయడం జరిగింది. మరల కొండర్స్ పిలిచి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా శ్రీమతి మల్లు స్వరాజ్యం గారు మాట్లాడుతూ ఎల్లందు గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా మార్చాలని రిక్వెస్ట్ చేసినారు. అది యింకా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దానిని పూర్తిగా పరిశీలించి

మున్సిపాలిటీగా చేసేది లేనిది ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకుంటుంది. అదే విధంగా (శ్రీ) డి. సత్యనారాయణగారు ఈ లేఔట్స్ అప్రూవల్ గురించి మున్సిపాలిటీలే టౌన్ ప్లానింగ్ లేఔట్ అప్రూవల్ చేస్తే బాగుంటుందని ప్రస్తావించినారు. మున్సిపాలిటీస్ అనేది యిం ప్లిమెంటుకు ఏజన్సీస్, టౌన్ ప్లానింగ్ అనేది ప్లానింగ్ ఏజన్సీలు. కాబట్టి యీ వర్క్ ఆ డిపార్టుమెంటు చేస్తే బాగుంటుందని, యీ విధంగా టౌన్ ప్లానింగు ఏజన్సీస్‌కు యీ లేఔట్స్ అప్రూవల్ యిస్తడం జరిగింది. అదేవిధంగా (శ్రీ) డి. సత్యనారాయణగారు అప్రూవల్ యివ్వడం జరిగింది. అదేవిధంగా (శ్రీ) డి. సత్యనారాయణగారు నిజామాబాద్ వాలర్ సప్లయి గురించి యేమయిందని అన్నారు. ఈ స్కీము గురించి రూ. 180 లక్షలు కలక్షన్ అయిం.. ఈ కలక్షన్ అయిన స్కీము యీ రూ. 180 లక్షలలో యిప్పటివరకు రూ. 80 లక్షలు రిలీజ్ చేయడం జరిగింది. సాధ్యమయినంత త్వరలోనే యీ స్కీము కూడా పూర్తి చేయడం జరుగుతుంది. దీనికి మిగిలిన మొత్తం గురించి ఎల్. ఐ. సి వారికి లోన్ గురించి వ్రాయడం జరిగింది. (శ్రీ) జైపాల్‌రెడ్డిగారు హవుసింగ్ స్కీము గురించి అడిగినారు, ఈ హవుసింగ్ స్కీము రెండు యేరియాలలో తప్ప మిగిలిన యేరియాలలో విజయవాడలో అన్ని హవుసింగ్ స్కీము పూర్తి అయివాయని మనవిచేస్తున్నాను. యిరుపురం, పిట్టింగుల పేట యీ రెండు యేరియాలలో యిరుపురం యేరియాలో హవుసింగ్ బోర్డు కాలనీ ఆగిపోయిందని వారు మనవిచేసినారు. ఎందుచేతనంటే కెనరా బ్యాంకు దానికి ఫైనాన్స్ చేస్తోంది. ఈ కెనరా బ్యాంకు సరిగా ఫైనాన్స్ చేయడం అపివేయడం వల్ల దానిని గురించి కెనరా బ్యాంకుకు గవర్నమెంటు లెటరు వ్రాయడం, ఒకవేళ కెనరా బ్యాంకు ఫైనాన్స్ చేయకపోతే స్టేట్ బ్యాంకు వారిని అడిగి ఆ కాలనీని పూర్తి చేయడం జరుగుతుంది. అదేవిధంగా పిట్టింగుల పేటలో హవుసింగు స్కీము మధ్యలో నిలిపివేశారన్నారు ఆ పట్టింగుల పేట సైబరింగ్ లేండ్ ఓనర్ యీ సూట్ కోర్టులో ఫైలు చేయడం జరిగింది. ఈ సూట్ తేలేవరకు దానిని లేకప్ చేయడం జరగదని, ఆ సూట్ ఫైనలైజ్ అయిన తర్వాత యీ హవుసింగ్ స్కీము తప్పకుండ పూర్తి చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా (శ్రీ) రజబాలీగారు మాట్లాడుతూ విజయవాడ సివరేజ్ స్కీము గురించి ప్రస్తావించినారు. విజయవాడ సివరేజ్ చాలావరకు ఫేజ్ యీ స్టేజ్‌లో కవర్ చేయడం జరిగింది. ఈ విధంగా యీ స్టేజ్‌లో కొంత భాగం అదేవిధంగా సెకండ్ స్టేజ్‌లో కొంత భాగం పూర్తి చేసే ఉద్దేశ్యంతో రూ. 14 కోట్లకు గవర్నమెంటుకు సబ్‌మిట్ చేయడం జరిగింది. దానిని కూడా త్వరలో చేపడతామని మనవిచేస్తున్నాను, అట్లాగే రజబాలీగారు విశాఖపట్టణంలో సివరేజి స్కీము గురించి ప్రస్తావించినారు. దానికి రూ. 14 కోట్లు చాలావు ఖర్చు అవుతుంది. ఈ రూ. 14 కోట్లతో బ్లాక్ 4 మరియు 5 తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా వరంగల్లు సివరేజి స్కీము గురించి కూడా ప్రస్తావించడం జరిగింది. దాని విషయం లోకాట్ వెల్‌ఫేర్ స్కీము

ఇంప్లిమెంటేషన్‌లో ఉంది. దానికి రూ. 113 లక్షల 96 వేలు ఖర్చు అవుతుంది. అదేవిధంగా వరంగల్లు వాటర్ సప్లయి స్కీములో కాకతీయ కెనాల్ నుంచి వాటర్ తీసుకురావడం జరుగుతుంది. దానిని రూ. 6 22 వేలు యింప్లిమెంటేషనులో ఉందని మనవిచేస్తున్నాను. జంటనగరాల గురించి చాలామంది సభ్యులు, జంటనగరాలకు సంబంధించిన ఎం. ఎల్. ఏలు ప్రస్తావించడం జరిగింది. దీనిని గురించి ముఖ్యంగా శ్రీ కిషన్‌రావుగారు మాట్లాడుతూ యీ పర్మనెంటు సోర్సెస్ గోదావరి నుంచి శ్రీశైలం నుంచి చేస్తే బాగుంటుందని సూచనలు చేసినారు. ఈ రెండు స్కీమ్స్ ప్రపోజల్‌లో ఉన్నాయి. ఈ రెండు స్కీమ్స్ యిన్వెస్టిగేషన్ జరుగుతుంది. ఒకటి లోయర్ మానేరు డామ్‌కు దాదాపు రూ. 620 కోట్లు ఖర్చు అవుతుంది. అదేవిధంగా యీ కృష్ణా వాటర్ సోమశిల గ్రాజక్టు దగ్గర రూ. 576 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ విధంగా యిన్వెస్టిగేషన్ చేసి రిపోర్టు కూడా పంపించడం జరిగింది. వీటి గురించి గవర్నమెంటు సాధ్యమైనంత త్వరలో చర్య తీసుకుంటుందని మనవిచేస్తున్నాను. అదేవిధంగా డిసిల్టింగ్ మంజీరాలో చేయడం కష్టం. ఎందుచేతనంటే మొత్తం యేరియా అంతా సిల్ట్ అయి ఉంది కాబట్టి ఆ సిల్ట్ తీయడం చాలా కాస్ట్లీ అవుతుంది. ఆ సిల్ట్ తీయడం కూడా కష్టం కనుక ఆ సిల్టింగ్ తీసే ప్రపోజల్ యిప్పుడేమీ లేదు. కాకపోతే పంపింగ్ స్టేషను దగ్గర మాత్రం డిసిల్టింగ్ చేయడం జరుగుతుంది. రూ. 10 లక్షలు ఎస్టిమేట్ చేయడం జరిగింది. దీనిని గురించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అంతేకాకుండా యీ గోదావరి దగ్గర నుంచి కృష్ణా దగ్గర నుంచి పర్మనెంటు సోర్సెస్ చాలా సంవత్సరాలు పడుతుంది. ప్రస్తుతం సింగూర్ కనస్ట్రక్షన్‌లో ఉంది. ఈ సింగూర్ దగ్గర నుంచి యిప్పుడు లెంపరరీగా యీ కాపర్ డామ్ ద్వారా దాదాపు రూ. 10 లక్షలు ఖర్చు పెట్టి మన జంటనగరాలకు వాటరు మంజీరాను తీసుకురావాలనే ప్రపోజలు ఉంది. దీనిని సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయడం జరుగుతుంది. అదేవిధంగా నరేంద్రగారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉన్న సూర్య స్కీము గురించి అర్బన్ డెవలప్‌మెంటులో ఉన్న వాటి గురించి మాట్లాడడం జరిగింది. దానిని 11-30 a.m.
గురించి దాదాపు సివరేజి స్కీము బాగుపడాలనే ఉద్దేశ్యంతో యీ లో కాస్ట్ శానిటరీ సిస్టమ్ స్టేట్‌లో పెట్టడం జరిగింది దాదాపు 20 టౌన్స్ సెలక్ట్ చేసి ఆ 20 టౌన్స్‌ను చేయాలని ప్రభుత్వం తలపెట్టింది. దీనికి యీ బడ్జెట్‌లో రూ. 70 లక్షల వరకు ప్రపోజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా యీ లో కాస్ట్ సేనిటరీ సిస్టం తాడేపల్లిగూడెం, ఏలూరు, వరంగల్లులో ప్రవేశపెట్టడం జరిగింది. అదేవిధంగా శ్రీ కె. వెంకటేశ్వరరావుగారు రింగ్‌రోడ్స్ గురించి మాట్లాడడం జరిగింది. ఈ రింగ్ రోడ్స్ యీ 1985 సంవత్సరం నాటికి పూర్తి చేస్తారని మనవిచేస్తున్నాను. శ్రీ కె. వెంకటేశ్వరరావుగారు మరొక సబ్జక్ట్ మీద మాట్లాడుతూ యీ దోమల బెడద యెక్కువగా ఉంది. యీ దోమల బెడదను నిర్మూలించాలంటే వెట్ కల్టివేషను కూడా బేన్ చేయాలని ప్రస్తావించడం

జరిగింది. వెట్ కల్టివేషన్‌వల్ల వస్తున్నట్లుంది. దాన్ని బ్యాన్ చేయాలనే దీనిపైన
7-20 p. m. అ ఒక బిల్లును కూడా త్వరలో అసెంబ్లీ ముందు తాబోతున్నది. పిట్టింగ్ అఫ్ కాటల్ గురించి ప్రస్తావించారు, ఇది పరిశీలనలో వుంది. త్వరలో తగిన చర్య తీసుకొంటాము. సలావుద్దీన్ వైస్ సి గారు మాట్లాడుతూ, డెయినేజి వాటరుతో తాగిను నీరు మిక్స్ అవుతున్నదని అన్నారు. దాని కోసం 61 స్కీములు తీసుకోవడం జరిగింది. వాటిల్లో అప్పుడే 46 స్కీములు పూర్తి చేశాము. పైపులు పాడవడం వల్ల కూడా ఇది వస్తున్నదనేది వుంది. పైపులను కూడా రిప్లేస్ చేస్తాము. ఖులీ కుతుబ్‌షా అర్బన్ డెవలెప్‌మెంట్ అథారిటీ ఏర్పడగా, 27 లొకాలిటీస్‌ను ఐడెంటిఫయి చేశాము. అవి ఎలెక్ట్రిసిటీకి సంబంధించింది. సలావుద్దీన్ వైవసీ గారు పాత బస్తీలో కరెంటు బాగా లేదని అన్నారు. ఇపుడే చెప్పినట్లు 27 లొకాలిటీస్‌ని ఐడెంటిఫయి చేశాము. 26 ఏరియాలను ఎలక్ట్రిఫయి కూడా చేశాము. మిగతా ఒక ఏరియా గురించి కోర్టులో స్టే వుంది. అది వెకెట్ అవుతేనేగాని, ఎలక్ట్రిఫయి చేయడానికి వీలుండదు. వువైసీగారు, ఇతర మెంబర్లు కలసి, జంటనగరాలలో రోడ్లు సరిగ్గా లేవని అన్నారు. దీని విషయంలో 18 లక్షల, 86 వేల రూపాయలు పాత వర్క్స్ పూర్తి చేయటానికి మంజూరు చేశాము. మిగతా రోడ్లకు కూడా 40 లక్షలు ప్రభుత్వము మంజూరు చేసింది. రెయినీ సీజను అయిపోయిన తరువాత రోడ్లన్నీ బాగు చేస్తాము. డెయినేజి గురించి చాలా మంది ప్రస్తావించారు. డెయినేజి ఎక్కడయినా చెడిపోతే డెయినేజి సిస్టం ప్రకారం బాగుచేయటానికి స్క్వాడును పెట్టడం జరుగుతోంది. ఎమర్జెన్సీ కేసులు కూడా ఈ స్క్వాడ్ చూస్తుంది. ఎపుడయినా డెయినేజివల్ల పబ్లిక్‌కు ఇన్‌కన్వీనియెంట్ ఏర్పడినప్పుడు, నైట్ 8 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు వారిని ఉపయోగించుటకొరకు టెలిఫోన్ నెంబర్లతో సహా యివ్వడం జరిగింది. వెంటనే ఆ స్క్వాట్ ఆ స్పాటుకు వచ్చి బ్లాక్‌ను తీయడం జరుగుతోంది. అండర్ గ్రౌండ్ స్యూయేజ్ స్కీము కింద 70 కోట్ల గాంటులో, 81 లక్షలు సంవత్సరములో యివ్వడం జరిగింది. దీని విషయంలో ఇపుడు కోర్టులో స్టే వుండడంవల్ల ఎస్.ఎస్.ఐ. యూనిట్ వారు 18 అడుగుల సైజుగల పైపులను మేము సప్లయి చేస్తామని అడిగారు. అయితే ప్రభుత్వము, వారు సప్లయి చేయగలరా లేరా అని ఆలోచన చేసే సమయంలో వాళ్ళు కోర్టుకు వెళ్ళి, మాకు యివ్వాలని వెళ్ళారు. అయితే ఇంప్లిమెంటేషన్ లేదు. రూ. 74 కోట్లలో 24 కోట్ల, 80 లక్షలు మంజూరు చేయడం జరిగింది. కోర్టు కేసు తెలిన వెంటనే ప్రభుత్వము త్వరలో చర్య తీసుకొంటుంది. అండర్ గ్రౌండ్ డెయినేజి సిస్టాన్ని ట్విన్ సిటీస్‌లో ఏర్పాటు చేశాము. స్లమ్స్ గురించి మాట్లాడారు. మన రాష్ట్రములో 1770 స్లమ్స్ వున్నాయి. అందులో చాలావరకు 700 స్లమ్స్‌లో పూర్తి ఎమెనిటీస్ ప్రొవైడ్ చేయడం జరిగింది. మిగతా స్లమ్స్ గురించి ఫేస్‌వైజ్‌గా తీసుకొంటాము. మన జంటనగరాలు తీసుకుంటే నరేంద్రగారు చెప్పినట్లు 460 స్లమ్స్ వున్నాయి. ఇప్పటికే కొన్ని స్లమ్స్ తీసుకొన్నాము.

మిగతా స్లమ్స్ కూడా తీసుకొంటామని మనవి చేస్తున్నాను. 83-84 సంవత్సరములో 33 స్లమ్స్‌కుగాను 60 లక్షలు అలొకేట్ చేశాము. మిగతా స్లమ్స్ కూడా వేరే విధంగా ఫండ్ ప్రోగ్రాములో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ క్రింద ఇంప్రూవ్ చేయడం జరుగుతుంది. ఫిటిపు ఓవర్ సీస్ డెవలప్‌మెంటు అథారిటీ కూడా 6 నుండి 8 కోట్ల రూపాయల వరకు ఇన్ ప్రిన్సిపల్ యివ్వడానికి ఒప్పుకున్నారు. దీని ఫలితంగా ఇంట నగరాలలో స్లమ్స్ ఇంప్రూవ్ చేయటానికి వీలుంటుంది.

స్ట్రీట్ లైట్స్, మిగతా సౌకర్యాలు అన్నిటినీ జాగ్రత్తగా పరిశీలించి సాధ్యమైనంతవరకు ప్రభుత్వము అన్ని సౌకర్యాలు కలుగజేస్తుంది. గౌరవ సభ్యులు ప్రవేశపెట్టిన కట్ మోషన్స్‌ని విరమించుకొని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిమాండ్సును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—హైదరాబాదు సిటీలో చాలా ఖర్చు చేసి రోడ్లను వెడల్పు చేశారు. మంచిదే. కాని కరెంటు పోల్స్‌ను మాత్రం మార్చలేదు. మార్చడానికి 25 లక్షల రూపాయలు యిచ్చినా కూడా, పోల్స్‌ను మార్చలేదు. దాని లెక్క చూపడం లేదు. వెళ్ళి అడిగినప్పుడు, వాళ్ళను చేయమని అంటున్నారు, వాళ్ళను వెళ్ళి అడిగితే మునిసిపాలిటీ వాళ్ళను చేయమని అంటున్నారు. ఈ విధంగా ఒకరిమీద ఒకరు నెట్టివేస్తున్నారు. త్వరలో ఈ బాధ్యతను అటు మునిసిపాలిటీకో, లేదా ఎలక్ట్రిసిటీ బోర్డుకో అప్పజెప్పడానికి ప్రయత్నము చేయండి.

మన మునిసిపాలిటీకిగాని, ఎలెక్ట్రిసిటీ బోర్డుకుగాని ఫండ్సు తక్కువగా వుంటాయి. మంచి సిటి అయిన ఆహ్మద్‌బాద్, బొంబాయి వంటి నగరాలలో ఆక్ట్రాయి పన్ను ఎక్కువ వేసి, వారి ఆదాయాన్ని పెంచుకొని ఎమెనిటీస్ ఎక్కువ చేసుకొంటున్నారు. మన మునిసిపాలిటీస్ కూడా అదే విధానాన్ని అనుసరిస్తారా ?

శ్రీ వై. రామకృష్ణుడు :—పోల్స్‌ను షిఫ్ట్ చేసే విషయమై ఇదివరకే డిసిషన్ తీసుకోవడం జరిగింది. దీని క్రింద కూడా రు. 20 లక్షలు యివ్వడం జరిగింది. ఎలెక్ట్రిసిటీ బోర్డుతో మాట్లాడి సాధ్యమైనంత త్వరలో షిఫ్ట్ చేస్తాము. ఆక్ట్రాయి పన్ను పెంచవలెనని, రిసోర్సెస్‌ని పెంచవలెనని అన్నారు. తప్పకుండా ఆ సలహాను ప్రభుత్వము ఆలోచిస్తుంది.

శ్రీ ఎ. నరేంద్ర — కులీ కుతూబ్ షా అర్బన్ డెవలప్ అథారిటీ గురించి మాట్లాడుతూ, కోటి 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు కాని, కులీ కుతూబుషా అర్బన్ డెవలెప్‌మెంట్ అథారిటీ ఇంతవరకు పని చేపట్ట లేదు. రోడ్లు వెడల్పు చేయడం గాని, ఎలెక్ట్రిసిటీ వేయడం గాని చేయలేదు. కాబట్టి స్పెషల్‌గా ఏదయినా కేటాయించడానికి అవకాశముందా? మంత్రి గారు దాని గురించి జవాబు చెప్పాలని కోరుతున్నాను. పెద్ద పెద్ద వీధులలో లైట్లు

వేస్తున్నారు. ఈ లైట్లు వేయడంలో ఎలెక్ట్రిసిటీ బోర్డుకు, మునిసిపాలిటీకి తగాదాలు వస్తున్నాయి. ఈ తగాదాల మూలంగా నగరం అంధకారం అయిపోతున్నది. లైట్లు వేసే బాధ్యతను వారిద్దరిలో ఎవరికో ఒకరికి అప్పగించాలని మనవి చేస్తున్నాను.

7-30 p. m.

శ్రీ వై. రామకృష్ణుడు:— ఈ ఖుల్ కుద్దుసా బోర్డు స్టాట్యూటరీ బాడిగా ఉంది. ఆ బోర్డుకు 1982 లో 25 లక్షలు శాంక్షన్ చేయడం జరిగింది 1982—83 లో 30 లక్షల రూపాయలు, 1983-84 సంవత్సరంలో 150 లక్షల రూపాయలూ శాంక్షన్ చేయడం జరిగింది.

శ్రీ ఏ. నరేంద్ర:— ఈ డబు శాంక్షన్ చేయడం సమస్య కాదు. చాలా యిరుకు సందులు పాత బస్తీలో ఉన్నాయి. ఆ సందులను వైడనింగు చేయడానికి బోగ్గాగారు ఏమి ఉంది? ఆ కార్యక్రమాన్ని ఏ విధంగా పూర్తి చేయగలుగుతారు.

శ్రీ పి. రామస్వామి (మహరాజ్‌గంజ్):—ఎలక్ట్రిసిటీ బోర్డుకు మునిసిపల్ కార్పొరేషన్ హైదరాబాదు వారికి అవినాభావ సంబంధం ఉండడంలేదు కాబట్టి పనులు జరగడంలేదు రోడ్లు వైడనింగు చేసేటపుడు అక్కడ స్థంభాలు తీయడానికి మెటీరియల్ కొత్తది లేవని ఎలక్ట్రిసిటీ బోర్డువారు అంటున్నారు. అందువల్ల యీ పనులు నిర్వహించడం ఒకే డిపార్టుమెంటుకు అప్పచెబుతారా?

శ్రీ సి. హెచ్. సాంబు (చీరాల):— డ్రింకింగు వాటర్ సప్లయి స్కీము పరిశీలం జిల్లా చీరాలలో నిర్మాణం జరుగుతున్నది ఆగిపోయి ఉంది. దానినిపూర్తి చేయడానికి యీ సంవత్సరం ఎంత డబ్బు ఎలాటు చేసారో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. లక్ష్మారెడ్డి (చేవేళ్ల):— హైదరాబాదు నగరంలో గత సంవత్సరం వేసిన రోడ్లు పాడై పోయినాయి. దానికి కారణం ఏమిటి? అట్లా ఎందుకు జరిగిందో తెలుసుకోవడానికి విచారణ సంఘము వేయడానికి మంత్రిగారికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ వై. రామకృష్ణుడు:— ఓల్డ్ సిటీ డెవలప్‌మెంటుకు 150 లక్షల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది. అంతే కాకుండా హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ వారు కూడా ఓల్డ్ సిటీలో కొంత డబ్బు ఖర్చు చేస్తారు. తరువాత రోడ్లు వైడనింగు విషయంలో వస్తున్న యిబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఎలక్ట్రిసిటీ బోర్డువారికి, కార్పొరేషన్ వారికి సమన్వయం కుదిరేలా రెండు డిపార్టుమెంటులవారిని కూర్చోబెట్టి చర్చించి ఆపని ఒకే డిపార్టుమెంటుకు అప్పచెప్పే విషయం పరిశీలన చేస్తానని హామీ యిస్తున్నాను. మిగతా సభ్యులు చెప్పిన అన్ని విషయాలు పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఏ. నరేంద్ర:—ఏ ప్రభుత్వం వచ్చినా, ఏ మంత్రి వచ్చినా ఓల్డ్ సిటీ గురించి నెగ్లక్ట్ చేస్తున్నారు. ఇదివరకు ఉన్న పరిస్థితిలోనే ఓల్డ్ సిటీ యివుడు కూడా ఉంది. దానిని డెవలప్ చేయడానికి స్పెషల్ స్కీములు ఏమైనా

ఉన్నాయా? మంత్రిగారు ఒక కోటి 50 లక్షల రూపాయలు ట్విన్ సిటీకి ఏమి సరిపోతుంది? ప్రత్యేకంగా కేటాయింపులు దాని డెవలప్‌మెంటు కోసం చేయాలి. పైగా యిది రాజధాని నగరం కాబట్టి పాత బస్తీ డెవలప్‌మెంటు చాలా అవసరం. ఇపుడు బడ్జెటు కేటాయింపులు అయిన తరువాత ఏమి చేస్తారు? తరువాత రోడ్ల వైడనింగు, డ్రయినేజ్ పనులు పూర్తి కావాలంటే వార్ పుటింగ్ స్టెప్స్ తీసుకోవాలి.

శ్రీ వై. రామకృష్ణుడు:—ట్విన్ సిటీ గురించి కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాము. రోడ్ల వైడనింగు కొరకు స్పెషల్ స్కీమ్స్ వేసి పనులు పూర్తి చేస్తాము. ఇపుడు వర్షాకాలం కాబట్టి పనులు జరగడం లేదు. ఈ సీజను అయిన తరువాత రోడ్లు రిపైర్స్ చేయడం జరుగుతుంది.

Sri Raju:—There has been a constant demand for 10% discretionary quota in the Housing Board. What is the present Government's thinking in this regard?

శ్రీ వై. రామకృష్ణుడు:—హౌసింగు బోర్డుకు ఉన్న యీ 10 శాతం డిస్క్రిషనరీ కోటా ప్రభుత్వం పెట్టింది. తరువాత దాని ఇంప్లిమెంటేషన్ పైములో క్రిందటి ప్రభుత్వం అలెయన్స్‌లో పెట్టింది. ఆ కోటా ఉంచడమా, తీసివేయడమా అనేది ఆలోచన చేసి త్వరలో సభవారికి తెలియజేస్తాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:—రాజమండ్రి పట్టానికి గోదావరి నది దగ్గరగా ఉన్నా మంచి నీటి యిబ్బంది ఉంది. మా పట్టణానికి మంచినీటి సరఫరాకు ఎమీ కేటాయింపు జరగలేదు. రెండవది రాజమండ్రిలో 7 వార్డులలో ఎలక్షన్సు జరగలేదు. వాటికి ఎలక్షన్స్ జరుపుతారా?

శ్రీ వై. రామకృష్ణుడు:—రాజమండ్రి పట్టణ నీటిసరఫరా విషయంలో స్థానిక ఎం.ఎల్.ఏ. వారితో మాట్లాడారు. దానికి బడ్జెటులో కేటాయింపు జరగలేదు కాని వేరే ఏ విధంగా చేయాలనేది ఆలోచన చేయడం జరుగుతుంది. రాజమండ్రిలో కొన్ని వార్డులకు ఎలక్షన్స్ పెట్టవలసి ఉంది. ఈ విషయంలో నా డిపార్టుమెంటు వారితో సంప్రదించి చర్యతీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ సి. అంగారెడ్డి:—హైదరాబాదు నగరానికి మంచినీటి సరఫరా కొరకు నిజాము ప్రభుత్వం అప్పర్, లోయర్ మానేరు ప్రాజెక్టులనుంచి పైపుల ద్వారా కాకుండా కాల్వల ద్వారా తీసుకురావడానికి సర్వేచేయడం జరిగింది. ఆ విధంగా జనగాం తాలూకాకు కూడా నీరు అందివ్వాలనే అభిప్రాయం ఉండేది. నిజామ్ గవర్నమెంటు దానికి ఫీజిబులిటీ ఉందన్నారు. కాబట్టి దానిగురించి యీ ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? రెండవది ఇచ్చాపురం మాదేపూర్ తాలూకా యిచ్చంపల్లి ఆనకట్ట దగ్గరనుంచి కూడా హైదరాబాదు నగరానికి వాటర్ తీసుకోవాలని నిజాము ప్రభుత్వం ప్రపోజల్ ఉంది. సింగూర్ నుంచి వచ్చే వాటర్ హైదరాబాదు నగరానికి 5 సంవత్సరాల తరువాత

సరిపోదు. మంజీరా రెండవదశ నిర్మాణం పూర్తి అయినా హైదరాబాదుకు వాటర్ సరిపోదు. ఈ రెండు స్కీములు పరిశీలన జరుపుతారా? మూడవది, వరంగల్ నగరంలో దేశాయపేట దగ్గర ఫిల్టర్ బెడ్ కనక్షన్స్ తీసుకోకుండా 75,000 రూపాయలు గత సంవత్సరంనుంచి ఎలక్ట్రిసిటీ బోర్డుకు కడుతున్నారు. ఆ కనెక్షన్ తీసుకోకపోవడానికి కారణం ఏమిటి? దానికి సంబంధించిన అధికారులు ఎవరు?

7-40 p.m.

శ్రీ వై. రామకృష్ణుడు :— గోదావరి నీటిని కృష్ణానదిలో కల్పడం గురించి ఇంతకుముందు చెప్పాను. ఇన్వెస్టిగేషన్‌లో వుంది. రిపోర్టును సబ్మిట్ చేసినతరువాత తప్పకుండా ప్రభుత్వం చర్య తీసుకొంటుంది.

శ్రీ జి. వెంకటస్వామి నాయుడు (కడియం):— మా కడియం నియోజక వర్గములోని 7 వార్డులను రాజమండ్రి మునిసిపాలిటీలో కలపడం జరిగింది. ఆ వార్డులకు ఎప్పుడు ఎలక్షన్లు పెడతారు? అప్పటివరకు నాకు రాజమండ్రి మున్సిపల్ కౌన్సిల్‌లో మెంబర్ షిప్ కలుగచేయాలని చెప్పాను. దాని విషయం చెప్పాలి.

శ్రీ ఎ. జయప్రకాశ్ :— హైదరాబాదు నగర పాలక సంస్థకు వున్న అధికారాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కి యిస్తున్నారా లేదా?

శ్రీ వై. రామకృష్ణుడు :— ఈ 7 వార్డులను ఈ మధ్యనే కలిపాము. ఈ 7 వార్డులు ఏరియా నాయుడుగారి నియోజకవర్గములోకి వస్తాయి. ఎలక్షన్ కాకుండా పీఠికి సభ్యత్వము యివ్వడం న్యాయమా కాదా అనేది లా డిపార్టుమెంటు సలహాపైన చర్య తీసుకొంటాము. జయప్రకాశ్‌గారు అడిగారు. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాదుకు వేరువేరు ఆక్టులు వున్నాయి. హైదరాబాదు కార్పొరేషన్‌కి అప్లయి అయ్యే కొన్ని ప్రొవిజన్స్ విజయవాడకు అప్లయి కావడములేదు దానికి కమిటీ వేశాము. ఆ కమిటీ సలహాలు వచ్చిన తరువాత హైదరాబాదు నగర కార్పొరేషన్ ఆక్టులోని ప్రొవిజన్స్‌ని అప్లయి చేస్తాము.

శ్రీ బి. వాగభూషణరావు (వరంగల్) :— వరంగల్లు పట్టణములోని మంచి నీటి స్కీముకు 6 కోట్లు శాంక్షన్ చేశారు. పేమెంటు 2 కోట్లు అపారు. సంవత్సరం నుంచి ఆలస్యము చేస్తున్నారు. డబ్బు యిస్తే వెంటనే వీరు యిస్తామన్నారు. అక్కడున్న చైర్మన్, మెంబర్స్ కాంగ్రెస్ పార్టికి చెందినవారు కాబట్టి తెలుగుదేశంవారు యివ్వడం లేదు అంటున్నారు. ఆ డబ్బు వెంటనే రిలీజ్ చేయడానికి చర్య తీసుకొంటారా?

శ్రీ టి. కిషన్‌సింగ్ :— హైదరాబాదు కార్పొరేషనులో గాని, మునిసిపాలిటీలలో గాని 4 శాతం డబ్బు గిరిజనులకు ఖర్చు చేయాలని వున్నా ఖర్చు చేయడం లేదు. పట్టణాలలో గృహనిర్మాణం జరుగుతున్నది. దానిలో కొంత శాతం గిరిజనులకు కేటాయించేదానికి చర్యలు తీసుకోవాలి.

(శ్రీ కె. మస్తానయ్య (గూడూరు) :— మైకా గనులకు పేరు పొందిన గూడూరుకు అమెరికావారు, రష్యావారు, జర్మనీవారు వస్తారు. ఆ పట్టణము రోడ్సు సరిగా లేక పల్లెమాదిరి వుంటుంది. గూడూరు రైల్వేజంక్షన్. ఆ పట్టణమును అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు ఏమైనా తీసుకొంటారా?

(శ్రీ ఎ.కె.పి.బి. మహేశ్వరరావు (అల్లవరం):— అమలాపురం పురపాలక సంఘంలో ప్రతిపత్తము జలము ఎక్కువగా వుండుటవల్ల ఏ కార్యక్రమాలను చేపట్టడం లేదని ప్రభుత్వం దృష్టికి తెచ్చాము. దాని విషయంలో ఏమి చర్య తీసుకొన్నారు?

(శ్రీ వై. రామకృష్ణుడు :— వరంగల్లు వాటర్ సప్లయి గురించి చెప్పాను. ఆ స్కీములు అమలులో వుంది. దాదాపు సగము భాగము అయింది. మిగతా భాగము సాధ్యమైనంతత్వరలో పూర్తి చేయడం జరుగుతుంది. మస్తానయ్య గారు చెప్పిన గూడూరు మున్సిపాలిటీగురించి ఆలోచిస్తాం.

Mr. Speaker:—The question is:

To reduce the allottment of Rs. 14,64,38,000 for Housing by Rs. 100/-

అవినీతి వలన ఎ.పి.హెచ్.బి.చే నిర్మాణం చేయబడిన ఇల్లు తగిన స్టాండర్డు పాటించనందులకు నిరసనగా.

To reduce the allottment of Rs. 14,64,38.000 for Housing by Rs. 100 -

తెలుగుదేశం ఎన్నికల పరిచాళికలో పర్మిుతోద్యోగులకు పదవి విరమణ జరిగేనాటికి ప్రతి ఒక్కరికి స్వంత ఇల్లు ఏర్పాటుచేస్తామని ఎన్నికల పరిచాళికలో లిఖించబడివున్నా, 30 వేల మందిని బలవంతంగా పదవి విరమణ చేయించి 5 మాసాలుదాటినా వారికి గృహవసతి విషయం తలపెట్ట నందుకు నిరసనగా.

The cut motions were negati ved.

Mr. Speaker:—The question is:

To reduce the attottment of Rs. 54,07,82,800 for Urban Development by Rs. 100-

హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలు పెట్టనందుకు నిరసనగా.

Sri M. Venkaiah Naidu pressd for division and the house divided thus. Ayes 11, Noes- 83—Neutral—Nil. The cut motion was negatived.

Mr. Speaker:- The question is.

The reduce the allottment of Rs. 54,07,82,800 for Urban Development by Rs. 100-

రాష్ట్రంలో కార్పొరేషన్‌లు, స్థానిక మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేయనందులకు నిరసనగా.

To reduce the allottment of Rs. 54,07,82,800 for Urban Development by Rs. 100-

హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్లు నగరాలలోని మురికివాడలకు తగిన సదుపాయములు కలిగించుటకు శ్రద్ధ వహించనందుకు నిరసనగా.

To reduce the allottment of Rs. 54,07,82,800 for Urban Development by Rs. 100-

విజయవాడ, విశాఖపట్నం నగరాల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరిస్తున్నందుకు నిరసనగా.

హైదరాబాదు కార్పొరేషన్‌కి సరియైన నిధులు సమకూర్చనందుకు నిరసనగా.

To reduce the allottment of Rs. 54,07,82,800 for Urban Development by Rs. 100-

హైదరాబాదులోని 16 వార్డులో వీధి దీపాలు వెలుగనందుకు నిరసనగా

To renuce the allottment of Rs. 54,07,82,800 for Urban Development by Rs. 100-

దిల్‌సుఖ్‌నగర్ డిపోవద్ద స్త్రీలకు మూత్రశాలలు లేనందుకు నిరసనగా.

To reduce the allottment of Rs. 94,84,44,000 for Community Development by Rs. 100-

గ్రామ పంచాయితీలకు సంవత్సరానికి కనీసం రు. 50,000 గ్రాంటైనా ఇచ్చి గ్రామపాలనాధ్యము, మంచినీరు, చిన్ననీటివనరులు, రహదారులు స్వాధీన పరిచి, తగిన అధికారాలు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allottment of Rs. 94,84,44,000 for Community Development by Rs. 100-

పంచాయితీ సమితులకు తగిన నిధులు, అధికారాలు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 94,84,44,000 for Community Development by Rs. 100/-

మంచినీటికి తగినన్ని నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 94,84,44,000 for Community Development by Rs. 100/-

యీ సంవత్సరం వేసవిలో తెలంగాణా ప్రాంతంలోను, రాయలసీమ ప్రాంతంలోను, ఇంటనగరాలలోను మంచినీటి కొరత నివారణకు తగినయత్నం కియనందుకుగాను—

To reduce the allotment of Rs. 94,84,44,000 for Community Development by Rs. 100/-

శ్రీకాకుళం జిల్లాలో సోంపేట తాలూకాలోని వంకులూరు గ్రామంలో రక్షితమంచినీటి పథకానికి తగిన నిధులు కేటాయించనందుకుగాను.

To reduce the allotment of Rs. 94.84.44,000 for Community Development by Rs. 100/-

శ్రీకాకుళం జిల్లా సోంపేటతాలూకా వలాసాగ్రామ రక్షిత నీటి సరఫరా పథకాన్ని ప్రారంభించనందుకుగాను—

To reduce the allotment of Rs. 94,84.44,000 for Community Development by Rs. 100/-

శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకా బిడిమినగ్రామ రక్షిత మంచినీటి పథకానికి తగిన నిధులు కేటాయించ నందుకు.

To reduce the allotment of Rs. 94,84,44,000 for Community Development by Rs. 100/-

శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకా సోంపేటలో రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని చేపట్టనందుకు—

To reduce the allotment of Rs. 94,84,44.000 for Community Development by Rs. 100/-

శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకా బాహుదావల్లి గ్రామ రక్షిత మంచినీటి సరఫరా పథకానికి నిధులు కేటాయించనందుకు—

To reduce the allotment of Rs. 94,84,44,000 for Community Development by Rs 100/-

1977 ఉప్పెనకు కొట్టుకొని పోయిన దివి, బందరుతాలూకాలు గ్రామాలకు ఉపాయ సహాయనిధి క్రింద వేసిన రోడ్లు చెడిపోయినాయి. వాటిని బాగుచేయుటకు యింతవరకు చర్యలు తీసుకొనక పోయినందులకు.

To reduce the allotment of Rs. 94,84,44,000 for Community Development by Rs. 100/-

శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకాలో మందపా. భైరిసారంగపురం సీలావతి గ్రామాలలో రక్షిత మంచినీటి పథకాలు ఎప్పుడో ప్రారంభించినా యింత వరకు పూర్తి చేయనందుకుగాను.

To reduce the allotment of Rs, 94,84,44,000 for Community Development by Rs. 100/-

శ్రీకాకుళం జిల్లా మందసపుద్దాన ప్రాంతంలోను, గిరిజన పాంగ్రంతాలలోను బోర్ వెల్ శాంక్షన్‌చేసినప్పటికి రిగ్‌లు పంపించి బోర్ వెల్స్ తవ్వకుండా మంచి నీటి సమస్యను జటిలం చేసినందుకుగాను.

To rednce the allottment of Rs. 94.84,44,000 for Community Develcpment by Rs, 100/-

వాయ్ నగర్ తాలూకాలోని గొట్టపు బావుల రిపేరింగు సక్రమంగా లేనందుకు నిరసనగా—

The cut motion was negatived,

Mr. Speaker :– I am now putting the motions to vote.

The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 94,48,44,000 under Demand No. XL – Community Development."

"That the Government be granted a sum not exceeding Rs. 14,64,38,000 under Demand No. XXII - Housing"

"That the Government be granted a sum not exceeding Rs. 54,07,82,800 under Demand No. XXIII – Urban Development."

(Pause)

The Motion was adopted and the Demands were granted..

Mr. Speaker :— The House stands adjourned to meet again at 8-30 a.m. on 1st September, 1983.

(The House adjourned at 7-50 p.m. till 8-30 a.m. on Thursday, the 1st September, 1983.)